www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
బుధవారం | 5-6-2024 | పేజీలు: 18+6 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 65 | సంచిక (Issue) : 50 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంతరుతువు, వైశాఖమాసం, బహుళపక్షం; తిథి: చతుర్దశి రా. 7.55 తదుపరి అమావాస్య; నక్షత్రం: కృత్తిక రా. 9.16 తదుపరి రోహిణి; వర్జ్యం: ఉ. 9.55-11.26; దుర్ముహూర్తం: ఉ. 11.47-12.39; అమృతఘడియలు: రా. 6.59-8.30; రాహుకాలం: మ. 12.00-1.30; సూర్యోదయం: 5.43; సూర్యాస్తమయం: 6.43 | విజయవాడ సిటీ**
Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru



Smt. Sushma
Academic Director

NEET - 2024 లో 720 కి 720 మార్కులతో
ఓపెన్ కేటగిరిలో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌లు సాధించిన ముగ్గురు విద్యార్థులు

మన శ్రీచైతన్య విజయవాడ జోన్ విద్యార్థులే



దాదాపు 3,250 లకు పైగా డాక్టర్ సీట్లు సాధించిన ఘనత

(శ్రీవైభవి ఎయిమ్స్ క్యాంపస్, వశిష్ఠ భవన్, శారద నిలయం, ఇంద్ర టవర్స్...)

Marks	Out of	Name	Appl.No
711	720 MARKS	ISHAAN AJAY KADUSKAR	Appl.No: 240410029941 (DLP)
710	720 MARKS	KAVYA CHITARA	Appl.No: 240411509978 (DLP)
710	720 MARKS	DANDU SAIKIRAN REDDY	Appl.No: 240410031576
710	720 MARKS	GOLLAPUDI DIVYA SRI	Appl.No: 240410265743
710	720 MARKS	PRIYANSH CHITTORA	Appl.No: 240410233462 (DLP)
710	720 MARKS	KOSURI SAI LIKITH	Appl.No: 240410897638
710	720 MARKS	GOLLAPALLI RIJEYA	Appl.No: 240410197149
710	720 MARKS	BEESETTI JAIDEEP	Appl.No: 240410690057
710	720 MARKS	JUREDDI MARUTHI	Appl.No: 240410278574
710	720 MARKS	BHARANIDHARAN	Appl.No: 240410376246
710	720 MARKS	LIKESH REDDY KATHI	Appl.No: 240410015122
710	720 MARKS	KONDREDDY HIMAJA	Appl.No: 240410231582
710	720 MARKS	ANANYA ASHOK RAO	Appl.No: 240410252703
710	720 MARKS	JOY GUPTA	Appl.No: 240410506932 (DLP)
710	720 MARKS	CHILAKALA SRAVAN KUMAR	Appl.No: 240410359120
710	720 MARKS	MOHAMMED AZHAAN SAAD	Appl.No: 240410517182
710	720 MARKS	NIYATI JAIN	Appl.No: 240410631518
710	720 MARKS	MANNAT SIDHU	Appl.No: 240410006908 (DLP)
710	720 MARKS	MUSKU PRIYA HASINI	Appl.No: 240410074773
710	720 MARKS	POOLA DIVYA TEJA	Appl.No: 240410202593
710	720 MARKS	PERA SATHVIK	Appl.No: 240410343885
710	720 MARKS	MEENANSH SURI	Appl.No: 240410009445 (DLP)
710	720 MARKS	YELLU SRISHANTH REDDY	Appl.No: 240410011898
710	720 MARKS	NAMBURI AAKARSH VARMA	Appl.No: 240410659717
710	720 MARKS	ALOOR PRANEETHA	Appl.No: 240410195381
710	720 MARKS	JYOTIRGAMYA ACHARYA	Appl.No: 240410468821 (DLP)
707	720 MARKS	VEDANT AMLATHE	Appl.No: 240410450196
706	720 MARKS	DASARARAJU RAHUL VARMA	Appl.No: 240410326616
706	720 MARKS	JONNALAGADDA SRI RAM	Appl.No: 240410032871
706	720 MARKS	ATLURI VENKATA JAYANTH	Appl.No: 240410227400
706	720 MARKS	NILAY SUCHAK	Appl.No: 240410947363 (DLP)
705	720 MARKS	ABHIJEET SEVDA	Appl.No: 240410002335 (DLP)
705	720 MARKS	SONAJOKE RAHUL	Appl.No: 240410222723
705	720 MARKS	BODLA AASHRITHA	Appl.No: 240410097254
705	720 MARKS	TIRUMAREDDY RESHMITHA	Appl.No: 240410201724
705	720 MARKS	MAYANK GUPTA	Appl.No: 240410307658 (DLP)
705	720 MARKS	KRISH JAIN	Appl.No: 240410431792 (DLP)
705	720 MARKS	CHITTIBOYINA GURUCHARAN	Appl.No: 240410273036
705	720 MARKS	RUSHIL PRASHANT WAGH	Appl.No: 240411295502 (DLP)
705	720 MARKS	JENJETI DEEKSHITHA SAI	Appl.No: 240410240763
705	720 MARKS	ANAND RAJ	Appl.No: 240410502521 (DLP)
705	720 MARKS	JENNI BHARGAV SUMANTH	Appl.No: 240410011483
705	720 MARKS	PAVITHRAN R V	Appl.No: 240411425714
705	720 MARKS	P SRI VATSAL	Appl.No: 240410045922
705	720 MARKS	MOHSIN SHAIKH	Appl.No: 240410048198
705	720 MARKS	GANDI VENKATA RAMANA	Appl.No: 240410883873
705	720 MARKS	BHUNETI TRIJAL REDDY	Appl.No: 240410013506
705	720 MARKS	M VEMULA SAI ASHMITHA	Appl.No: 240410026387
705	720 MARKS	JAYASHETTY ADITYA	Appl.No: 240410629351
705	720 MARKS	MANAS KASA	Appl.No: 240410061677
705	720 MARKS	VEERA VENKATA NIKHIL K	Appl.No: 240410090633
705	720 MARKS	YERRA SIRI PRIYA	Appl.No: 240410194208
705	720 MARKS	AMATUL MUHAIMIN FATHIMA	Appl.No: 240410397306
705	720 MARKS	PENNAMADA NEEHARIKA	Appl.No: 240410028531
705	720 MARKS	AMOGH PAREEK	Appl.No: 240410028300 (DLP)
705	720 MARKS	P NARENDRA TAGOOR	Appl.No: 240410324720
705	720 MARKS	MANYA JAIN	Appl.No: 240411313079
705	720 MARKS	MUSTAFA AHMED	Appl.No: 240410817389
705	720 MARKS	SARTHAK	Appl.No: 240410153637 (DLP)
705	720 MARKS	VARNAVI K	Appl.No: 240410096360
705	720 MARKS	VISWABHARAT VEMPATI	Appl.No: 240410404369
702	720 MARKS	NALLAPATI VENKATA NITEESH	Appl.No: 240410255582
701	720 MARKS	KASHISH	Appl.No: 240410000563
701	720 MARKS	SANNAPUREDDY SAI GANESH	Appl.No: 240410319440
701	720 MARKS	YALLA HARIKANTH	Appl.No: 240410945781
701	720 MARKS	NAGA KARTHIK JARUGULLA	Appl.No: 240410321593
701	720 MARKS	SANUDEEP DASH	Appl.No: 240410005588 (DLP)
700	720 MARKS	AMEDA REENA REDDY	Appl.No: 240410041738
700	720 MARKS	KARUMULLA PREETHI	Appl.No: 240410295890
700	720 MARKS	AKKALA REDDY MANASWITHA	Appl.No: 240410656087
700	720 MARKS	KUVAL K R	Appl.No: 240410030498
700	720 MARKS	BERU SHASHANK	Appl.No: 240410199084
700	720 MARKS	SHAIK FAZAL AHMED	Appl.No: 240410114374
700	720 MARKS	SURABHI	Appl.No: 240410576833 (DLP)
700	720 MARKS	GADDAM SHRI VARSHINI	Appl.No: 240410596366
700	720 MARKS	THANDLE AJAY KUMAR	Appl.No: 240411677451
700	720 MARKS	MALEKAR NANDITHA	Appl.No: 240410604096
700	720 MARKS	KAUSHAL MADHAV VENIGALLA	Appl.No: 240410535860
700	720 MARKS	GARUGU SREE AVINASH REDDY	Appl.No: 240410208832
700	720 MARKS	CHUNDURU LEKHANA	Appl.No: 240410590638
700	720 MARKS	YENUGUTALA SAISRUTHI	Appl.No: 240410883918
700	720 MARKS	PULLA SRUTHI	Appl.No: 240410014489
700	720 MARKS	SAI AKASH BANDARU	Appl.No: 240410141055
700	720 MARKS	HASINI TEJOMURTHULA	Appl.No: 240410201151
700	720 MARKS	MANSI JHA	Appl.No: 240410230402 (DLP)
700	720 MARKS	JEEVAN S	Appl.No: 240410261846
700	720 MARKS	/ JYOTHSNA PRANEETHA ROYAI	Appl.No: 240410359565
700	720 MARKS	C SAI SRI KRISHNA HEMANTHA	Appl.No: 240410361267
700	720 MARKS	M VENKATA SNEHITA REDDY	Appl.No: 240410798773
700	720 MARKS	VELURI SRIRAM	Appl.No: 240410079575
700	720 MARKS	HIMAJA ANUMULA	Appl.No: 240410436559
700	720 MARKS	J CHARAN VIKYATH REDDY	Appl.No: 240410049592
700	720 MARKS	C VEDANTH SANTOSH	Appl.No: 240410349268
700	720 MARKS	SAUBHAGYA VARSHNEY	Appl.No: 240410002349
700	720 MARKS	ANSHUL MANOHAR ANDE	Appl.No: 240410160263

Congratulations Students & Parents

Merit concessions based on NEET-2024 Marks in Andhra Pradesh

Marks range	Concession
>500	90%
490 to 499	80%
480 to 489	70%
470 to 479	60%
460 to 469	50%
450 to 459	40%
430 to 449	30%
400 to 429	20%
<400	10%

Note: above concessions are applicable upto 9th June 24

Knowledge Hub by Sri Chaitanya Educational Institutions
NEET | IIT JEE | FOUNDATION

NEET 2025 COACHING CENTRES

KUKATPALLY : 91774 44352 | DILSUKHNAGAR : 91774 44326
AMEERPET: 95151 11054 | HIMAYATNAGAR : 91774 44341
KONDAPUR : 95151 11428 | TRIMULGHERRY : 91774 44837
www.srichaitanyaknowledgehub.com

VAIDYAH-2025
NEET LONGTERM PROGRAM
ADMISSIONS OPEN

వైద్యరంగంలో సంచలన విజయాలు సాధిస్తూ వేలాదిమంది డాక్టర్లను జాతికి అందించేందుకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో, సబ్జెక్టుల్లో నిష్ణాతులైన ప్రొఫెసర్లతో, నిరంతర పరిశోధన, విశ్లేషణలు చేసే మేధావి వర్గంతో సృష్టించిన సరికొత్త ప్రోగ్రామ్

శ్రీచైతన్య 'వైద్య-2025' లాంగ్‌టర్మ్ ప్రోగ్రామ్‌తో
మీ డాక్టర్ కలని నిజం చేసుకోండి



OM VATS
Appl. No: 24041050032

715 / 720 MARKS

NEET
లాంగ్ టర్మ్ వైద్య ప్రోగ్రామ్ ద్వారా టాప్ మార్కులు సాధించిన మా విద్యార్థి

Scan QR for NEET Longterm



Extraordinary Performance from Long Term - VAIDYAH 2024

Student Name	Marks in 2023	Marks in 2024	Increase in Marks in NEET-2024	Student Name	Marks in 2023	Marks in 2024	Increase in Marks in NEET-2024
OM Vats	491	715	224	PAPPU AKSHAY	326	627	301
Kashish	528	701	173	ARYAN SATYANARAYAN P	330	650	320
Akala Reddy Manaswitha	510	700	190	YENDRA SNEHA REDDY	332	644	312
METTUPALLY DHARANESH	301	643	342	LANKA NIRDOSH	333	636	303
ERLA JHON VICTOR	309	611	302	KANDUKUR VAISHNAVI	335	651	316
MALLINA LAKSHMI ASRITHA	310	661	351	M VENKATA SAI SATHWIK	335	643	308
MADHIRE HIMADHYUTHI	310	652	342	K NAGA SATYANARAYANA	339	666	327
K VENU GOPAL	310	622	312	NAILAH ATHER KHAN	339	662	323
VALISHETTY AKHIL VARMA	313	658	345	ANURAG RAKESH BASA	341	648	307
JANNU SAI MOUNIKA	315	639	324	NAYANAPATRUNI NEELIMA	349	665	316
VARTHYA SIDDHU	315	626	311	G LAKSHMI AKASH REDDY	354	660	306
EDDANDI RUCHITHA	320	627	307				

VIJAYAWADA: SRIVYBHAVI1 (GIRLS) 9177954222, 9154128533 | SRIPRADHA BHAVAN (BOYS) 9912488394, 8309191128 | INDRA TOWERS 8142566888, 9849488444 | SARASWATHI & MYTHREYEE 9885312225, 9100493334 | SARADA NILAYAM 9347536644, 9177613515 | VISAKHAPATNAM: Dwarakanagar 9177524187, 9177033599 | Gajuwaka 9177643514, 9908953988 | Kurmannapalem 8985645131, 7989249344 | Dwarakanagar 9177200243, 7702704074 | Waltair Uplands 8790563336, 9177524187 | Boyapalem 7013824678, 9177201369, 9441160488 | Rajula Tallavalasa 7989126399, 6301553585 | TIRUPATHI: VEDA VYAS BHAVAN-1 9100091734, 9398279448 | VEDA VYAS BHAVAN-3 8978333491, 8686468610 | GUNTUR: 9100050559, 9177503618, 9502875525 | KAKINADA: 9963445333, 9494666361 | NELLORE: 9701977666, 9100091646 | KURNOOL: 9494668663, 9676588222 | ANANTHAPUR: 9704511666

PLEASE CONTACT FOR MORE DETAILS ABOUT THE PROGRAM : ANANTHAPUR: 9550846666 | KADAPA: 98499 83024 | KURNOOL: 9100493334 | PRAKASAM: 9652477611 | GUNTUR: 9989666583 | KRISHNA: 8142566888 | EAST GODAVARI: 9989611555 | WEST GODAVARI: 9701911666

శ్రీచైతన్య విద్యాసంస్థలు

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice Note: The information is as per students feedback

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

బుధవారం | 5-6-2024

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | విజయవాడ సిటీ**

www.andhrajyothy.com
విజయవాడ సిటీ

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

బుధవారం | 5-6-2024

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru



లోక్‌సభ ఫలితం

టీడీపీ	16
జనసేన	2
బీజేపీ	3
వైసీపీ	4

కూటమి.. క్లీన్ స్వీప్

పార్టీ	2024	2019	+/-
టీడీపీ	135	23	+112
జనసేన	21	1	+20
బీజేపీ	8	0	+8
వైసీపీ	11	151	-140



ద లీడర్..



ఆత్మ వంచన.. పరనింద!

ఓటమి తర్వాతా మారని జగన్ తీరు

ప్రజలపై కృతఘ్నులుగా ముద్ర

2.70 లక్షల కోట్లు పంచినా... ఆ అభిమానం ఏమైందో ఏమో!

ఎవరో మోసం చేశారని అనొచ్చు

ఏం జరిగిందో దేవుడికే తెలియాలి

కష్టాలు ఎదుర్కొనేందుకు సిద్ధం

కూటమికి అభినందనలు: జగన్

సీఎం పదవికి రాజీనామా

ఆమోదించిన గవర్నర్

చంద్రబాబు ప్రమాణం 9న!

ఉదయం 11.53కు ముహూర్తం

12వ తేదీనీ సూచించిన పండితులు

బాగా ఆలస్యమవుతుందన్న టీడీపీ నేతలు

నేడు ఎన్డీయే భేటీకి బాబు, పవన్

మళ్లీ హస్తినలో బాబుకు చక్రం తిప్పే చాన్స్

లోక్‌సభలో బీజేపీకి దక్కని మెజారిటీ

కేంద్ర కేబినెట్‌లో టీడీపీ చేరే అవకాశం?

పోవాలి జగన్, రావాలి చంద్రబాబు!... అని జనం తేల్చి చెప్పారు!

జగన్‌ను ఓడించేందుకు, కూటమిని గెలిపించేందుకే మేం సిద్ధం... అని స్పష్టం చేశారు.

ఐదేళ్లపాటు చెడు గాలితో రాష్ట్రాన్ని పాడు చేసిన 'ఫ్యాను' రెక్కలు విరిచి మడతపెట్టారు.

విధ్వంసం, దాడులు, దౌర్జన్యాలు, దోపిడీతో నవ్యాంధ్రను భ్రష్టు పట్టించిన వైసీపీని సుబ్బరంగా ఊడ్చి ఓ మూలకు పడేశారు!

'అందరూ కలిసి నా వెంట్రుక కూడా పీక లేరు' అని బీరాలు పలికిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం ఊడగొట్టారు.

ఇచ్చిన ఒక్క చాన్స్‌నూ మంచికి కాకుండా, రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు, పగ సాధించేందుకే వాడుకున్న జగన్‌ను 'ఇక నీకు నో చాన్స్' అని ఇంటికి పంపారు.

కుమ్మేసిన కూటమి

164/175తో క్లీన్ స్వీప్

సునామీలో కొట్టుకుపోయిన వైసీపీ.. దక్కని విపక్ష హోదా

ఓసీలు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు... రాయలసీమ, కోస్తా, ఉత్తరాంధ్ర... పురుషులు, మహిళలు, యువత... అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాలు, ప్రజలంతా కదం తొక్కి, మీట నొక్కి 'టీడీపీ-జనసేన-బీజేపీ' కూటమికి కనీవినీ ఎరుగని విజయం కట్టబెట్టారు. ఇది జనం సృష్టించిన ప్రభంజనం!

జగన్ అహంకారానికి జనం చెంపపెట్టు

ఐదేళ్ల అరాచక పాలనకు ఓటుతో వేటు

'ఫ్యాను' రెక్కలు ముక్కలు ముక్కలు

చంద్రబాబు జోరు.. పవన్ హోరు!

బీజేపీతో కలిసి అతి భారీ విజయం

'స్క్రిప్టు'ను చక్కగా తిరగరాసిన దేవుడు

'మళ్లీ వస్తాడేమో!' అని మంగళవారం ఉదయం దాకా నిద్దర కరువై భయంభయంగా గడిపిన వాళ్లందరికీ... కౌంటింగ్ మొదలైన కొద్దిసేపటికే భారీ ఊరట, ఉపశమనం లభించింది. ఐదేళ్ల ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరయిన వాళ్లను ఒక్కసారిగా శీతల పవనం తాకినట్లయింది. అణచివేత, దాడులు, దౌర్జన్యాలతో అల్లాడిన వాళ్లకు ప్రాణం లేచి వచ్చింది. పోస్టల్ బ్యాలెట్‌తో మొదలుకుని తుది ఫలితం దాకా ప్రతి దశలోనూ 'సైకిల్' కిలకిలలాడుతూనే ఉంది. 'గ్లాసు' గలగల వినిపించింది. 'కమలం' గుబాళించింది. చంద్రబాబు విజన్‌కు... 'పవనిజం' పవర్ తోడైంది! నారా లోకేశ్ 'యువగళ' గర్జన ప్రతిధ్వనించింది. బీజేపీ కూడా కలిసి రావడంతో అదో సునామీలా

మిగతా 8వ పేజీలో...

ఇది ఊచకోత!



బెజవాడ బందర్‌రోడ్డులో కూటమి కార్యకర్తల సంబరాలు

టీడీపీ కూటమి అసాధారణ విజయం

చరిత్రలో కనీవినీ ఎరుగని స్థాయిలో సీట్లు

ఏకంగా 93.71శాతం స్థానాల్లో గెలుపు

కూటమి అభ్యర్థులకు భారీ మెజారిటీలు

ఓటమిలో కొత్త రికార్డు సృష్టించిన వైసీపీ

8 ఉమ్మడి జిల్లాల్లో ఖాతా తెరవని పార్టీ

రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లోనూ చుక్కెదురు

7 స్థానాలు ఇచ్చి పరువు కాపాడిన సీమ

టీడీపీ 135.. జనసేన 21
బీజేపీ 8.. వైసీపీ 11

ఏపీ గెలిచింది.. రాష్ట్ర ప్రజలు గెలిచారు

ఆంధ్రప్రదేశ్ గెలిచింది.. ఆంధ్రప్రదేశ్ ప్రజలు గెలిచారు. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిని ఆశీర్వదించి ఇచ్చిన తీర్పు ఎంతో సంతోషాన్నిచ్చింది. తిరిగి రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి, పునర్నిర్మించుకోవడానికి ప్రజలు అవకాశమిచ్చారు. రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించిన ప్రధాని మోదీ, అమిత్‌షా, జేపీ నడ్డాలకు ధన్యవాదాలు. ఇంతటి ఘన విజయం సాధించిన కార్యకర్తలు, నేతలకు అభినందనలు.

-చంద్రబాబు

చీకటి రోజులు తొలగిపోయాయి

విజయం నా బాధ్యతను పెంచింది

కక్ష సాధింపులకు ఇది సమయం కాదు

వంద శాతం గెలిచిన పార్టీ మాదే: పవన్

ఇది అసాధారణ తీర్పు

ఏపీ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తాం: మోదీ

సమగ్ర కథనాలు లోపలి పేజీల్లో



కుప్పకూలిన స్టాక్ మార్కెట్

సెన్సెక్స్ 4,390 పాయింట్ల పతనం

ఎన్నికల కథనాలు లోపలి పేజీల్లో

నెగ్గారు.. తగ్గారు

ఎన్డీయే హ్యాట్రిక్.. బీజేపీకి 240 మాత్రమే

కీలకంగా టీడీపీ, జేడీయూ.. సత్తా చాటిన 'ఇండియా'

తెలంగాణలో కారు జీరో.. బీజేపీ, కాంగ్రెస్‌కు చెరో 8

మొత్తం స్థానాలు 543 / మేజిక్ మార్క్ 272		ఎన్డీయే	ఇండియా	ఇతరులు
	2019	353 (బీజేపీ 303)	91 కాంగ్రెస్ (52)	99
	2024	293 (బీజేపీ 241)	233 కాంగ్రెస్ (99)	17
	తేడా	- 60	+ 142	- 82



ఒడిసాలో నవీన్ శకం అంతం

తొలిసారి గద్దెనెక్కిన బీజేపీ



అబ్ కీ బార్?

మోదీ విధానాలకు, పేదల సంక్షేమం పట్ల ఆయనకున్న అంకితభావానికి లభించిన విజయం ఇది. మూడోసారి ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయన సారథ్యంలో వికసిత్ భారత్ కోసం అందరం కృషి చేద్దాం. ప్రపంచానికే దిశా నిర్దేశం చేయగల స్థాయికి భారత్ గత పదేళ్లలో ఎదిగింది. ఈ విషయాన్ని భారతీయులే కాదు అన్ని దేశాలూ గుర్తించాయి.

- రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

ప్రధాని మోదీ సారథ్యంలోని శక్తిమంతమైన ప్రభుత్వం పట్ల తమకున్న నమ్మకాన్ని ప్రజలు మరోసారి చాటి చెప్పారు.

- జేపీ నడ్డా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు



నెగ్గారు.. తగ్గారు

న్యూఢిల్లీ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్ర మోదీ ఏకచ్ఛత్రాధిపత్యానికి తెరపడింది! పార్లమెంటు ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ఓటర్లు ఎన్డీయేకు పట్టం కట్టారు! ఇది 'మోదీ గ్యారెంటీ' అని పదే పదే హామీ ఇచ్చినా.. బీజేపీని మాత్రం మేజిక్ మార్కును దాటనివ్వలేదు! ఫలితంగా.. ఈసారి కేంద్రంలో సంకీర్ణ సర్కారు ఏర్పాటుకానుంది! సంపూర్ణ ఆధిపత్యం పోయి.. మిత్రులపై ఆధారపడి మాత్రమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన అనివార్య పరిస్థితి బీజేపీకి ఎదురైంది! అదే సమయంలో, ఇండి కూటమి అనూహ్యంగా పుంజుకుంది! కానీ, మేజిక్ మార్కును దాటలేక బొక్కబోర్లాపడింది! కేంద్రంలో 18వ లోక్‌సభ కొలువుదీరడానికి ఏడు దశల్లో దేశవ్యాప్తంగా ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. వాటి ఫలితాలు మంగళవారం వెలువడ్డాయి. వీటిలో 239 సీట్లను సాధించిన బీజేపీ అతి పెద్ద పార్టీగా నిలిచింది. ఆ పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే 291 స్థానాల్లో ఘన విజయం సాధించింది. కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 272 సీట్లు అవసరం. అంటే, అత్తెసరు మెజారిటీతోఎన్డీయే మేజిక్ మార్కును దాటినట్లే! అదే సమయంలో గత ఎన్నికల్లో కేవలం 44 సీట్లకే పరిమితమైన కాంగ్రెస్ ఈసారి 99 సీట్లు సాధించింది! ఆ పార్టీ నేతృత్వంలోని ఇండి కూటమి కూడా గతం కంటే భారీగా బలపడింది. ఈసారి ఎన్నికల్లో 233 స్థానాల్లో ఘన విజయం సాధించింది.

కింగ్ మేకర్లుగా చంద్రబాబు, నితీశ్

గత రెండు సార్వత్రిక ఎన్నికల్లో సొంతంగానే మేజిక్ మార్కు దాటిన బీజేపీ ఈసారి 'టార్గెట్ 370' అంటూ బరిలోకి దిగింది! ఎన్డీయే కూటమిగా 400కుపైగా సీట్లను సాధించాలని లక్ష్యం పెట్టుకుంది. కానీ, తుది ఫలితాల్లో అత్తెసరు మెజారిటీతోనే ఎన్డీయే మేజిక్ మార్కును దాటింది. ఎన్డీయే మిత్రపక్షాల్లో టీడీపీ-జనసేన సాధించిన 18 స్థానాలు; జేడీయూకు వచ్చిన 12 సీట్లు కీలకంగా మారాయి. ఆయా పార్టీలకు చెందిన 30 మంది ఎంపీలు మద్దతు ఇస్తేనే కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటయ్యేందుకు మార్గం సుగమం అవుతుంది. అదే సమయంలో, ఇండి కూటమికి కూడా మేజిక్ మార్కు చేరడానికి దాదాపు 40 సీట్లు తగ్గాయి. ఈ నేపథ్యంలోనే, రాజకీయ గండరగండడు శరద్ పవార్ రంగంలోకి దిగినట్లు ప్రచారం జరిగింది. ఆయన అటు నితీశ్ కుమార్‌తోనూ ఇటు చంద్రబాబుతోనూ మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి. ఈ సందర్భంగా ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని కూడా ఇండియా కూటమి నేతలు ప్రతిపాదించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే, ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా చంద్రబాబుకు స్వయంగా ఫోన్ చేసి ఏపీలో ఎన్డీయే కూటమి ఘన విజయంపై అభినందించారు. ఎన్డీయే కన్వీనర్‌గా మళ్లీ బాధ్యతలు చేపట్టాలని చంద్రబాబును అమిత్ షా కోరినట్లు సమాచారం. తాజా పరిణామాల నేపథ్యంలోనే ఎన్డీయే కూటమి బుధవారం ఢిల్లీలో సమావేశం కానుంది. దీనికి చంద్రబాబు సహా కూటమి నేతలు హాజరు కానున్నారు. ఈ సమావేశం తర్వాత కూటమి భవిష్యత్తు, ప్రధాన మంత్రి ఎవరనే అంశాలపై పూర్తిస్థాయిలో స్పష్టత రానుంది. మరోవైపు, ఇండి కూటమి కూడా తన ప్రయత్నాలు తాను చేస్తూనే.. బుధవారం దేశ రాజధానిలో విస్తృతంగా సమావేశాలు జరపనుంది.



ఢిల్లీలో బీజేపీ శ్రేణుల సంబరాలు

యూపీ, మహారాష్ట్రల్లో చావుదెబ్బ

మేజిక్ మార్కుకు దాదాపు 40 సీట్ల దూరంలో నిలిచిపోయిన బీజేపీకి ఆ పార్టీకి కంచుకోటగా నిలిచిన ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రల్లో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. శతాబ్దాల కలను సాకారం చేస్తూ రామ మందిరాన్ని నిర్మించినా యూపీ ఓటర్లు బీజేపీకి పట్టం కట్టలేదు. చివరికి, అయోధ్య రామమందిరం కొలువైన ఫైజాబాద్ నియోజకవర్గంలోనూ బీజేపీ ఓటమి పాలైంది. ఇంకా చెప్పాలంటే, ఫలితాలు వెలువడడం మొదలైన తొలి రౌండ్లలో వారాణసీలో ప్రధాని మోదీ దాదాపు ఆరు వేల ఓట్ల వెనుకంజలో ఉన్నారు. చివరికి, ఆయన లక్షన్నర ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కానీ, గత ఎన్నికలో పోలిస్తే ఇక్కడ ఆయన మెజారిటీ దాదాపు మూడు లక్షల ఓట్లు తగ్గిపోవడం విశేషం. అంతేనా.. 2014, 2019 ఎన్నికల్లో వరుసగా 71, 62 సీట్లు సాధించిన బీజేపీ ఈసారి కేవలం 33 సీట్లకే పరిమితమైంది. ఇక్కడ మతం కంటే కులానిదే పైచేయి అయింది. యూపీలో కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ జట్టుకట్టడం.. గతంలో టికెట్ల కేటాయింపులో యాదవులకే పెద్దపీట వేసిన అఖిలేశ్ ఈసారి యాదవేతరులకు ఎక్కువ సీట్లు ఇవ్వడం.. మాయావతి ప్రభ మసకబారి దళితుల ఓట్లు కాంగ్రెస్‌కు బదిలీ కావడంతో ఇక్కడ ఇండియా కూటమి అనూహ్య విజయాన్ని సొంతం చేసుకుంది. ఏకంగా 43 స్థానాల్లో ఘన విజయం సాధించింది. ఒక్క యూపీలోనే బీజేపీకి దాదాపు 30 సీట్లు తగ్గిపోయాయి. ఇక, అధికారం కోసం మహారాష్ట్రలో పార్టీలను చిన్నాభిన్నం చేయడంతో అక్కడి ఓటర్లు బీజేపీపై విముఖత చూపారు. అందుకే, గత ఎన్నికల్లో మహారాష్ట్రలో ఎన్డీయేకు 41 సీట్లు రాగా.. ఇప్పుడు కేవలం 20 స్థానాలే దక్కాయి. అప్పట్లో 23 సీట్లను గెలుచుకున్న బీజేపీని ఈసారి పది స్థానాలకు పరిమితం చేశారు. ఇక్కడ బీజేపీకి మరో 13 సీట్లు తగ్గాయి. ఇక, పశ్చిమ బెంగాల్లో కూడా బీజేపీకి ఎదురు దెబ్బ తగిలింది. గత ఎన్నికల్లో ఇక్కడ 19 సీట్లను గెలుచుకున్న బీజేపీ ఈసారి 10 స్థానాలకే పరిమితమైంది. రాజస్థాన్‌లో గత ఎన్నికల్లో 25 సీట్లలో విజయం సాధించిన బీజేపీ ఈసారి 14 స్థానాల్లోనే గెలిచింది. గతంతో పోలిస్తే కర్ణాటకలో ఏడు; హరియాణాలో ఐదు సీట్లు తగ్గాయి. వెరసి, కీలకమైన ఐదారు రాష్ట్రాల్లోనే దాదాపు 70 సీట్లను బీజేపీ కోల్పోయింది. మొత్తంగా గత ఎన్నికల్లో సొంతంగా 303 సీట్లు గెలుచుకున్న బీజేపీకి ఈసారి 65 స్థానాలు తగ్గిపోవడం గమనార్హం! గతానికి భిన్నంగా బీజేపీ ఈసారి దాదాపు వంద సీట్లలో సిటింగ్ ఎంపీలను మార్చింది. ఇతర పార్టీల నుంచి చేర్చుకుని మరీ టికెట్లు ఇచ్చింది. పార్లమెంటు ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా నాలుగు రాష్ట్రాల్లో సీఎంలనూ మార్చింది. అయినా, మేజిక్ మార్కును చేరుకోవడంలో విఫలమైంది. ఇండియా కూటమి గతంతో పోలిస్తే బలంగా పుంజుకోవడానికి ఈ ఐదారు రాష్ట్రాలతోపాటు తమిళనాడు కారణం.

ఎన్డీయేని ఆదుకున్న ఏపీ, ఎంపీ, బిహార్

ఎన్డీయే కూటమిని ఆంధ్రప్రదేశ్, బిహార్ ఆదుకున్నాయి. ఏపీలో కూటమి అభ్యర్థులు 18 స్థానాల్లో విజయం సాధిస్తే.. బిహార్లో బీజేపీతో కలిపి కూటమి 24 స్థానాల్లో గెలిచింది. ఈ రెండు రాష్ట్రాలే ఎన్డీయే కూటమి ఆధిక్యంలోకి రావడానికి కారణమైంది. ఇక, మధ్యప్రదేశ్, ఢిల్లీల్లో బీజేపీ క్లీన్ స్వీప్ చేయగా.. ఒడిసా, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, అసోం, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్, త్రిపురల్లో బీజేపీ తన పట్టును నిలబెట్టుకుంది. తెలంగాణలో గతంతో పోలిస్తే రెట్టింపు సీట్లను సాధించింది. ఈసారి దక్షిణాదిపై ప్రత్యేకంగా కన్నేసిన బీజేపీ తమిళనాడులో సిటింగ్ సీటును కోల్పోయినా.. కమ్యూనిస్టుల కంచుకోట కేరళలో కాలుమోపింది. ఇక్కడి త్రిసూర్‌లో సినీ నటుడు సురేశ్ గోపీ బీజేపీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. అదే సమయంలో, కూటమి భాగస్వామిగా పోటీ చేసి ఏపీలో మూడు సీట్లు గెలిచినా.. కర్ణాటకలో ఎనిమిది స్థానాలను కోల్పోయింది. ఇక, ఈ ఎన్నికలకు సంబంధించి బీజేపీ పూర్తిస్థాయిలో ఆనందపడే సందర్భం ఒడిసాలో అధికారంలోకి రావడం.. అక్కడ ఎంపీ సీట్లలోనూ మెజారిటీ సాధించడమే!

మోదీని దెబ్బ తీసిన అంశాలివే

ఈసారి ఎన్నికల్లో 400కుపైగా సీట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నా 300 కూడా దాటలేదు! 'మోదీ గ్యారెంటీ' అంటే నూటికి నూరు శాతం జరిగేదని చెప్పుకున్నా సీట్లు పెరగలేదు. సరికదా.. గతంతో పోలిస్తే తగ్గాయి. ఇంకా చెప్పాలంటే, గుజరాత్ ముఖ్యమంత్రిగా, ప్రధానిగా మోదీ హయాంలో బీజేపీ మేజిక్ మార్కును దాటకపోవడం ఇదే మొదటిసారి! ఇందుకు కారణాలపై ఇప్పుడు విస్తృతంగా చర్చలు జరుగుతున్నాయి. నిజానికి, పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీపై వ్యతిరేకత ఉండడం సహజమే. దీనికితోడు, ఈసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను మారుస్తామని ఆ పార్టీ ఎంపీ ప్రకటించడం బీజేపీని దెబ్బతీసిందని విశ్లేషకులు చెబుతున్నారు. సీబీఐ, ఈడీలను అడ్డు పెట్టుకుని పార్టీలను విచ్ఛిన్నం చేయడం, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం ప్రజాగ్రహానికి కారణమైందని విశ్లేషిస్తున్నారు. ముస్లిములపై ఒంటి కాలిపై దాడి చేయడం, వారి రిజర్వేషన్లను రద్దు చేసి ఇతర వర్గాలకు ఇస్తామని చెప్పడంతో ముస్లిములంతా ఇండి కూటమి అభ్యర్థులకు ఓటు వేశారని అంటున్నారు. పెట్రోల్, గ్యాస్ ధరలతోపాటు సామాన్యుల నిత్యావసరాలపైనా జీఎస్టీ బాదుడు ప్రభావం చూపిందని అంటున్నారు. ఇక, వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టినా.. ధరాభారంతో సామాన్యులకు వాటిని దూరం చేయడం అసంతృప్తికి మరో కారణంగా విశ్లేషిస్తున్నారు. తాము మళ్లీ అధికారంలోకి వస్తే స్టాక్ మార్కెట్ పరుగులు తీస్తుందని, ఇప్పుడే పెట్టుబడులు పెట్టుకోండని అమిత్ షా కొద్ది రోజుల కిందట ప్రకటించారు. అందుకు అనుగుణంగానే ఎగ్జిట్ పోల్స్‌తో ఒక్కసారిగా భారీ కెరటంగా ఎగసిన స్టాక్ మార్కెట్ ఎగ్జాట్ పోల్స్‌తో ఒక్కసారిగా పడిపోయింది. ఎగ్జిట్ పోల్స్‌తో 2500 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్.. ఎన్నికల ఫలితాల్లో సంకీర్ణ ఫలితాలను చూసి ఏకంగా ఒక్కరోజులోనే 4300 పాయింట్లకుపైగా పడిపోయింది. ఒక సందర్భంగా స్టాక్ మార్కెట్ అల్లకల్లోలంగా మారింది. మదుపరులు ఒక్క రోజులోనే 30 లక్షల కోట్ల రూపాయలు నష్టపోయారని అంచనా. చివరిగా.. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఏకంగా 64 కోట్ల మందికిపైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్న ఎన్నికల పండుగను విజయవంతంగా నిర్వహించిన ఎన్నికల కమిషన్ తీరు అభినందనీయం!!

13 మంది కేంద్ర మంత్రుల ఓటమి

న్యూఢిల్లీ, జూన్ 4: ఒకరు, ఇద్దరు కాదు.. లోక్‌సభ ఎన్నికల్లో 13 మంది కేంద్ర మంత్రులు పరాజయం పాలయ్యారు. వీరిలో ప్రముఖులైన స్మృతీఇరానీ (అమేఠీ), అర్జున్ ముండా (కుంతీ), రాజీవ్ చంద్రశేఖర్ (తిరువనంతపురం) ఉన్నారు. 2021లో యూపీలోని లఖింపూర్‌ఖేరీ హింస కేసుతో వివాదాస్పదమైన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా తేనీ (ఖేరీ), బెంగాల్ ఉత్తర ప్రాంతంలో బీజేపీ ప్రముఖుడైన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నితీశ్ ప్రామాణిక్ (కూచ్‌బెహార్) ఓడిపోయారు. సంజీవ్ బల్యాన్ యూపీలోని ముజఫర్‌నగర్‌లో, తెలంగాణ సరిహద్దున ఉండే కర్ణాటకలోని బీదర్‌లో భగవంత్ ఖుబాలనూ ఓటమి పలకరించింది. బెంగాల్‌లోని బంకూరాలో విద్యాశాఖ సహాయ మంత్రి సుభాస్ సర్కార్, రాజస్థాన్ బర్మేర్‌లో వ్యవసాయ శాఖ సహాయ మంత్రి కైలాష్ చౌదరి ఓడిపోయారు.

రాష్ట్రాల వారీగా కూటమిలకు సీట్లు

రాష్ట్రం	సీట్లు	ఎన్డీయే	ఇండియా	ఇతరులు
ఉత్తరప్రదేశ్	80	37	43	0
మహారాష్ట్ర	48	17	30	1
వెస్ట్ బెంగాల్	42	12	30	0
బిహార్	40	30	9	1
తమిళనాడు	39	0	38	1
మధ్యప్రదేశ్	29	29	0	0
కర్ణాటక	28	19	9	0
గుజరాత్	26	25	1	0
ఆంధ్రప్రదేశ్	25	21	0	4
రాజస్థాన్	25	14	10	1
ఒడిశా	21	20	1	0
కేరళ	20	1	18	1
తెలంగాణ	17	8	8	1
ఝార్ఖండ్	14	8	5	1
అసోం	14	11	3	0
పంజాబ్	13	0	10	3
ఛత్తీస్‌గఢ్	11	10	1	0
హరియాణా	10	5	5	0
ఢిల్లీ	7	7	0	0
ఉత్తరాఖండ్	5	5	0	0
జమ్మూకశ్మీర్	5	2	0	3
హిమాచల్	4	4	0	0
గోవా	2	1	1	0
మణిపూర్	2	0	2	0
మేఘాలయా	2	0	1	1
త్రిపుర	2	2	0	0
దాద్రా	2	1	0	1
సిక్కిం	1	1	0	0
అండమాన్	1	1	0	0
చండీగఢ్	1	0	1	0
లద్దాఖ్	1	0	0	1
లక్షద్వీప్	1	0	1	0
పుదుచ్చేరి	1	0	1	0
మిజోరం	1	0	0	1
నాగాలాండ్	1	0	1	0
అరుణాచల్	2	2	0	0
మొత్తం	543	293	233	17



మోదీని ప్రజలు తిరస్కరించారు

బీజేపీ పాలనపై ప్రజల్లో అసంతృప్తి.. అదానీతో మోదీకి అవినీతి సంబంధాలు

- రాజ్యాంగాన్ని కాపాడేందుకే పోరాడాం
- టీడీపీ,జేడీయూ మా పాత మిత్రులు: రాహుల్
- నేడు ఇండియా కూటమి పక్షాల భేటీ

న్యూఢిల్లీ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగంపై మోదీ, అమిత్ షా దాడిని ప్రజలు తిరస్కరించారని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అన్నారు. మోదీ, అమిత్ షాను వద్దని దేశం స్పష్టం చేసిందని, పదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ నేతల తీరుపై సంతృప్తిగా లేమని ప్రజలు తెల్చేశారని పేర్కొన్నారు. అలాగే, మోదీ, అదానీ ఒకటే అని ప్రజలకు అర్థమైపోయిందని, మోదీ ప్రధానిగా లేకపోతే అదానీ కూడా ఉండలేరని స్టాక్‌మార్కెట్ సూచీలు చెబుతున్నాయన్నారు. అదానీ, మోదీకి అవినీతి సంబంధాలున్నాయని ఆరోపించారు. మంగళవారం సాయంత్రం ఇక్కడ కాంగ్రెస్ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు ఖర్గే, సోనియాగాంధీ, జైరాం రమేశ్‌లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. "రాజ్యాంగాన్ని కాపాడేందుకే ఈ ఎన్నికల్లో పోరాడాం. మోదీ ప్రభుత్వం మా బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసినప్పుడు, ముఖ్యమంత్రులను జైల్లో పెట్టినప్పుడు, పార్టీలను విచ్ఛిన్నం చేసినప్పుడు దేశ ప్రజలు ఐక్యంగా పోరాడతారని నేను భావించాను. ఇది నిజమని లోక్‌సభ ఎన్నికల ఫలితాలతో రుజువైంది. ఈ పోరాటంలో దేశంలోని నిరుపేదలు, వెనుకబడిన వర్గాలు ఇండియా కూటమికి అండగా నిలబడ్డాయి" అని రాహుల్ గాంధీ అన్నారు. కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు తమ పాత మిత్రులైన జేడీయూ, టీడీపీలను సంప్రదించే అంశంపై ఇండియా కూటమి నేతలు సమావేశమై నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. అందుకోసం బుధవారం సాయంత్రం ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలతో సమావేశం కానున్నట్లు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణపై ఇందులో చర్చించనున్నట్లు తెలిపారు. మిత్రపక్షాల అభిప్రాయం అడగకుండా ఏమీ మాట్లాడబోమని స్పష్టం చేశారు. కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 272 ఎంపీ సీట్లకు దూరంగా ఉన్న బీజేపీ కేవలం అతిపెద్ద పార్టీగానే అవతరించనుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కేవలం ఒక రాజకీయ పార్టీకి వ్యతిరేకంగా ఇండియా కూటమి, కాంగ్రెస్ పార్టీ పోటీ చేయలేదని పేర్కొన్నారు. బీజేపీతో పాటు ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలకు వ్యతిరేకంగా ఎన్నికల్లో పోరాడామని చెప్పారు. ప్రజలకు రాహుల్ కృతజ్ఞతలు తెలిపారు.

మా పోరాటం ఇంకా ముగియలేదు: ఖర్గే

సార్వత్రిక ఎన్నికల ఫలితాల తీరును ప్రజలు, ప్రజాస్వామ్య విజయంగా కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే అభివర్ణించారు. ప్రజాతీర్పును అంగీకరిస్తామని స్పష్టం చేశారు. బీజేపీ ఒక వ్యక్తి, ఒకే ముఖంపై ఓట్లు అడుగగా, ప్రజలు తీర్పు మోదీకి వ్యతిరేకంగా ఇచ్చారని తెలిపారు. మోదీ నైతికంగా ఓడిపోయారన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోపై మోదీ ప్రచారం చేసిన అబద్ధాలను ప్రజలు తిప్పికొట్టారని పేర్కొన్నారు. తమ పోరాటం ఇంకా ముగియలేదని, రాబోయే రోజుల్లో ప్రజల హక్కులు, దేశ భద్రత, రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అందరం పోరాడాలని ఖర్గే పిలుపునిచ్చారు. కాగా, ఇండియా కూటమిలోకి రావాలంటూ బిహార్ సీఎం నితీశ్, టీడీపీ అధినేత చంద్రబాబుతో కాంగ్రెస్, ఇతర పార్టీల నేతలు చర్చలు జరుపుతున్నట్లు శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే ముంబైలో తెలిపారు.

నేడు ఎన్డీయే భేటీ!

న్యూఢిల్లీ, మే 4: ఢిల్లీలో బుధవారం ఎన్డీయే పక్షాలు భేటీకానున్నాయి. బీజేపీ సొంతంగా మ్యాజిక్ ఫిగర్ అయిన 272 సీట్లు సాధించలేకపోవడంతో మిత్రపక్షాల మద్దతుతోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది! ఈ క్రమంలో బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆధ్వర్యంలో ఎన్డీయే పక్షాలు కీలక సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే టీడీపీకి 16, జేడీయూకు 12 సీట్లు రావడంతో సమావేశంలో టీడీపీ అధినేత చంద్రబాబు, జేడీయూ చీఫ్ నితీశ్ కీలకం కానున్నారు. ఇప్పటికే బాబుకు ప్రధాని మోదీ ఫోన్ చేసి మాట్లాడారు. ఈనెల 9న ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో ఆ కార్యక్రమానికి తాను హాజరవుతానని బాబుకు మోదీ చెప్పారు. కాగా సాధారణ మెజారిటీకి ఇండియా కూటమి 40 సీట్ల దూరంలో నిలిచిపోయిన నేపథ్యంలో మంగళవారం బాబు, నితీశ్‌కు ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ ఫోన్ చేసి మాట్లాడినట్లుగా వార్తలొచ్చాయి. ఈ వార్తలను పవార్ ఖండించారు. తాను బాబుతో గానీ, నితీశ్‌తో గానీ మాట్లాడలేదని చెప్పారు.

తెలంగాణలో కారు జీరో

- చెరో 8 స్థానాల్లో బీజేపీ, కాంగ్రెస్ గెలుపు
- అసదుద్దీన్ ఒవైసీదే హైదరాబాద్

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

కమలం వికసించింది.. కాంగ్రెస్ మురిసింది.. గులాబీ వాడింది. తెలంగాణలో కమలం, హస్తం పార్టీలు ఫిఫ్టీ ఫిఫ్టీ షేరింగ్ సాధించాయి. ఓట్లు, సీట్లలో బీజేపీ ప్రభంజనం సృష్టించింది. నాలుగు నుంచి ఎనిమిది సీట్లకు పెరగడంతోపాటు ఓట్ల శాతమూ 21 శాతానికి ఎగబాకింది. అధికార కాంగ్రెస్ కూడా 8 సీట్లలో విజయకేతనం ఎగరేసింది. పదేళ్లపాటు రాష్ట్రంలో చక్రం తిప్పిన బీఆర్ఎస్ మాత్రం ఈసారి బొక్కబోర్లా పడింది. ఒక్క సీటును కూడా సాధించలేక చతికిలపడింది. ఓట్ల శాతమూ దారుణంగా తగ్గిపోయింది. మొత్తంగా లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు విలక్షణ తీర్పు ఇచ్చారు. కేంద్రంలోని అధికార బీజేపీ, రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్‌లకు చెరో ఎనిమిది సీట్లు ఇచ్చి సమధర్మం పాటించారు. మొత్తం 17 ఎంపీ స్థానాలకుగాను కాంగ్రెస్ 8, బీజేపీ 8 స్థానాల్లో విజయకేతనం ఎగురవేయగా, ఎంఐఎం ఎప్పటిలాగే తన ఏకైక స్థానాన్ని నిలబెట్టుకుంది. బీఆర్ఎస్ గెలవలేక జీరోగా మిగిలిపోయింది. అంతేకాదు.. ఏకంగా ఏడు స్థానాల్లో గులాబీ పార్టీ అభ్యర్థులు డిపాజిట్ కోల్పోయారు. నల్లగొండ, భువనగిరి, ఖమ్మం, మహబూబాబాద్, నాగర్‌కర్నూల్, వరంగల్, జహీరాబాద్, పెద్దపల్లి స్థానాలను కాంగ్రెస్ గెలుచుకోగా, సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల, మెదక్, మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. హైదరాబాద్ స్థానంలో ఆ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ వరుసగా ఐదోసారి గాలిపటాన్ని ఎగరేశారు. దేశంలోనే అత్యధిక సంఖ్యలో ఓటర్లు కలిగిన మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునితామహేందర్‌రెడ్డిపై 3,91,475 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలూ ఉన్నా.. ఆ పార్టీకి డిపాజిట్ దక్కలేదు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి గంగాపురం కిషన్‌రెడ్డి రెండోసారి పాగా వేశారు. ఆయన తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌పై దాదాపు 52,792 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. మహబూబ్‌నగర్ పార్లమెంటు స్థానం బీజేపీ అభ్యర్థి డీకే అరుణ విజయకేతనం ఎగురవేశారు. ఫలితంపై చివరిదాకా ఉత్కంఠ కొనసాగిన ఈ స్థానంలో ఆమె తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిపై 4500 ఓట్ల స్వల్ప మెజారిటీతో గెలుపొందారు. కరీంనగర్‌లో బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ వరుసగా రెండోసారి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుపై 2,25,209 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ 2,82,163 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమయ్యారు. ఆదిలాబాద్ గడ్డపై బీజేపీ మరోసారి సత్తా చాటింది. ఆ పార్టీ అభ్యర్థి గోడం నగేష్ తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణపై 90,932 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. నల్లగొండ ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి 5,59,905 ఓట్ల మెజారిటీతో రాష్ట్రంలోనే అతిపెద్ద విజయాన్ని నమోదు చేసుకున్నారు.

కన్నడనాట కమలం హవా

బెంగళూరు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ హవా కొనసాగింది. మంగళవారం వెలువడిన ఫలితాల్లో కమలం పార్టీ 17 స్థానాలు కైవసం చేసుకోగా.. మిత్రపక్షం జేడీఎస్‌కు 2 దక్కాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ 9 స్థానాలకు పరిమితమైంది. కర్ణాటకపై బీజేపీ, కాంగ్రెస్ అగ్రనేతలు పెట్టుకున్న ఆశలు కొంతమేర ఫలించాయి. బీజేపీకి గతంతో పోలిస్తే దెబ్బ పడింది. బెంగళూరు, మైసూరు రీజియన్, తీర ప్రాంత జిల్లాలతోపాటు ఉత్తర కర్ణాటకలోనూ బీజేపీ ప్రాబల్యం చాటుకున్నా 8 స్థానాలు తగ్గడం జాతీయస్థాయిలోనూ వెనుకబాటుకు కారణమైంది. ఇదిలా ఉండగా, కర్ణాటకలో సిట్టింగులలో ఏడుగురు మాత్రమే విజయం సాధించగా వారంతా బీజేపీకి చెందినవారే. అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి ఆరుగురు మంత్రుల వారసులు బరిలో నిలవగా ముగ్గురు విజయం సాధించారు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి ధారవాడ నుంచి, మరో కేంద్ర మంత్రి శోభాకరంద్లాజె బెంగళూరు ఉత్తర నుంచి గెలిచారు. మాజీ సీఎంలు బసవరాజ్ బొమ్మై హావేరి నుంచి, జగదీశ్ శెట్టర్ బెళగావి నుంచి, జేడీఎస్‌కు చెందిన కుమారస్వామి మండ్య నుంచి గెలుపొందారు. శాసనసభ ఎన్నికల్లో తిరుగులేని మెజారిటీతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ అదే ఊపుతో కనీసం 15 నుంచి 20 స్థానాలు సాధిస్తామని భావించగా 9 స్థానాలతోనే సరిపెట్టుకుంది.





విశ్వసనీయత కోల్పోయిన మోదీ: మమత

కోల్‌కతా, జూన్ 4: ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినందున నైతిక బాధ్యత వహించి ప్రధాని మోదీ పదవికి రాజీనామా చేయాలని పశ్చిమ బెంగాల్ సీఎం మమత డిమాండు చేశారు. అయోధ్యలో ఓటమే ఇందుకు రుజువని వ్యాఖ్యానించారు. "ప్రధాని మోదీకి మెజార్టీ సీట్లు దక్కనందుకు సంతోషపడుతున్నా. ఆయన విశ్వసనీయత కోల్పోయారు. 400కుపైగా సీట్లు సాధిస్తామంటూ ఆయన చెప్పిన మాట నిజం కానందున వెంటనే పదవికి రాజీనామా చేయాలి. మోదీ, అమిత్ షాలు ఎంతో సొమ్ము వెచ్చించినా ఇండియా కూటమి గెలిచింది" అని వ్యాఖ్యానించారు.

లోకం తీరు



ఎందరో నంబర్ వన్‌లు!

నీట్-యూజీలో 67 మందికి ప్రథమ ర్యాంకు

- వీరికి 99.997129 పర్సంటైల్ స్కోర్
- వీరిలో 14 మంది అమ్మాయిలు
- ఏపీ నుంచి నలుగురు అబ్బాయిలు
- నీట్‌లో 56.4% మంది ఉత్తీర్ణత

న్యూఢిల్లీ, హైదరాబాద్, జూన్4 (ఆంధ్రజ్యోతి): వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల కోసం ఉద్దేశించిన జాతీయ స్థాయి నీట్-యూజీ పరీక్షల ఫలితాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఏకంగా 67 మంది అభ్యర్థులకు మొదటి ర్యాంకు వచ్చింది. మంగళవారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఈ ఫలితాలను ప్రకటించింది. ఈ సందర్భంగా ఎన్టీఏ సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ "ఈ పరీక్షలో 67 మందికి 99.997129 పర్సంటైల్ స్కోర్ వచ్చింది. అంటే వాళ్లందరికీ ఆల్ ఇండియా స్థాయి ప్రథమ ర్యాంకు వచ్చినట్టే. టై-బ్రేకింగ్ సూత్రాన్ని అనుసరించి మెరిట్ లిస్ట్ రూపొందించాం. బయాలజీలో ఎక్కువ మార్కులు, అధిక పర్సంటైల్ స్కోర్ వచ్చిన వారికి ప్రాధాన్యం ఇచ్చాం. అనంతరం కెమిస్ట్రీ, ఫిజిక్స్‌లో వచ్చిన మార్కులను పరిగణనలోకి తీసుకున్నాం. రాసిన ప్రశ్నల్లో తప్పు జవాబులు, సరైన జవాబుల నిష్పత్తిని పరిశీలించాం. తొలుత అన్ని సబ్జెక్టులు, తర్వాత బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్‌లో సాధించిన ఈ నిష్పత్తిని గమనించి ప్రిఫరెన్స్‌లు ఇచ్చాం" అని పేర్కొన్నారు. ఆల్ ఇండియా మొదటి ర్యాంకు పొందిన వారిలో 14 మంది అమ్మాయిలు ఉన్నారు. రాష్ట్రాలవారీగా పరిశీలిస్తే గరిష్ఠంగా రాజస్థాన్ నుంచి 11 మంది, తమిళనాడు నుంచి 8 మంది, మహారాష్ట్ర నుంచి ఏడుగురు ఈ ర్యాంకును పొందారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కస్తూరి సందీప్ ఎచౌదరి, గట్టు భానుతేజ సాయి, పవన్ కుమార్ రెడ్డి, వడ్లమూడి ముకేష్ చౌదరి కూడా ఈ ర్యాంక్ పొందారు.

తెలంగాణకు చెందిన అనురన్ ఘోష్‌కు 77వ ర్యాంకు సాధించారు. నీట్-యూజీలో మొత్తం 56.4 శాతం మంది అర్హత సాధించారు. రికార్డు స్థాయిలో 24.06 లక్షల మంది పరీక్షలు రాశారు. గత ఏడాది 56.2% మంది అర్హత సాధించడం గమనార్హం. క్వాలిఫై అయిన వారిలో 5,47,036 మంది బాలికలు, 7,69,222 మంది బాలురు, పది మంది ట్రాన్స్‌జెండర్లు మొత్తం 13,16,268 మంది ఉన్నారు. గత నెల 5వ తేదీన ఈ పరీక్షలు జరగగా నెల రోజుల్లోనే ఫలితాలు వెలువడ్డాయి. తెలుగు సహా 13 భాషల్లో పరీక్షలు నిర్వహించారు. దేశంలో 540కిపైగా వైద్య కళాశాలలు ఉండగా, 80వేలకుపైగా సీట్లు ఉన్నాయి. క్వాలి ఫై అయిన 13,16,268 మంది అభ్యర్థుల్లో 3,33,932 మంది జనరల్ కేటగిరీ, 6,18,890 మంది ఓబీసీ కేటగిరీ, 1,78,738 మంది ఎస్సీ, 68,479 మంది ఎస్టీ, 1,16,229 మంది ఈడబ్ల్యూఎస్, 4,120 మంది దివ్యాంగ కేటగిరీల అభ్యర్థులున్నారు. ఈ ఏడాది అన్ని వర్గాల వారికి క్వాలిఫయింగ్ మార్కుల్లో పెరుగుదల కనిపించింది. అన్ రిజర్వుడు కేటగిరీల వారికి గత ఏడాది క్వాలిఫయింగ్ మార్కులు 720-137 మధ్య ఉండగా, ఈ ఏడాది అది 720-164కు పెరిగింది. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీల వారికి గత ఏడాది 136-107 మధ్య క్వాలిఫయింగ్ మార్కులు ఉండగా ఈసారి అది 163-129కి పెరిగింది. రాష్ట్రాలవారీగా పరిశీలిస్తే ఉత్తరప్రదేశ్‌లో ఎక్కువ శాతం మంది అభ్యర్థులు క్వాలిఫై అయ్యా రు. ఆ తరువాతి స్థానాల్లో మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడు ఉన్నాయి. అర్హత సాధించిన అభ్యర్థులంతా సంబంధిత రాష్ట్రాల కౌన్సెలింగ్ అథారిటీల వద్ద తగిన ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. నేషనల్ మెడికల్ కమిషన్, డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలు, అభ్యర్థులు తమ ఆన్‌లైన్ దరఖాస్తుల్లో సమర్పించిన సమాచారం ఆధారంగా ఫలితాలను ప్రకటించినట్టు ఎన్టీఏ సీనియర్ అధికారి తెలిపారు.

నీట్ కటాఫ్ 164..

ఈసారి జనరల్ అభ్యర్థులందరికీ 164 మార్కులను నీట్ కటాఫ్‌గా నిర్ణయించగా.. రిజర్వేషన్ అభ్యర్థులకు 129 మార్కులను కటాఫ్‌గా పెట్టారు. 11,65,904 మంది 720-164 మధ్య మార్కులుసాధించగా, 1,50,364 మంది 163-129 మధ్య స్కోర్ చేసినట్లు ఎన్టీఏ వెల్లడించింది.

ఎక్స్‌టెన్షన్ వినతిని ఆపండి

- బేవరేజెస్ ఎండీ వాసుదేవరెడ్డి

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా నాలుగున్నరేళ్లు విధులు నిర్వర్తించిన ఐఆర్‌టీఎస్ అధికారి డీ వాసుదేవరెడ్డి రాష్ట్రం వదిలి మాతృశాఖకు వెళ్లిపోయేందుకు రెడీ అవుతున్నారు. 2019లో డెప్యుటేషన్‌పై వచ్చిన ఆయన ఎన్నికల ముందు వరకూ కార్పొరేషన్ ఎండీగా పనిచేశారు. ఆరోపణలు రావడంతో ఆయన్ను ఈసీ బదిలీ చేసింది. మరోసారి డెప్యుటేషన్ పొడిగించేందుకు కేంద్రానికి లేఖ రాయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇటీవల కోరారు. అయితే మంగళవారం 'నా వినతిని పక్కనపెట్టండి. కొనసాగింపు లేఖ కేంద్రానికి పంపొద్దు' అని జీఏడీ అధికారులకు ఫోన్ చేశారు.

కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుని ఈ సార్వత్రిక ఎన్నికల్లో చెరో ఎంపీ, ఎనిమిదేసి అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసిన ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఒక్క స్థానంలో కూడా గెలవలేకపోయాయి. పోటీ చేసిన ఏ స్థానంలోనూ, ఏ అభ్యర్థికీ కనీసం డిపాజిట్ కూడా దక్కలేదు.



నీట్ ఫలితాల్లో శ్రీ చైతన్య సరికొత్త రికార్డు: డైరెక్టర్ సుష్మ

హైదరాబాద్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి) : నీట్-2024 ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల్లో శ్రీ చైతన్య సరికొత్త రికార్డు సృష్టించిందని శ్రీ చైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ తెలిపారు. 720కి 720 మార్కులతో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 9 ఫస్ట్ ర్యాంకులు ఒక్క శ్రీ చైతన్యనే సొంతం చేసుకుందన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి 720కి 720 మార్కులతో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 3 మొదటి ర్యాంకులు శ్రీ చైతన్య సాధించిందన్నారు. టాప్ ర్యాంకుల్లోనూ, టోటల్ ర్యాంకుల్లోనూ తిరుగులేని అగ్రస్థానంతో శ్రీచైతన్య దూసుకెళ్లిందని ఆమె తెలిపారు. ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 1వ ర్యాంకు వి. కల్యాణ్, పి. పవన్ కుమార్ రెడ్డి, ముఖేష్ చౌదరి, జి. భానుతేజసాయి, ఇరాన్ ఖ్వాజీ, దర్శ్ పగ్దార్, ఇసా కొఠారి, ఆదర్శ్ సింగ్ మోయల్, అమీనా ఆరిఫ్ కడివాలా.. ఇలా ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 9 ఫస్ట్ ర్యాంకులు సాధించి నీట్‌లో ఎప్పటికీ శ్రీ చైతన్యదే ఆధిపత్యం అని మరోసారి నిరూపించిందని డైరెక్టర్ సుష్మ తెలిపారు.

నీట్ ఫలితాల్లో నారాయణ విద్యాసంస్థల విజయ పరంపర

హైదరాబాద్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి) : నీట్-2024 ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. 720కి 720 మార్కులతో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీల్లో 8 ఫస్ట్ ర్యాంకులు సాధించి నారాయణ తన అధిపత్యాన్ని కొనసాగించింది. సామ్ శ్రేయాస్ జోసెఫ్ ఆల్ ఇండియా 1వ ర్యాంకుతో సంచలన విజయం నమోదు చేసుకున్నారు. ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో కె. సందీప్ చౌదరి, షాహ్, పి. ఆదిత్య కుమార్, శశాంక్ శర్మ, ఈషా కొఠారి, ప్రాచిత, దర్శ్ పగ్దార్ ఇలా మొత్తం 8 మంది నారాయణ విద్యార్థులు ఫస్ట్ ర్యాంకులు సాధించి ఆల్‌టైమ్ రికార్డు సాధించారని నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్లు డా. పి. సింధూర నారాయణ, పి. శరణి నారాయణ తెలిపారు. అలాగే 715 మార్కులు సాధించిన వారిలో 13 మంది నారాయణ విద్యార్థులు ఉడగా.. 710 మార్కులు సాధించిన వారిలో 20 మంది నారాయణ విద్యార్థులు ఉన్నారన్నారు. జాతీయ స్థాయిలో మొదటిసారిగా మూడుసార్లు ఏఐపీయంటీ ఆల్ ఇండియా ఫస్ట్‌ర్యాంకు సాధించిన ఘనత ఒక్క నారాయణ విద్యా సంస్థదేనని గుర్తు చేశారు.


నీట్-2024 ఫలితాలలో భాష్యం మెడెక్స్ విజయభేరి

గుంటూరు(విద్య), జూన్ 4: జాతీయస్థాయిలో మెడికల్ కళాశాలల్లో ప్రవేశం కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన (జాతీయ అర్హత పరీక్ష) నీట్-2024 ఫలితాలలో భాష్యం మెడెక్స్ విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరులోని మెయిన్ క్యాంపస్‌లో విద్యార్థులను ఆయన అభినందించారు. రామకృష్ణ మాట్లాడుతూ భాష్యం మెడెక్స్ విద్యార్థి ఎం. సాయి జస్వంత్ రెడ్డి ఆలిండియా సెకెండ్ మార్కు (715)తో ఓపెన్ కేటగిరిలో 90వ ర్యాంక్ సాధించాడన్నారు. అదేవిధంగా వివిధ కేటగిరిలలో టి. ముని కార్తీక్ 710 మార్కులతో 55వ ర్యాంక్, ఎస్. ప్రణయ్ విక్టర్ 700 మార్కులతో 51వ ర్యాంకు, 52 మంది విద్యార్థులు 600లు ఆపైన మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. కేవలం ఒక్క బ్రాంచి నుంచే 118 మంది విద్యార్థులు ఫ్రీ మెడికల్ సీట్లు సాధించగల ర్యాంకులు పొందడం భాష్యంకే గర్వకారణమన్నారు. ఇంతటి అద్భుత ఫలితాలకు పాఠశాల స్థాయి నుంచే మెడిఐయిమ్స్ కరిక్యులమ్ కారణమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను అధ్యాపకులను, అధ్యాపకేతర సిబ్బందిని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, డైరెక్టర్ హనుమంతరావు, ప్రిన్సిపల్ బి. హరిబాబులు అభినందించారు.

నీట్ ఫలితాల్లో చరిత్ర సృష్టించిన శ్రీ గోసలైట్స్ మెడికల్ అకాడమీ

హైదరాబాద్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి) : నీట్-2024 ఫలితాల్లో విజయవాడ శ్రీ గోసలైట్స్ మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని చైర్మన్ నరేంద్ర బాబు తెలిపారు. నీట్ పరీక్ష ప్రవేశపెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాల్లో లాంగ్ టర్మ్ కోచింగ్‌తో 700కుపైగా మార్కులు సాధించిన మొదటి విద్యా సంస్థగా శ్రీ గోసలైట్స్ చరిత్ర సృష్టించిందన్నారు. ఈ సంవత్సరం 700కుపైగా మార్కులు లాంగ్ టర్మ్‌లో ముగ్గురు విద్యార్థులు సాధించగా, ఇంటర్ డైరెక్ట్‌గా ఐదుగురు విద్యార్థులు సాధించారని వెల్లడించారు. 520 మంది విద్యార్థులు 600కుపైగా మార్కులు సాధించారని తెలిపారు. విజయవాడ నుంచి ఒకే ఒక్క బ్రాంచ్‌తో స్థాపించిన శ్రీ గోసలైట్స్ మెడికల్ అకాడమీ తొలి ఏడాదిలో నీట్-2021లో 724 ఫ్రీ మెడికల్ సీట్లు, నీట్-2022లో 1,013 ఫ్రీ మెడికల్ సీట్లు, 2023లో 1,237 ఫ్రీ మెడికల్ సీట్లు సాధించగా ఈసారి సుమారు 1500కుపైగా ఫ్రీ మెడికల్ సీట్లు సాధించే అవకాశం ఉందని శ్రీ గోసలైట్స్ మెడికల్ అకాడమీ చైర్మన్ నరేంద్ర బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

నీట్ ఫలితాల్లో ఎస్సార్ ప్రభంజనం



శ్రుతికీర్తి, హర్షిత

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 4 : నీట్ ఫలితాల్లో ఎస్సార్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు ఎస్సార్ విద్యా సంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి తెలిపారు. నీట్‌లో 720 మార్కులకు గాను కె.శృతికీర్తి 662 మార్కులు సాధించగా, పి.హర్షిత 652 మార్కులు సాధించారన్నారు. అలాగే కె.రమేష్ 630, ఎం.కీర్తి 626, టి.శాలిని 621, వి.సాయిప్రసాద్ 621 మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డితో కలిసి వరదారెడ్డి విద్యార్థులను అభినందించారు.

అడ్వకేట్ జనరల్ శ్రీరామ్ రాజీనామా

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అడ్వకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్ తన పదవికి రాజీనామా చేశారు. శాసన సభ ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలైన నేపథ్యంలో ఆయన మంగళవారం తన రాజీనామా లేఖను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డికి పంపించారు.





భారీగా పడిపోయిన మోదీ మెజారిటీ

లఖ్‌నవూ, జూన్ 4: ఉత్తరప్రదేశ్‌లోని వారాణసీ నుంచి హ్యాట్రిక్ విజయం సాధించిన నరేంద్ర మోదీకి ఈసారి మెజారిటీ భారీగా పడిపోయింది. మంగళవారం వెలువడిన ఫలితాల్లో తన సమీప ప్రత్యర్థి అజయ్ రాయ్‌పై మోదీ 1,52,513 (13.5%) ఓట్ల మెజారిటీ సాధించారు. తొలి రౌండ్లలో మోదీ వెనుకంజలో ఉండి ఆ తర్వాత పుంజుకోవడం గమనార్హం. అలాగే 2014, 2019 ఎన్నికలతో పోల్చితే ఈసారి మోదీ మెజారిటీ ఘోరంగా పడిపోయింది. 2014లో ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్‌పై 3,71,784 (35.14%) ఓట్ల తేడాతో, 2019లో ఎస్పీ అభ్యర్థి షాలినీ యాదవ్‌పై 4,79,505 (45.2%) ఓట్ల మెజారిటీతో గెలిచిన మోదీ ఈసారి కేవలం 1,52,513(13.5%) మెజారిటీ సాధించడం గమనార్హం.

ఇండోర్‌లో 'డబుల్' రికార్డ్

» బీజేపీకి అత్యధికంగా 11.75 లక్షల మెజార్టీ



భోపాల్, జూన్ 4: మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నియోజకవర్గం ఒకేసారి రెండు భారీ రికార్డులను సృష్టించింది. ఇక్కడి విజేతకు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 11.75 లక్షల ఆధిక్యం వచ్చింది. పోలైన ఓట్లలో 'నోటా' రెండో స్థానం పొందడం గమనార్హం. ఇక్కడ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన శంకర్ లాల్వానీకి సమీప ప్రత్యర్థికన్నా 11,75,092 ఓట్ల మెజార్టీ లభించింది. ఆయనకు 12,26,751 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి బీఎస్పీకి చెందిన సంజయ్ సింగ్ సోలంకీకి 51,659 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఇక్కడ రెండో స్థానం నోటాకు లభించింది. నోటాకు ఏకంగా 2,18,674 ఓట్లు రావడం గమనార్హం. కాంగ్రెస్ చేసిన ప్రచారమే ఇందుకు కారణం. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అక్షయ్‌కాంత్ బామ్ చివరి నిమిషంలో పోటీ నుంచి తప్పుకొని బీజేపీలో చేరారు. ఇందుకు బీజేపీకి గుణపాఠం చెప్పేందుకు నోటాకు ఓటు వేయాలంటూ కాంగ్రెస్ పిలుపునిచ్చింది. ఇక టికాంగఢ్ (ఎస్సీ) నియోజకవర్గంలో కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ 4,03,312 మెజార్టీతో గెలుపొందారు. ఆయన వరుసగా ఎనిమిది సార్లు లోక్‌సభకు ఎన్నికకావడం గమనార్హం.

అమేఠీ విజేత కిశోరీ లాల్ శర్మ

న్యూఢిల్లీ, మే 4: "అమేఠీలో గెలవలేక ఓటమి భయంతో ఇక్కడి నుంచి పారిపోయాడు" అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై వ్యాఖ్యలు చేసిన బీజేపీ నాయకురాలు స్మృతీ ఇరానీని.. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ అనామక నేత అదే అమేఠీలో ఓడించి వార్తల్లో వ్యక్తిగా నిలిచారు. అతడే కిశోరీ లాల్ శర్మ. దాదాపు లక్ష ఓట్ల తేడాతో స్మృతీ ఇరానీని ఓడించిన శర్మ ప్రస్తుతం అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నారు.

అమిత్ షాకు 7 లక్షల మెజారిటీ

న్యూఢిల్లీ, మే 4: కేంద్ర హోం మంత్రి అమిత్ షా 7.44 లక్షల భారీ మెజారిటీ సాధించారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో అమిత్ షా తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి సోనాల్ పటేల్‌పై 7,44,716 ఓట్ల తేడాతో గెలుపొందారు. 2019 ఎన్నికల్లో ఇదే స్థానం నుంచి పోటీచేసిన షా 5.5 లక్షల ఓట్ల మెజారిటీ సాధించారు. ఇప్పుడు దాన్ని అధిగమించి రికార్డు సృష్టించారు.

నాగాలాండ్‌లో మళ్లీ కాంగ్రెస్ పాగా

» 20 ఏళ్ల తర్వాత తొలిసారిగా గెలిచిన వైనం

కొహిమా, మే 4: నాగాలాండ్‌లోని ఏకైక లోక్‌సభ స్థానంలో విజయం సాధించి కాంగ్రెస్ రికార్డు సృష్టించింది. ఇక్కడ 20 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ మళ్లీ ఖాతా తెరిచింది. ఆ పార్టీకి నాగాలాండ్ అసెంబ్లీలో సైతం గత ఇరవయ్యేళ్లుగా ప్రాతినిధ్యం లేదు. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత కాంగ్రెస్ అభ్యర్థి ఎస్.సుపోంగ్ మెరెన్ జమీర్.. తన ప్రత్యర్థి ఎన్డీఏ కూటమికి చెందిన ఎన్డీపీపీ అభ్యర్థి చంబెన్ ముర్రేపై 50,984 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం విశేషం.



కాంగ్రెస్‌కు రాహుల్ జవసత్వాలు

» సంక్షోభంలో పార్టీని నిలబెట్టిన నేత.. అవమానాలెదుర్కొంటూ అడుగులు
» భారత్‌జోడో యాత్రతో ప్రజల్లోకి.. పేదల పార్టీగా కాంగ్రెస్ ఇమేజీ పెంపు
» మేనిఫెస్టోలో ఆర్థిక, సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయానికి పెద్ద పీట
» బీజేపీతో రిజర్వేషన్లకు ముప్పు అంటూ ప్రచారం.. జనంపై ప్రభావం

కాంగ్రెస్.. పడి లేచింది. దేశ రాజకీయ రంగస్థలం నిజంగానే కాంగ్రెస్ ముక్త్ కాబోతోందా అనే పరిస్థితి నుంచి కోలుకొని ఉనికిని మరోసారి బలంగా చాటుకుంది. ఈ మార్పు వెనక ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కృషి కీలకం. వరుసగా రెండు లోక్‌సభ ఎన్నికల్లో (2014, 2019) కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయాలు చవి చూసింది. పార్టీ చరిత్రలోనే ఎన్నడూ లేనన్ని తక్కువ స్థానాలకు పరిమితమైంది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కని పరిస్థితి. అంతటి బలహీన స్థితిలో ఉన్న కాంగ్రెస్ అత్యంత బలవంతుడైన నరేంద్రమోదీని ఎదుర్కోవాల్సి రావడం రాహుల్‌కు విషమ పరీక్ష పెట్టాయి. కాంగ్రెస్ పార్టీ 139 ఏళ్ల చరిత్రలో రాహుల్‌గాంధీ ఎదుర్కొన్నంత తీవ్రమైన సవాళ్లను మరే నేతా ఎదుర్కోలేదంటే అతిశయోక్తి కాదు. రాహుల్ మాట్లాడిన ప్రతి మాటను బీజేపీ వాళ్లు ఎద్దేవా చేశారు. పప్పూ అంటూ వెక్కిరించారు. సోషల్ మీడియాలో ఒక జోకర్‌లా మార్చివేశారు. రాహుల్‌గాంధీని ఒక విఫలనేతగా, రాజకీయాల్లో ఆసక్తి లేని, సీరియస్‌నెస్ లేని నేతగా ప్రచారం చేశారు. ఇదిలా ఉండగా, మరోవైపు.. కేంద్రంలోని మోదీ సర్కార్ కాంగ్రెస్‌తోపాటు ఇతర విపక్షాలను బలహీనపర్చటంపై దృష్టి పెట్టింది. పార్టీలను చీల్చింది. విపక్ష ప్రభుత్వాలను గద్దె దించింది. అయితే, దేశ చరిత్రలో ఒకదశలో (ముఖ్యంగా ఇందిర హయాంలో) కాంగ్రెస్ పార్టీ కూడా ఇలాంటి పనులే చేసింది కాబట్టి, బీజేపీని గట్టిగా విమర్శించలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో పార్టీని గట్టెక్కించటానికి, తనను తాను రాజకీయ నేతగా నిరూపించుకోవటానికి రాహుల్‌గాంధీ ఎంచుకున్న మార్గం ప్రజల వద్దకు వెళ్లటం. దేశ ప్రజానీకం మధ్య బీజేపీ మతం పేరిట చిచ్చు పెడుతోందని, దీనికి వ్యతిరేకంగా భారతీయులను ఐక్యపరిచే లక్ష్యంతో పాదయాత్రను చేపడతానని ప్రకటించారు. 2022 సెప్టెంబరు 7న.. కన్యాకుమారి నుంచి రాహుల్ భారత్ జోడో యాత్ర మొదలైంది. దారి పొడవునా రాహుల్ అన్ని వర్గాల ప్రజలతో మమేకమయ్యారు. 150 రోజులపాటు 12 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల గుండా 3,570 కి.మీ.ల మేర నిరవధికంగా జరిగిన ఈ పాదయాత్ర కశ్మీర్‌లో ముగిసింది. ఈ పాదయాత్ర రాహుల్ ఇమేజ్‌ను మార్చివేసింది. అనంతరం, లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కోవటానికి వీలుగా ఇండియా కూటమి ఏర్పాటులో కూడా రాహుల్ నిర్ణయాత్మక పాత్ర పోషించారు. భాగస్వామ్యపక్షాలతో సంప్రదింపులు జరిపారు. సీట్ల సర్దుబాటులో రాజీ ధోరణి చూపారు. పలు రాష్ట్రాల్లో తక్కువ స్థానాలకు పరిమితమై, స్థానికంగా బలంగా ఉన్న ప్రాంతీయపార్టీలు ఎక్కువ సీట్లు తీసుకోవటానికి అంగీకరించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో రూపకల్పనలో సామాజిక న్యాయానికి పెద్ద పీట వేయటంలో రాహుల్ ముద్ర సుస్పష్టం.

సంక్షేమ పథకాలతో ప్రజల వద్దకు..

పేద మహిళలకు ఏటా రూ.లక్ష సాయం, నిరుద్యోగ యువతకు రూ.లక్ష, రైతులకు మద్దతు ధర వంటి ఆకర్షణీయ సంక్షేమ నినాదాలతో వచ్చిన కాంగ్రెస్ మేనిఫెస్టో ఆయా వర్గాల దృష్టిని ఆకర్షించింది. రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగిస్తామని, 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, వాటిలో సగం మహిళలకే కేటాయిస్తామని, అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేసి సైనిక నియామకాలను ఎప్పటిలాగే శాశ్వత ప్రాతిపదికన చేపడతామని ప్రకటించింది. ఈ అంశాలను రాహుల్ ఎన్నికల సభల్లో విస్తృతంగా ప్రచారం చేశారు.

బెడిసికొట్టిన మోదీ ప్రచారం!

మోదీ తన పదేళ్ల హయాంలో ప్రజలకు ఏం చేశాననేది చెప్పకుండా కాంగ్రెస్‌ను తిట్టిపోయడంపైనే ప్రచారాన్ని కేంద్రీకరించారు. అధికారంలోకి వచ్చిన కొత్తలో కాంగ్రెస్ ముక్త్ భారత్ అని నినదించిన మోదీ.. పదేళ్ల తర్వాత అదే కాంగ్రెస్ కేంద్రంగా ప్రచారం నిర్వహించటం విశేషం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిందువుల ఆస్తులను లాక్కొని ముస్లింలకు ఇస్తుందని, మహిళల మంగళసూత్రాలను కూడా వదిలిపెట్టదని మోదీ చేసిన వ్యాఖ్యలను ప్రజలు ఇష్టపడలేదని తాజా ఫలితాలు రుజువు చేస్తున్నాయి.

రాహుల్ డబుల్ విక్టరీ

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభ ఎన్నికల్లో డబుల్ విక్టరీ సాధించారు. పోటీ చేసిన రెండు చోట్లా భారీ మెజారిటీ సాధించడం విశేషం. వయనాడ్‌లో తన ప్రత్యర్థి అయిన సీపీఐ నేత అన్నీ రాజాపై 3,64,422 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఇక కాంగ్రెస్‌కు గట్టి పట్టున్న రాయ్‌బరేలీ స్థానంలో బీజేపీ అభ్యర్థి దినేశ్ ప్రతాప్ సింగ్‌పై రాహుల్ 3,89,341 ఓట్ల మెజారిటీ సాధించారు.

ఫలించిన నితీశ్ మంత్రాంగం

» బిహార్‌లో ఎన్డీయే కూటమికి భారీ విజయం
» ఇండియా కూటమికి నిరాశ
» సుదీర్ఘంగా ఏడు దశల్లో ఎన్నికలు

పట్నా, జూన్ 4 : బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ వ్యూహం ఫలించింది. తరచూ కూటములు మార్చి... తన సీఎం స్థానాన్ని పదిలం చేసుకున్న ఆయన మరోసారి తన లక్ష్యాన్ని సాధించారు. దేశంలో లోక్‌సభ సీట్ల సంఖ్యలో నాలుగో స్థానంలో ఉండి రాజకీయంగా ఆసక్తి రేపుతోన్న బిహార్ రాష్ట్రంలో ఆయన ఈ మధ్యే చేరిన ఎన్డీయే కూటమి ఫలితాల్లో ముందంజ వేసింది. ఎన్డీయే కూటమి 30 లోక్‌సభ సీట్లు గెలిచింది. ఇండియా కూటమి కేవలం 9 సీట్లలో గెలిచింది. ఇతరులు ఒక సీటు గెలిచారు. ఎన్డీయే కూటమిలో బీజేపీ, జేడీయూ, లోక్‌శక్తి తదితర పార్టీలు ఉండగా ఇండియా కూటమిలో రాష్ట్రీయ జనతాదళ్, కాంగ్రెస్, సీపీఐ ప్రధాన పార్టీలు. ఎన్డీయే కూటమి నుంచి సమ్రాట్ చౌదరి(బీజేపీ), నితీశ్ కుమార్(జనతాదళ్), చిరాగ్ పాశ్వాన్(లోక్ జనశక్తి) ప్రధాన అభ్యర్థులు కాగా ఇండి కూటమిలో లాలు ప్రసాద్ యాదవ్(రాష్ట్రీయ జనతా దళ్), అఖిలేశ్ ప్రసాద్ సింగ్ (కాంగ్రెస్) బరిలో ఉన్న ముఖ్యమైన అభ్యర్థులు.

బాబు, నితీశ్‌తో పవార్ చర్చలు?

న్యూఢిల్లీ/పట్నా, జూన్ 4: కేంద్రంలో అధికారం చేపట్టడానికి అవసరమైన అన్ని అవకాశాల కోసం ఇండియా కూటమి ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలిసింది. ఎన్డీయేలో భాగస్వామ్యంగా ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జేడీ(యూ) నేత, బిహార్ సీఎం నితీశ్ కుమార్‌తో ఇండియా కూటమి నేత శరద్ పవార్ చర్చలు జరుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే ఈ వార్తల్ని శరద్ పవార్ ఖండించారు. తానెవరితోనూ మాట్లాడలేదన్నారు. ఏపీలో టీడీపీ, బిహార్‌లో జేడీ(యూ) లోక్‌సభ ఎన్నికల్లో విజయ బావుటా ఎగురవేయడంతో.. ఆ పార్టీల మద్దతు ఎన్డీయేకు కీలకం కానుంది. కాగా, చంద్రబాబు, నితీశ్ ఎన్డీయేను వీడి ఇండియా కూటమిలో చేరుతారని ఆర్జేడీ అధికార ప్రతినిధి మనోజ్ కుమార్ ఝా పట్నాలో పేర్కొన్నారు.

తమిళిసై.. లోక్‌సభకు నై

చెన్నై సౌత్ నుంచి ఓటమిపాలైన మాజీ గవర్నర్



హైదరాబాద్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోయారు. మార్చి 18న గవర్నర్ పదవికి రాజీనామా చేసి.. ఆమె సొంత నియోజకవర్గం చెన్నై సౌత్ నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలో దిగారు. తమిళిసైని డీఎంకే అభ్యర్థి సుమతి 2లక్షలకు పైగా మెజార్టీతో ఓడించారు. తమిళనాడు బీజేపీ అధ్యక్షురాలిగా పని చేసిన తమిళిసై.. శాసనసభ, లోక్‌సభ ప్రత్యక్ష ఎన్నికల్లో ఎన్నడూ గెలవలేదు.



ఒడిసాలో కమల వికాసం!

తొలిసారి రాష్ట్రంలో గద్దెనెక్కిన బీజేపీ.. 147 స్థానాలకు గాను 78 సీట్లలో గెలుపు

భువనేశ్వర్, జూన్ 4: ఒడిసా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అనూహ్య ఫలితాలు వచ్చాయి. 24 ఏళ్ల పాటు అప్రతిహతంగా రాష్ట్రాన్ని ఏలిన నవీన్ పట్నాయక్‌కు ప్రజలు షాక్ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా ఆరోసారి ప్రమాణ స్వీకారం చేసి, దేశంలోనే అత్యధిక కాలం సీఎంగా పనిచేసిన వ్యక్తిగా రికార్డు సృష్టించాలనుకున్న ఆయనకు నిరాశే మిగిలింది. అధికార బిజూ జనతా దళ్ (బీజేడీ)ను బీజేపీ గట్టి దెబ్బ కొట్టింది. గనులు, చిట్‌ఫండ్ కుంభకోణంపై విచారణ కమిటీ నివేదికను దాచిపెట్టడం సహా పలు కీలక అంశాలను ప్రచారాస్త్రాలుగా వాడుకొని ఒడిసాలో తొలిసారి అధికార పీఠాన్ని కైవసం చేసుకుంది. మొత్తం 147 అసెంబ్లీ స్థానాలకుగానూ బీజేపీ 78 స్థానాల్లో విజయ ఢంకా మోగించింది. బీజేడీ 51 స్థానాలతో సరిపెట్టుకోగా.. కాంగ్రెస్ 14 స్థానాల్లో గెలుపొందింది. సీపీఎం 1, ఇతరులు 3 సీట్లు దక్కించుకున్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహ బీజేపీ అగ్రనేతలంతా ఒడిసాపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. మిత్రుడైన నవీన్ పట్నాయక్‌పై మోదీ ఎన్నికల ప్రచారంలో యుద్ధం ప్రకటించారు. నవీన్ ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసిన ప్రధాని.. ఆయనకు రాష్ట్రాన్ని పాలించే సామర్థ్యం ఉందా? అని అనుమానాలు వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో నవీన్ పట్నాయక్ చెయ్యి వణికిపోతుండగా.. ఆయన సహాయకుడు వీకే పాండియన్ మైక్‌ను పట్టుకొని, నవీన్ చేతిని పక్కకు తోసేసిన వీడియో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈ అంశాన్ని కూడా ప్రధాని మోదీ ప్రచారాస్త్రంగా చేసుకున్నారు. నవీన్ ఆరోగ్యం అంత వేగంగా ఎందుకు పాడైందని అనుమానాలు వ్యక్తం చేశారు. దీంతో ఆయనకు వయసు పైబడుతోందని, ఎక్కువ కాలం సీఎంగా కొనసాగలేరన్న సంకేతాలు ప్రజల్లోకి వెళ్లిపోయాయి. నవీన్ ఎక్కువగా ఆయన సహాయకుడు, తమిళనాడుకు చెందిన వీకే పాండియన్‌పై ఆధారపడుతున్నారన్న ఆరోపణలూ చేశారు. 2000 బ్యాచ్ ఒడిసా కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి వీకే పాండియన్‌ను ఈ ఏడాది ఫిబ్రవరిలో ఒడిసా ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమైన ఎనబిన్ ఒడిసా, విజన్ 5టీకి కేబినెట్ మంత్రి హోదాలో ఛైర్మన్‌గా నియమించారు. ఆ తర్వాత నెల రోజులకే పాండియన్ బీజేడీలో చేరారు. అనంతరం పాలనలో పాండియన్ పెత్తనం పెరిగిపోయిందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. నవీన్ తన వారసుడిగా స్థానికేతరుడైన పాండియన్‌ను ప్రకటిస్తారన్న ప్రచారం జరిగింది. పాండియన్ లక్ష్యంగా బీజేపీ కూడా విస్తృత ప్రచారం చేసింది. నవీన్‌కు మళ్లీ అవకాశమిస్తే పాలనా పగ్గాలు స్థానికేతరుడి చేతిలోకి వెళ్లిపోతాయంటూ చేసిన ప్రచారం ఒడిసా ప్రజలను ఆలోచింపజేసింది. కాగా, పాండియన్‌పై బీజేడీ నేతలు, ఒడిసా అధికారుల్లోనూ వ్యతిరేకత వ్యక్తమైంది.

లోక్‌సభ ఎన్నికల్లోనూ..

లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లోనూ బీజేపీ సత్తా చాటింది. మొత్తం 21 లోక్‌సభ స్థానాలకు గాను 19 సీట్లను గెలుచుకుంది.



ఒడిశా అసెంబ్లీ ఫలితాలు

పార్టీ	2019	2024	+/-
బీజేపీ	23	78	+55
బీజేడీ	112	51	-61
కాంగ్రెస్	9	14	+5
స్వతంత్రులు	1	3	+3
సీపీఎం	1	1	-







అబ్ కీ బార్?

కమలానికి జీవం పోసిన రాష్ట్రాలివే..

న్యూఢిల్లీ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): గత ఎన్నికల్లో ఢిల్లీలోని 7 స్థానాలనూ బీజేపీ కైవసం చేసుకుంది. ఈసారి కూడా అదే ఊపును కొనసాగించి అన్నింటా గెలిచింది. అసోంలో 14 సీట్లకు గాను 2019లో బీజేపీ 10 స్థానాల్లో పోటీ చేసి 9 చోట్ల గెలిచింది. ఈ సారి కూడా అదే సంఖ్యలో సీట్లను నెగ్గింది. ఛత్తీస్‌గఢ్‌లో 11 స్థానాలకుగాను 10 సీట్లను కైవసం చేసుకుంది. మధ్యప్రదేశ్‌లో 29 స్థానాలు ఉండగా.. అక్కడ క్లీన్ స్వీప్ చేసింది. మోదీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 26 స్థానాలకు గాను 25 చోట్ల గెలిచింది. మొత్తంగా ఢిల్లీ, మధ్యప్రదేశ్, గుజరాత్‌లో బీజేపీకి 61 సీట్లు రావడం ఆ పార్టీకి అతిపెద్ద ఊరటనిచ్చే అంశం.

మూడోసారి!

- నెహ్రూ తర్వాత హ్యాట్రిక్ ప్రధానిగా మోదీ అరుదైన రికార్డు
- 25 ఏళ్ల రాజకీయంలో మెజారిటీ దక్కనిది ఇప్పుడే



వరుసగా మూడుసార్లు ప్రధానమంత్రి.. జవహర్‌లాల్ నెహ్రూకు తప్ప 75 ఏళ్ల స్వతంత్ర భారత చరిత్రలో ఎవరికీ దక్కని అరుదైన రికార్డు ఇది. నెహ్రూ కుమార్తె ఇందిరాగాంధీ మొత్తం మూడుసార్లు ప్రధాని అయినా.. మధ్యలో ఒకసారి ఏడాదిన్నర పదవికి దూరమయ్యారు. అయితే, 'హ్యాట్రిక్' రికార్డును అందుకునే అవకాశం ఈసారి నరేంద్ర మోదీకి లభించింది. వచ్చే ఐదేళ్లు కూడా ఆయన కొనసాగితే అత్యధిక కాలం పదవిలో ఉన్న మూడో ప్రధానిగా రికార్డు అందుకుంటారు. నెహ్రూ రికార్డు స్థాయిలో 16 సంవత్సరాల 286 రోజులు ప్రధానిగా ఉన్నారు. ఇందిర 15 ఏళ్ల 350 రోజులు పదవిలో కొనసాగారు. మోదీ 2029 వరకు ప్రధాని ఉన్నప్పటికీ ఇందిర రికార్డుకు కొంత దూరంలోనే ఉండిపోనున్నారు. అయితే, 1962 తర్వాత హ్యాట్రిక్ ప్రధాని మాత్రం ఈయనే. 2001లో గుజరాత్ సీఎం అయిన మోదీని 2014లో ప్రధాని అభ్యర్థిగా ముందుకుతెచ్చింది బీజేపీ. అప్పట్లో మోదీ దేశమంతా చుట్టివచ్చారు. కాషాయ పార్టీ ఏకంగా 282 లోక్‌సభ సీట్లను గెలిచింది. 272 సీట్ల మేజిక్ మార్క్‌ను దాటింది. 30 ఏళ్లలో తొలిసారిగా ఓ పార్టీ సొంతంగా ఈ సంఖ్యలో సీట్లు సాధించింది. మరోవైపు 2019లో జాతీయవాద పవనాలు బలంగా వీయడంతో 303 స్థానాల్లో నెగ్గింది. అయితే, ఇప్పుడు మాత్రం 240 సీట్లకు కొద్దిగా అటుఇటు సంఖ్యకు పరిమితం అవుతోంది. కాగా, దాదాపు 24 ఏళ్ల రాజకీయ జీవితంలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో మోదీ తన సారథ్యంలో బీజేపీని తొలిసారి మెజారిటీ మార్క్ చేర్చలేకపోయారు. మిత్రపక్షాల మద్దతుపై ఆధారపడక తప్పని పరిస్థితుల నేపథ్యంలో మోదీ మూడో టర్మ్ అంత సాఫీగా ఉండదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. - సెంట్రల్ డెస్క్

ఒమర్ అబ్దుల్లా, ముఫ్తీకి చుక్కెదురు

- బారాముల్లాలో ఒమర్, అనంత్‌నాగ్‌లో ముఫ్తీ ఓటమి

న్యూఢిల్లీ, జూన్ 4: ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీర్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రులు ఒమర్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీకు భారీ షాక్ తగిలింది. బారాముల్లాలో నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా, అనంత్‌నాగ్‌లో జమ్మూ కశ్మీర్ పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ అధినేత మెహబూబా ముఫ్తీ ఘోరంగా ఓడిపోయారు. ఒమర్ అబ్దుల్లాపై స్వతంత్ర అభ్యర్థి అబ్దుల్ రషీద్ షేక్ 2లక్షల ఓట్ల మెజారిటీతో, మెహబూబా ముఫ్తీపై నేషనల్ కాన్ఫరెన్స్ అభ్యర్థి మాన్ అల్తాఫ్ అహ్మద్ 2.81 లక్షల ఓట్లతో గెలుపొందారు. కాగా, శ్రీనగర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ అభ్యర్థి ఆగా సయ్యద్ రుహుల్లా మెహదీ 3.2లక్షల ఓట్లతో పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి వహీద్ రెహమాన్ పరాపై విజయం సాధించారు. లక్షద్వీప్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మహ్మద్ హమ్దుల్లా సయీద్, ఎన్సీపీ (ఎస్పీ)కి చెందిన మహ్మద్ ఫైజల్‌పై గెలుపొందారు.

బీజేపీని దెబ్బకొట్టిన 5 రాష్ట్రాలు!

ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్‌లో షాక్

రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లోనూ కమిలిన కమలం

ఆ రాష్ట్రాలపై బీజేపీ పెట్టుకున్న ఆశలన్నీ గల్లంతు

నాలుగు వందల సీట్లు సాధించడమే లక్ష్యంగా 'అబ్ కీ బార్ చార్ సౌ పార్' అంటూ ముమ్మరంగా ప్రచారం చేసిన బీజేపీ.. 'తీన్ సౌ' అనగా 300 సీట్ల లక్ష్యాన్ని కూడా చేరుకోలేకపోయింది! ఎన్డీయే కూటమి పార్టీలన్నీ కలిసినా 300 మార్కు దాటలేదు!! నాలుగొందల సీట్ల బీజేపీ లక్ష్యాన్ని తీవ్రంగా దెబ్బ కొట్టిన రాష్ట్రాలు ప్రధానంగా మూడు. అవి.. యూపీ, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్. అలాగే.. పంజాబ్, రాజస్థాన్‌లో కూడా బీజేపీ ఆశించినన్ని సీట్లు రాలేదు. ఫలితంగా.. అధికార పీఠం అందుకోవడానికి కొద్ది దూరంలో నిలిచింది. 2014, 2019లో ప్రభుత్వ ఏర్పాటుకు తగినన్ని సీట్లు సొంతంగా సాధించిన బీజేపీ.. ఇప్పుడు కూటమి పార్టీలపై ఆధారపడాల్సిన పరిస్థితికొచ్చింది.

ఉత్తరప్రదేశ్ — 80

ఎస్పీ	బీజేపీ	కాంగ్రెస్	ఇతరులు
37	33	6	4

ఉన్నది కాస్తా ఊడింది..

'ఢిల్లీకి వెళ్లే దారి ఉత్తరప్రదేశ్' అని రాజకీయ నిపుణులు అంటుంటారు! అంటే కేంద్రంలో అధికారం సాధించాలంటే యూపీలో అత్యధిక సీట్లు సాధించాలన్నది వారి అంతరార్థం. గతంలో రెండుసార్లూ బీజేపీ అధికారంలోకి రావడానికి యూపీనే కీలకమైంది. 2014లో అక్కడ 71 సీట్లు, 2019లో 62 సీట్లు బీజేపీ సాధించింది. ఈ నేపథ్యంలో యూపీపై ఆ పార్టీ చాలా ఆశలే పెట్టుకుంది. కానీ, అక్కడి ప్రజలు ఆ ఆశలపై నీళ్లు చల్లారు. గత ఎన్నికల్లో 80 సీట్లకుగాను బీజేపీకి ఏకంగా 62 సీట్లు ఇచ్చిన యూపీ ఓటర్లు.. ఈసారి అందులో దాదాపు సగానికే పరిమితం చేసి అనూహ్యమైన షాకిచ్చారు. ప్రాంతీయ పక్షాలతో పొత్తులు కుదుర్చుకుని, కొత్తమిత్రులు, పక్కా కులసమీకరణలతో బరిలోకి దిగిన కాంగ్రెస్ పార్టీ.. యూపీలో సమాజ్‌వాదీ పార్టీతో జట్టు కట్టింది. ఆ కూటమి 40కి పైగా సీట్లు దక్కించుకుంది. బీజేపీ కేవలం 33 స్థానాలకే పరిమితమైంది. సమాజ్‌వాదీ పార్టీ 37 స్థానాల్లో విజయం సాధించి దేశంలోనే మూడో అతిపెద్ద పార్టీగా నిలవగా.. కాంగ్రెస్ ఆరు చోట్ల గెలిచింది. పశ్చిమ యూపీలో కాంగ్రెస్-ఎస్పీ కూటమి ఆధిక్యాన్ని ప్రదర్శించింది. అయోధ్యలోనే ఆ పార్టీకి చుక్కెదురైన తీరు చూస్తుంటే.. మోదీ రెచ్చగొట్టిన మతపరమైన భావోద్వేగాలు యూపీలో బీజేపీకి ఓట్లు రాల్చలేదని స్పష్టమవుతోంది. యూపీలో యాదవుల ఆధిపత్యానికి చెక్ పెట్టేందుకు గత రెండుసార్లూ బీజేపీ యాదవేతర బీసీలకు అధికంగా సీట్లు ఇవ్వడం ద్వారా లబ్ధి పొందింది. దీంతో, ఈసారి సమాజ్‌వాదీ పార్టీ తనపై ఉన్న 'ముస్లిం-యాదవ్' ముద్రను చెరిపేసుకునే ప్రయత్నం చేసింది. అఖిలేశ్ ఈసారి 27 సీట్లలో టికెట్లు యాదవేతర ఓబీసీలకు, 15 చోట్ల దళితులకు టికెట్లు ఇచ్చారు. బ్రాహ్మణులకు నాలుగు, ఠాకూర్లకు రెండు, వైశ్యులకు రెండు, ఖత్రీలకు ఒకటి.. ఇలా ఓసీలకు 11 సీట్లు ఇచ్చారు. ముస్లింలకు కేవలం 4, యాదవులకు 5 టికెట్లు మాత్రమే ఇచ్చారు. ఈ వ్యూహం బాగా ఫలించింది. బీఎస్పీ ఓటుబ్యాంకు కాంగ్రెస్-ఎస్పీకి బదిలీ కావడం చివరికి బీజేపీనే దెబ్బతీసింది. జాట్‌లు, రాజ్‌పుత్‌లు, క్షత్రియులు, బ్రాహ్మణులు సైతం బీజేపీకి దూరం కాగా.. ఆ రాష్ట్రంలో దాదాపు 20 శాతం దాకా ఉన్న ముస్లిం ఓటర్లు గంపగుత్తగా కాంగ్రెస్-ఎస్పీ కూటమికి ఓట్లేయడం గమనార్హం.





దీదీ దెబ్బ..

పశ్చిమ బెంగాల్ — 42

టీఎంసీ	బీజేపీ	కాంగ్రెస్	ఇతరులు
29	12	1	0

"మీలో చాలా మంది ఆశ్చర్యపోవచ్చుగానీ.. పశ్చిమ బెంగాల్‌లో ఈసారి బీజేపీ నంబర్ వన్ స్థానంలో నిలుస్తుంది" ..పశ్చిమబెంగాల్‌లో లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ఐప్యాక్ వ్యవస్థాపకుడు, ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ చేసిన వ్యాఖ్యలివి! హిందీ హార్ట్‌లాండ్‌గా పేరొందిన రాష్ట్రాల్లో 2019లోనే మెజారిటీ సీట్లు సాధించిన బీజేపీ.. ఈసారి ఆయా రాష్ట్రాల్లో తగ్గిన సీట్ల తాలూకూ నష్టాన్ని పూడ్చుకోవడానికి బెంగాల్, ఒడిశా వంటి తూర్పు రాష్ట్రాలపై దృష్టిసారించిందని చాలా మంది రాజకీయ నిపుణులు చాలాకాలంగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రశాంత్ కిశోర్ ఆ మాట చెప్పినప్పుడు ఎవరూ ఆశ్చర్యపోలేదు. కానీ.. మంగళవారం ఉదయం ఫలితాలు వెల్లడి కావడం మొదలైనప్పటి నుంచీ అందరికీ షాక్! 2019లో.. బెంగాల్లో 42 స్థానాలకు గాను 18 సీట్లలో గెలిచిన బీజేపీ ఈసారి అంతకన్నా ఎక్కువ సీట్లు సాధించి నంబర్ వన్ పార్టీగా నిలుస్తుందనుకుంటే.. 6 సీట్లు తగ్గి 12 సీట్లకు పరిమితమైంది. అదే సమయంలో దీదీ నేతృత్వంలోని అధికార టీఎంసీ పార్టీ గతంలో తాను సాధించినదానికన్నా ఏడు సీట్లు ఎక్కువగా సాధించి.. 29 సీట్లతో నంబర్ వన్‌గా నిలిచింది. అక్కడ టీఎంసీతో కూటమిగట్టడంలో విఫలమైన కాంగ్రెస్.. తనకున్న రెండు సీట్లలో ఒకటి కోల్పోయి ఒకదానికే పరిమితమైంది. బెంగాల్‌లో దీదీ విజయానికి ప్రధాన కారణాలు మూడు. ఒకటి.. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగా వెళ్లాలన్న నిర్ణయం. రెండు.. సంక్షేమ పథకాలు, బెంగాల్ ఉప జాతీయతావాదం. మూడోది.. బీజేపీ ఆధిక్యాన్ని తగ్గించేందుకు రచించిన ప్రణాళికలు. కేంద్ర నిధులను బెంగాల్‌కు ఇవ్వడంలో బీజేపీ వివక్ష ప్రదర్శిస్తోందంటూ ఆ పార్టీని 'బెంగాల్ విరోధి'గా చూపడంలో సక్సెస్ అయ్యారు.

'మహా' పరాభవం!



ఈసారి ఎన్నికల్లో దేశమంతా ఆసక్తిగా ఫలితాల కోసం ఎదురుచూసిన రాష్ట్రాల్లో ఒకటి.. మహారాష్ట్ర. రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తూ.. అక్కడ మహావికాస్ అగాడీ కూటమిని ముక్కలు చేసి అతుకుల బొంత సర్కారును ఏర్పాటు చేసిన బీజేపీకి, ఆ పార్టీతో చేతులు కలిపిన శివసేన షిండేవర్గానికి, అజిత్ పవార్ వర్గానికి ఎన్ని సీట్లు వస్తాయా? అని చాలా మంది ప్రజాస్వామికవాదులు ఆసక్తిగా చూశారు. ఆ రాష్ట్రంలో ఒకప్పుడు బీజేపీకి కంచుకోటగా భావించే విదర్భ ప్రాంతంలోనూ ఆ పార్టీ దెబ్బతిందంటే.. పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. 48సీట్లున్న మహారాష్ట్రలో.. 2019లో బీజేపీ 23 సీట్లలో గెలవగా, శివసేన 18 సీట్లలో గెలిచింది. ఈ ఎన్నికల్లో.. మహావికాస్ అగాడీ కూటమిలోని కాంగ్రెస్, శివసేన (ఉద్ధవ్ వర్గం), ఎన్సీపీ (శరద్‌పవార్ వర్గం) కలిసి 30 సీట్లు సాధించాయి. మరోవైపు.. బీజేపీ, శివసేన (షిండే వర్గం), ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం) 17 సీట్లలో మాత్రమే ఆధిక్యంలో ఉన్నాయి. ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పాటైన ప్రభుత్వాన్ని కూల్చిన బీజేపీకి.. మహారాష్ట్ర ప్రజలు తగిన సమాధానం ఇచ్చినట్టు వెల్లడవుతోంది.

మహారాష్ట్ర — 48

బీజేపీ	కాంగ్రెస్	శివసేన (యూబీటీ)	శివసేన	ఎన్సీపీ (ఎస్పీ)	ఎన్సీపీ	ఇతరులు
9	13	9	7	8	1	1

..ఈ మూడు రాష్ట్రాల్లోనే కాదు, బీజేపీ ఆశలు పెట్టుకున్న రాష్ట్రాలైన రాజస్థాన్, కర్ణాటకలో కూడా ఆశించిన ఫలితాలు రాలేదు. 25 లోక్‌సభ సీట్లున్న రాజస్థాన్‌లో 2019లో 24 సీట్లను సాధించిన బీజేపీ ఈసారి 14సీట్లతో సరిపెట్టుకుంది. గత ఎన్నికల్లో ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయిన కాంగ్రెస్ 8 సీట్లలో గెలిచింది. అటు కర్ణాటకలో 2019లో 25 సీట్లు గెలుచుకున్న బీజేపీ ఈసారి జేడీఎస్‌తో కలిసి పోటీ చేసి 19 సీట్లే దక్కించుకోగలిగింది. ఇలా వివిధ రాష్ట్రాల్లో జరిగిన నష్టమే బీజేపీకి సొంతంగా మెజారిటీ రాకుండా పోవడానికి కారణమైంది.

- సెంట్రల్ డెస్క్



బీజేపీకి దక్కని అయోధ్య రాముని ఆశీస్సులు

ఫైజాబాద్‌లో ఎస్పీ అభ్యర్థి అవధేశ్ ప్రసాద్ గెలుపు

న్యూఢిల్లీ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): అయోధ్య రామ మందిరం.. బీజేపీ ఎన్నికల ప్రచార అస్త్రాల్లో అత్యంత ప్రధానమైనది. ఇదే మూడోసారి అధికార పీఠాన్ని దక్కిస్తుందని ఆ పార్టీ ప్రగాఢంగా విశ్వసించింది. కాంగ్రెస్, ఎస్పీలను గెలిపిస్తే ఆ పార్టీలు రామమందిరంపైకి బుల్డోజర్లను నడిపిస్తాయంటూ మే 17న సాక్షాత్తూ ప్రధాని మోదీ ఆరోపణలు చేశారు. అయినా ఆ మాటలను.. రామమందిరం కొలువైఉన్న ఫైజాబాద్ నియోజకవర్గ ప్రజలు విశ్వసించలేదు. ఆ బాల రాముడి ఆశీస్సులు సైతం బీజేపీకి దక్కలేదు. ఆ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి లల్లు సింగ్‌పై.. సమాజ్‌వాదీ అభ్యర్థి అవధేశ్ ప్రసాద్ ఘన విజయం సాధించారు. అయోధ్యనుఅభివృద్ధి చేసే క్రమంలో భాగంగా రోడ్ల వెడల్పు కార్యక్రమంలో 4000 దుకాణాలను కూల్చివేయడం, చాలామందికి పునరావాస ప్యాకేజీలు ఇవ్వకపోవడం.. ఈ ఓటమికి కారణాలని సమాచారం.

మోదీకి ముచ్చెమటలు..

వారాణసీలో వెలువడ్డ తొలి రెండు రౌండ్ల ఫలితాలు మోదీ పరివారానికి ముచ్చెమటలు పట్టించాయి. ఆ రౌండ్లలో మోదీకి 9,500ఓట్లు రాగా, ఆయన ప్రత్యర్థి అజయ్‌రాయ్‌కి 14,503ఓట్లు వచ్చాయి. ఆ తర్వాత మళ్లీ మోదీ ముందంజలోకి రావడంతో వారంతా కాస్త ఊపిరి పీల్చుకున్నారు. 2019లో మోదీకి 4,79,505 మెజారిటీ రాగా, ఈసారి 1,52,513 మెజారిటీతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

ఎగ్జిట్‌పోల్స్ అన్నీ బోల్తా

హైదరాబాద్, జూన్ 4: లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తలకిందులయ్యాయి. అత్యంత విశ్వసనీయత కలిగిన 'యాక్సిస్ మై ఇండియా' సహా పలు సంస్థలు ఇచ్చిన ఎగ్జిట్‌పోల్స్ తప్పయ్యాయి. ఎన్నికల చివరి దశ పోలింగ్ ముగిసిన తర్వాత శనివారం సాయంత్రం వెలువడిన ఎగ్జిట్‌పోల్స్‌కు మంగళవారం వచ్చిన ఫలితాలకు పొంతన లేదు. 2019లో 352 సీట్లు గెలిచిన ఎన్డీయే ఈసారి 365 స్థానాల్లో గెలుస్తుందని, ఇండియా కూటమి అత్యధికంగాఅతుఅ 146 స్థానాలకే పరిమితం అవుతుందని దాదాపు 14 ఎగ్జిట్ పోల్స్ పేర్కొన్నాయి. ఎన్నికల ప్రచారంలో నరేంద్ర మోదీ పేర్కొన్న 'అబ్ కీ బార్ 400 పార్' మాట నిజం కాబోతుందని, ఎన్డీయే 400 సీట్లు గెలవనుందని, ఇండియా 131-166 స్థానాలకు పరిమితం అవుతుందని యాక్సిస్ మై ఇండియా ప్రకటించింది. అంతేకాక, గత ఎన్నికల్లో సొంతంగా 303 సీట్లు సాధించిన బీజేపీ ఈసారి 330 గెలుస్తుందని యాక్సిస్ సహా మరికొన్ని సర్వేలూ చెప్పాయి. వాస్తవానికొచ్చేసరికి 400 స్థానాలా సంగతేమో కానీ ఎన్డీయే 300 మార్కును కూడా దాటలేకపోయింది. బీజేపీ సొంతంగా 272 మ్యాజిక్ ఫిగర్‌ను అందుకోలేకపోయింది. అంతేనా, 146 సీట్లకే పరిమితం అవుతుందన్న ఇండియా 200 మార్కుకు చేరువైంది. ఇక, యూపీలో బీజేపీకి 68 సీట్లు వస్తాయని, ఇండియా కూటమి 12 స్థానాల్లో గెలుస్తుందని చాలా ఎగ్జిట్‌పోల్స్ పేర్కొన్నాయి. ఫలితాల్లో మాత్రం బీజేపీ 33, ఇండియా కూటమి 43 స్థానాల్లో ఆధిక్యం చూపాయి. మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, యూపీ, రాజస్థాన్, మహారాష్ట్రల్లో ఎన్డీయే భారీగా సీట్లు గెలుస్తుందని యాక్సిస్ మై ఇండియా వేసిన అంచనా కూడా తప్పింది. ఆంధ్రప్రదేశ్ లోక్‌సభ ఎన్నికల ఫలితాలకు సంబంధించి చాలా సంస్థలు ఇచ్చిన సర్వేలు కూడా తప్పాయి. ఇక, తమ సంస్థ ఇచ్చిన ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు తప్పని తేలడంతో యాక్సిస్ మై ఇండియా సంస్థ చైర్మన్, ఎండీ ప్రదీప్ గుప్తా ఏకంగా టీవీ చర్చలోనే కంటతడి పెట్టుకున్నారు. ఇండియా టుడే చానల్ మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రత్యేక కార్యక్రమంలో ఈ ఘటన జరిగింది. కాగా, ఎగ్జిట్‌పోల్స్ దెబ్బకు సోమవారం భారీగా పెరిగిన స్టాక్ మార్కెట్ సూచీల వల్ల మదుపరుల సంపద రూ.10 లక్షల కోట్లు పెరగ్గా, సోమవారం ఫలితాలు వెలువడిన కాసేపటికే సూచీలు దారుణంగా పడిపోయాయి. ఫలితంగా రూ.30 లక్షల కోట్ల సంపద ఆవిరైంది.

సర్వే సంస్థ	ఎన్డీయే	ఇండియా	ఇతరులు
ఇండియా టుడే-యాక్సిస్ మై ఇండియా	361-401	131-166	8-20
ఏబీపీ-సీ వోటర్	353-383	152-182	4-12
దైనిక్ భాస్కర్	281-350	145-201	33-49
ఇండియా టీవీ-సీఎన్ఎక్స్	371-401	109-139	28-38
రిపబ్లిక్ టీవీ-పీ మార్క్	359	154	30
టైమ్స్ నౌ-ఈటీజీ	358	152	33
ఇండియా న్యూస్	371	125	47
న్యూస్ నేషన్	342-378	153-169	21-23
జన్ కీ బాత్	362-392	141-161	10-20
టుడేస్ చాణక్య	385-415	96-118	27-45
రిపబ్లిక్ భారత్-మ్యాట్రైజ్	353-368	118-133	43-48
ఎన్డీటీవీ పోల్ ఆఫ్ ద పోల్స్	361	145	37
పోల్‌స్ట్రాట్ ప్లస్	346	162	35
వాస్తవ ఫలితం	293	233	17

యోగేంద్ర అంచనాలు నిజమయ్యాయి

లోక్‌సభ ఎన్నికల ఫలితాలకు సంబంధించి ఎన్నికల విశ్లేషకుడు, స్వరాజ్ అభియాన్ సహ వ్యవస్థాపకుడు యోగేంద్ర యాదవ్ చేసిన అంచనాలు దాదాపుగా నిజమయ్యాయి. ఈసారి బీజేపీ సొంతంగా మెజారిటీ మార్క్ 272ను చేరుకోలేదని, ఆ పార్టీ స్కోరు 240-260 మధ్య ఉండనుందని ఎన్నికల సమయంలోనే యోగేంద్ర పేర్కొన్నారు. మొత్తంగా బీజేపీ 250కి మించి గెల్చుకునే అవకాశాలు లేవని తేల్చి చెప్పారు. ఎన్‌డీఏ కూటమిలో బీజేపీ భాగస్వామ్యపక్షాలుగా ఉన్న పార్టీలు 35 నుంచి 45 గెల్చుకోవచ్చని, తద్వారా సొంతంగా 370, కూటమి పరంగా 400కు మించి అనే బీజేపీ నినాదం వాస్తవ రూపం దాల్చబోదని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు యోగేంద్ర యాదవ్ తన అంచనాలు వెలువరిస్తూ రాసిన వ్యాసాలు ఎన్నికల సమయంలో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన విషయం తెలిసిందే. ఆయన అంచనా వేసినట్లుగానే బీజేపీకి, ఎన్‌డీఏకు 300 సీట్లు కూడా రాలేదు. కనీస మెజారిటీ అయిన 272కి కూడా బీజేపీ దూరంగానే ఉండిపోయింది. కాంగ్రెస్ 85-100 స్థానాలు గెల్చుకోవచ్చని యోగేంద్ర అంచనా వేశారు. దానికి తగినట్లుగానే కాంగ్రెస్ 99 స్థానాల్లో గెలిచింది. మరో ప్రముఖ ఎన్నికల విశ్లేషకుడు, వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ వెలువరించిన అంచనాలు బోల్తా కొట్టటం విశేషం.

ఈ ఫలితాలు మోదీకి నైతిక ఓటమి: కాంగ్రెస్

న్యూఢిల్లీ, 4: లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ప్రధాని నరేంద్ర మోదీకి రాజకీయంగా షాక్ కలిగించేవని కాంగ్రెస్ అభిప్రాయపడింది. ఇవి ఆయన నైతిక ఓటమికి నిదర్శనమని పేర్కొంది. అందువల్ల ఆయన పదవికి రాజీనామా చేసి, హిమాలయాలకు వెళ్లిపోవాలని వ్యాఖ్యానించింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఈ మేరకు హిందీలో ట్వీట్ చేశారు. "తానో అసాధారణ వ్యక్తినని ఆయన (మోదీ) అనుకుంటుంటారు. ఆయన ఇక మాజీ ప్రధాని కానున్నారని నిరూపితమయింది. ఇందుకు ఆయన నైతిక బాధ్యత తీసుకొని రాజీనామా చేయాలి" అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా 2016లో మొరాదాబాద్‌లో మోదీ చేసిన ప్రసంగాన్ని జైరాం రమేష్ గుర్తు చేశారు. 'వారు నన్నేమి చేయగలరు? నేనో ఫకీరును. మూటాముల్లె సర్దుకొని ఎప్పుడైనా వెళ్లిపోతాను' అని అన్నారని పేర్కొన్నారు.

తమిళనాడు — 39

డీఎంకే	కాంగ్రెస్	అన్నాడీఎంకే	బీజేపీ	ఇతరులు
22	9	0	0	8

తమిళ గడ్డపై 'ఇండియా' ఘన విజయం

- మొత్తం 39 లోక్‌సభ స్థానాలూ కైవసం
- పుదుచ్చేరిలోనూ గెలుపు

చెన్నై, జూన్ 4(ఆంధ్రజ్యోతి): తమిళగడ్డపై 'ఇండియా' కూటమి ఘన విజయం సాధించింది. తమిళనాడులోని మొత్తం 39 లోక్‌సభ స్థానాలూ, అలాగే, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలోని లోక్‌సభ స్థానంను కూడా(మొత్తం 40) ఈ కూటమి కైవసం చేసుకుంది. తమిళనాడులో డీఎంకే నేతృత్వంలోని 'ఇండియా' కూటమి, అన్నాడీఎంకే నేతృత్వంలోని కూటమి, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి మధ్య త్రిముఖ పోటీ నెలకొన్న విషయం తెలిసిందే. ఇండియా కూటమిలో డీఎంకే 22, కాంగ్రెస్ 10(పుదుచ్చేరితో కలిపి), సీపీఐ, సీపీఎం, డీపీఐ రెండేసి, ఐయూఎంఎల్, ఎండీఎంకే చెరొక స్థానంలో పోటీ చేసి విజయం సాధించారు. కాగా, కొంగునాడు మక్కల్ దేశీయ కట్చి(కేఎండీకే) కూడా ఈ కూటమిలో ఉంది. అయితే, ఆ పార్టీ అభ్యర్థి డీఎంకే చిహ్నంపైనే పోటీ చేసి గెలుపొందారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడ ఇండియా కూటమి 39 స్థానాలతో సరిపెట్టుకోగా, ఈసారి మొత్తం 40 స్థానాలను దక్కించుకుంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ఈ సారి తమిళనాట గణనీయంగానే స్థానాలు సాధిస్తుందని అంచనా వేసినా, ఆ కూటమి నుంచి ఒక్కరు కూడా గెలవలేదు. ఇక ప్రధాన ప్రతిపక్షం అన్నాడీఎంకే సైతం ఈ సారి బోణీ కొట్టలేకపోయింది. గత ఎన్నికల్లో అన్నాడీఎంకే ఒకే ఒక్క స్థానం సాధించగా, ఈ సారి అది కూడా కోల్పోయింది. ఇండియా కూటమి పార్టీల కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసుకొన్నారు.



చెన్నైలోని డీఎంకే కార్యాలయం వద్ద కూటమి కార్యకర్తల సంబరాలు

బీజేపీ వైఫల్యాలేంటి?

నష్టం చేకూర్చిన మోదీ తీవ్ర వ్యాఖ్యలు.. తగ్గిపోయిన స్థానాలు

న్యూఢిల్లీ, జూన్ 4: 'అబ్ కీ బార్ 400 పార్' నినాదంతో లోక్‌సభ ఎన్నికల కదన రంగంలోకి దిగిన బీజేపీ.. ఆ లక్ష్యం చేరుకోవడంలో ఘోరంగా విఫలమవడమే కాదు సొంతంగా కనీస మెజారిటీ మార్కును కూడా అందుకోలేకపోయింది. ఎందుకిలా జరిగింది? బీజేపీ దెబ్బతిన్నదెక్కడ? దీనికి పలు కారణాలు కనిపిస్తున్నాయి. ఒక వర్గాన్ని ఆకర్షించి వారి ఓట్లు గంపగుత్తగా రాబట్టేందుకు స్థాయి దిగజారి చేసిన ఎన్నికల ప్రచారం, యువత ఆశలపై నీళ్లు చల్లిన అగ్నివీర్ పథకం, తీవ్రరూపం దాల్చిన నిరుద్యోగ సమస్య, ద్రవ్యోల్బణం, ఫిరాయింపులకు ప్రోత్సాహం వంటివి బీజేపీని దెబ్బతీశాయి. ప్రతిపక్షాలపై ప్రధాని మోదీ చేసిన తీవ్ర వ్యాఖ్యలు కూడా మొదటికే మోసం తెచ్చాయి. వాటిలో మంగళసూత్రాలు, ముస్లింలు, మటన్‌కు సంబంధించిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. రాజస్థాన్‌లో ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశ ప్రజల సంపదను ముస్లింలకు పంచేస్తుందని, అర్బన్ నక్సల్ మనస్తత్వం కలిగిన ఆ పార్టీ నాయకులు మన తల్లులు, సోదరీమణుల మెడలోని మంగళసూత్రాలను కూడా వదలరని వ్యాఖ్యానించారు. తల్లులు, సోదరీమణుల వద్ద ఉన్న బంగారాన్ని లెక్కపెట్టి, దాని గురించి పూర్తి సమాచారం సేకరిస్తామని, తర్వాత ఆ ఆస్తిని పంపిణీ చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్నారని నమ్మించేందుకు మోదీ ప్రయత్నించారు. మరోచోట ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు శ్రావణ మాసంలో మటన్ వండుకుని తిని హిందువుల మనోభావాలను దెబ్బతీశారని విమర్శించారు. ఆయన ఎవరి పేర్లు ప్రస్తావించకపోయినా గత ఏడాది ఆగస్టులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆర్జేడీ అధినేత, బిహార్ మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ ఇంటికి వెళ్లినప్పుడు మటన్ బిర్యానీ చేసుకోవడాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. దీంతో పాటు రాహుల్ గాంధీ గెలిస్తే పాకిస్థాన్ సంతోషిస్తుందని, ముస్లిం ఓట్ల కోసం విపక్షం 'ముజ్రా' డ్యాన్స్ చేస్తోందన్న వ్యాఖ్యలూ బెడిసికొట్టాయి. రాహుల్, అఖిలేశ్ యాదవ్‌లు 'షెహజాదే'లంటూ మోదీ చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలు కూడా ప్రజలకు విసుగు పుట్టించాయి. 2019 ఎన్నికల తరహాలోనే ఇండియా కూటమి పోటీలో లేకుండాపోతుందన్న విఎతిమీరిన విశ్వాసాన్ని బీజేపీ ప్రదర్శించింది. ఆ కూటమి చేసే విమర్శలను బీజేపీ పట్టించుకోలేదు. అవి ప్రజల్లోకి వెళ్లి బీజేపీకి చేయాల్సిన నష్టం చేశాయి.

అగ్నివీర్ సెగ

సైన్యంలో తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు చేపట్టేందుకు తెచ్చిన అగ్నివీర్ పథకంపై దేశవ్యాప్తంగా నిరసనలు తలెత్తినా బీజేపీ నాయకత్వం పట్టించుకోలేదు. ఇది ఎన్నికల్లో ప్రభావం చూపించింది. కాగా, జీఎస్టీ పన్ను విధానం గందరగోళంగా మారింది. ప్రభుత్వాలకు పెద్ద ఎత్తున ఆదాయం వస్తున్నా సామాన్యులు వాడే వస్తువులపై పన్నును తగ్గించకపోవడం వారి వ్యతిరేకతకు కారణమైంది.

రిజర్వేషన్లపై ప్రచారం

ఎన్నికల ముందు బీజేపీ నేత అనంత్ కుమార్ హెగ్డే తమకు 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మార్చివేస్తామన్నారు. ఈ మాటలు విపక్షాలకు ఆయుధంగా మారాయి. రిజర్వేషన్లను రద్దు చేసేందుకే బీజేపీ 400 సీట్లు కావాలంటోందంటూ చేసిన ప్రచారం ప్రజల్లోకి వెళ్లిపోయింది.



ప్రభంజనం

ఏపీ తీర్పు @ 2024



రాజమహేంద్రవరం టీడీపీ కార్యాలయం వద్ద మహిళల విజయ దరహాసం

బరిలో నిలిచి గెలిచారు!

అసెంబ్లీ విజేతలు వీరే

విజేత పేరు పక్కన ఉన్నది మెజారిటీ

శ్రీకాకుళం (10)

1. ఇచ్ఛాపురం — బెందాళం అశోక్ : 39,783

పోలైన ఓట్లు	1,88,815
విజేత ఓట్లు (టీడీపీ)	1,10,612
పి.విజయ(వైసీపీ)	70,829
ఎం.చక్రవర్తిరెడ్డి(కాంగ్రెస్)	792
నోటా	4,374

2019: టీడీపీ

2. పలాస — గౌతు శిరీష : 40,350

పోలైన ఓట్లు	1,68,035
విజేత ఓట్లు (టీడీపీ)	1,01,560
సీదిరి అప్పలరాజు(వైసీపీ)	61,210
ఎం త్రినాథబాబు(కాంగ్రెస్)	1,064
నోటా	2,762

2019: వైసీపీ

3. టెక్కలి — కె.అచ్చెన్నాయుడు : 34,435

పోలైన ఓట్లు	1,93,713
విజేత ఓట్లు (టీడీపీ)	1,07,923
దువ్వాడ శ్రీనివాస్(వైసీపీ)	73,488
కిల్లి కృపారాణి(కాంగ్రెస్)	2,684
నోటా	7,342

2019: టీడీపీ

4. పాతపట్నం — ఎం.గోవిందరావు : 26,527

పోలైన ఓట్లు	1,63,335
విజేత ఓట్లు (టీడీపీ)	89,452
రెడ్డి శాంతి(వైసీపీ)	62,925
కె.వెంకట్రావు(కాంగ్రెస్)	3,565
నోటా	3,604

2019: వైసీపీ

5. శ్రీకాకుళం — గొండు శంకర్ : 52,521

పోలైన ఓట్లు	1,92,168
విజేత ఓట్లు (టీడీపీ)	1,17,091
ధర్మాన ప్రసాదరావు(వైసీపీ)	64,570
అంబటి కృష్ణారావు(కాంగ్రెస్)	4,353
నోటా	3,373

2019: వైసీపీ

6. ఆముదాలవలస — కూన రవికుమార్ : 35,032

పోలైన ఓట్లు	1,58,707
విజేత ఓట్లు (టీడీపీ)	88,003
తమ్మినేని సీతారాం(వైసీపీ)	52,971
సువ్వారి గాంధి(ఇండిపెండెంట్)	9,537
నోటా	2,300

2019: వైసీపీ

7. ఎచ్చెర్ల — ఎన్.ఈశ్వర రావు : 29,089

పోలైన ఓట్లు	2,06,562
విజేత ఓట్లు (బీజేపీ)	1,12,770
జి.కిరణ్‌కుమార్(వైసీపీ)	83,681
కె.మల్లేశ్వరరావు(కాంగ్రెస్)	2,452
నోటా	3,952

2019: వైసీపీ

8. నరసన్నపేట — బగ్గు రమణమూర్తి : 29,371

పోలైన ఓట్లు	1,77,376
విజేత ఓట్లు (టీడీపీ)	99,951
ధర్మాన కృష్ణదాస్ (వైసీపీ)	70,580
మంత్రి నరసింహమూర్తి (కాంగ్రెస్)	2,225
నోటా	3,300

2019: వైసీపీ

9. రాజాం(ఎస్సీ) — కోండ్రు మురళీమోహన్ : 20,722

పోలైన ఓట్లు	1,76,494
విజేత ఓట్లు (టీడీపీ)	94,385
తాలే రాజేశ్ (వైసీపీ)	73,663
కంబాల రాజ వర్దన (కాంగ్రెస్)	3,684
నోటా	2,536

2019: వైసీపీ

10. పాలకొండ (ఎస్టీ) — నిమ్మక జయకృష్ణ : 13,291

పోలైన ఓట్లు	1,48,375
విజేత ఓట్లు (జనసేన)	75,208
వి.కళావతి (వైసీపీ)	61,917
సవర చంటిబాబు(కాంగ్రెస్)	2,041
నోటా	4,260

2019: వైసీపీ

విజయనగరం (9)

11. కురుపాం (ఎస్టీ) — తోయక జగదీశ్వరి : 23,500

పోలైన ఓట్లు	1,55,291
విజేత ఓట్లు (టీడీపీ)	83,355
పాముల పుష్పశ్రీవాణి(వైసీపీ)	59,855
మండంగి రమణ(సీపీఐ)	3,923
నోటా	4,761

2019: వైసీపీ

12. పార్వతీపురం (ఎస్సీ) — విజయ్‌చంద్ర బోనెల : 24,414

పోలైన ఓట్లు	1,51,633
విజేత ఓట్లు (టీడీపీ)	83,905
అలజంగి జోగారావు(వైసీపీ)	59,491
బి. మోహనరావు(కాంగ్రెస్)	1,640
నోటా	3,465

2019: వైసీపీ

13. సాలూరు (ఎస్టీ) — గుమ్మిడి సంధ్యారాణి : 13,733

పోలైన ఓట్లు	1,58,355
విజేత ఓట్లు (టీడీపీ)	80,211
పి.రాజన్నదొర(వైసీపీ)	66,478
ముచ్చల పుష్పారావు(కాంగ్రెస్)	2,239
నోటా	5,743

2019: వైసీపీ

14. బొబ్బిలి — ఆర్‌వీఎస్‌కేకే రంగారావు : 44,648

పోలైన ఓట్లు	1,89,024
విజేత ఓట్లు (టీడీపీ)	1,12,366
వెంకట చినఅప్పలనాయుడు(వైసీపీ)	67,718
ఎం. విద్యాసాగర్(కాంగ్రెస్)	4,782
నోటా	2,561

2019: వైసీపీ

15. చీపురుపల్లి — కిమిడి కళావెంకట్రావు : 11,971

పోలైన ఓట్లు	1,73,055
విజేత ఓట్లు (టీడీపీ)	88,225
బొత్స సత్యనారాయణ(వైసీపీ)	76,254
జమ్ము ఆదినారాయణ(కాంగ్రెస్)	4,087
నోటా	2,855

2019: వైసీపీ

16. గజపతినగరం — కొండపల్లి శ్రీనివాస్ : 25,301

పోలైన ఓట్లు	1,78,313
విజేత ఓట్లు (టీడీపీ)	98,051
బి.అప్పలనర్సయ్య(వైసీపీ)	72,750
డోలా శ్రీనివాస్(కాంగ్రెస్)	1,315
నోటా	3,729

2019: వైసీపీ

17. నెల్లిమర్ల — లోకం నాగ మాధవి : 39,829

పోలైన ఓట్లు	1,90,314
విజేత ఓట్లు (జనసేన)	1,09,915
బి.అప్పలనాయుడు(వైసీపీ)	70,086
ఎస్.రమేశ్‌కుమార్(కాంగ్రెస్)	1,667
నోటా	3,305

2019: వైసీపీ

18. విజయనగరం — అదితి విజయలక్ష్మి గజపతిరాజు : 60,609

పోలైన ఓట్లు	1,88,807
విజేత ఓట్లు (టీడీపీ)	1,21,241
కే. వీరభద్రస్వామి(వైసీపీ)	60,632
మీసాల గీత(ఇండిపెండెంట్)	2,054
నోటా	1,365

2019: వైసీపీ

19. ఎస్.కోట — కోళ్ల లలితకుమారి : 38,790

పోలైన ఓట్లు	1,90,254
విజేత ఓట్లు (టీడీపీ)	1,11,026
కే. శ్రీనివాసరావు (వైసీపీ)	72,236
గేదెల తిరుపతి(కాంగ్రెస్)	1,918
నోటా	1,969

2019: వైసీపీ

విశాఖపట్నం (15)

20. భీమిలి — గంటా శ్రీనివాసరావు : 92,401

పోలైన ఓట్లు	2,78,235
విజేత ఓట్లు (టీడీపీ)	1,76,230
అవంతి శ్రీనివాస్ (వైసీపీ)	83,829
ఏ. వెంకట వర్మరాజు(కాంగ్రెస్)	5,147
నోటా	3,061

2019: వైసీపీ

21. విశాఖ(ఈస్ట్) — వెలగపూడి రామకృష్ణబాబు : 70,877

పోలైన ఓట్లు	2,03,494
విజేత ఓట్లు (టీడీపీ)	1,32,047
ఎంవీవీ సత్యనారాయణ(వైసీపీ)	61,170
వి శిరీషా(ఇండిపెండెంట్)	3,508
నోటా	1,508

2019: టీడీపీ

22. విశాఖ(సౌత్) — వంశీకృష్ణయాదవ్ : 64,594

పోలైన ఓట్లు	1,39,328
విజేత ఓట్లు (జనసేన)	97,868
వి.గణేశ్‌కుమార్ (వైసీపీ)	33,274
వి.సంతోష్‌కుమార్(కాంగ్రెస్)	3,940
నోటా	631

2019: టీడీపీ

23. విశాఖ(నార్త్) — విష్ణుకుమార్ రాజు : 47,534

పోలైన ఓట్లు	1,88,208
విజేత ఓట్లు (బీజేపీ)	1,08,801
కేకే రాజు(వైసీపీ)	61,267
వి.శిరీష(ఇండి)	5,311
నోటా	1,130

2019: టీడీపీ

24. విశాఖ(వెస్ట్) — పీజీవీఆర్ నాయుడు : 35,184

పోలైన ఓట్లు	1,51,008
విజేత ఓట్లు (టీడీపీ)	90,805
ఎ. ఆనంద్ కుమార్(వైసీపీ)	55,621
ఎ. రామచంద్రరావు(బీఎస్పీ)	1,157
నోటా	1,002

2019: టీడీపీ

25. గాజువాక — పల్లా శ్రీనివాసరావు : 95,235

పోలైన ఓట్లు	2,34,329
విజేత ఓట్లు (టీడీపీ)	1,57,703
గుడివాడ అమర్‌నాథ్(వైసీపీ)	62,468
కె.కృష్ణ ప్రదీప్(ఇండి)	4,316
నోటా	1,518

2019: వైసీపీ

26. చోడవరం — కేఎస్ఎన్ఎస్ రాజు : 42,189

పోలైన ఓట్లు	1,85,741
విజేత ఓట్లు (టీడీపీ)	1,09,651
కరణం ధర్మశ్రీ(వైసీపీ)	67,468
జే. శ్రీనివాసురావు(కాంగ్రెస్)	2,527
నోటా	3,849

2019: వైసీపీ

27. వి.మాడుగుల — బండారు సత్యనారాయణమూర్తి : 28,026

పోలైన ఓట్లు	1,65,221
విజేత ఓట్లు (టీడీపీ)	91,869
ఇ. అనురాధ (వైసీపీ)	63,843
బొడ్డు శ్రీనివాస (కాంగ్రెస్)	1,784
నోటా	4,070

2019: వైసీపీ

28. అరకు (ఎస్టీ) — రేగం మత్స్యలింగం : 31,877

పోలైన ఓట్లు	1,78,852
విజేత ఓట్లు (వైసీపీ)	65,658
పంగి రాజారావు(బీజేపీ)	33,781
వంతల రామన్న(ఇండిపెండెంట్)	13,555
నోటా	3,593

2019: వైసీపీ

29. పాడేరు(ఎస్టీ) — ఎం విశ్వేశ్వరరాజు : 19,338

పోలైన ఓట్లు	1,61,160
విజేత ఓట్లు (వైసీపీ)	68,170
గిడ్డి ఈశ్వరి(టీడీపీ)	48,832
వంతల సుబ్బారావు(ఇండిపెండెంట్)	15,935
నోటా	1,420

2019: వైసీపీ

30. అనకాపల్లి — కొణతాల రామకృష్ణ : 65,764

పోలైన ఓట్లు	1,72,778
విజేత ఓట్లు (జనసేన)	1,15,126
ఎం.భరత్‌కుమార్(వైసీపీ)	49,362
ఐ.ఆర్.గంగాధర్(కాంగ్రెస్)	1,895
నోటా	1,853

2019: వైసీపీ

31. పెందుర్తి — పంచకర్ల రమేశ్ : 81,870

పోలైన ఓట్లు	2,30,144
విజేత ఓట్లు (జనసేన)	1,49,611
అన్నంరెడ్డి అదీప్‌రాజ్(వైసీపీ)	67,741
పి.భగత్(కాంగ్రెస్)	4,224
నోటా	2,834

2019: వైసీపీ

32. యలమంచిలి — ఎస్ విజయ్‌కుమార్ : 48,956

పోలైన ఓట్లు	1,79,427
విజేత ఓట్లు (జనసేన)	1,09,443
యు.వెంకటరమణమూర్తి(వైసీపీ)	60,487
టి.అనంతరామ నరసింగరావు(కాంగ్రెస్)	1,822
నోటా	2,409

2019: వైసీపీ

33. పాయకరావుపేట(ఎస్సీ) — వంగలపూడి అనిత : 43,727

పోలైన ఓట్లు	2,07,486
విజేత ఓట్లు (టీడీపీ)	1,20,042
కంబాల జోగులు (వైసీపీ)	76,315
బోని తాతారావు (కాంగ్రెస్)	2,087
నోటా	4,107

2019: వైసీపీ

34. నర్సీపట్నం — సీహెచ్ అయ్యన్న పాత్రుడు : 24,676

పోలైన ఓట్లు	1,82,866
విజేత ఓట్లు (టీడీపీ)	99,849
పి.ఉమాశంకర్(వైసీపీ)	75,173
బి.నాగరాజు(బీఎస్పీ)	1,244
నోటా	3,824

2019: వైసీపీ

తూర్పుగోదావరి (19)

35. తుని — యనమల దివ్య : 15,177

పోలైన ఓట్లు	1,89,445
విజేత ఓట్లు (టీడీపీ)	97,206
దాడిశెట్టి రాజా(వైసీపీ)	82,029
గేలం శ్రీనివాసరావు(కాంగ్రెస్)	1,923
నోటా	3,434

2019: వైసీపీ

36. ప్రత్తిపాడు — వరుపుల సత్యప్రభ : 38,768

పోలైన ఓట్లు	1,76,485
విజేత ఓట్లు (టీడీపీ)	1,03,002
వరుపుల సుబ్బారావు(వైసీపీ)	64,234
ఎస్.వి.వి. సత్యనారాయణ(కాంగ్రెస్)	1,354
నోటా	2,582

2019: వైసీపీ

37. పిఠాపురం — పవన్ కల్యాణ్ : 70,279

పోలైన ఓట్లు	2,07,169
విజేత ఓట్లు (జనసేన)	1,34,394
వంగా గీతా విశ్వనాథ్(వైసీపీ)	64,115
బొలిశెట్టి గౌరీమణి(ఇండి)	1,495
నోటా	2,027

2019: వైసీపీ

38. కాకినాడ రూరల్ — పంతం నానాజీ : 72,040

పోలైన ఓట్లు	2,06,439
విజేత ఓట్లు (జనసేన)	1,34,414
కురసాల కన్నబాబు(వైసీపీ)	62,374
ఎం.వీరస్వామి(కాంగ్రెస్)	2,365
నోటా	1,783

2019: వైసీపీ

39. పెద్దాపురం — నిమ్మకాయల చినరాజప్ప : 40,451

పోలైన ఓట్లు	1,78,849
విజేత ఓట్లు (టీడీపీ)	1,05,685
దావులూరి దొరబాబు (వైసీపీ)	65,234
తుమ్మల దొరబాబు (కాంగ్రెస్)	2,168
నోటా	2,020

2019: టీడీపీ

40. అనపర్తి — నల్లమిల్లి రామకృష్ణారెడ్డి : 20,850

పోలైన ఓట్లు	1,96,754
విజేత ఓట్లు (బీజేపీ)	1,05,720
ఎస్. సూర్యనారాయణరెడ్డి(వైసీపీ)	84,870
ఎల్లా శ్రీనివాసరావు(కాంగ్రెస్)	1,300
నోటా	3,105

2019: వైసీపీ

41. కాకినాడ సిటీ — వి.వెంకటేశ్వరరావు : 56,572

పోలైన ఓట్లు	1,77,184
విజేత ఓట్లు (టీడీపీ)	1,13,014
ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి(వైసీపీ)	56,442
చెక్కా నూకరాజు(కాంగ్రెస్)	2,138
నోటా	1,446

2019: వైసీపీ

42. రామచంద్రపురం — వాసంశెట్టి సుభాష్ : 26,291

పోలైన ఓట్లు	1,75,388
విజేత ఓట్లు (టీడీపీ)	97,652
పిల్లి సూర్యప్రకాశ్(వైసీపీ)	71,361
మాతా రాణి (బీఎస్పీ)	1,206
నోటా	1,608

2019: వైసీపీ

43. ముమ్మిడివరం — దాట్ల సుబ్బరాజు : 38,736

పోలైన ఓట్లు	2,07,321
విజేత ఓట్లు (టీడీపీ)	1,18,687
పి.సతీశ్‌కుమార్(వైసీపీ)	79,951
వి.భీమారావు(బీఎస్పీ)	2,782
నోటా	1,865

2019: వైసీపీ

44. అమలాపురం(ఎస్సీ) — అయితాబత్తుల ఆనందరావు : 38,628

పోలైన ఓట్లు	1,77,636
విజేత ఓట్లు (టీడీపీ)	1,04,022
పినిపె విశ్వరూప్(వైసీపీ)	65,394
పి మోహన్‌బాబు(బీఎస్పీ)	1,991
నోటా	2,133

2019: వైసీపీ

45. రాజోలు(ఎస్సీ) — దేవ వరప్రసాద్ : 39,011

పోలైన ఓట్లు	1,58,840
విజేత ఓట్లు (జనసేన)	95,514
జి.సూర్యారావు(వైసీపీ)	56,503
ఎస్.ప్రసన్నకుమార్(కాంగ్రెస్)	1,435
నోటా	1,628

2019: జనసేన

46. పి.గన్నవరం(ఎస్సీ) — గిడ్డి సత్యనారాయణ : 33,367

పోలైన ఓట్లు	1,68,202
విజేత ఓట్లు (జనసేన)	96,108
వి.వేణుగోపాలరావు(వైసీపీ)	62,741
కె.సత్యనారాయణ(బీఎస్పీ)	1,819
నోటా	1,751

2019: వైసీపీ

47. కొత్తపేట — బండారు సత్యానందరావు : 56,479

పోలైన ఓట్లు	2,17,629
విజేత ఓట్లు (టీడీపీ)	1,34,286
సీహెచ్. జోగిరెడ్డి(వైసీపీ)	77,807
ఆర్ ఈశ్వర్‌రావు(కాంగ్రెస్)	1,169
నోటా	1,575

2019: వైసీపీ

48. మండపేట — వేగుళ్ల జోగేశ్వరరావు : 44,435

పోలైన ఓట్లు	1,94,046
విజేత ఓట్లు (టీడీపీ)	1,16,309
తోట త్రిమూర్తులు (వైసీపీ)	71,874
కె.ప్రభాకరరావు (కాంగ్రెస్)	1,484
నోటా	1,568

2019: టీడీపీ

49. రాజానగరం — బత్తుల బలరామకృష్ణ : 34,049

పోలైన ఓట్లు	1,90,938
విజేత ఓట్లు (జనసేన)	1,05,995
జక్కంపూడి రాజా (వైసీపీ)	71,946
ఎం వెంకట శ్రీనివాస్(కాంగ్రెస్)	1,901
నోటా	2,975

2019: వైసీపీ

50. రాజమండ్రి(సిటీ) — ఆదిరెడ్డి వాసు : 71,404

పోలైన ఓట్లు	1,82,151
విజేత ఓట్లు (టీడీపీ)	1,23,291
ఎం.భరత్‌రామ్ (వైసీపీ)	51,887
బి.వెంకట్ (కాంగ్రెస్)	1,918
నోటా	1,569

2019: టీడీపీ

51. రాజమండ్రి రూరల్ — గోరంట్ల బుచ్చయ్యచౌదరి : 64,090

పోలైన ఓట్లు	2,02,058
విజేత ఓట్లు (టీడీపీ)	1,29,060
చెల్లుబోయిన వేణు (వైసీపీ)	64,970
బి.మురళీధర్ (కాంగ్రెస్)	2,728
నోటా	2,699

2019: టీడీపీ

52. జగ్గంపేట — జ్యోతుల నెహ్రూ : 52,676

పోలైన ఓట్లు	1,93,979
విజేత ఓట్లు (టీడీపీ)	1,13,593
తోటా నరసింహం(వైసీపీ)	60,917
పి.సూర్యచంద్ర(ఇండి)	12,531
నోటా	1,928

2019: వైసీపీ

53. రంపచోడవరం(ఎస్టీ) — మిరియాల శిరీషాదేవి : 9,139

పోలైన ఓట్లు	2,10,508
విజేత ఓట్లు (టీడీపీ)	90,087
నాగులపల్లి ధనలక్ష్మి(వైసీపీ)	80,948
ఎల్. రామారావు (సీపీఎం)	21,265
నోటా	7,269

2019: వైసీపీ

పశ్చిమగోదావరి (15)

54. కొవ్వూరు(ఎస్సీ) — ముప్పిడి వెంకటేశ్వరరావు : 33,946

పోలైన ఓట్లు	1,59,111
విజేత ఓట్లు (టీడీపీ)	92,743
తలారి వెంకట్రావు (వైసీపీ)	58,797
ఎ.అరుణ కుమార్(కాంగ్రెస్)	1,897
నోటా	2,465

2019: వైసీపీ

55. నిడదవోలు — కందుల దుర్గేష్ : 33,304

పోలైన ఓట్లు	1,82,503
విజేత ఓట్లు (జనసేన)	1,02,699
జి.శ్రీనివాస్‌నాయుడు(వైసీపీ)	69,395
కె.సత్యప్రసాద్(ఏఐఎఫ్‌బీ)	1,691
నోటా	2,144

2019: వైసీపీ

56. ఆచంట — పితాని సత్యనారాయణ : 26,554

పోలైన ఓట్లు	1,50,541
విజేత ఓట్లు (టీడీపీ)	85,402
సి. శ్రీరంగనాథరాజు(వైసీపీ)	58,848
ఎస్.వి.సతీశ్(కాంగ్రెస్)	1,872
నోటా	1,673

2019: వైసీపీ

57. పాలకొల్లు — నిమ్మల రామానాయుడు : 67,945

పోలైన ఓట్లు	1,63,213
విజేత ఓట్లు (టీడీపీ)	1,13,114
జి.ఎస్.గోపాలరావు(వైసీపీ)	45,169
కె.అర్జునరావు(కాంగ్రెస్)	1,945
నోటా	919

2019: టీడీపీ

58. నర్సాపురం — బొమ్మిడి నాయకర్ : 49,738

పోలైన ఓట్లు	1,45,418
విజేత ఓట్లు (జనసేన)	94,116
ఎం.వరప్రసాదరాజు(వైసీపీ)	44,378
కామూరి ఉదయభాస్కర్(కాంగ్రెస్)	1,915
నోటా	1,216

2019: వైసీపీ

59. భీమవరం — రామాంజనేయులు : 66,974

పోలైన ఓట్లు	2,03,983
విజేత ఓట్లు (జనసేన)	1,30,424
గ్రంథి శ్రీనివాస్(వైసీపీ)	63,450
అంకెం సీతారాం(కాంగ్రెస్)	3,252
నోటా	1,210

2019: వైసీపీ

60. ఉండి — కె.రఘురామకృష్ణరాజు : 56,777

పోలైన ఓట్లు	1,95,472
విజేత ఓట్లు (టీడీపీ)	1,16,902
పి.వి.ఎల్.ఎన్.రాజు (వైసీపీ)	60,125
వి.వి.ఎస్.రామరాజు(ఫార్వర్డ్‌బ్లాక్)	13,260
నోటా	1,607

2019: టీడీపీ

61. తణుకు — ఆరిమిల్లి రాధాకృష్ణ : 72,121

పోలైన ఓట్లు	1,94,768
విజేత ఓట్లు (టీడీపీ)	1,29,547
కారుమూరి నాగేశ్వరరావు(వైసీపీ)	57,426
కె.రామారావు(కాంగ్రెస్)	2,422
నోటా	1,722

2019: వైసీపీ

62. తాడేపల్లిగూడెం — బొలిశెట్టి శ్రీనివాస్ : 62,492

పోలైన ఓట్లు	1,78,049
విజేత ఓట్లు (జనసేన)	1,16,443
కొట్టు సత్యనారాయణ(వైసీపీ)	53,951
మర్నీడి శేఖర్(కాంగ్రెస్)	1,901
నోటా	1,534

2019: వైసీపీ

63. ఉంగుటూరు — పత్సమట్ల ధర్మరాజు : 44,945

పోలైన ఓట్లు	1,82,623
విజేత ఓట్లు (జనసేన)	1,08,894
పి.శ్రీనివాసరావు(వైసీపీ)	63,949
పి.హరికుమార్‌రాజు(కాంగ్రెస్)	3,130
నోటా	2,105

2019: వైసీపీ

64. దెందులూరు — చింతమనేని ప్రభాకర్ : 26,266

పోలైన ఓట్లు	1,94,666
విజేత ఓట్లు (టీడీపీ)	1,07,287
అబ్బయ్య చౌదరి(వైసీపీ)	81,021
ఆలపాటి నరసింహమూర్తి(కాంగ్రెస్)	1,607
నోటా	1,920

2019: వైసీపీ

65. ఏలూరు — బడేటి రాధాకృష్ణ : 62,388

పోలైన ఓట్లు	1,66,275
విజేత ఓట్లు (టీడీపీ)	1,11,562
ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (వైసీపీ)	49,174
మర్తె బాబీ (ఆర్‌పీఐ)	1,770
నోటా	1,256

2019: వైసీపీ

66. గోపాలపురం(ఎస్సీ) — మద్దిపాటి వెంకటరాజు : 26,784

పోలైన ఓట్లు	2,11,659
విజేత ఓట్లు (టీడీపీ)	1,14,420
తానేటి వనిత (వైసీపీ)	87,636
ఎస్.మార్టిన్ లూథర్ (కాంగ్రెస్)	2,387
నోటా	4,500

2019: వైసీపీ

67. పోలవరం(ఎస్టీ) — చిర్రి బాలరాజు : 7,935

పోలైన ఓట్లు	2,18,999
విజేత ఓట్లు (జనసేన)	1,01,453
తెల్లం రాజ్యలక్ష్మి(వైసీపీ)	93,518
పి.రామ్మోహన్(ఇండిపెండెంట్)	3,811
నోటా	5,611

2019: వైసీపీ

68. చింతలపూడి(ఎస్సీ) — సొంగా రోషన్ కుమార్ : 27,766

పోలైన ఓట్లు	2,25,391
విజేత ఓట్లు (టీడీపీ)	1,20,126
కె.విజయరాజు (వైసీపీ)	92,360
వి.ఆర్.ఎలీజా (కాంగ్రెస్)	4,958
నోటా	4,121

2019: వైసీపీ

కృష్ణా (16)

69. తిరువూరు(ఎస్సీ) — కొలికపూడి శ్రీనివాసరావు : 21,874

పోలైన ఓట్లు	1,83,420
విజేత ఓట్లు (టీడీపీ)	1,00,719
నల్లగట్ల స్వామిదాస్(వైసీపీ)	78,885
లాంతియ కుమారి(కాంగ్రెస్)	1,329
నోటా	1,184

2019: వైసీపీ

70. నూజివీడు — కొలుసు పార్థసారథి : 12,378

పోలైన ఓట్లు	2,11,717
విజేత ఓట్లు (టీడీపీ)	1,08,229
ఎంవీపీ అప్పారావు(వైసీపీ)	95,851
మరీదు కృష్ణ(కాంగ్రెస్)	2,405
నోటా	2,771

2019: వైసీపీ

71. గన్నవరం — యార్లగడ్డ వెంకట్రావు : 37,628

పోలైన ఓట్లు	2,39,525
విజేత ఓట్లు (టీడీపీ)	1,35,552
వల్లభనేని వంశీ(వైసీపీ)	97,924
కే వెంకటేశ్వరరావు(సీపీఎం)	1,219
నోటా	1,731

2019: టీడీపీ

72. గుడివాడ — వెనిగండ్ల రాము : 53,040

పోలైన ఓట్లు	1,71,604
విజేత ఓట్లు (టీడీపీ)	1,09,980
కొడాలి నాని(వైసీపీ)	56,940
వి.గోవిందరావు(కాంగ్రెస్)	1,333
నోటా	999

2019: వైసీపీ

73. కైకలూరు — కామినేని శ్రీనివాస్ : 45,273

పోలైన ఓట్లు	1,80,991
విజేత ఓట్లు (బీజేపీ)	1,09,280
దూలం నాగేశ్వరరావు(వైసీపీ)	64,007
బొడ్డు నోబుల్(కాంగ్రెస్)	2,480
నోటా	1,598

2019: వైసీపీ

74. పెడన — కాగిత కృష్ణ ప్రసాద్ : 38,123

పోలైన ఓట్లు	1,49,961
విజేత ఓట్లు (టీడీపీ)	91,394
ఉప్పాల రమేశ్(వైసీపీ)	53,271
ఎస్ నాగరాజు(కాంగ్రెస్)	1,354
నోటా	1,349

2019: వైసీపీ

75. మచిలీపట్నం — కొల్లు రవీంద్ర : 50,242

పోలైన ఓట్లు	1,64,839
విజేత ఓట్లు (టీడీపీ)	1,05,044
పేర్ని కృష్ణమూర్తి(వైసీపీ)	54,802
అబ్దుల్ మతీన్ (కాంగ్రెస్)	1,443
నోటా	1,027

2019: వైసీపీ

76. అవనిగడ్డ — మండలి బుద్ధ ప్రసాద్ : 46,434

పోలైన ఓట్లు	1,86,445
విజేత ఓట్లు (జనసేన)	1,13,460
ఎస్.రమేశ్‌బాబు(వైసీపీ)	67,026
అంది శ్రీరామమూర్తి(కాంగ్రెస్)	1,068
నోటా	1,952

2019: వైసీపీ

77. పామర్రు(ఎస్సీ) — వర్ల కుమార్‌రాజా : 29,690

పోలైన ఓట్లు	1,64,869
విజేత ఓట్లు (టీడీపీ)	94,189
కె.అనిల్‌కుమార్(వైసీపీ)	64,499
డీవై దాస్(కాంగ్రెస్)	2,233
నోటా	1,733

2019: వైసీపీ

78. పెనమలూరు — బోడె ప్రసాద్ : 59,915

పోలైన ఓట్లు	2,36,539
విజేత ఓట్లు (టీడీపీ)	1,44,912
జోగి రమేశ్(వైసీపీ)	84,997
ఇ. సుబ్రమణ్యం(కాంగ్రెస్)	2,596
నోటా	1,510

2019: వైసీపీ

79. విజయవాడ(వెస్ట్) — సుజనా చౌదరి : 47,032

పోలైన ఓట్లు	1,71,843
విజేత ఓట్లు (బీజేపీ)	1,05,669
షేక్ ఆసిఫ్(వైసీపీ)	58,637
జి.కోటేశ్వరరావు(సీపీఐ)	3,723
నోటా	1,236

2019: వైసీపీ

80. విజయవాడ(సెంట్రల్) — బొండా ఉమామహేశ్వరరావు : 68,886

పోలైన ఓట్లు	2,04,717
విజేత ఓట్లు (టీడీపీ)	1,30,034
వెలంపల్లి శ్రీనివాస్ (వైసీపీ)	61,148
సీహెచ్. బాబురావు(సీపీఎం)	4,887
నోటా	951

2019: వైసీపీ

81. విజయవాడ(ఈస్ట్) — గద్దె రామ్మోహన్‌రావు : 49,640

పోలైన ఓట్లు	1,95,906
విజేత ఓట్లు (టీడీపీ)	1,18,841
దేవినేని అవినాశ్ (వైసీపీ)	69,201
డి.కూనపరెడ్డి (జైహింద్ పార్టీ)	2,765
నోటా	1,049

2019: టీడీపీ

82. మైలవరం — వసంత కృష్ణప్రసాద్ : 42,829

పోలైన ఓట్లు	2,42,597
విజేత ఓట్లు (టీడీపీ)	1,37,338
ఎస్. తిరుపతి రావు (వైసీపీ)	94,509
బొర్రా కిరణ్ (కాంగ్రెస్)	4,652
నోటా	1,598

2019: వైసీపీ

83. నందిగామ(ఎస్సీ) — తంగిరాల సౌమ్య : 27,395

పోలైన ఓట్లు	1,81,991
విజేత ఓట్లు (టీడీపీ)	1,02,201
ఎం.జగన్మోహన్ రావు(వైసీపీ)	74,806
బర్రె ఉదయ్ కిరణ్(బీఎస్పీ)	2,148
నోటా	928

2019: వైసీపీ

84. జగ్గయ్యపేట — శ్రీరామ్ రాజగోపాల్ : 15,977

పోలైన ఓట్లు	1,85,887
విజేత ఓట్లు (టీడీపీ)	98,479
ఎస్.ఉదయభాను (వైసీపీ)	82,502
కె.అప్పారావు (కాంగ్రెస్)	2,527
నోటా	773

2019: వైసీపీ

గుంటూరు (17)

85. పెదకూరపాడు — భాష్యం ప్రవీణ్ : 21,089

పోలైన ఓట్లు	2,09,298
విజేత ఓట్లు (టీడీపీ)	1,12,957
నంబూరి శంకరరావు(వైసీపీ)	91,868
పి వాగేశ్వరరావు(కాంగ్రెస్)	1,290
నోటా	1,184

2019: వైసీపీ

86. తాడికొండ(ఎస్సీ) — తెనాలి శ్రావణ్ కుమార్ : 39,606

పోలైన ఓట్లు	1,84,100
విజేత ఓట్లు (టీడీపీ)	1,09,585
మేకతోటి సుచరిత(వైసీపీ)	69,979
ఎం సుశీల్‌రాజా(కాంగ్రెస్)	2,514
నోటా	995

2019: వైసీపీ

87. మంగళగిరి — నారా లోకేశ్ : 91,413

పోలైన ఓట్లు	2,53,830
విజేత ఓట్లు (టీడీపీ)	1,67,710
మురుగుడు లావణ్య(వైసీపీ)	76,297
జొన్నా శివశంకరరావు(సీపీఎం)	2,629
నోటా	890

2019: వైసీపీ

88. పొన్నూరు — ధూళిపాళ్ల నరేంద్ర : 32,915

పోలైన ఓట్లు	1,93,875
విజేత ఓట్లు (టీడీపీ)	1,10,410
అంబటి మురళీకృష్ణ(వైసీపీ)	77,495
జె.రవీంద్రనాథ్(కాంగ్రెస్)	2,400
నోటా	1,248

2019: వైసీపీ

89. వేమూరు(ఎస్సీ) — నక్కా ఆనంద్ బాబు : 22,021

పోలైన ఓట్లు	1,72,851
విజేత ఓట్లు (టీడీపీ)	94,922
వరికూటి అశోక్‌బాబు (వైసీపీ)	72,901
బీ. సుబ్బారావు(కాంగ్రెస్)	1,664
నోటా	1,763

2019: వైసీపీ

90. రేపల్లె — అనగాని సత్యప్రసాద్ : 39,947

పోలైన ఓట్లు	1,88,832
విజేత ఓట్లు (టీడీపీ)	1,11,129
ఎ.గణేశ్(వైసీపీ)	71,182
ఎం.శ్రీనివాసరావు(కాంగ్రెస్)	2,841
నోటా	1,891

2019: టీడీపీ

91. తెనాలి — నాదెండ్ల మనోహర్ : 48,112

పోలైన ఓట్లు	2,05,996
విజేత ఓట్లు (జనసేన)	1,23,961
అన్నాబత్తుని శివకుమార్(వైసీపీ)	75,849
కారుమంచి సునీల్(బీఎస్పీ)	2,188
నోటా	1,412

2019: వైసీపీ

92. బాపట్ల — వేగేశ్న నరేంద్ర వర్మ : 27,768

పోలైన ఓట్లు	1,61,226
విజేత ఓట్లు (టీడీపీ)	90,626
కోన రఘుపతి (వైసీపీ)	62,858
జి.అంజిబాబు (కాంగ్రెస్)	4,193
నోటా	1,128

2019: వైసీపీ

93. ప్రత్తిపాడు(ఎస్సీ) — బూర్ల రామాంజనేయులు : 42,015

పోలైన ఓట్లు	2,21,479
విజేత ఓట్లు (టీడీపీ)	1,28,665
బి. కిరణ్‌కుమార్(వైసీపీ)	86,650
కే. వినయకుమార్(కాంగ్రెస్)	3,491
నోటా	1,389

2019: వైసీపీ

94. గుంటూరు(వెస్ట్) — పిడుగురాళ్ల మాధవి : 51,150

పోలైన ఓట్లు	1,88,475
విజేత ఓట్లు (టీడీపీ)	1,16,067
విడదల రజిని(వైసీపీ)	64,917
ఆర్.జాన్‌బాబు(కాంగ్రెస్)	3,719
నోటా	1,055

2019: టీడీపీ

95. గుంటూరు (ఈస్ట్) — మహమ్మద్ నజీర్ : 31,962

పోలైన ఓట్లు	1,79,491
విజేత ఓట్లు (టీడీపీ)	1,00,815
షేక్ నూరి ఫాతిమా(వైసీపీ)	68,853
షేక్ మస్తాన్‌వలి (కాంగ్రెస్)	5,239
నోటా	1,215

2019: వైసీపీ

96. చిలకలూరిపేట — ప్రత్తిపాటి పుల్లారావు : 33,262

పోలైన ఓట్లు	1,95,400
విజేత ఓట్లు (టీడీపీ)	1,11,062
కె.శివనాగమనోహర్(వైసీపీ)	77,800
ఎం.రాధాకృష్ణ(కాంగ్రెస్)	2,270
నోటా	788

2019: వైసీపీ

97. నరసరావుపేట — సి.అరవిందబాబు : 19,705

పోలైన ఓట్లు	1,91,117
విజేత ఓట్లు (టీడీపీ)	1,03,167
గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి(వైసీపీ)	83,462
మహబూబ్ బాషా(కాంగ్రెస్)	1,820
నోటా	1,052

2019: వైసీపీ

98. సత్తెనపల్లి — కన్నా లక్ష్మీనారాయణ : 27,836

పోలైన ఓట్లు	2,12,568
విజేత ఓట్లు (టీడీపీ)	1,17,965
అంబటి రాంబాబు(వైసీపీ)	90,129
చుక్కా చంద్రపాల్(కాంగ్రెస్)	1,580
నోటా	1,140

2019: వైసీపీ

99. వినుకొండ — జీవీ ఆంజనేయులు : 30,267

పోలైన ఓట్లు	2,38,697
విజేత ఓట్లు (టీడీపీ)	1,31,438
బొల్లా బ్రహ్మనాయుడు(వైసీపీ)	1,01,171
చెన్న శ్రీనివాసరావు(కాంగ్రెస్)	1,902
నోటా	1,694

2019: వైసీపీ

100. గురజాల — యరపతినేని శ్రీనివాసరావు : 29,486

పోలైన ఓట్లు	2,33,046
విజేత ఓట్లు (టీడీపీ)	1,28,201
కాసు మహేశ్ రెడ్డి(వైసీపీ)	98,715
యలమంద రెడ్డి(కాంగ్రెస్)	2,156
నోటా	1,888

2019: వైసీపీ

101. మాచర్ల — జూలకంటి బ్రహ్మానందరెడ్డి : 33,318

పోలైన ఓట్లు	2,20,099
విజేత ఓట్లు (టీడీపీ)	1,22,413
పిన్నెల్లి రామకృష్ణారెడ్డి(వైసీపీ)	89,095
గుండల సైదులు(బీఎస్పీ)	2,427
నోటా	1,746

2019: వైసీపీ

ప్రకాశం (12)

102. ఎర్రగొండపాలెం(ఎస్సీ) — తాటిపర్తి చంద్రశేఖర్ : 5200

పోలైన ఓట్లు	1,85,725
విజేత ఓట్లు (వైసీపీ)	91,741
ఎరిక్షన్‌బాబు(టీడీపీ)	86,541
బి.అజితారావు(కాంగ్రెస్)	2,192
నోటా	2,231

2019: వైసీపీ



ప్రభంజనం

ఏపీ తీర్పు @ 2024



తుళ్లూరు రైతు ధర్నా శిబిరంలో ఎల్‌ఈడీ స్ర్కీన్‌పై ఎన్నికల ఫలితాలు చూస్తున్న మహిళలు

అమరావతిలో అంబరాన్నంటిన సంబరాలు

గుంటూరు, జూన్ 4(ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల ఫలితాలతో రాజధాని అమరావతి రైతుల సంబరాలు అంబరాన్నంటాయి. రాజధాని కలను నిర్దాక్షిణ్యంగా చిదిమేసిన వైసీపీ నేలమట్టం కావడం, టీడీపీ కూటమి ఏకపక్ష విజయాన్ని సొంతం చేసుకోవడంతో రైతులు, మహిళల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఐదేళ్ల క్రితం దూరమైన ఆనందం తిరిగి ఇన్నాళ్లకు వారి మోముల్లో చిగురించింది. కేరింతలు, తుళ్లింతలు, సంబరాలతో రాజధాని గ్రామాలు పండగ చేసుకున్నాయి. ఎన్నికల ఫలితాలు రావడం మొదలైన కొద్దిసేపటికే 29 గ్రామాల్లోనూ పండుగ వాతావరణం కనిపించింది. చిన్నా, పెద్ద ముసలి ముతక అంతా ఒక్కటై సంబరాలు చేసుకున్నారు.

బరిలో నిలిచి గెలిచారు!

అసెంబ్లీ విజేతలు వీరే

★ విజేత పేరు పక్కన ఉన్నది మెజారిటీ

103. దర్శి — బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి : 2,456

పోలైన ఓట్లు	2,07,106
విజేత ఓట్లు (వైసీపీ)	1,01,889
గొట్టిపాటి లక్ష్మి (టీడీపీ)	99,433
పుట్లూరి కొండారెడ్డి(కాంగ్రెస్)	1,985
నోటా	2,107

2019: వైసీపీ

104. పర్చూరు — ఏలూరి సాంబశివరావు : 24,013

పోలైన ఓట్లు	2,02,274
విజేత ఓట్లు (టీడీపీ)	1,10,575
యడం బాలాజీ (వైసీపీ)	86,562
ఎస్.శివ శ్రీలక్ష్మీజ్యోతి (కాంగ్రెస్)	2,293
నోటా	1,289

2019: టీడీపీ

105. అద్దంకి — గొట్టిపాటి రవికుమార్ : 24,890

పోలైన ఓట్లు	2,15,518
విజేత ఓట్లు (టీడీపీ)	1,16,418
పి.చిన్న హనిమిరెడ్డి (వైసీపీ)	91,528
అడుసుమిల్లి కిషోర్‌బాబు (కాంగ్రెస్)	4,072
నోటా	1,600

2019: టీడీపీ

106. చీరాల — ఎంఎం.కొండయ్య : 20,984

పోలైన ఓట్లు	1,70,328
విజేత ఓట్లు (టీడీపీ)	72,700
కరణం వెంకటేశ్ (వైసీపీ)	51,716
ఆమంచి కృష్ణమోహన్(కాంగ్రెస్)	41,859
నోటా	1,255

2019: టీడీపీ

107. సంతనూతలపాడు(ఎస్సీ) — బీఎన్ విజయ్‌కుమార్: 30,385

పోలైన ఓట్లు	1,89,916
విజేత ఓట్లు (టీడీపీ)	1,05,757
మేరుగు నాగార్జున (వైసీపీ)	75,372
కైలా వెంకటరావు (బీఎస్పీ)	3,230
నోటా	1,725

2019: వైసీపీ

108. ఒంగోలు — దామచర్ల జనార్దన్ : 34,026

పోలైన ఓట్లు	2,09,303
విజేత ఓట్లు (టీడీపీ)	1,18,800
బాలినేని శ్రీనివాసరెడ్డి (వైసీపీ)	84,774
తురకపల్లి నాగలక్ష్మి (కాంగ్రెస్)	2,067
నోటా	1,310

2019: వైసీపీ

109. కందుకూరు — ఇంటూరి నాగేశ్వరరావు : 18,558

పోలైన ఓట్లు	2,06,773
విజేత ఓట్లు (టీడీపీ)	1,09,173
బుర్రా మధుసూదనరావు (వైసీపీ)	90,615
గౌస్ మొహిద్దీన్ సయ్యద్ (కాంగ్రెస్)	2,300
నోటా	1,025

2019: వైసీపీ

110. కొండపి (ఎస్సీ) — డోలా బాలవీరాంజనేయస్వామి : 24,756

పోలైన ఓట్లు	2,13,944
విజేత ఓట్లు (టీడీపీ)	1,16,674
ఆదిమూలపు సురేశ్ (వైసీపీ)	91,918
పసుమర్తి సుధాకరరావు (కాంగ్రెస్)	1,666
నోటా	1,612

2019: టీడీపీ

111. మార్కాపురం — కందుల నారాయణరెడ్డి : 13,979

పోలైన ఓట్లు	1,90,930
విజేత ఓట్లు (టీడీపీ)	99,005
అన్నా రాంబాబు (వైసీపీ)	85,026
సయ్యద్ జావేద్ అన్వర్ (కాంగ్రెస్)	2,088
నోటా	1,327

2019: వైసీపీ

112. గిద్దలూరు — ముత్తుముల అశోక్‌రెడ్డి : 973

పోలైన ఓట్లు	2,06,869
విజేత ఓట్లు (టీడీపీ)	98,463
కె.నాగార్జునరెడ్డి(వైసీపీ)	97,490
పి.పెద్దరంగస్వామి(కాంగ్రెస్)	2,879
నోటా	2,251

2019: వైసీపీ

113. కనిగిరి — ముక్కు ఉగ్రనరసింహారెడ్డి : 14,604

పోలైన ఓట్లు	2,06,147
విజేత ఓట్లు (టీడీపీ)	1,07,045
దద్దాల నారాయణ (వైసీపీ)	92,441
దేవరపల్లి సుబ్బారెడ్డి (కాంగ్రెస్)	1,838
నోటా	2,217

2019: వైసీపీ

నెల్లూరు (10)

114. కావలి — కావ్య కృష్ణారెడ్డి : 30,948

పోలైన ఓట్లు	1,99,982
విజేత ఓట్లు (టీడీపీ)	1,06,536
రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి (వైసీపీ)	75,588
పసుపులేటి సుధాకర్ (ఇండి)	11,111
నోటా	2030

2019: వైసీపీ

115. ఆత్మకూరు — ఆనం రామనారాయణరెడ్డి: 7,576

పోలైన ఓట్లు	1,82,893
విజేత ఓట్లు (టీడీపీ)	91,165
మేకపాటి విక్రమ్‌రెడ్డి (వైసీపీ)	83,589
చెవురు శ్రీధరరెడ్డి (కాంగ్రెస్)	2,915
నోటా	2,347

2019: వైసీపీ

116. కోవూరు — వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి : 54,583

పోలైన ఓట్లు	2,15,254
విజేత ఓట్లు (టీడీపీ)	1,30,623
నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి (వైసీపీ)	76,040
ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి (కాంగ్రెస్)	3,203
నోటా	2.377

2019: వైసీపీ

117. నెల్లూరు సిటీ — పొంగూరు నారాయణ : 72,489

పోలైన ఓట్లు	1,74,738
విజేత ఓట్లు (టీడీపీ)	1,20,551
ఎండీ.ఖలీల్ అహ్మద్ (వైసీపీ)	48,062
మూలం రమేశ్ (సీపీఐ)	2,038
నోటా	967

2019: వైసీపీ

118. నెల్లూరు రూరల్ — కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి : 34,480

పోలైన ఓట్లు	1,94,542
విజేత ఓట్లు (టీడీపీ)	1,09,975
ఆదాల ప్రభాకర్‌రెడ్డి (వైసీపీ)	75,495
షేక్ ఫయాజ్ (కాంగ్రెస్)	4,280
నోటా	2,016

2019: వైసీపీ

119. సర్వేపల్లి — సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి: 16,288

పోలైన ఓట్లు	1,95,716
విజేత ఓట్లు (టీడీపీ)	1,03,278
కాకాణి గోవర్ధన్‌రెడ్డి (వైసీపీ)	86,990
పి.చంద్రశేఖర్ (కాంగ్రెస్)	1,577
నోటా	2,052

2019: వైసీపీ

120. గూడూరు(ఎస్సీ) — పాశం సునీల్‌కుమార్ : 21,192

పోలైన ఓట్లు	1,94,565
విజేత ఓట్లు (టీడీపీ)	1,02,675
మేరిగ మురళీధర్ (వైసీపీ)	81,483
డా.యు.రామకృష్ణారావు (కాంగ్రెస్)	3,308
నోటా	3,129

2019: వైసీపీ

121. సూళ్లూరుపేట(ఎస్సీ) — నెలవల విజయశ్రీ : 29,115

పోలైన ఓట్లు	2,03,138
విజేత ఓట్లు (టీడీపీ)	1,11,048
కిలివేటి సంజీవయ్య (వైసీపీ)	81,933
చందనమూడి శివ (కాంగ్రెస్)	4,124
నోటా	3,423

2019: వైసీపీ

122. వెంకటగిరి — కురుగొండ్ల రామకృష్ణ : 16,294

పోలైన ఓట్లు	1,99,565
విజేత ఓట్లు (టీడీపీ)	1,04,398
ఎన్.రాంకుమార్‌రెడ్డి(వైసీపీ)	88,104
పి.శ్రీనివాసులు రెడ్డి (కాంగ్రెస్)	1,935
నోటా	3,018

2019: వైసీపీ

123. ఉదయగిరి — కాకర్ల సురేశ్ : 9,621

పోలైన ఓట్లు	2,00,892
విజేత ఓట్లు (టీడీపీ)	1,01,537
మేకపాటి రాజగోపాల్‌రెడ్డి (వైసీపీ)	91,916
సోము అనిల్‌కుమార్‌రెడ్డి (కాంగ్రెస్)	2,512
నోటా	2,072

2019: వైసీపీ

కడప (10)

124. బద్వేల్(ఎస్సీ) — దాసరి సుధ : 18,567

పోలైన ఓట్లు	1,74,880
విజేత ఓట్లు (వైసీపీ)	90,410
బొజ్జా రోశన్న (బీజేపీ)	71,843
ఎన్.విజయ జ్యోతి (కాంగ్రెస్)	7,366
నోటా	3,076

2019: వైసీపీ

125. రాజంపేట — ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి : 7,016

పోలైన ఓట్లు	1,84,557
విజేత ఓట్లు (వైసీపీ)	92,609
సుగవాసి బాల సుబ్రహ్మణ్యం (టీడీపీ)	85,593
బుక్కే విశ్వనాథ్ నాయక్(సీపీఐ)	1,009
నోటా	1,617

2019: వైసీపీ

126. కడప — రెడ్డప్పగారి మాధవీరెడ్డి : 18,860

పోలైన ఓట్లు	1,90,527
విజేత ఓట్లు (టీడీపీ)	90,988
అంజాద్ బాషా (వైసీపీ)	72,128
అఫ్జల్ అలీఖాన్ (కాంగ్రెస్)	24,500
నోటా	1,444

2019: వైసీపీ

127. కోడూరు(ఎస్సీ) — అరవ శ్రీధర్ : 11,101

పోలైన ఓట్లు	1,53,805
విజేత ఓట్లు (జనసేన)	78,594
కొరముట్ల శ్రీనివాసులు (వైసీపీ)	67,493
గోసాల దేవి (కాంగ్రెస్)	2,132
నోటా	1,112

2019: వైసీపీ

128. రాయచోటి — మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి: 2,495

పోలైన ఓట్లు	1,99,901
విజేత ఓట్లు (టీడీపీ)	95,925
గడికోట శ్రీకాంత్‌రెడ్డి (వైసీపీ)	93,430
షేక్ అల్లాబక్ష్(కాంగ్రెస్)	5,571
నోటా	1,592

2019: వైసీపీ

129. పులివెందుల — వైఎస్.జగన్మోహన్ రెడ్డి : 61,687

పోలైన ఓట్లు	1,89,492
విజేత ఓట్లు (వైసీపీ)	1,16,315
బీటెక్ రవి (టీడీపీ)	54,628
ధ్రువకుమార్‌రెడ్డి (కాంగ్రెస్)	10,083
నోటా	1,764

2019: వైసీపీ

130. కమలాపురం — పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి : 25,357

పోలైన ఓట్లు	1,72,196
విజేత ఓట్లు (టీడీపీ)	95,207
పి.రవీంద్రనాథ్‌రెడ్డి (వైసీపీ)	69,850
పి.బాలచెన్నయ్య (బీఎస్పీ)	2,261
నోటా	2,128

2019: వైసీపీ

131. జమ్మలమడుగు — ఆదినారాయణ రెడ్డి : 17,191

పోలైన ఓట్లు	2,13,170
విజేత ఓట్లు (బీజేపీ)	1,09,640
ఎం.సుధీర్‌రెడ్డి (వైసీపీ)	92,449
పి.బ్రహ్మానందరెడ్డి (కాంగ్రెస్)	4,222
నోటా	2,392

2019: వైసీపీ

132. ప్రొద్దుటూరు — ఎన్.వరదరాజులురెడ్డి : 22,744

పోలైన ఓట్లు	2,01,284
విజేత ఓట్లు (టీడీపీ)	1,06,712
ఆర్.శివ ప్రసాద్‌రెడ్డి (వైసీపీ)	83,968
షేక్.నజీర్ (కాంగ్రెస్)	6,016
నోటా	1,740

2019: వైసీపీ

133. మైదుకూరు — పుట్టా సుధాకర్‌యాదవ్ : 20,950

పోలైన ఓట్లు	1,80,740
విజేత ఓట్లు (టీడీపీ)	96,181
ఎస్.రఘురామిరెడ్డి (వైసీపీ)	75,231
జి.శ్రీరాములు (కాంగ్రెస్)	4,579
నోటా	1,564

2019: వైసీపీ

కర్నూలు (14)

134. ఆళ్లగడ్డ — భూమా అఖిలప్రియ : 12,037

పోలైన ఓట్లు	1,98,052
విజేత ఓట్లు (టీడీపీ)	98,881
గంగుల బ్రిజేంద్ర రెడ్డి (వైసీపీ)	86,844
బి.హుస్సేన్ బాషా (కాంగ్రెస్)	6,100
నోటా	1,582

2019: వైసీపీ

135. శ్రీశైలం — బుడ్డా రాజశేఖర్‌రెడ్డి : 6,385

పోలైన ఓట్లు	1,64,580
విజేత ఓట్లు (టీడీపీ)	81,699
శిల్పా చక్రపాణిరెడ్డి (వైసీపీ)	75,314
ఎ.ఎస్.ఇస్మాయిల్ (కాంగ్రెస్)	3,429
నోటా	1,077

2019: వైసీపీ

136. నందికొట్కూరు(ఎస్సీ) — గిత్తా జయసూర్య : 9,792

పోలైన ఓట్లు	1,86,853
విజేత ఓట్లు (టీడీపీ)	92,004
దారా సుధీర్ (వైసీపీ)	82,212
టి.ఆర్థర్ (కాంగ్రెస్)	7,949
నోటా	1,274

2019: వైసీపీ

137. కర్నూలు — టీజీ భరత్ : 18,876

పోలైన ఓట్లు	1,78,594
విజేత ఓట్లు (టీడీపీ)	91,690
ఎ.ఎండి.ఇంతియాజ్ (వైసీపీ)	72,814
షేక్ జిలాని బాషా (కాంగ్రెస్)	9,022
నోటా	718

2019: వైసీపీ

138. పాణ్యం — గౌరు చరితారెడ్డి : 40,591

పోలైన ఓట్లు	2,50,276
విజేత ఓట్లు (టీడీపీ)	1,41,272
కాటసాని రాంభూపాల్‌రెడ్డి(వైసీపీ)	1,00,681
గౌస్ దేశాయ్ (సీపీఐ)	3,081
నోటా	2,663

2019: వైసీపీ

139. నంద్యాల — ఎన్ఎండీ ఫరూఖ్ : 12,333

పోలైన ఓట్లు	2,08,578
విజేత ఓట్లు (టీడీపీ)	1,03,075
శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి(వైసీపీ)	90,742
గోపవరం గోకుల్ కృష్ణారెడ్డి (కాంగ్రెస్)	6,418
నోటా	1,518

2019: వైసీపీ

140. బనగానపల్లె — బీసీ జనార్దన్‌రెడ్డి : 25,566

పోలైన ఓట్లు	2,05,740
విజేత ఓట్లు (టీడీపీ)	1,10,603
కాటసాని రామిరెడ్డి (వైసీపీ)	85,037
గూటం పుల్లయ్య (కాంగ్రెస్)	3,344
నోటా	1,528

2019: వైసీపీ

141. డోన్ — కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి : 6,049

పోలైన ఓట్లు	1,90,120
విజేత ఓట్లు (టీడీపీ)	93,523
బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి(వైసీపీ)	87,474
జి.మద్దులేటి స్వామి (కాంగ్రెస్)	3,988
నోటా	1,362

2019: వైసీపీ

142. పత్తికొండ — కేఈ శ్యాంబాబు: 14,211

పోలైన ఓట్లు	1,91,631
విజేత ఓట్లు (టీడీపీ)	98,849
కంగాటి శ్రీదేవి (వైసీపీ)	84,638
రామచంద్రయ్య (సీపీఐ)	1,956
నోటా	2,070

2019: వైసీపీ

143. కోడుమూరు(ఎస్సీ) — బొగ్గుల దస్తగిరి : 21,583

పోలైన ఓట్లు	1,97,533
విజేత ఓట్లు (టీడీపీ)	1,01,703
ఆదిమూలపు సతీశ్ (వైసీపీ)	80,120
పి.మురళీకృష్ణ (కాంగ్రెస్)	9,835
నోటా	2,169

2019: వైసీపీ

144. ఎమ్మిగనూరు — బి.జయనాగేశ్వరరెడ్డి : 15,837

పోలైన ఓట్లు	2,03,089
విజేత ఓట్లు (టీడీపీ)	1,03,089
బుట్టా రేణుక (వైసీపీ)	87,252
ఎం.ఖాసీం వలి (కాంగ్రెస్)	7,831
నోటా	2,380

2019: వైసీపీ

145. మంత్రాలయం — వై.బాలనాగిరెడ్డి : 12,805

పోలైన ఓట్లు	1,76,324
విజేత ఓట్లు (వైసీపీ)	87,662
ఎన్.రాఘవేంద్రరెడ్డి (టీడీపీ)	74,857
టి.ఎస్.మురళీకృష్ణంరాజు (కాంగ్రెస్)	4,660
నోటా	3,674

2019: వైసీపీ

146. ఆదోని — డాక్టర్ పార్థసారథి : 18,164

పోలైన ఓట్లు	1,76,133
విజేత ఓట్లు (బీజేపీ)	89,929
వై.సాయి ప్రసాద్‌రెడ్డి (వైసీపీ)	71,765
జి.రమేశ్‌యాదవ్ (కాంగ్రెస్)	7,622
నోటా	1,615

2019: వైసీపీ

147. ఆలూరు — బి.విరూపాక్షి : 2,831

పోలైన ఓట్లు	2,10,429
విజేత ఓట్లు (వైసీపీ)	1,00,264
బి.వీరభద్రగౌడ్ (టీడీపీ)	97,433
ఎ.నవీన్ కిషోర్ (కాంగ్రెస్)	5,772
నోటా	2634

2019: వైసీపీ

అనంతపురం (14)

148. రాయదుర్గం — కాలవ శ్రీనివాసులు : 41,659

పోలైన ఓట్లు	2,28,267
విజేత ఓట్లు (టీడీపీ)	1,30,309
మెట్టు గోవిందరెడ్డి (వైసీపీ)	88,650
ఎం.బి. చిన్నప్పయ్య (కాంగ్రెస్)	3,388
నోటా	2,370

2019: వైసీపీ

149. ఉరవకొండ — పయ్యావుల కేశవ్: 21,704

పోలైన ఓట్లు	1,94,522
విజేత ఓట్లు (టీడీపీ)	1,02,046
వై.విశ్వేశ్వరరెడ్డి (వైసీపీ)	80,342
వై.మధుసూదనరెడ్డి (కాంగ్రెస్)	4,529
నోటా	1,915

2019: టీడీపీ

150. గుంతకల్లు — గుమ్మనూరు జయరాం : 6,826

పోలైన ఓట్లు	2,06,731
విజేత ఓట్లు (టీడీపీ)	1,01,700
వై.వెంకటరామరెడ్డి (వైసీపీ)	94,874
కె.ప్రభాకర్ (కాంగ్రెస్)	5,146
నోటా	1,743

2019: వైసీపీ

151. తాడిపత్రి — జేసీ అశ్మిత్‌రెడ్డి : 27,731

పోలైన ఓట్లు	2,07,679
విజేత ఓట్లు (టీడీపీ)	1,13,755
కేతిరెడ్డి పెద్దారెడ్డి (వైసీపీ)	86,024
గుజ్జల నాగిరెడ్డి (కాంగ్రెస్)	2,628
నోటా	1,000

2019: వైసీపీ

152. శింగనమల (ఎస్సీ) — బండారు శ్రావణిశ్రీ : 8,788

పోలైన ఓట్లు	2,08,233
విజేత ఓట్లు (టీడీపీ)	1,02,957
ఎం.వీరాంజనేయులు (వైసీపీ)	94,169
కుందవం గౌతమి (బీఎస్పీ)	3,896
నోటా	1,906

2019: వైసీపీ

153. అనంతపురం అర్బన్ — దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ : 23,023

పోలైన ఓట్లు	1,89,575
విజేత ఓట్లు (టీడీపీ)	1,03,334
అనంత వెంకట్రామిరెడ్డి (వైసీపీ)	80,311
సి.జాఫర్ (సీపీఐ)	2,838
నోటా	1,379

2019: వైసీపీ

154. కళ్యాణదుర్గం — అమిలినేని సురేంద్రబాబు : 37,734

పోలైన ఓట్లు	2,05,841
విజేత ఓట్లు (టీడీపీ)	1,18,878
తలారి రంగయ్య (వైసీపీ)	81,144
పి.రాంభూపాల్‌రెడ్డి (కాంగ్రెస్)	2,585
నోటా	1,450

2019: వైసీపీ

155. రాప్తాడు — పరిటాల సునీత : 23,329

పోలైన ఓట్లు	2,17,157
విజేత ఓట్లు (టీడీపీ)	1,16,140
తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి (వైసీపీ)	92,811
ఎ.ఎ.ఎస్. శంకరయ్య (కాంగ్రెస్)	3,456
నోటా	1,706

2019: వైసీపీ

156. మడకశిర(ఎస్సీ) — ఎంఎస్ రాజు : 351

పోలైన ఓట్లు	1,86,138
విజేత ఓట్లు (టీడీపీ)	79,983
ఎస్.ఎల్.ఈరలక్కప్ప(వైసీపీ)	79,632
కె.సుధాకర్(కాంగ్రెస్)	17,380
నోటా	2,728

2019: వైసీపీ

157. హిందూపురం — నందమూరి బాలకృష్ణ : 32,597

పోలైన ఓట్లు	1,95,961
విజేత ఓట్లు (టీడీపీ)	1,07,250
టి.ఎన్.దీపిక (వైసీపీ)	74,653
ఎం.హెచ్. ఇనయతుల్లా (కాంగ్రెస్)	8,958
నోటా	1,686

2019: టీడీపీ

158. పెనుకొండ — సంజీవరెడ్డిగారి సవిత : 33,388

పోలైన ఓట్లు	2,07,615
విజేత ఓట్లు (టీడీపీ)	1,13,832
కె.వి.ఉషశ్రీ చరణ్ (వైసీపీ)	80,444
ఎం.ఆదినారాయణ (బీఎస్పీ)	6,201
నోటా	1,972

2019: వైసీపీ

159. పుట్టపర్తి — పల్లె సింధూరారెడ్డి : 8,760

పోలైన ఓట్లు	1,83,975
విజేత ఓట్లు (టీడీపీ)	91,741
దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి (వైసీపీ)	82,981
ఎ.గోవిందు (బీఎస్పీ)	3,811
నోటా	1,382

2019: వైసీపీ

160. ధర్మవరం — కె.సత్యకుమార్ : 3,734

పోలైన ఓట్లు	2,19,848
విజేత ఓట్లు (బీజేపీ)	1,06,544
కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి (వైసీపీ)	1,02,810
ఆర్. అశ్వర్థ నారాయణ (కాంగ్రెస్)	3,758
నోటా	1,787

2019: వైసీపీ

161. కదిరి — కందికుంట వెంకటప్రసాద్ : 6,265

పోలైన ఓట్లు	2,09,152
విజేత ఓట్లు (టీడీపీ)	1,03,610
బి.ఎస్.మక్బూల్ (వైసీపీ)	97,345
కె.ఎస్. షావల్లీ (కాంగ్రెస్)	3,314
నోటా	2,519

2019: వైసీపీ

చిత్తూరు (14)

162. తంబళ్లపల్లె — పి.ద్వారకనాథరెడ్డి : 10,103

పోలైన ఓట్లు	1,87,866
విజేత ఓట్లు (వైసీపీ)	94,136
డి.జయచంద్రారెడ్డి (టీడీపీ)	84,033
ఎం.ఎన్. చంద్రశేఖర్‌రెడ్డి (కాంగ్రెస్)	3,444
నోటా	2,384

2019: వైసీపీ

163. పీలేరు — నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి : 25,081

పోలైన ఓట్లు	1,93,741
విజేత ఓట్లు (టీడీపీ)	1,05,582
చింతల రామచంద్రారెడ్డి (వైసీపీ)	80,501
బలిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి (కాంగ్రెస్)	3,403
నోటా	1,869

2019: వైసీపీ

164. మదనపల్లె — షాజహాన్ బాషా : 5,509

పోలైన ఓట్లు	2,02,871
విజేత ఓట్లు (టీడీపీ)	97,980
ఎస్.నిస్సార్ అహ్మద్(వైసీపీ)	92,471
ఎం.పవన్‌కుమార్‌రెడ్డి(కాంగ్రెస్)	6,051
నోటా	1,759

2019: వైసీపీ

165. పుంగనూరు — పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి : 6,095

పోలైన ఓట్లు	2,09,674
విజేత ఓట్లు (వైసీపీ)	1,00,793
చల్లా రామచంద్రారెడ్డి(టీడీపీ)	94,698
బి.రామచంద్రయాదవ్(బీసీవై)	4,559
నోటా	2,904

2019: వైసీపీ

166. చంద్రగిరి — పులివర్తి నాని : 43,852

పోలైన ఓట్లు	2,55,249
విజేత ఓట్లు (టీడీపీ)	1,43,667
చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి (వైసీపీ)	99,815
కె.శ్రీనివాసులు (కాంగ్రెస్)	2,971
నోటా	1,700

2019: వైసీపీ

167. తిరుపతి — ఆరణి శ్రీనివాసులు : 61,956

పోలైన ఓట్లు	1,93,742
విజేత ఓట్లు (జనసేన)	1,24,107
భూమన అభినయ్(వైసీపీ)	62,151
ఎ.శ్రీనివాసులు(జాతీయ జనసేన)	938
నోటా	1,281

2019: వైసీపీ

168. శ్రీకాళహస్తి — బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి : 43,304

పోలైన ఓట్లు	2,09,316
విజేత ఓట్లు (టీడీపీ)	1,21,565
బియ్యపు మధుసూదనరెడ్డి (వైసీపీ)	78,261
పి.రాజేశ్ నాయుడు (కాంగ్రెస్)	3,002
నోటా	1,975

2019: వైసీపీ

169. సత్యవేడు(ఎస్సీ) — కోనేటి ఆదిమూలం: 3,739

పోలైన ఓట్లు	1,84,522
విజేత ఓట్లు (టీడీపీ)	85,471
నూకతోటి రాజేశ్ (వైసీపీ)	81,732
బాలగురవం బాబు (కాంగ్రెస్)	5,444
నోటా	2,764

2019: వైసీపీ

170. నగరి — గాలి భానుప్రకాశ్ : 45,004

పోలైన ఓట్లు	1,78,530
విజేత ఓట్లు (టీడీపీ)	1,07,797
ఆర్.కె.రోజా (వైసీపీ)	62,793
పి.రాకేశ్ రెడ్డి (కాంగ్రెస్)	4,551
నోటా	1,744

2019: వైసీపీ

171. గంగాధర నెల్లూరు(ఎస్సీ) — డాక్టర్ వీఎం థామస్ : 26,011

పోలైన ఓట్లు	1,83,221
విజేత ఓట్లు (టీడీపీ)	1,01,176
కె.కృపాలక్ష్మి (వైసీపీ)	75,165
డి.రమేశ్ బాబు (కాంగ్రెస్)	2,682
నోటా	2,125

2019: వైసీపీ

172. చిత్తూరు — గురజాల జగన్‌మోహన్ : 14,604

పోలైన ఓట్లు	1,67,789
విజేత ఓట్లు (టీడీపీ)	88,066
ఎం.సి.విజయానందరెడ్డి (వైసీపీ)	73,462
జి.తికారాం (కాంగ్రెస్)	3,264
నోటా	1,096

2019: వైసీపీ

173. పూతలపట్టు(ఎస్సీ) — డాక్టర్ కె.మురళీమోహన్: 15,634

పోలైన ఓట్లు	1,95,018
విజేత ఓట్లు (టీడీపీ)	1,02,137
ఎం.సునీల్ కుమార్ (వైసీపీ)	86,503
ఎం.బాబు (కాంగ్రెస్)	2,820
నోటా	1,420

2019: వైసీపీ

174. పలమనేరు — ఎన్ అమరనాథరెడ్డి : 20,122

పోలైన ఓట్లు	2,36,556
విజేత ఓట్లు (టీడీపీ)	1,23,232
ఎం.వెంకట గౌడ (వైసీపీ)	1,03,110
బి.శివ శంకర్ (కాంగ్రెస్)	4,015
నోటా	2,344

2019: వైసీపీ

175. కుప్పం — నారా చంద్రబాబునాయుడు : 48,006

పోలైన ఓట్లు	2,03,367
విజేత ఓట్లు (టీడీపీ)	1,21,929
కె.ఆర్.జె.భరత్ (వైసీపీ)	73,923
ఎ.గోవిందరాజులు (కాంగ్రెస్)	2,574
నోటా	2,115

2019: టీడీపీ

ఢిల్లీ వీరులు!

పార్లమెంటు బరిలో విజేతలు వీరే



1. అరకు(ఎస్టీ) — గుమ్మ తనూజా రాణి : 50,580

పోలైన ఓట్లు	11,64,445
విజేత ఓట్లు (వైసీపీ)	4,77,005
కొత్తపల్లి గీత (బీజేపీ)	4,26,425
పి.అప్పలనరస (సీపీఐ)(ఎం)	1,23,129
నోటా	50,470

2019: వైసీపీ

2. శ్రీకాకుళం — రామ్మోహన్‌నాయుడు: 3,27,901

పోలైన ఓట్లు	12,35,686
విజేత ఓట్లు (టీడీపీ)	7,54,328
పేరాడ తిలక్ (వైసీపీ)	4,26,427
పి.పరమేశ్వరరావు(కాంగ్రెస్)	7,172
నోటా	24,605

2019: టీడీపీ

3. విజయనగరం — కలిశెట్టి అప్పలనాయుడు : 2,49,351

పోలైన ఓట్లు	12,99,242
విజేత ఓట్లు (టీడీపీ)	7,43,113
బి.చంద్రశేఖర్(వైసీపీ)	4,93,762
బొబ్బిలి శ్రీను(కాంగ్రెస్)	10,623
నోటా	23,250

2019: వైసీపీ

4. విశాఖపట్నం — మతుకుమల్లి శ్రీభరత్ : 5,04,247

పోలైన ఓట్లు	13,87,125
విజేత ఓట్లు (టీడీపీ)	9,07,467
బొత్స ఝాన్సీలక్ష్మి (వైసీపీ)	4,03,220
పి.సత్యారెడ్డి (కాంగ్రెస్)	30,267
నోటా	5,313

2019: వైసీపీ

5. అనకాపల్లి — సీఎం రమేశ్ : 2,96,530

పోలైన ఓట్లు	13,25,332
విజేత ఓట్లు (బీజేపీ)	7,62,069
బి.ముత్యాలనాయుడు(వైసీపీ)	4,65,539
వి.వెంకటేశ్(కాంగ్రెస్)	25,651
నోటా	26,235

2019: వైసీపీ

6. కాకినాడ — టి.ఉదయ్‌శ్రీనివాస్ : 2,29,491

పోలైన ఓట్లు	13,29,803
విజేత ఓట్లు (జనసేన)	7,29,699
సీహెచ్.సునీల్(వైసీపీ)	5,00,208
ఎం.ఎం.పళ్లంరాజు(కాంగ్రెస్)	21,109
నోటా	17,220

2019: వైసీపీ

7. అమలాపురం(ఎస్సీ) — గంటి హరీశ్ మాధుర్: 3,42,196

పోలైన ఓట్లు	13,01,106
విజేత ఓట్లు (టీడీపీ)	7,96,981
రాపాక వరప్రసాదరావు(వైసీపీ)	4,54,785
జంగా గౌతమ్(కాంగ్రెస్)	15,082
నోటా	13,518

2019: వైసీపీ

8. రాజమండ్రి — దగ్గుబాటి పురందేశ్వరి : 2,39,139

పోలైన ఓట్లు	13,25,297
విజేత ఓట్లు (బీజేపీ)	7,26,515
డా.గూడూరి శ్రీనివాస్ (వైసీపీ)	4,87,376
గిడుగు రుద్రరాజు (కాంగ్రెస్)	32,508
నోటా	24,435

2019: వైసీపీ

9. నరసాపురం — బిహెచ్.శ్రీనివాస్ వర్మ : 2,76,802

పోలైన ఓట్లు	12,30,994
విజేత ఓట్లు (బీజేపీ)	7,07,343
గూడూరి ఉమాబాల (వైసీపీ)	4,30,541
కె.బి.ఆర్.నాయుడు (కాంగ్రెస్)	35,213
నోటా	7,677

2019: వైసీపీ

10. ఏలూరు — పుట్టా మహేశ్ యాదవ్ : 1,81,857

పోలైన ఓట్లు	13,82,049
విజేత ఓట్లు (టీడీపీ)	7,46,351
కె.సునీల్ కుమార్(వైసీపీ)	5,64,494
కె.లావణ్య(కాంగ్రెస్)	20,826
నోటా	22,515

2019: వైసీపీ

11. మచిలీపట్నం — వల్లభనేని బాలశౌరి : 2,23,179

పోలైన ఓట్లు	13,12,004
విజేత ఓట్లు (జనసేన)	7,24,439
సింహాద్రి చంద్రశేఖర్‌రావు(వైసీపీ)	5,01,260
గొల్లు కృష్ణ (కాంగ్రెస్)	31,825
నోటా	12,126

2019: వైసీపీ

12. విజయవాడ — కేశినేని శివనాథ్ : 2,82,085

పోలైన ఓట్లు	13,64,405
విజేత ఓట్లు (టీడీపీ)	7,94,154
కేశినేని శ్రీనివాస్ (వైసీపీ)	5,12,069
వల్లూరు భార్గవ్ (కాంగ్రెస్)	24,106
నోటా	9,193

2019: టీడీపీ

13. గుంటూరు — పెమ్మసాని చంద్రశేఖర్ : 3,44,695

పోలైన ఓట్లు	14,25,371
విజేత ఓట్లు (టీడీపీ)	8,64,948
కిలారి రోశయ్య (వైసీపీ)	5,20,253
జంగాల అజయ్‌కుమార్ (సీపీఐ)	8,637
నోటా	7,387

2019: టీడీపీ

14. నరసరావుపేట — లావు శ్రీకృష్ణదేవరాయలు : 1,59,729

పోలైన ఓట్లు	14,99,569
విజేత ఓట్లు (టీడీపీ)	8,07,996
పోలుబోయిన అనిల్‌కుమార్(వైసీపీ)	6,48,267
జి.అలెగ్జాండర్ సుధాకర్ (కాంగ్రెస్)	18,046
నోటా	11,199

2019: వైసీపీ

15. బాపట్ల(ఎస్సీ) — టి.కృష్ణప్రసాద్ : 2,08,031

పోలైన ఓట్లు	13,00,745
విజేత ఓట్లు (టీడీపీ)	7,17,493
నందిగం సురేశ్(వైసీపీ)	5,09,462
జేడీ శీలం(కాంగ్రెస్)	43,259
నోటా	13.723

2019: వైసీపీ

16. ఒంగోలు — మాగుంట శ్రీనివాసులరెడ్డి: 48,911

పోలైన ఓట్లు	14,01,614
విజేత ఓట్లు (టీడీపీ)	6,65,464
చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి(వైసీపీ)	6,16,553
ఈదా సుధాకర్‌రెడ్డి(కాంగ్రెస్)	25,430
నోటా	11,699

2019: వైసీపీ

17. నంద్యాల — బైరెడ్డి శబరి : 1,11,975

పోలైన ఓట్లు	14,04,418
విజేత ఓట్లు (టీడీపీ)	7,01,131
పోచా బ్రహ్మానందరెడ్డి (వైసీపీ)	5,89,156
జె.లక్ష్మీనరసింహ యాదవ్ (కాంగ్రెస్)	56,204
నోటా	10,697

2019: వైసీపీ

18. కర్నూలు — బి.నాగరాజు : 1,11,298

పోలైన ఓట్లు	13,30,780
విజేత ఓట్లు (టీడీపీ)	6,58,914
బి.వై.రామయ్య (వైసీపీ)	5,47,616
పి.జి.రాంపుల్లయ్య యాదవ్ (కాంగ్రెస్)	70,373
నోటా	10,511

2019: వైసీపీ

19. అనంతపురం — అంబికా లక్ష్మీనారాయణ : 1,88,555

పోలైన ఓట్లు	14,40,428
విజేత ఓట్లు (టీడీపీ)	7,68,245
ఎం.శంకరనారాయణ(వైసీపీ)	5,79,690
వి.మల్లికార్జున(కాంగ్రెస్)	43,217
నోటా	9,199

2019: వైసీపీ

20. హిందూపురం — బీకే పార్థసారథి : 1,32,427

పోలైన ఓట్లు	14,16,339
విజేత ఓట్లు (టీడీపీ)	7,25,534
జె.శాంత (వైసీపీ)	5,93,107
బీఏ.సమద్ షహీన్(కాంగ్రెస్)	55,059
నోటా	17,971

2019: వైసీపీ

21. కడప — వైయస్.అవినాశ్ రెడ్డి : 62,695

పోలైన ఓట్లు	13,21,975
విజేత ఓట్లు (వైసీపీ)	6,05,143
సీహెచ్.భూపేష్‌రెడ్డి (టీడీపీ)	5,42,448
వై.యస్.షర్మిలారెడ్డి (కాంగ్రెస్)	1,41,039
నోటా	16,846

2019: వైసీపీ

22. నెల్లూరు — వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి : 2,45,902

పోలైన ఓట్లు	13,75,649
విజేత ఓట్లు (టీడీపీ)	7,66,202
వి.విజయసాయిరెడ్డి (వైసీపీ)	5,20,300
కొప్పుల రాజు (కాంగ్రెస్)	54,844
నోటా	15,577

2019: వైసీపీ

23. తిరుపతి (ఎస్సీ) — మద్దిల గురుమూర్తి : 14,569

పోలైన ఓట్లు	13,82,570
విజేత ఓట్లు (వైసీపీ)	6,32,228
వి.వరప్రసాదరావు (బీజేపీ)	6,17,659
చింతా మోహన్ (కాంగ్రెస్)	65,523
నోటా	16,118

2019: వైసీపీ

24. రాజంపేట — పి.మిథున్‌రెడ్డి : 76,071

పోలైన ఓట్లు	13,32,939
విజేత ఓట్లు (వైసీపీ)	6,44,844
ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి(బీజేపీ)	5,68,773
షేక్ బషీద్ (కాంగ్రెస్)	53,300
నోటా	11,400

2019: వైసీపీ

25. చిత్తూరు (ఎస్సీ) — దగ్గుమళ్ల ప్రసాదరావు : 2,20,479

పోలైన ఓట్లు	14,18,857
విజేత ఓట్లు (టీడీపీ)	7,78,071
ఎన్.రెడ్డప్ప (వైసీపీ)	5,57,592
మోటుకూరు జగపతి (కాంగ్రెస్)	30,150
నోటా	11,976

2019: వైసీపీ

అమరావతి: ఏపీలో 2019లో ఒంటరిగా పోటీ చేసిన బీజేపీకి రాష్ట్రంలో ఒక్క చోట కూడా డిపాజిట్లు దక్కలేదు. పైగా నోటా(1.28%)కు వచ్చిన ఓట్ల కన్నా బీజేపీ(0.84%)కి తక్కువ వచ్చాయి. ఇలాంటి పరిస్థితుల నుంచి తాజా ఎన్నికల్లో కూటమి కట్టి కమలం గుర్తుపై పోటీ చేసిన ఎంపీ అభ్యర్థులు లక్షల్లో మెజారిటీ సాధించారు. బీజేపీ తరఫున గత ఐదేళ్లలో ఒక్క ఎమ్మెల్యే కూడా లేని రాష్ట్రంలో ఇప్పుడు ఏకంగా 8 మంది శాసనసభకు ఎన్నికయ్యారు. దీంతో కమల దళంలో సంబరం అంబరమంటుతోంది. రాజమహేంద్రవరం ఎంపీ స్థానం నుంచి పోటీ చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి 2.5 లక్షల మెజారిటీ సాధించారు. నరసాపురం పార్లమెంటు బరిలో దిగిన శ్రీనివాస వర్మ అంతకు మించి మెజారిటీ తెచ్చుకున్నారు. అనకాపల్లిలో పోటీ చేసిన సీఎం రమేశ్ రెండున్నర లక్షలకు పైగా మెజారిటీ సాధించారు.

కమల వికాసం



విజయవాడలోని బీజేపీ ప్రధాన కార్యాలయం వద్ద బాణసంచా కాలుస్తున్న ఆ పార్టీ కార్యకర్తలు



మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయం వద్ద ఆ పార్టీ కార్యకర్తల సంబరాలు

ఉత్తరాంధ్రలో ఊడ్చేసి..
కోస్తాలో కుమ్మేసి!
సీమలో రచ్చచేసి

8 ఉమ్మడి జిల్లాల్లో టీడీపీ కూటమి క్లీన్‌స్వీప్

విశాఖ, ప్రకాశం, కర్నూలు, చిత్తూరుల్లో వైసీపీకి రెండేసి స్థానాలు

కడపలో 3 సీట్లు పొందిన జగన్ పార్టీ

మొత్తంగా 13 ఉమ్మడి జిల్లాల్లో ఆ పార్టీకి వచ్చింది 11 మాత్రమే

మిగతా 164 సీట్లూ కూటమికే

5 జిల్లాలో 5 పార్టీ?

జిల్లా	సీట్లు	టీడీపీ+		వైసీపీ	
		2024	2019	2024	2019
ఉత్తరాంధ్ర	34	32	6	2	28
శ్రీకాకుళం	10	10	2	0	8
విజయనగరం	9	9	0	0	9
విశాఖపట్టణం	15	13	4	2	11
కోస్తా	89	87	14	2	74
తూర్పుగోదావరి	19	19	4	0	14
పశ్చిమగోదావరి	15	15	2	0	13
కృష్ణా	16	16	2	0	14
గుంటూరు	17	17	2	0	15
ప్రకాశం	12	10	4	2	8
నెల్లూరు	10	10	0	0	10
రాయలసీమ	52	45	3	7	49
అనంతపురం	14	14	2	0	12
కడప	10	7	0	3	10
కర్నూలు	14	12	0	2	14
చిత్తూరు	14	12	1	2	13
మొత్తం	175	164	23	11	151

2019లో తూర్పుగోదావరిలో జనసేన 1 సీటు గెలిచింది.

టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి రాష్ట్రంలోని ప్రతి ప్రాంతాన్ని గుప్పిటపట్టింది. 13 ఉమ్మడి జిల్లాలకు గాను 8 జిల్లాలు.. శ్రీకాకుళం, విజయనగరం, ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, అనంతపురం జిల్లాల్లో ఆ పార్టీ ఖాతాయే తెరవలేదు. మిగతా ఐదు జిల్లాల్లో కడపలో మాత్రమే మూడు సీట్లను గెలుచుకుంది. ప్రకాశం, కర్నూలు, చిత్తూరు, విశాఖపట్నం జిల్లాలో రెండేసి స్థానాల్లో నెగ్గింది. గత ఎన్నికల్లో ఉత్తరాంధ్రలోని మొత్తం 34 స్థానాలకు గాను గత ఎన్నికల్లో 28 సీట్లను సాధించిన వైసీపీ.. ఈ దఫా కేవలం రెండు గెలుచుకుంది. గోదావరి-దక్షిణ కోస్తాలోని 89 స్థానాలకు గాను వైసీపీ 2 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఆ రెండు కూడా ప్రకాశం జిల్లాల్లోనే వచ్చాయి. తూర్పు, పశ్చిమ, కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో ఆ పార్టీకి ఒక్క టంటే ఒక్కటి కూడా రాలేదు. ఇక రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో 52 అసెంబ్లీ సీట్లకు గాను గత ఎన్నికల్లో ప్రజలు జగనకు ఏకంగా 49 సీట్లు కట్టబెట్టారు. ఇప్పుడు ఏడు సీట్లు ఇచ్చి సరిపెట్టుకోమన్నారు. మొత్తంగా 175 అసెంబ్లీ స్థానాలకు వైసీపీకి 11 మాత్రమే దక్కాయి.

'తూర్పు'లో సునామీ తీర్పు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రజల సునామీ తీర్పు వైసీపీని గల్లంతు చేసేసింది. మొత్తం 19 స్థానాల్లోనూ ఆ పార్టీ ఘోర పరాజయం పాలైంది. అన్ని స్థానాల్లోను టీడీపీ, జనసేన, బీజేపీ భారీ మెజారిటీలు సాధించాయి. కూటమి ప్రభంజనంలో మంత్రులు పినిపె విశ్వరూప్ (అమలాపురం-ఎస్సీ), చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ (రాజమండ్రి రూరల్), దాడిశెట్టి రాజా (తుని) ముగ్గురూ చిత్తుగా ఓడిపోయారు. టీడీపీ, జనసేన అభ్యర్థులు ఉమ్మడి జిల్లా చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా వేల ఓట్ల ఆధిక్యం సాధించారు. పిఠాపురంలో పవన్ కల్యాణ్ ఏకంగా 70,354 వేలకుపైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. రాష్ట్రంలో తొలి ఫలితం రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుంచి ప్రారంభమైంది. ఇక్కడ టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి 64,090 ఓట్ల ఆధిక్యంతో మంత్రి చెల్లుబోయినను మట్టికరిపించారు. అనపర్తి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తొలిరౌండ్‌లో కొంత వెనుకబడినా తర్వాత పుంజుకున్నారు. ప్రత్తిపాడు, పిఠాపురం, జగ్గంపేట, పి.గన్నవరం నియోజకవర్గాల్లో వైసీపీ సిటింగ్ ఎమ్మెల్యేలను తప్పించి వేరే వారికి టికెట్లు ఇచ్చినా వారంతా పరాజయం పాలయ్యారు. కాకినాడ సిటీలో వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డిపై టీడీపీ అభ్యర్థి వనమాడి కొండబాబు 55,478 ఓట్లతో భారీ విజయం సాధించారు. ఇక ఉమ్మడి జిల్లాలో రాజమహేంద్రవరం(బీజేపీ), కాకినాడ(జనసేన), అమలాపురం (టీడీపీ) లోక్‌సభ స్థానాలను కూటమి సునాయాసంగా గెలుపొందింది.

పశ్చిమలో కూటమి స్వీప్

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని 15 అసెంబ్లీ స్థానాలకు గాను 2019లో వైసీపీ 13 గెలుచుకుంది. ఈసారి మొత్తం 15 స్థానాలను టీడీపీ కూటమి క్లీన్ స్వీప్ చేసింది. మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు (తణుకు), కొట్టు సత్యనారాయణ (తాడేపల్లిగూడెం) ఘోర పరాజయం చవిచేశారు. ఏలూరు టీడీపీ అభ్యర్థి బడేటి చంటికి అత్యధికంగా 61 వేలకు పైచిలుకు మెజారిటీ దక్కడం విశేషం. పాలకొల్లులో టీడీపీ నేత నిమ్మల రామానాయుడు హ్యాట్రిక్ విజయం సాధించారు. నరసాపురం ఎంపీ రఘురామకృష్ణంరాజు టీడీపీ తరఫున ఉండి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించారు. నరసాపురం లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస వర్మ వైసీపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలపై 2.73 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఏలూరు లోక్‌సభ స్థానంలో కూటమి అభ్యర్థి, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడి అల్లుడు, పుట్టా మహేశ్‌కుమార్ యాదవ్ 1.81 లక్షల ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు.

కృష్ణా జిల్లా పసుపుమయం!

టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు సొంత జిల్లా అయిన కృష్ణాలో ఆ పార్టీ ఆవిర్భావం తర్వాత తొలిసారి పసుపు సునామీ వచ్చింది. మొత్తం 16 స్థానాలను టీడీపీ కూటమి క్లీన్ స్వీప్ చేసింది. 13 స్థానాల్లో టీడీపీ, 2 స్థానాల్లో బీజేపీ, ఒక స్థానంలో జనసేన పోటీ చేయగా అన్నింటిలోనూ కూటమి అభ్యర్థులు రికార్డు మెజారిటీతో గెలుపు సాధించారు. బూతుబాబులుగా పేరొందిన జోగి రమేశ్ (పెనమలూరు), కొడాలి నాని (గుడివాడ), వల్లభనేని వంశీ (గన్నవరం) ఓడిపోయారు. కేంద్ర మాజీ మంత్రి సుజనాచౌదరి విజయవాడ పశ్చిమలో, రాష్ట్ర మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ కైకలూరులో బీజేపీ తరఫున గెలిచారు. మాజీ మంత్రి మండలి బుద్ధప్రసాద్ అవనిగడ్డలో ఈ సారి జనసేన నుంచి పోటీచేసి విజయం సాధించారు. ఎన్నికల సమయంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన కొలుసు పార్థసారథి (నూజివీడు), యార్లగడ్డ వెంకట్రావు(గన్నవరం), వసంత కృష్ణ ప్రసాద్(మైలవరం)ను విజయం వరించగా.. టీడీపీ నుంచి వైసీపీలో చేరిన దేవినేని అవినాశ్ (విజయవాడ తూర్పు), నల్లగట్ల స్వామిదాస్ (తిరువూరు-ఎస్సీ) ఓటమిపాలయ్యారు. విజయవాడ లోక్‌సభ స్థానంలో తన అన్న కేశినేని నాని (వైసీపీ)పై టీడీపీ అభ్యర్థి కేశినేని చిన్ని.. మచిలీపట్నం పార్లమెంటు జనసేన అభ్యర్థి వల్లభనేని బాలశౌరి గెలుపొందారు.



మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయం వద్ద చంద్రబాబు ఫొటోతో ఆ పార్టీ కార్యకర్తల సంబరాలు

గుంటూరులో వైసీపీ ఆలవుట్

ఉమ్మడి గుంటూరు జిల్లా ఓటర్లు మరో ఆలోచనకు, సందిగ్ధానికి తావులేకుండా టీడీపీ కూటమికి సంపూర్ణంగా మద్దతుగా నిలిచారు. మొత్తం 17 స్థానాలనూ దానికే కట్టబెట్టారు. టీడీపీ తుఫాను, రాజధాని రైతుల ఉసురు తగిలి వైసీపీ కొట్టుకుపోయింది. తెనాలిలో జనసేన అభ్యర్థి మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ ఘనవిజయం సాధించారు. మిగతా 16 సీట్లూ టీడీపీ కైవసమయ్యాయి. పోలింగ్ రోజున మాచర్లలో అరాచకానికి పాల్పడిన వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతిలో ఘోరంగా ఓడిపోయారు. ఇక 39 ఏళ్ల తర్వాత మంగళగిరిలో టీడీపీ జయకేతనం ఎగురవేసింది. ఆ పార్టీ యువనేత నారా లోకేశ్ 90వేలకు పైగా ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. గుంటూరు లోక్‌సభలో టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, నరసరావుపేటలో శ్రీకృష్ణదేవరాయలు, బాపట్లలో మాజీ ఐపీఎస్ అధికారి టి.కృష్ణప్రసాద్ టీడీపీ అభ్యర్థులుగా విజయం సాధించారు.




మంగళగిరిలోని టీడీపీ కార్యాలయానికి తరలివచ్చిన కార్యకర్తలకు చంద్రబాబు అభివాదం

ప్రకాశంలో ఘోరంగా ఓడిన మంత్రులు

ప్రకాశం జిల్లాలో వైసీపీ ప్రముఖులు పరాజయం పాలయ్యారు. మంత్రులు ఆదిమూలపు సురేశ్ (కొండపి), మేరుగ నాగార్జున (సంతనూతలపాడు), మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి (ఒంగోలు)లో ఘోరంగా ఓడిపోయారు. జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలు ఉండగా 10 చోట్ల టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. దర్శిలో టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి మొదటి నుంచి ఆధిక్యంలో నిలిచి.. చివరి రౌండ్లలో ఓడిపోయారు. యర్రగొండపాలెం (ఎస్సీ)లో చివరిదశలో వైసీపీ అభ్యర్థి గెలిచారు.గిద్దలూరులోనూ టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి, హోరాహోరీ పోరులో విజయం సాధించారు.

నెల్లూరులో టీడీపీ క్లీన్‌స్వీప్

నెల్లూరు జిల్లాలో టీడీపీ కూటమి తిరుగులేని ఆధిక్యాన్ని ప్రదర్శించింది. గత ఎన్నికల్లో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పదికి పది స్థానాలు, నెల్లూరు పార్లమెంటును వైసీపీ దక్కించుకోగా, ఈసారి ఆ స్థానాలన్నింటినీ తెలుగుదేశం తన ఖాతాలో వేసుకుంది. అందరూ గెలుస్తారని అనుకున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సర్వేపల్లిలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చేతిలో ఓడిపోయారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి, మాజీ మంత్రి పొంగూరు నారాయణ 72,489 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. కోవూరులో టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి 54,583 ఓట్ల తేడాతో విజయం సాధించారు, నెల్లూరు లోక్‌సభ స్థానంలో టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి 2,36,396 ఓట్ల తేడాతో వైసీపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిపై గెలుపొందారు.





మచిలీపట్నం కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోతున్న వల్లభనేని వంశీ, కొడాలి నాని

లెక్కింపు ముగియకముందే వైసీపీ అభ్యర్థుల నిష్క్రమణ

» ఓటమి అంచుల్లో ఉన్నందునే!

మొదటి రెండు రౌండ్ల ఓట్ల లెక్కింపు సమయానికే ఫలితాల సరళి అర్థం కావడంతో కొందరు వైసీపీ అభ్యర్థులు కౌంటింగ్ కేంద్రాల నుంచి ముందుగానే నిష్క్రమించారు. రాజమండ్రి సిటీ అభ్యర్థి మార్గాని భరత్.. గుడివాడ అభ్యర్థి, మాజీ మంత్రి కొడాలి నాని, గన్నవరం అభ్యర్థి వల్లభనేని వంశీ, పామర్రు అభ్యర్థి కైలే అనిల్‌కుమార్ ఇలా వెళ్లిపోయారు. వీరు తొలి రౌండ్ నుంచే వెనుకబడిపోయారు. మచిలీపట్నం కృష్ణా యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలకు నాని, వంశీ, పామర్రు వైసీపీ అభ్యర్థి కైలే అనిల్‌కుమార్ కూడా హాజరయ్యారు. ఫలితాలు తమకు వ్యతిరేకంగా ఉండడంతో వెళ్లిపోయారు. నాని, వంశీ వెళ్లి మాజీ మంత్రి పేర్ని నానిని కలిశారు. అప్పటికి ఆయన కుమారుడు పేర్ని కృష్ణమూర్తి (కిట్టూ) కూడా మచిలీపట్నం అసెంబ్లీ స్థానంలో ఎదురీదుతున్నారు. ముగ్గురూ కాసేపు మాట్లాడుకున్నారు. వెనుదిరిగి వెళ్లిపోతున్న వంశీని, నానిని మీడియా ఫొటోలు తీస్తున్న సమయంలో.. కష్టాల్లో ఉన్న తమను ఇలా చేయటం భావ్యం కాదని ఇద్దరూ వ్యాఖ్యానించారు. కాగా.. ఒంగోలులో కౌంటింగ్ మొదలైన గంటన్నరకే మాజీ మంత్రి, వైసీపీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి కూడా నిష్క్రమించారు. అక్కడ టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్దన్ ప్రతి రౌండులోనూ మెజారిటీ సాధిస్తుండడమే దీనికి కారణం.

ముద్రగడ పద్మనాభరెడ్డిగా పేరెప్పుడు మార్చుకుంటారు?

» పవన్‌ను ఓడిస్తానని సవాల్ చేశారు కదా?

» సోషల్ మీడియా వేదికగా ట్రోలింగ్

కిర్లంపూడి, జూన్ 4: జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను పిఠాపురంలో ఓడిస్తానని, లేనిపక్షంలో తన పేరును మార్చుకుంటానని సవాల్ చేసిన మాజీ మంత్రి, కాపు నాయకుడు ముద్రగడ పద్మనాభాన్ని సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. పిఠాపురంలో పవన్‌కల్యాణ్‌ను ఓడించకపోతే తన పేరును ముద్రగడ పద్మనాభరెడ్డిగా మార్చుకుంటానని సవాల్ చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి దీనిపై సోషల్ మీడియా వేదికగా రకరకాల కామెంట్లు చేస్తూనే ఉన్నారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో పవన్ కల్యాణ్ పిఠాపురం నుంచి 70 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. దీంతో ముద్రగడ పద్మనాభరెడ్డిగా తన పేరు ఎప్పుడు మార్చుకుంటారో తెలియజేయాలంటూ ముద్రగడను ఉద్దేశిస్తూ సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. అంతే కాకుండా ఆహ్వాన పత్రికను పోస్టు చేశారు.

చిత్తూరులో సైకిల్ జోరు

● 25 ఏళ్ల తర్వాత చంద్రగిరిలో విజయం

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మొత్తం 14 అసెంబ్లీ, 2 ఎంపీ స్థానాల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి 12 అసెంబ్లీ, ఒక ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంది. గత ఎన్నికల్లో కుప్పం మినహా మిగిలిన 13 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాలూ గెలుచుకున్న వైసీపీ ఈ పర్యాయం ఘోరంగా ఓడిపోయింది. కుప్పంలో టీడీపీ అధినేత చంద్రబాబు తన పట్టు నిలుపుకొన్నారు. చంద్రగిరిలో పాతికేళ్ల తర్వాత టీడీపీ జెండా ఎగిరింది. వైసీపీ నుంచి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన సోదరుడు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిలు బొటాబొటీ మెజారిటీతో గట్టెక్కారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలు భూమన కరుణాకర రెడ్డి, చెవిరెడ్డి భాస్కర రెడ్డి వారసులు పరాజయం పాలయ్యారు.

అనంతలో వార్ వన్‌సైడ్

● మొత్తం సీట్లన్నీ కూటమికే

ఉమ్మడి అనంతపురం జిల్లాలో టీడీపీ కూటమి తిరుగులేని ఘనవిజయం సాధించింది. జిల్లాలో 14 అసెంబ్లీ, 2 లోక్‌సభ సీట్లు ఉండగా కూటమి అన్నింటినీ సొంతం చేసుకుంది. హిందూపురం నుంచి నందమూరి బాలకృష్ణ హ్యాట్రిక్ సాధించారు. పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, గుమ్మనూరు జయరాం గెలుపొందారు. ధర్మవరం నుంచి బీజేపీ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ విజయం సాధించారు. మడకశిరలో టీడీపీ అభ్యర్థి ఎంఎస్‌రాజు 351 ఓట్ల మెజార్టీతో బయటపడ్డారు. హిందూపురం, అనంతపురం లోక్‌సభ అభ్యర్థులు పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ విజయం సాధించారు.

సొంత జిల్లాలో జగన్‌కు షాక్

● పులివెందులలో తగ్గిన మెజారిటీ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సొంత జిల్లా కడపలో షాక్ తగిలింది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 10 అసెంబ్లీ స్థానాలు ఉండగా గత ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసిన వైసీపీ ఈసారి కేవలం మూడు సీట్లతో సరిపెట్టుకుంది. టీడీపీ ఏడు సీట్లు గెలుచుకుంది. కాగా రెండు ఎంపీ సీట్లను వైసీపీ దక్కించుకుంది. పులివెందులలో జగన్ మెజార్టీ గతంలో కంటే తగ్గింది. 2019లో 90,542 ఓట్ల మెజార్టీ రాగా, ఈ సారి 61,687 ఓట్ల ఆధిక్యం వచ్చింది. జగన్ మేనమామ రవీంద్రనాథ్‌రెడ్డి కమలాపురంలో ఓడిపోయారు. కడప లోక్‌సభ స్థానం నుంచి వైఎస్ అవినాశ్ రెడ్డి 65,490 ఓట్లతో గెలుపొందారు. 2019 ఎన్నికల్లో ఆయన మెజారిటీ దాదాపు 4 లక్షలు. కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన జగన్ సోదరి షర్మిల మూడోస్థానంతో సరిపెట్టుకున్నారు.

విజయనగరం క్లీన్‌స్వీప్

ఉమ్మడి విజయనగరం జిల్లాలో కూటమి క్లీన్‌స్వీప్ చేసింది. మొత్తం తొమ్మిది నియోజకవర్గాల్లోనూ ఘన విజయం సాధించింది. ఎనిమిది స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు, ఒక స్థానంలో జనసేన అభ్యర్థి గెలుపొందారు. నిజానికి, రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా విజయనగరంలో క్లీన్‌చిప్ చేయడం ఆనవాయితీగా వస్తోంది. 2019లోనూ వైసీపీ ఇక్కడ అన్ని స్థానాలను గెలుచుకుంది. చీపురుపల్లి నియోజవర్గంలో నువ్వా నేనా అన్నట్లు టీడీపీ కూటమి అభ్యర్థి కిమిడి కళావెంకటరావు, మంత్రి బొత్స సత్యనారాయణ మధ్య పోటీ సాగి, చివరికి విజయం కళాను వరించింది. విజయనగరం నియోజవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామిపై 57,729 ఓట్ల మెజార్టీతో టీడీపీ అభ్యర్థి అదితి గజపతిరాజు గెలిచారు. గజపతినగరంలో సిట్టింగ్ వైసీపీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య.. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన టీడీపీ అభ్యర్థి కొండపల్లి శ్రీనివాసరావు చేతిలో చిత్తుగా ఓడిపోయారు. ఎస్.కోటలో వైసీపీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు(వైసీపీ) ఓటమి పాలయ్యారు. బొబ్బిలి టీడీపీ అభ్యర్థి బేబీనాయన 38,501 మెజార్టీతో వైసీపీ అభ్యర్థి శంబంగి వెంకటచినప్పలనాయుడుపై ఘన విజయం సాధించారు. నెల్లిమర్లలో జనసేన అభ్యర్థి లోకం నాగమాధవి ఘన విజయాన్ని సాధించారు. 72 ఏళ్ల సాలూరు నియోజకవర్గ చరిత్రలో తొలి మహిళా ఎమ్మెల్యేగా టీడీపీ అభ్యర్థి గుమ్మిడి సంధ్యారాణి గెలిచి సంచలనం సృష్టించారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధిపై జగన్ 'సినిమా' అట్టర్‌ఫ్లాప్



చంద్రబాబును కలిసిన విశాఖ ఎంపీ అభ్యర్థి భరత్

కర్నూలులో టీడీపీ సత్తా

గతంలో కంటే 10.44 శాతం ఓట్లు ఎక్కువ

ఉమ్మడి కర్నూలు జిల్లాలో టీడీపీ కూటమి ఘన విజయం అందుకుంది. జిల్లాలో రెండు ఎంపీ, 12 అసెంబ్లీ సీట్లు సాధించింది. 2019 ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసిన వైసీపీ ఈసారి కేవలం రెండు అసెంబ్లీ సీట్లతో సరిపెట్టుకుంది. మంత్రాలయం, ఆలూరు నియోజకవర్గాల్లో మాత్రం గెలిచింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఈ ఎన్నికల్లో 27,47,018 ఓట్లు పోలయ్యాయి. అందులో టీడీపీ 13,74,458 ఓట్లు (50.003 శాతం) దక్కించుకొని స్పష్టమైన ఆధిక్యత సాధించింది. గత ఎన్నికలతో పోలిస్తే 10.44 శాతం ఓట్లను పెంచుకుంది. వైసీపీ 11,91,016 ఓట్లు (43.35 శాతం)కు పరిమితమైంది. గతం కంటే 11.11 శాతం ఓట్లు నష్టపోవాల్సి వచ్చింది.

సిక్కోల్ కమాల్.. మట్టికరిచిన మంత్రి, స్పీకర్

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. అన్నింటిలోనూ కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. స్పీకర్ తమ్మినేని సీతారాంను ఆమదాలవలసలో ఇంటికి పంపించేశారు. నిజానికి, 2019లో ఉమ్మడి సిక్కోలులో పదికి ఎనిమిది వైసీపీ గెలుచుకుంది. అయినా, రాష్ట్ర చిత్రపటంలో చివరన ఉన్న శ్రీకాకుళం వెనకబాటుతనాన్ని దూరం చేయడానికి వైసీపీ తీసుకున్న చర్యలేమీ లేవు. పైగా కబుర్లతో కడుపు నింపుకోవాలన్నట్టు వైసీపీ తీరు ఉంది. దీంతో జనం అదును చూసి వైసీపీకి బుద్ధి చెప్పారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు... రెండున్నరేళ్ల క్రితం రెవెన్యూ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి.. సొంత వ్యవహారాలకే ప్రాధాన్యమిచ్చుకున్నారు. ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ అంటూ విశ్లేషణ ఇచ్చుకుని.. జగన్‌ను ఆకాశానికి ఎత్తి.. చంద్రబాబును తిడుతూ కాలం గడిపేశారు. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చి తొలిసారిగా టీడీపీ అభ్యర్థిగా పోటీచేసిన గొండు శంకర్ చేతిలో ఏకంగా 52,521 ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. పలాస నుంచి నోటుదురుసు మంత్రిగా పేరుగాంచిన సీదిరి అప్పలరాజుకు కర్రు కాల్చివాత పెట్టేశారు.

రాత్రంతా హడావుడి.. తొలి రౌండ్‌తోనే డీలా

గెలుపు ధీమాతో ఉన్న మంత్రి ధర్మాన ప్రసాదరావు ఓట్ల లెక్కింపు నేపథ్యంలో సోమవారం రాత్రి నగరంలోని టౌన్‌హాలులోని వైసీపీ కార్యాలయంలో ఎల్‌ఈడీ తెరలను, టెంట్లను ముందుగానే ఏర్పాటు చేశారు. రూరల్ మండలంలోని మంత్రి బంగ్లాలో సైతం కార్యకర్తలు వీక్షించేందుకు తెరలు, సంబరాలను చేసుకునేందుకు ముందస్తు ఏర్పాట్లను మంత్రి ధర్మాన చేయించారు. 4వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటలకు మొదలైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరిగిన గంటలోపే ట్రెండ్ తేలతెల్లం కావడంతో టౌన్‌హాలులో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ తెరలను హడావుడిగా తొలగించారు. బంగ్లాలో కార్యకర్తల కోసం ఏర్పాటు చేసిన టెంట్లను కూడా తీసివేయించారు. బంగ్లాకు పరామర్శించేందుకు వెళ్లిన పార్టీ నాయకులను, కార్యకర్తలను కలిసేందుకు మంత్రి ధర్మాన ప్రసాదరావు ముఖం చాటేయడం కొసమెరుపు.

కుమ్మేసిన కూటమి!

(మొదటి పేజీ తరువాయి)

మారింది. ఈ అలజడికి వైసీపీ గల్లంతైపోయింది. దెబ్బ అదుర్స్... అనిపించింది. 175 నియోజకవర్గాల ఏపీ పొలిటికల్ మ్యాప్‌లో 'ఫ్యాను' ఆన్ అయిన నియోజకవర్గాలను కాగడా పెట్టుకుని వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇచ్ఛాపురం నుంచి అనంతపురం దాకా ఒకటే పరిస్థితి! జిల్లాలకు జిల్లాలను కూటమి క్లీన్ స్వీప్ చేసింది. వైసీపీ 'సున్నా'తో చతికిలబడింది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మినహా మంత్రులంతా మటాష్! నోటి దూల బూతుల నేతలకు దూల తీరింది. జన చేతన ముందు సోషల్ మీడియా మాయలు, 'బటన్ నొక్కుడు' మోసాలు పని చేయని స్పష్టమైంది. 'నువ్వు మంచి చేయలేదు జగన్! నీకు ఓటు వెయ్యలేం' అని జగన్‌కు ఓటమి రుచి ఘాటుగా చూపించారు. ఇది జన విజయం! ఘన విజయం! నవ్యాంధ్ర భవిష్యత్తుకు ఊపిరిలూదిరిన విజయం! అంతా... దేవుడు రాసిన స్క్రిప్టు ప్రకారమే!

- అమరావతి, ఆంధ్రజ్యోతి

ప్రభంజనం
ఏపీ తీర్పు @ 2024



‘రుషికొండ’పై టీడీపీ జెండా రెపరెపలు

విశాఖపట్నం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రుషికొండకు బోడిగుండు కొట్టించి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అత్యంత విలాసవంతంగా నిర్మించుకున్న పర్యాటక శాఖ భవనం(సీఎం క్యాంపు కార్యాలయం)పై తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడింది. మంగళవారం మధ్యాహ్నానికే టీడీపీ ఘన విజయం ఖాయమని తేలడంతో ఆ పార్టీ కార్యకర్తలు కొందరు రుషికొండకు చేరుకున్నారు. పర్యాటక భవనం పైకెక్కి తెలుగుదేశం జెండాను ఎగురేశారు. మూడేళ్లుగా ఆ భవనం పరిసరాల్లోకి ఎవరూ రాకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. అక్కడ పరిశీలనకు వచ్చిన చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్‌లను సైతం అనుమతి లేదంటూ అడ్డుకున్నారు. దీన్ని తట్టుకోలేకపోయిన టీడీపీ కార్యకర్తలు వైసీపీ ఘోర పరాజయం స్పష్టమవగానే ధైర్యంగా అక్కడికి వెళ్లి జెండా ఎగురవేశారు. అనంతరం పోలీసులు వచ్చి వారిని అక్కడి నుంచి పంపించేశారు.

గెలిచిన వారసులు



మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు కుమార్తె. విజయనగరం నుంచి ఎమ్మెల్యేగా బరిలోకి దిగి విజయం సాధించారు.

అదితి విజయలక్ష్మి గజపతిరాజు



మాజీ మంత్రి యనమల రామకృష్ణుడి కుమార్తె. తుని నుంచి టీడీపీ తరఫున బరిలోకి దిగి విజయం సాధించారు.

యనమల దివ్య



మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి కోడలు. పుట్టపర్తి నుంచి బరిలోకి దిగి విజయం సాధించారు.

పల్లె సింధూరా రెడ్డి



మాజీ మంత్రి గాలి ముద్దుకృష్ణమనాయుడి కుమారుడు. నగరిలో మాజీ మంత్రి రోజాపై విజయం సాధించారు.

గాలి భాను ప్రకాశ్



మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కుమారుడు. శ్రీకాళహస్తి నుంచి బరిలోకి దిగి విజయం సాధించారు.

బొజ్జల సుధీర్ రెడ్డి



టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య కుమారుడు. పామర్రు నుంచి పోటీ చేసి విజయం సాధించారు.

వర్ల కుమార్ రాజా



జేసీ సోదరుల్లో ఒకరైన ప్రభాకర్ రెడ్డి కుమారుడు. తాడిపత్రి నుంచి బరిలోకి దిగి విజయం సాధించారు.

జేసి అశ్మిత్ రెడ్డి

ఓడిన వారసులు



మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) కుమారుడు. మచిలీపట్నం నుంచి బరిలోకి దిగారు.

పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)



ఎమ్మెల్యే ముస్తఫా కుమార్తె. గుంటూరు (తూర్పు) నుంచి వైసీపీ తరఫున బరిలోకి దిగారు. ఓటమి పాలయ్యారు.

నూర్ ఫాతిమా



ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు. చంద్రగిరి నియోజకవర్గం నుంచి వైసీపీ తరఫున బరిలోకి దిగారు.

చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు. ఇదే నియోజకవర్గం నుంచి బరిలోకి దిగి ఓటమి పాలయ్యారు.

భూమన అభినయ్ రెడ్డి



గత ఎన్నికలలో టీడీపీ తరఫున గెలిచిన చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం కుమారుడు. వైసీపీ నుంచి బరిలోకి దిగి ఓడిపోయారు.

కరణం వెంకటేశ్



గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే నారాయణస్వామి కుమార్తె. ఓడిపోయారు.

కళత్తూరు కృపాలక్ష్మి

అరాచకంపై ప్రజాతిరుగుబాటు





- జనాగ్రహంతో అధఃపాతాళానికి
- జగన్ పాలనలో బాధితులెందరో

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

దళిత వైద్యుడు సుధాకర్ ఆత్మకు శాంతి లభించింది. రంగనాయకమ్మ కన్నీటికి న్యాయం జరిగింది. రఘురామరాజు రక్తపు చుక్కకు విజయం వరించింది. జగన్ వెళ్లే దారిలో గొడ్డలి వేటుకు నేలకొరిగిన పచ్చని చెట్లకు కొత్త చిగురొచ్చింది. అంతిమంగా ప్రజలు ఓటు అనే ఆయుధంతో జగన్ సర్కారును అధఃపాతాళానికి తొక్కేశారు. అనామకులపై అక్రమ కేసులు, అధికారమదంతో బెదిరింపులు, ప్రతిపక్షాలపై దాడులు, ప్రజా సంఘాలు, పాత్రికేయులపై హత్యాయత్నాలు.. ఇలా ఐదేళ్లుగా రాష్ట్రంలో జగన్ సాగించిన అరాచకత్వానికి తెరపడింది. ఆయన పాలనలో బాధితులుగా మారిన ఎంతోమందికి సాంత్వన లభించింది. ఈ ఐదేళ్లలో జరిగిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావు. వెనుకబడిన వర్గానికి చెందిన నాయకుడు అచ్చెన్నాయుడు నుంచి అనంతపురంలో జేసీ ప్రభాకర్ రెడ్డి వరకూ కేసులు పెట్టించి జైలుకు పంపేదాకా జగన్ మనసు శాంతించలేదు. అశోక్ గజపతిరాజు, రఘురామకృష్ణరాజు, కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత, పట్టాభి, చింతకాయల విజయ్.. ఇంకా ఎంతోమంది బాధితులు ఉన్నారు. జగన్ సర్కారు అరాచకాలకు మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు బలయ్యారు. చంద్రబాబు ఇంటిపైకి జోగి రమేశ్ దాడికి వెళితే అక్కడున్న టీడీపీ శ్రేణులపై అట్రాసిటీ కేసులు పెట్టారు. టీడీపీ కార్యాలయంపై పట్టపగలు దాడి చేసి ఆ పార్టీ వారిపైనే కేసులు పెట్టించారు. వైసీపీ నేతలు, కార్యకర్తలు ఎన్ని అరాచకాలకు పాల్పడినా చర్యలు తీసుకోలేదు. పైగా బాధితులపైనే ఎదురు కేసులు బనాయించి వేధించారు.

రంగనాయకమ్మ నుంచి షర్మిల వరకూ

రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందంటూ ఎవరో తనకు పంపిన సమాచారాన్ని సోషల్ మీడియాలో పంచుకున్న పెద్దావిడ రంగనాయకమ్మను పోలీసులు వేధించారు. మహిళా మంత్రిపై సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన వ్యక్తిని పోలీసులు స్టేషన్‌కు తీసుకొచ్చి కొట్టారు. ఆమెకు వీడియో కాల్ చేసి మరీ చూపించారు. అదే సమయంలో తనపై సోషల్ మీడియాలో అనుచితంగా పోస్టులు పెడుతున్నారంటూ రాజమండ్రిలో టీడీపీ మహిళా ఎమ్మెల్యే ఫిర్యాదు చేసినా, ఆఖరికి అసెంబ్లీలో ప్రస్తావించినా దిక్కులేదు. అక్రమాస్తుల కేసులో జగన్ జైలుకు వెళ్తే పార్టీని కాపాడిన సొంత సోదరి షర్మిలపైనా వైసీపీ సోషల్ మీడియా అనుచిత వ్యాఖ్యలు చేసింది. రక్తం పంచుకు పుట్టిన చెల్లెలు కన్నీరు పెట్టినా సీఎం కనికరించలేదు.

దళితులకు వేధింపులు..

'నా ఎస్సీలు' అంటూ దీర్ఘాలు తీసే జగన్.. వారిని లక్ష్యంగా చేసుకుని హింసించిన వారికి అండగా నిలిచారు. దళిత యువకుడిని చంపి శవాన్ని డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంత్‌బాబుకు అడుగడుగునా అండగా నిలిచారు. కరోనా సమయంలో మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్‌ను పిచ్చోడిని చేసి నడిరోడ్డుపై కొట్టించారు. ఆ తర్వాత ఆయన తీవ్ర మనోవేదనతో చనిపోయారు. రాజమండ్రిలో అక్రమ ఇసుక లారీల ఫొటోలు తీసిన దళిత యువకుడిని పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లి శిరోముండనం చేయించారు. కోడికత్తి కేసులో తనకు సానుభూతి ఓట్లు తెచ్చిపెట్టిన జనిపల్లి శ్రీనివాస్ జైల్లో మగ్గుతున్నారంటూ తల్లి కన్నీటిపర్యంతమైనా కనికరించ లేదు.

ఖాకీల కాలర్ పట్టి..

వైసీపీ పాలనలో రాష్ట్రంలో నేరస్తుల దెబ్బకు పోలీసులే భయపడిన పరిస్థితి. కడపలో సీఐపై దాడి చేశారు. తాను పోలీస్ అని చెబితే మరింత ఎక్కువగా కొట్టారు. సీఐ కేసు పెడితే రాజీ చేసుకోవాలంటూ వైసీపీ మంత్రి ఒత్తిడి చేశారు. అనంతపురంలో అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తున్న వైసీపీ కార్యకర్తను పట్టుకున్నందుకు ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి అనుచరులు సెబ్ పోలీసు స్టేషన్‌పైకి దండెత్తారు. మహిళా కానిస్టేబుల్ దుస్తులు లాగేశారు.


గులకరాయి.. బూమ్‌రాంగ్

గత ఎన్నికల సమయంలో జగన్ సొంత చిన్నాన్న వివేకా హత్య కేసును రాజకీయంగా వాడుకున్నారు. వివేకానంద రెడ్డి హత్యకు గురై రక్తపు మడుగులో పడి ఉంటే గుండెపోటు అంటూ మొదట చెప్పారు. ఆ తర్వాత 'నారాసుర రక్తచరిత్ర' అంటూ టీడీపీపై నింద లేశారు. ఈ ఎన్నికల్లోనూ అలాంటిది ఏదో ఒకటి చేయాలనుకుని 'గులకరాయి' కథ వాడారు. అది పూర్తిగా బూమ్ రాంగ్ అయి హేళనకు దారి తీసింది.

చంద్రబాబు అరెస్టుతో సానుభూతి

గత ఏడాది సెప్టెంబరు 9న జగన్ సర్కారు చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేసింది. కనీసం నోటీసు ఇవ్వకుండా చంద్రబాబు బస చేసిన నంద్యాల ప్రాంతానికి అర్ధరాత్రి వెళ్లి అరెస్టు చేయడంపై రాష్ట్రంలో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. చంద్రబాబుకు సానుభూతి వెల్లువను సృష్టించింది.

‘ఫ్యాన్’కు ఉరి! వేసింది జగనే!



- పాతాళానికి పడిన 'ప్యాలెస్' రాజా!
- చరిత్రలో నిలవాలంటూ చారిత్రక తప్పులెన్నో

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

ఆత్మహత్య చేసుకోవాలనుకున్నవారు ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరి వేసుకుంటారు. కానీ, 'ఫ్యాన్'కే ఉరేశారు జగన్! వైసీపీ ఎన్నికల చిహ్నం ఫ్యాన్.. టీడీపీ కూటమి సృష్టించిన సునామీతో ఊడ్చుకుపోయింది. అయితే, ఇదంతా జగన్ స్వయంకృతమే. అవి 2019 ఎన్నికలు! 'నాకు ఒక్క చాన్స్ ఇవ్వండి ప్లీజ్..' రాజన్న రాజ్యాన్ని తీసుకొస్తా' అంటూ వైసీపీ నేత జగన్ ప్రజలను ప్రాధేయపడ్డారు. అప్పటికే జగన్‌పై అవినీతి, అక్రమాస్తులు కేసులు ఎన్నో ఉన్నాయి. జైలు జీవితం గడిపారు. అయినా సరే జగన్‌కు రాష్ట్ర ప్రజలు ఒక అవకాశం ఇచ్చారు. అవినీతిపరుడని తెలిసినా పీఠమెక్కించారు. అయితే, ప్రజాధనంతో టీడీపీ హయాంలో అమరావతిలో నిర్మితమైన ప్రజావేదిక కూల్చివేతతో జగన్ తన పాలన ప్రారంభించారు. ఆ తర్వాత అంతా విధ్వంసమే అజెండాగా ఆయన పాలన ప్రజాకంటకంగా సాగింది.

కరోనాతో రాజకీయ క్రీడ

కరోనా ప్రపంచాన్ని ఒకవైపు చుట్టేస్తుంటే, ఏపీని జగన్ అరాచకాలు మరోవైపు అల్లుకుపోయాయి. ఒకవైపు భయంకరమైన కరోనాతో ప్రజల ప్రాణాలు పోతున్నా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని పట్టుబట్టారు. అది సాధ్యం కాదన్నందుకు నాటి ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేశ్‌ను ఇంటికి పంపించాలని కుయుక్తులు పన్నారు. చివరకు దౌర్జన్యాలు, దాదాగిరితో స్థానికసంస్థలను ఏకగ్రీవం చేసుకున్నారు. జగన్ ఒంటెత్తుపోకడలు, నియంత చర్యలను వ్యతిరేకిస్తూ ప్రజలు రోడ్లమీదకు వచ్చారు. తిరగబడ్డ జనంపై క్కుపాదం మోపారు. దీనికోసం పోలీసు వ్యవస్థను జేబు సంస్థగా వాడుకున్నారు.

న్యాయమూర్తులపైనా దాడులు..

ప్రభుత్వ తప్పులను ప్రశ్నించిన, తప్పుపట్టిన కోర్టులు, న్యాయమూర్తులను వ్యక్తిగతంగా టార్గెట్ చేశారు. సోషల్ మీడియా వేదికగా న్యాయమూర్తులను దూషించారు. జగన్ దావోస్, లండన్ పర్యటనలకు వెళ్తే, జడ్జీలను దూషించిన కేసుల్లో నిందితులు అక్కడ ప్రత్యక్షమవ్వడం, జగన్ అండ్‌కోతో ఫొటోలు దిగడం, సీఐడీకి సవాల్ విసరడం ఓ అలవాటుగా మారిపోయాయి. చివరకు సీబీఐతో విచారణ చేయించినా దోషులు దర్జాగా తిరుగుతున్నారు. మరోవైపు లోకేశ్ పాదయాత్రను అడ్డుకునేందుకు, ప్రజలు ఆయనను కలవకుండా చేసేందుకు రోడ్లపై ఆంక్షలు విధిస్తూ బ్రిటీష చట్టాలను అమలు చేయాలనుకున్నారు. జీవో-1ని తీసుకొచ్చి ప్రజల పోరాట హక్కును అణచాలనుకున్నారు. కానీ, చివరకు న్యాయమే గెలిచింది. జీవో రద్దైంది.

పాస్ పుస్తకాలపై జగన్ వంశవృక్షం..

దేశంలో ఎప్పుడో 1927లో బ్రిటీష పాలకులు భూముల సర్వే చేపట్టారు. ఆ సర్వేనే నేటికి ప్రామాణికంగా ఉంటోంది. ఆ తర్వాత తానే 100 ఏళ్ల తర్వాత భూముల సర్వే చేపడతానని జగన్ చెప్పారు. తన తండ్రి, తాత పేరు కలిసొచ్చేలా వైఎస్ఆర్, జగనన్న శాశ్వత భూ హక్కు పేరిట 2020లో సర్వే మొదలుపెట్టారు. కానీ జగన్ ఆ పని సరిగ్గా చేయలేకపోయారు. పాస్ పుస్తకాలు ఇచ్చాక తమ భూ ముల విస్తీర్ణంలో, కొలతల్లో తేడాలు వచ్చాయని రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఇవే పాస్‌పుస్తకాలపై జగన్ తండ్రి, ఆయన తాత రాజారెడ్డి పేర్లు కలిసొచ్చేలా వైఎస్ఆర్ అని, ఆ తర్వాత తన పేరును ముద్రించారు. వీటిని రైతులు తిరస్కరించారు. ప్రభుత్వ వేదికమీదే చింపేశారు.

చట్టాలనే మార్చేశారు..

సర్వేపేరిట చట్టాలను మార్చి చారిత్రక తప్పిదాలు చేశారు. సర్వే, సరిహద్దుల చట్టాలను ఇష్టారీతన మార్చేశారు. రైతులకు శాశ్వత భూహక్కు కల్పించే పేరిట టైటిల్ చట్టం తీసుకొచ్చారు. ఆ చట్టం అనేక కేంద్ర చట్టాలను ధిక్కరించేలా ఉంది. భూ వివాదాలు వస్తే రైతులు సివిల్ కోర్టులకు వెళ్లకుండా రైతు వ్యతిరేక క్లాజులను చేర్చారు. పక్కా పట్టా భూమిపై కూడా వివాదాలు రాజేసేలా చట్టం అవకాశం కల్పిస్తోంది. వివాదాలు వచ్చిన భూములను డిస్ప్యూట్ రిజిస్టర్‌లో నమోదు చేసి టైటిల్ ఖరారు చేయని పరిస్థితిని తీసుకొచ్చారు. ఈ పరిణామాలకు తోడు శాశ్వత భూహక్కు కింద ఇచ్చే పాసు పుస్తకాల నిండా జగన్ బొమ్మలే వేశారు. ఇవన్నీ రైతులకు కంటగింపుగా మారాయి. ఎవరో అనామక వ్యక్తి వచ్చి రైతు భూవిపై వివాదం రాజేస్తే దాన్ని డిస్ప్యూట్‌లో పెట్టే ఈ చట్టం వద్దని యావత్ రాష్ట్రం నినదించింది. రైతాంగం, రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో ఈ చట్టాన్ని వ్యతిరేకించాయి. జగన్‌కు మరో అవకాశం ఇస్తే జీవితాలే తారుమారు అవుతాయన్న భయంతో ఆయనను ఇంటికి సాగనంపారు.

1 అసెంబ్లీ

కూటమి సునామీ



మెజారిటీ మార్క్ 88	
టీడీపీ+	164
టీడీపీ	135
జనసేన	21
బీజేపీ	8
వైసీపీ	11

1 లోక్‌సభ

హస్తినకూ వారే!



టీడీపీ+	21
టీడీపీ	16
జనసేన	2
బీజేపీ	3
వైసీపీ	4

ఎన్టీఆర్ ‘హెల్త్ వర్సిటీ’నే!

- భవనంపై వైఎస్ పేరు తొలగించిన టీడీపీ శ్రేణులు
- తిరిగి ఎన్టీఆర్ పేరు ఏర్పాటు



గుణదల, జూన్ 4: అధికార గర్వంతో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీగా మార్చేసిన జగన్ సర్కారు ఎట్టకేలకు పతనమవడంతో ఆ వర్సిటీ ఎదుటే టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. మంగళవారం సాయంత్రం టీడీపీ కార్యకర్తలు పెద్దఎత్తున విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీ వద్దకు చేరుకున్నారు. వర్సిటీ ప్రధాన గేటు వద్ద వర్సిటీ బోర్డుపై ఉన్న వైఎస్ఆర్ పేరును తొలగించేశారు. అనంతరం వర్సిటీ భవనంపైకి ఎక్కి అక్కడ ఉన్న బోర్డుపైనా వైఎస్ఆర్ అక్షరాలు తొలగించి, ఎన్టీఆర్ అనే అక్షరాలను అమర్చారు. అన్న ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ఎంతవరకైనా వెళతామంటూ నినాదాలు చేశారు.

ఛీకొట్టిన విశాఖ!

- జగన్‌ను విశ్వసించని జనం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

జగన్‌ను విశాఖ ప్రజలు ఛీకొట్టారు. జిల్లాలోని మొత్తం ఏడు నియోజకవర్గాల్లోనూ వైసీపీని ఓడించారు. విశాఖను పాలనా రాజధాని చేస్తామని, ఆర్థిక రాజధానిగా మారుస్తామంటూ జగన్ ఆడిన డ్రామాలను జనం విశ్వసించలేదు. ఈ ఎన్నికల్లో గెలిస్తే విశాఖలోనే ప్రమాణ స్వీకారం చేస్తానని, ఇక్కడి నుంచే పరిపాలన కొనసాగిస్తానని గొప్పలు చెప్పారు. నిజానికి, గత ఎన్నికల్లో గెలవగానే విశాఖపట్నంపై జగన్ కన్నేశారు. విశాఖకు రాజధానిగా కొనసాగే అర్హత ఉందని, అన్ని రకాల వసతులు ఉన్నాయని, మెట్రో రైలు, ఫ్లైఓవర్లు వంటివి సమకూర్చుకుంటే సరిపోతుందని చెప్పారు. కానీ, వాటినీ నిర్మించకుండా, కనీస చర్యలు కూడా చేపట్టకుండా కాలయాపన చేశారు. రుషికొండపై చక్కటి పర్యాటక అతిథి గృహాలను కూలగొట్టి, రూ.450 కోట్లతో అత్యంత విలాసవంతమైన భవనాన్ని సీఎం క్యాంపు కార్యాలయం కోసం నిర్మించుకున్నారు. దీన్ని విశాఖ ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. అక్కడికి ఎవరినీ అనుమతించకపోవడం, రుషికొండ బీచ్‌లోకి వెళ్లడానికి కూడా ఆంక్షలు పెట్టడం, ఆయన ఇక్కడికి వచ్చిన ప్రతిసారీ ప్రజలను ఇబ్బందికి గురిచేయడం వంటివి అన్నీ గుర్తుపెట్టుకొన్నారు. సమయం రాగానే తమ విస్పష్టమైన తీర్పుతో జగన్‌ను తిరస్కరించాయి.

మరేటి సేత్తాం బొత్సా!



అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): 'మరేటి సేత్తాం బొత్సా' అని వైసీపీ శ్రేణులు గుసగుసలాడుతున్నాయి. గతనెల 13న పోలింగ్ ముగిసి.. కుటుంబ సభ్యులతో లండన్ ప్రయాణానికి వెళ్లే ముందు విజయవాడలోని ఐప్యాక్ బృందంతో వైసీపీ అధ్యక్షుడు జగన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దేశమంతా చూసే విధంగా ఏపీలో ఫలితాలు రానున్నాయని, అందరూ ఆశ్చర్యపోయేలా ఈ ఫలితాలు ఉంటాయని చెప్పారు. ఆ సమయంలో బొత్స సత్యనారాయణ అక్కడే ఉన్నారు. ఆ తర్వాత.. జగన్‌తో బొత్స సమావేశమయ్యారు. మహిళలు భారీగా ఓటేశారని, వారు ఎటువైపు వేశారో తెలియడంలేదని బొత్స సందేహం వ్యక్తం చేశారు. అయితే.. రాష్ట్రంలో ఎన్ని సీట్లలో గెలుస్తున్నామో నియోజకవర్గాల వారీగా బొత్సకు జగన్ వివరించి చెప్పారు. అనంతరం బొత్స విజయవాడలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి 175 అసెంబ్లీ స్థానాలను గెలుస్తున్నామని ప్రకటించారు. ఆ తర్వాత విశాఖలోనూ శాసన సభ స్థానాలన్నింటినీ గెలుస్తున్నామని ప్రకటించారు. అంతటితో ఆగకుండా.. ఈ నెల 9న విశాఖ వేదికగా జగన్ ప్రమాణ స్వీకారం చేస్తారని కూడా మొట్టమొదటగా బొత్స ప్రకటించారు. వేదికను వెదుకుతున్నామన్నారు. ఈ వేదిక ఎక్కడో.. ప్రమాణ స్వీకార ముహూర్తం ఎప్పుడో కూడా ప్రకటిస్తామని తెలిపారు. పాలనా రాజధానిగా విశాఖ నుంచి అధికారిక వ్యవహారాలను నడుపుతారని అన్నారు. కానీ, మంగళవారం ఓట్ల లెక్కింపు జరిగింది. రాష్ట్రంలోని 175 స్థానాల్లోనూ గెలుస్తున్నామంటూ మీడియా ప్రతినిధులకు చెప్పిన బొత్స వ్యాఖ్యలు ఫలించలేదు. పైగా వైసీపీకి అత్యంత ఘోర పరాజయం ఎదురైంది. చిత్రమేంటంటే.. తనకు కంచుకోట వంటి చీపురుపల్లి నియోజకవర్గంలో బొత్స సత్యనారాయణ ఓటమిపాలయ్యారు. ఇక, ఆయన భార్య బొత్స ఝాన్సీ విశాఖ లోక్‌సభ స్థానంలో పరాజయం పాలయ్యారు. గజపతినగరంలో తమ్ముడు బొత్స అప్పలనరసయ్య, నెల్లిమర్లలో బొత్సకు సోదరుడు వరుసయ్యే బడ్డుకొండ అప్పలనాయుడు కూడా మట్టికరిచారు. తన కుటుంబ సభ్యులే విజయం సాధించని పరిస్థితిలో.. ఏకంగా 175 స్థానాలు గెలుస్తామని ప్రగల్భాలు పలికిన బొత్సపై 'మరేటి సేత్తాం' అంటూ సొంత శ్రేణులే వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నాయి.

ఆత్మ వంచన.. పరనింద!



- ఓటమి తర్వాతా మారని జగన్ తీరు.. ప్రజలపై కృతఘ్నులుగా ముద్ర
- 2.70 లక్షల కోట్లు పంచినా... ఆ అభిమానం ఏమైందో ఏమో!
- ఎవరో మోసం చేశారని అనొచ్చు.. ఏం జరిగిందో దేవుడికే తెలియాలి
- కష్టాలు ఎదుర్కొనేందుకు సిద్ధం.. కూటమికి అభినందనలు: జగన్

అమరావతి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఈ ఎన్నికల ఫలితాలు తనకు ఆశ్చర్యం కలిగించాయని వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. 'ఆత్మ విమర్శ చేసుకుంటాం. తప్పులు దిద్దుకుంటాం' అని కాకుండా... పథకాల కింద డబ్బులు పంచిపెట్టినా తమను గెలిపించలేదంటూ పరోక్షంగా ప్రజలను నిందించారు. 'ఎవరో మోసం చేశారని చెప్పవచ్చు. కానీ, ఆధారాలు లేవు' అని వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన తాడేపల్లి ప్యాలెస్‌లో ఎంపిక చేసిన కొందరు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. వివరాలు జగన్ మాటల్లోనే...

"ఫలితాలు, పరిస్థితులు చూస్తే నిజంగా ఆశ్చర్యం వేస్తోంది. ఇలా జరుగుతుందని ఊహించలేదు. అమ్మఒడితో 53 లక్షల మంది తల్లులకు మంచి చేశాం. మరి ఆ అక్క చెల్లెమ్మల ఓట్లు ఏమయ్యాయో తెలియదు. 66 లక్షల మంది అవ్వాతాతలకు, వితంతువులు, వికలాంగులకు ఇంటికే పింఛను పంపించాం. ఆ అవ్వాతాతలు చూపిన ఆప్యాయత ఏమైందో తెలియడం లేదు. దాదాపుగా 1.05 లక్షల మంది పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు మంచి చేశాం. సున్నా వడ్డీ ఇచ్చాం. చేయూత ఇచ్చాం. మరి... చేయూతనందుకున్న 26 లక్షల మంది అక్క చెల్లెమ్మల ఆప్యాయత ఏమైందో తెలియదు. పిల్లల చదువుల కోసం పూర్తి ఫీజులు ఇచ్చాం. చదువుల్లో ఎప్పుడూ చూడని మార్పులు తెచ్చాం. 12 లక్షల మందికి ఏటా మంచి చేశాం. దాదాపుగా 54 లక్షల మందికి పెట్టుబడి సహాయం మా ప్రభుత్వం వచ్చాకే అందించాం. రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత ఇన్సూరెన్స్, పగటి పూట తొమ్మిది గంటలు ఉచిత విద్యుత్తు ఇచ్చాం. మరి ఆ అరకోటి మంది రైతన్నల ప్రేమ ఏమైందో తెలియదు. వాహన మిత్ర, నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా, 'తోడు', చేదోడు... ఇలా కోట్ల మందికి మంచి చేశాం. మేనిఫెస్టోను బైబిల్, ఖురాన్, భగవద్గీత అని భావిస్తూ ఏకంగా 99 శాతం వాగ్దానాలు అమలు చేసిన నిబద్ధత గల ప్రభుత్వంగా పని చేశాం. పిల్లలకు ఇంగ్లీషు మీడియం తెచ్చాం. గ్రామ స్థాయిలోనే సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల వ్యవస్థ తెచ్చి, ప్రతి ఇంటికీ సేవలు అందించే కార్యక్రమం చేశాం. ఇన్ని కోట్ల మందికి మంచి చేసినా... ఆ అభిమానం ఏమైందో, ఆ ఆప్యాయత ఏమైందో తెలియదు. ఎవరో మోసం చేశారు, ఎవరో అన్యాయం చేశారని అనొచ్చు కానీ, ఆధారాలు లేవు. ఏం జరిగిందో దేవుడికి తెలుసు. ఇక చేయగలిగింది ఏమీ లేదు. ప్రజల తీర్పును తీసుకుంటాం. వాళ్లది పెద్ద పెద్ద వాళ్ల కూటమి. ఢిల్లీని సైతం శాసించే పరిస్థితి ఉన్న కూటమి. గొప్ప విజయం సాధించిన బీజేపీ, చంద్రబాబు, పవన్‌కు అభినందనలు. ప్రతి నాయకుడికి, కార్యకర్తకు, ప్రతి వలంటీరుకు కృతజ్ఞతలు. ఎంత చేసినా ఇంకా 40శాతం ఓటు బ్యాంకు మాత్రం తగ్గించలేకపోయారు. మళ్లీ ఇక్కడి నుంచి గుండె ధైర్యంతో లేస్తాం. ఈ ఐదేళ్లు మినహా రాజకీయ జీవితమంతా ప్రతిపక్షంలోనే గడిపాను. పోరాటాలు చేశాను. ఎవరూ అనుభవించని కష్టాలు అనుభవించాను. అంతకంటే మించి కష్టాలు పెట్టినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం. ఎదుర్కొంటాం!"

సీఎం పదవికి జగన్ రాజీనామా

- ఆమోదించిన గవర్నర్
- కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకూ కొనసాగాలని సూచన

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): సీఎం పదవికి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాజీనామా చేశారు. రాజ్‌భవన్‌కు మంగళవారం తన రాజీనామా లేఖను జగన్ పంపారు. ఆ లేఖను గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ఆమోదించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడేంత వరకూ ముఖ్యమంత్రిగా కొనసాగాలని అబ్దుల్ నజీర్ సూచించారు. వాస్తవానికి ప్రజాతీర్పు వెలువడ్డాక ముఖ్యమంత్రి స్థానంలో కూర్చున్న వ్యక్తి స్వయంగా రాజ్‌భవన్‌కు వెళ్లి మర్యాదపూర్వకంగా రాజీనామా లేఖను అందజేయడం సంప్రదాయం. ఈ సంప్రదాయాన్ని జగన్ పాటించలేదు. ఊహించని ఓటమిని చవిచూసిన జగన్ ప్యాలెస్ నుంచి బయటకు రావడానికి బహుశా ఇష్టపడినట్లు లేదని రాజకీయ వర్గాలు పేర్కొన్నాయి.



ప్రభంజనం

ఏపీ తీర్పు @ 2024

అంబరాన్నంటిన సంబరాలు

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): కూటమి ఘన విజయంతో టీడీపీ కార్యాలయంలో మంగళవారం సంబరాలు అంబరాన్నంటాయి. పార్టీ కేంద్ర కార్యాలయంలో డిజిటల్ తెరలు పెట్టి ఎప్పటికప్పుడు ఫలితాలు డిస్‌ప్లే చేయడంతో పార్టీ కార్యకర్తలు, నాయకులతో నిండిపోయింది. ఫలితాలు ప్రారంభమైనప్పటి నుంచి టీడీపీ కూటమికి అనుకూలంగా ఫలితాలు రావడంతో కార్యకర్తలు బాణాసంచా పేల్చి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుని సంబరాలు చేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా ఇదే కోలాహలం కొనసాగింది. సాయంత్రం 4 గంటలకు పార్టీ కార్యాలయానికి వచ్చిన చంద్రబాబుకు పలువురు నేతలు, పార్టీ కార్యకర్తలు కార్యాలయం ద్వారం వద్ద నిలబడి స్వాగతం పలికారు. చంద్రబాబు మొదట ఎన్టీఆర్ విగ్రహం వద్దకు వెళ్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు.





చంద్రబాబు, భువనేశ్వరి విజయసంకేతం

చంద్రన్న శపథం!

ఇది గౌరవ సభ కాదు.. కౌరవ సభ

- గౌరవం ఇవ్వని ఈ సభలో కొనసాగలేను
- మళ్లీ సీఎంగానే సభలో అడుగుపెడతానన్న బాబు
- రెండున్నరేళ్ల క్రితం భువనేశ్వరిపై వైసీపీ నేతల అనుచిత వ్యాఖ్యలు
- ప్రజల మద్దతుతో నెరవేరిన చంద్రబాబు శపథం



శపథం చేశాక అసెంబ్లీ నుంచి వెళ్లిపోతున్న చంద్రబాబు

అమరావతి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): రెండున్నరేళ్ల క్రితం.. 2021 నవంబరు 21న చంద్రబాబు శాసనసభ నుంచి బయటకు వెళ్లిపోయారు. ఎనిమిది సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చంద్రబాబు తన రాజకీయ జీవితంలో అసెంబ్లీని బాయ్‌కాట్ చేయడం అదే ప్రథమం. ఆ రోజు సభలో మంత్రులు అంబటి రాంబాబు, కొడాలి నాని చంద్రబాబు సతీమణిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనితో ఆయన ఆగ్రహంతో ఊగిపోయారు. ఆయన లేచి నిలబడి మాట్లాడుతుండగానే స్పీకర్ మైక్ కట్ చేశారు. దీంతో మైక్ లేకుండానే చంద్రబాబు మాట్లాడారు. 'ఇది గౌరవ సభ కాదు. కౌరవ సభ. నేను ఎనిమిదోసారి ఈ సభలో ఎమ్మెల్యేగా ఉన్నాను. గౌరవం ఇవ్వని ఈ సభలో కొనసాగలేను. ఈ సభకు ఒక నమస్కారం. సంస్కారం లేని వ్యక్తుల మధ్య నా గౌరవాన్ని పోగొట్టుకోలేను. ఈ కౌరవ సభ నుంచి వెళ్లిపోతున్నాను. మళ్లీ ముఖ్యమంత్రిగానే ఈ సభలో అడుగు పెడతాను' అని శపథం చేసి బయటకు వెళ్లిపోయారు. సభ నుంచి బయటకు వెళ్లిపోయిన తర్వాత ఆయన నేరుగా పార్టీ కార్యాలయానికి వెళ్లి అక్కడ విలేకరుల సమావేశం నిర్వహించారు. తన జీవితంలో మొదటిసారి బహిరంగంగా కన్నీళ్లు పెట్టుకొన్నారు. ఆయన శపథానికి రాష్ట్ర ప్రజల మద్దతు లభించింది. తిరుగులేని ప్రజా మద్దతుతో ఆయన మళ్లీ శాసనసభలో అడుగు పెట్టబోతున్నారు.

భువనేశ్వరి ఉసురు తగిలింది..

చంద్రబాబు సతీమణి భువనేశ్వరిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నాటి మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యేలకు ఆమె ఉసురు తగిలింది. వారిలో ఒక్కరు కూడా ఈసారి ఎన్నికల్లో గెలవలేదు. చంద్రబాబు సభ నుంచి బయటకు వెళ్లిపోయిన రోజు మైకులో మంత్రులు అంబటి రాంబాబు, కొడాలి నాని అసభ్య వ్యాఖ్యలు చేశారు. మైకు లేకుండా అవే తరహా వ్యాఖ్యలను వైసీపీ ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, బియ్యపు మధుసూధన రెడ్డి, సుధాకర్‌బాబు చేశారు. వీరిలో సుధాకర్ బాబుకు ఈ ఎన్నికల్లో అసలు టికెట్ ఇవ్వలేదు. చంద్రశేఖరరెడ్డి, మధుసూధన రెడ్డి వైసీపీ తరఫున ఎమ్మెల్యేలుగా పోటీ చేసినా ఓటమిపాలయ్యారు.

ఇది అసాధారణ తీర్పు: మోదీ

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇచ్చిన తీర్పు అసాధారణమని ప్రధాని మోదీ అన్నారు. ఆశీస్సులు అందించిన రాష్ట్ర ప్రజలకు ఎన్డీయే తరఫున ఎక్స్ ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లకు, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. 'ఏపీ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తాం. రాబోయే కాలంలో రాష్ట్రం అభివృద్ధి చెందేలా చూస్తాం' అని ప్రధాని ఎక్స్‌లో పేర్కొన్నారు. మోదీ సందేశానికి చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. రాష్ట్ర ప్రజల తరఫున ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీయే విజయంపై శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రజలు అద్భుతమైన తీర్పునిచ్చారని, ఇది కూటమిపై ప్రజల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. కలిసి ఏపీని పునర్నిర్మిద్దామని ఆకాంక్షించారు.

పడి లేచిన కెరటం..!

- అణచివేతల నుంచి ఉవ్వెత్తున ఎగసిన టీడీపీ
- దాడులు, తప్పుడు కేసులు, అరెస్టులను ఎదుర్కొని అలుపెరగని పోరాటం
- ముందుండి నడిపిన చంద్రబాబు

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

గత అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీకి కేవలం 23 అసెంబ్లీ సీట్లే లభించాయి. ఆ పార్టీ చరిత్రలో ఇంత ఘోరపరాజయం చవిచూడడం అదే ప్రథమం. ఇందులో కూడా నలుగురు ఎమ్మెల్యేలు తర్వాత వైసీపీలో చేరిపోయారు. అధికార పార్టీ మోపిన అక్రమ కేసుల్లో టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు, మాజీ మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు జేసీ ప్రభాకర్ రెడ్డి, ధూళిపాళ నరేంద్ర, చింతమనేని ప్రభాకర్ సహా అనేక మంది పార్టీ నేతలు జైళ్లపాలయ్యారు. చంద్రబాబు 52 రోజులు జైల్లో గడిపారు. కింది స్థాయి నాయకులు, కార్యకర్తలపై మోపిన కేసులకు లెక్కే లేదు. అన్నమయ్య జిల్లాలోని తంబళ్లపల్లె, చిత్తూరు జిల్లాలోని పుంగనూరు నియోజకవర్గాల్లో వందల మంది నేతలు, కార్యకర్తలు జైళ్లపాలయ్యారు. మాచర్ల నియోజకవర్గంలో తోట చంద్రయ్య, జల్లయ్య యాదవ్ వంటి వారితోపాటు రాష్ట్రవ్యాప్తంగా పది మంది టీడీపీ నేతలు హత్యలకు గురయ్యారు. ఎంపీ రఘురామరాజుతోపాటు టీడీపీ మీడియా సెల్ కన్వీనర్ దారపునేని రవీంద్ర, సామాజిక మాధ్యమ కార్యకర్త వెంగళరావు వంటి అనేక మంది పోలీసు కస్టడీలో టార్చర్‌కు గురయ్యారు. చంద్రబాబును కూడా ప్రభుత్వం కట్టడి చేసింది. పల్నాడు జిల్లాలో అధికార పార్టీ అరాచకాలను ఎత్తిచూపడానికి ఆయన 'చలో ఆత్మకూరు'కు పిలుపిస్తే అమరావతి నివాసం నుంచి బయటకు రాకుండా ఆయన ఇంటి గేటుకు పోలీసులు తాళ్లు కట్టారు. తర్వాత రాజధాని అమరావతి రైతుల ఉద్యమానికి సంఘీభావంగా పర్యటిస్తుంటే చంద్రబాబు బస్సు మీదకు వైసీపీ నేతలు చెప్పులు, రాళ్లు విసిరారు. ఇన్ని సమస్యలను, అణచివేతను తట్టుకుని టీడీపీ తిరిగి పోరుబాట పట్టింది. పార్టీ నేతల్లో మళ్లీ ధైర్యాన్ని, స్థైర్యాన్ని నింపి వారిని కార్యక్షేత్రంలోకి తీసుకురావడంలో చంద్రబాబు విజయం సాధించారు.

ఒంగోలు మహానాడు నుంచి..

2022 మే నెలలో ఒంగోలులో జరిగిన మహానాడు టీడీపీకి ఒక్కసారిగా నూతనోత్సాహాన్ని ఇచ్చింది. ఆ మహానాడు సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభకు లక్షల సంఖ్యలో పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా తరలిరావడం చూసి జగన్ అండ్ కో బిత్తరపోయారు. తర్వాతి సంవత్సరం రాజమహేంద్రవరంలో మహానాడు సందర్భంగా 'సూపర్ సిక్స్' పేరుతో మినీ మేనిఫెస్టోను ప్రకటించింది. అదే ఏడాది మూడు పట్టభద్ర ఎమ్మెల్సీ స్థానాలకు రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించి టీడీపీ మొదటిసారి అధికార పార్టీని ఆత్మ రక్షణలో పడవేసింది. ఆ వెంటనే ఎమ్మెల్యే కోటా కింద జరిగిన ఎన్నికల్లో కూడా ఒక సీటులో వైసీపీ అభ్యర్థిని ఓడించింది. ఇదే సమయంలో టీడీపీ యువ నేత లోకేశ్ యువగళం పేరుతో పాదయాత్రను ప్రారంభించారు. ఈ యాత్ర ప్రజలను, పార్టీ శ్రేణులను విశేషంగా ఆకర్షించింది. బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ రాష్ట్రానికి పేరుతో ఆ పార్టీ పలు కార్యక్రమాలు నిర్వహించింది. టీడీపీకి రాజకీయ వ్యూహకర్తగా వ్యవహరించిన రాబిన్ శర్మ తొలిసారి ఒక కీలక రాష్ట్రంలో విజయానికి ప్రేరణగా నిలిచారు.



పవన్‌కు బాబు సముచిత గౌరవం

- జనసేన ఆఫీసుకు టీడీపీ అధినేత

అమరావతి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు టీడీపీ అధినేత చంద్రబాబు సముచిత గౌరవం ఇచ్చారు. కూటమి గెలిచిన తర్వాత నేరుగా జనసేన కార్యాలయానికి వెళ్లారు. అక్కడ పవన్ ఆయనకు సాదరంగా ఆహ్వానించారు. పరస్పరం కౌగిలించుకుని అభినందనలు తెలియజేసుకున్నారు. పవన్ తన కుటుంబ సభ్యులను బాబుకు పరిచయం చేశారు. తర్వాత నేతలిద్దరూ గంటపాటు ఏకాంతంగా చర్చించుకున్నారు. బుధవారం ఢిల్లీలో ఎన్డీయే భేటీకి కలిసి వెళ్లాలని నిర్ణయించారు. తిరిగి వచ్చాక మంత్రివర్గం కూర్పుపై చర్చించనున్నారు. బాబు తిరిగి వెళ్లేటప్పుడు పవన్ ఆయన కారు వరకు వెళ్లి సాగనంపారు.

హ్యాట్రిక్ వీరులు

బెందాళం అశోక్: శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి వరుసగా విజయాలు అందుకున్నారు.

నిమ్మల రామానాయుడు: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని పాలకొల్లు నియోజకవర్గం నుంచి మూడోసారి గెలిచారు.

అనగాని సత్యప్రసాద్: ఉమ్మడి గుంటూరు జిల్లాలోని రేపల్లె నియోకవర్గం నుంచి వరుసగా మూడోసారి గెలుపు గుర్రం ఎక్కారు.

నిమ్మకాయల చిన్నరాజప్ప: ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురం నియోజకవర్గం నుంచి మూడోసారి వరుసగా విజయం దక్కించుకున్నారు.

ఏలూరి సాంబశివరావు: ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పరుచూరు నియోజకవర్గం నుంచి వరుసగా మూడోసారి గెలుపు గుర్రం ఎక్కారు.

నందమూరి బాలకృష్ణ: హిందూపురం నియోజకవర్గం నుంచి 2014 నుంచి వరుసగా గెలిచారు. తాజా ఎన్నికల్లోనూ ఘన విజయం దక్కించుకున్నారు.

అరంగేట్రంతో అదరగొట్టారు

పిడుగురాళ్ల మాధవి: గుంటూరు వెస్ట్ నుంచి తొలిసారి పోటీ చేసిన మాధవి వైసీపీ అభ్యర్థి, మంత్రి విడదల రజనీపై విజయం దక్కించుకున్నారు.

ఎం.ఎస్.రాజు: టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా ఉన్న రాజు.. తొలిసారి మడకశిర నియోజకవర్గంలో విజయం దక్కించుకున్నారు.

ఆదిరెడ్డి శ్రీనివాస్: రాజమండ్రి సిటీ నుంచి టీడీపీ టికెట్‌పై పోటీ చేసి తొలి ప్రయత్నంలోనే విజయం సాధించారు.

కొలికపూడి శ్రీనివాస్: ఉమ్మడి కృష్ణాజిల్లాలోని తిరువూరు నియోజకవర్గం నుంచి తొలి ప్రయత్నంలోనే గెలుపు గుర్రం ఎక్కారు.

ఆరోసారి అసెంబ్లీకి అచ్చెన్న..

టెక్కలి, జూన్ 4: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోసారి అసెంబ్లీలో అడుగు పెట్టనున్నారు. 1996, 1999, 2004లో హరిశ్చంద్రపురం నియోజకవర్గం నుంచి మూడుసార్లు గెలుపొందారు. 2009లో ఓటమి చవిచూశారు. 2014 నుంచి టెక్కలి నియోజకవర్గం నుంచి ఆయన రెండు సార్లు వరుసగా గెలుపుగుర్రం ఎక్కారు. తాజా ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్‌పై 34,519 ఓట్లు తేడాతో అచ్చెన్న మరోసారి విజయం దక్కించుకున్నారు.

దశాబ్దాలుగా గెలవని సీట్లను గెలుచుకున్న టీడీపీ

ఈసారి ఎన్నికల్లో అనేక రికార్డులు బద్దలయ్యాయి. దశాబ్దాలుగా గెలవని అనేక సీట్లను టీడీపీ ఈసారి గెలుచుకుంది. కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గాన్ని 1989 తర్వాత టీడీపీ మళ్లీ గెలవలేదు. 35 ఏళ్ల తర్వాత ఈసారి గెలిచింది. అలాగే 1999 తర్వాత.. బొబ్బిలి, మంగళగిరి, ఆత్మకూరు, పీలేరు, చంద్రగిరి, నెల్లూరు సిటీలను తాజాగా గెలుచుకుంది. ఈ సీట్లన్నీ 25 ఏళ్ల తర్వాత టీడీపీకి దక్కాయి. 2004 నుంచి టీడీపీ గెలవని స్థానాలు 22 ఉండగా వీటిలో 20 సీట్లను ఈసారి దక్కించుకుంది. 2009 నుంచి గెలవని 17 స్థానాల్లో 15 చోట్ల తాజాగా విజయం సాధించింది.

9న బాబు ప్రమాణం!

ఉదయం 11.53కు ముహూర్తం

అమరావతి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఈ నెల తొమ్మిదో తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆ రోజు ఉదయం 11.53 గంటలకు ఆయన పదవీప్రమాణం చేస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. పండితులు ముహూర్తం ఖరారు చేసినట్లు సమాచారం. 12న కూడా ఒక ముహూర్తాన్ని వారు సూచించారు. కానీ మరీ ఆలస్యమవుతుందని టీడీపీ ముఖ్యులు వద్దనుకున్నారని అంటున్నారు. ఇప్పుడు ప్రమాణ స్వీకార స్థలంపై తర్జనభర్జనలు జరుగుతున్నాయి. మంగళగిరికి తూర్పు దిశలో ఈ కార్యక్రమం నిర్వహిస్తే బాగుంటుందని వాస్తు పండితులు సలహా ఇచ్చారు. ఆ దిశలో విజయవాడ-గుంటూరు జాతీయ రహదారి పక్కన అనువైన మైదానం కోసం టీడీపీ నేతలు అన్వేషిస్తున్నారు. ఒకట్రెండు రోజుల్లో తుది నిర్ణయం తీసుకుంటారు. కాగా.. బాబును లాంఛనంగా కూటమి నేతగా ఎన్నుకోవడానికి టీడీపీ-జనసేన-బీజేపీ పార్టీల ఎమ్మెల్యేల సమావేశాన్ని ఏడో తేదీన నిర్వహించే అవకాశం ఉంది. బాబును శాసనసభలో తమ నేతగా ఎన్నుకుని.. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు లేఖ అందిస్తారు. ఆయన్నుంచి ఆహ్వానం అందాక చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారు. ఇంకోవైపు.. ఆయన, జనసేనాని పవన్ కల్యాణ్ బుధవారం ఉదయం ఢిల్లీ వెళ్తున్నారు. ఎన్డీయే భాగస్వామ్య పార్టీల సమావేశానికి రావాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఫోన్ చేసి ఆహ్వానించారు.

నాలుగోసారి సీఎంగా..

చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయబోతున్నారు. 1995లో ఉమ్మడి రాష్ట్ర సీఎంగా మొదటిసారి, 1999 ఎన్నికల్లో గెలిచి రెండోసారి సీఎం మంత్రి అయ్యారు. రాష్ట్ర విభజన అనంతరం 2014లో ఎన్నికల్లో గెలిచి మూడోసారి సీఎంగా ప్రమాణం చేశారు. ఇప్పుడు నాలుగోసారి కాబోతున్నారు. ఎన్టీఆర్ కూడా టీడీపీ తరఫున 4 సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసినా ఆయన ఇంతకాలం పదవిలో కొనసాగలేదు.

మిత్రులపైనే బీజేపీ ఆధారం


- మరోసారి హస్తినలో బాబుకు చక్రం తిప్పే అవకాశం
- కేంద్ర కేబినెట్‌లో టీడీపీ చేరే చాన్స్?


టీడీపీ అధినేత ఢిల్లీలో మరోసారి కీలక పాత్ర పోషించే అవకాశాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాల ఏర్పాటు, ప్రధానులుగా దేవెగౌడ, ఐకే గుజ్రాల్‌లను ఎన్నుకోవడంలో ఆయన ముఖ్య భూమిక వహించిన సంగతి తెలిసిందే. అనంతరం 1998, 99ల్లో ఎన్డీయే కన్వీనర్‌గా వాజపేయి ప్రభుత్వంలో చక్రం తిప్పారు. అప్పట్లో బీజేపీకి సొంత బలం లేదు. భాగస్వామ్య పక్షాలపైనే ఆధారపడేది. ఈ దఫా కూడా ఆ పార్టీకి అదే పరిస్థితి ఏర్పడింది. లోక్‌సభలో దానికి పూర్తి మెజారిటీ రాకపోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్డీయే పక్షాలపై ఆధారపడక తప్పదు. కేంద్రంలో సొంతంగా ప్రభుత్వ ఏర్పాటుకు 273 సీట్లు దక్కాలి. కానీ బీజేపీకి 240 మాత్రమే వచ్చాయి. మిత్రులతో కలిపి ఎన్డీయే బలం 292కి చేరుకుంది. ఎన్డీయే పక్షాల్లో బీజేపీ తర్వాత పెద్ద పార్టీ ఇప్పుడు టీడీపీయే. ఆ పార్టీకి 16 సీట్లు లభించాయి. బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ పార్టీ జేడీయూకి 12 స్థానాలు లభించాయి. ఈ నేపథ్యంలో ఈసారి కేంద్రంలో చంద్రబాబు కీలక పాత్ర పోషించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. బీజేపీ బాబు అభిప్రాయాలకు విలువ ఇస్తుందని.. దీంతో ఆయన ప్రాముఖ్యం మళ్లీ పెరుగుతుందని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర సాయం అధికంగా పొందడానికి ఈ పరిస్థితి ఉపకరిస్తుందని టీడీపీ వర్గాలు ఆశిస్తున్నాయి. కేంద్ర కేబినెట్‌లో తమ పార్టీ చేరే అవకాశం ఉందని చెబుతున్నాయి.

ఎన్టీఆర్ కుటుంబం నుంచి ఐదుగురు

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ కుటుంబంతో సంబంధ బాంధవ్యాలు కలిగిన వారు ప్రస్తుత ఎన్నికల్లో ఐదుగురు గెలిచారు. ఆయన అల్లుడు చంద్రబాబు తొమ్మిదోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఎన్టీఆర్ కుమార్తె పురందేశ్వరి రాజమహేంద్రవరం ఎంపీగా గెలిచారు. ఎన్టీఆర్ కుమారుడు బాలకృష్ణ హిందూపురం ఎమ్మెల్యేగా మూడవసారి గెలిచారు. చంద్రబాబు తనయుడు, ఎన్టీఆర్ మనవడు, బాలకృష్ణ అల్లుడు లోకేశ్ మంగళగిరి ఎమ్మెల్యేగా గెలిచారు. బాలకృష్ణ చిన్నల్లుడు భరత్ విశాఖ ఎంపీగా గెలుపొందారు. ఇద్దరు ఎంపీలుగా లోక్‌సభకు వెళ్తుండగా ముగ్గురు అసెంబ్లీకి వస్తున్నారు.

సూపర్ స్ట్రైక్‌రేట్





సూపర్ సిక్స్.. సూపర్ హిట్

టీడీపీ కూటమి విజయానికి ఆరు హామీలే సోపానాలు

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

ఎన్నికల్లో పార్టీల గెలుపోటముల్లో వాటి మేనిఫెస్టోలే కీలకం. తాము అధికారం చేపడితే ప్రజలకు ఏమేం చేస్తామో తమ ప్రణాళికలను వివరించేదే మేనిఫెస్టో. ఆకట్టుకునే హామీలిచ్చే పార్టీకే ప్రజలు పట్టం కడతారు. తాజా ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ వ్యూహాత్మకంగా చాలా ముందుగానే మేనిఫెస్టో రూపొందించింది. దానికి ముందే ఆరు కీలక హామీలను 'సూపర్ సిక్స్'గా విడుదల చేసింది. వాటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలోనూ ఆ పార్టీ శ్రేణులు విజయం సాధించాయి. ఆ హామీలే ఇప్పుడు టీడీపీ-జనసేన-బీజేపీ కూటమికి విజయ సోపానాలయ్యాయి. ఆ ఆరు హామీలు ఇవీ..

ఉపాధి.. నిరుద్యోగ భృతి

అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో 20 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని.. ఉద్యోగం లభించేవరకు ప్రతి నెలా రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్న సూపర్ సిక్స్ హామీ యువతను విశేషంగా ఆకట్టుకుంది. ఐదేళ్ల జగన్ ఏలుబడిలో డీఎస్సీ, ఉద్యోగాల నోటిఫికేషన్లు లేక వారు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు లేకపోవడమే కాకుండా ప్రైవేటు పరిశ్రమలు తరలిపోవడంతో ఉపాధి దెబ్బతింది. ఒక్క ఇండస్ట్రీ కూడా కొత్తది రాకపోవడంతో యువత పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. చంద్రబాబు సీఎంగా వస్తే రాష్ట్రానికి పరిశ్రమలు కచ్చితంగా వస్తాయని, ప్రైవేటులోనూ మంచి అవకాశాలు లభిస్తాయని నిరుద్యోగులు విశ్వసించారు.

ప్రతి విద్యార్థికీ రూ.15 వేలు

తల్లికి వందనం పేరిట.. బడులకు వెళ్లే ప్రతి విద్యార్థికీ రూ.15 వేలు ఇస్తామన్న హామీ తల్లులను బాగా ఆకర్షించింది. 2019 ఎన్నికలకు ముందు ఇంట్లో ఇద్దరు పిల్లలకు రూ.15 వేల చొప్పున అమ్మఒడి ఇస్తానన్న జగన్.. గద్దెనెక్కాక ఒక్కరికే పరిమితం చేశారు. తాజా మేనిఫెస్టోలో దానిని రూ.17వేలకు పెంచారు. అయితే కూటమి ఇంట్లో ఎంత మంది పిల్లలున్నా అందరికీ తలో రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చింది. ఇది ప్రజల్లో బాగా వెళ్లింది. దాదాపుగా ఎక్కువ కుటుంబాల్లో ఇద్దరు పిల్లలుంటారు. ఇద్దరికీ రూ.30 వేలు వచ్చే అవకాశం ఉండడంతో తల్లిదండ్రులు కూటమి వైపు మొగ్గుచూపారు.

ఉచిత ప్రయాణం భారీ హిట్

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అనే హామీ ఇప్పటికే కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో సూపర్ హిట్ అయింది. అక్కడి ప్రభుత్వాలను మార్చడంలో కీలక పాత్ర పోషించింది. అలాంటి హామీనే టీడీపీ కూటమి కూడా ఇచ్చింది. రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచిత ప్రయాణం అనేది ఉద్యోగం, ఉపాధి దృష్ట్యా నిత్యం బస్సుల్లో ప్రయాణించే మహిళలపై ఆర్థిక భారం తగ్గిస్తుంది. ఇది అత్యధికంగా మహిళలను ఆకట్టుకుంది. ఇది తమను విజయపథంలో నడుపుతుందని చంద్రబాబు ముందుగానే ఊహించారు. మహిళల్లో సానుకూల స్పందన గమనించిన జగన్.. దీనిని తాను కూడా అమలు చేయాలని చూశారు. అయితే విపక్షం వాగ్దానాన్ని కాపీ చేశారంటారని వెనక్కి తగ్గారు. ఉచిత ప్రయాణం కూటమికి ఓట్లు కురిపించింది.



రైతన్నకు దన్ను..


రైతులకు ఏటా రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తామన్న సూపర్ సిక్స్ హామీ కూటమిని విజయ తీరాలకు చేర్చిందని అంటున్నారు. జగన్ ప్రభుత్వం రూ.13,500 మాత్రమే ఇచ్చింది. చంద్రబాబు అదనంగా రూ.6,500 ఇస్తాననడం రైతులను ఆకర్షించింది. పైగా 2014-19 నడుమ ఆయన రైతు రుణమాఫీ చేసిన విషయం వారికి గుర్తుంది. పైగా జగన్ ఉత్తుత్తి బటన్లు నొక్కడం.. బటన్ నొక్కినా చాలాకాలం డబ్బులు జమకాకపోవడం వంటివి రైతుల్లో వ్యతిరేకతకు కారణమైంది.

మహిళలకు ఆర్థిక చేయూత

కూటమి వస్తే ప్రతి మహిళకు నెలకు రూ.1,500 బ్యాంకు ఖాతాలో జమచేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ ప్రకారం ఏటా ఒక్కో మహిళకు రూ.18 వేలు వస్తాయి. అయితే ఎప్పుడో బటన్ నొక్కే వరకూ వేచిచూడకుండా ప్రతినెలా పెన్షన్ తరహాలో అందే అవకాశం ఉండడంతో వారు కూటమి వైపు మొగ్గుచూపారు.

3 ఉచిత సిలిండర్లు..

గత కొన్నేళ్లుగా వంట గ్యాస్ ప్రజలపై మోయలేని భారంగా మారింది. ఒక్కో సిలిండర్‌పై రూ.వెయ్యి అవుతోంది. ఈ నేపథ్యంలో మహిళలకు ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తామని సూపర్ సిక్స్‌లో కీలక హామీ ఇచ్చారు. సగటున ఒక్కో కుటుంబం ఏడాదికి ఆరు సిలిండర్లు వినియోగిస్తారు. అందులో సగం ఉచితం అనే హామీ పేద, మధ్య తరగతి వర్గాలపై ప్రభావం చూపింది.



ప్రభంజనం

ఏపీ తీర్పు @ 2024

సచివాలయంలో సంబరాలు

కూటమి విజయంపై ఉద్యోగ సంఘాల హర్షం

అమరావతి/విజయవాడ, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో టీడీపీ కూటమి ఘన విజయం సాధించడంపై అమరావతి సచివాలయ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. అత్యధిక స్థానాల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందడంతో సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. జై సీబీఎన్ నినాదాలు మార్మోగించారు. గేట్ వద్ద బాణ సంచా కాల్చి, కేక్ కట్ చేశారు. కాగా, టీడీపీ కూటమి ఘన విజయం సాధించడంపై ఏపీజేఏసీ అమరావతి కమిటీ హర్షం వ్యక్తం చేసింది. నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న చంద్రబాబుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపింది.



బరిలో బంధుగణం



కింజారపు అచ్చెన్నాయుడు (టీడీపీ) టెక్కలి. గెలుపు



కింజారపు రామ్మోహన్ నాయుడు (టీడీపీ), శ్రీకాకుళం(లోక్‌సభ) గెలుపు



వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి (టీడీపీ) కోవూరు. గెలుపు



వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి(టీడీపీ) నెల్లూరు (లోక్‌సభ). గెలుపు



తమ్మినేని సీతారాం, శాసనసభ స్పీకర్ (వైసీపీ), ఆముదాలవలస ఓటమి



కూన రవికుమార్ (టీడీపీ), ఆముదాలవలస. గెలుపు



ధర్మాన ప్రసాదరావు(వైసీపీ), శ్రీకాకుళం, ఓటమి



ధర్మాన కృష్ణదాస్ (వైసీపీ) నరసన్నపేట, ఓటమి



అంబటి రాంబాబు (వైసీపీ), సత్తెనపల్లి, ఓటమి



అంబటి మురళి(వైసీపీ), పొన్నూరు. ఓటమి



బూడి ముత్యాల నాయుడు(వైసీపీ) అనకాపల్లి (లోక్‌సభ) ఓటమి



ఈర్లె అనురాధ (వైసీపీ) మాడుగుల, ఓటమి

నడిచి.. నడిపించి!

- ఫలించిన లోకేశ్ పాదయాత్ర
- 3,132 కి.మీ. సాగిన 'యువగళం'
- పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

226 రోజులు... 3,132 కిలోమీటర్ల దూరం... ఆంక్షలు, అడ్డంకులను అధిగమించి టీడీపీ యువ నేత నారా లోకేశ్ చేసిన పాదయాత్ర ఫలించింది. రాష్ట్రంలో రాజకీయ వాతావరణం స్తబ్దుగా ఉన్న సమయంలో యువగళం పేరుతో నిర్వహించిన పాదయాత్రతో నిప్పులు చిమ్మారు. పార్టీ శ్రేణుల్లో ఒక ఊపు తెచ్చి ఉత్సాహాన్ని నింపారు. అసెంబ్లీ ఎన్నికల సమరానికి వారిని సన్నద్ధం చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో విస్మరించలేని రాజకీయ శక్తిగా ఆయన నిలదొక్కుకున్నారు. అధికార పార్టీ పెట్టిన ఒత్తిడిని తట్టుకోవడం... అవసరం అయినప్పుడు ముందుకు దూకడం... పదునైన విమర్శలతో ప్రత్యర్థులపై దాడి చేయడం... కింది స్థాయి నేతలు, కార్యకర్తలతో కలిసిపోవడం... వంటివి పాదయాత్ర తర్వాత లోకేశ్ పట్ల ఆ పార్టీ శ్రేణుల్లో ఆకర్షణ పెంచాయి. ఇవన్నీ అసెంబ్లీ ఎన్నికల పోరాటంలో పార్టీకి టానిక్‌గా పనిచేశాయి. గత ఏడాది జనవరి 27వ తేదీన తన తండ్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం నుంచి లోకేశ్ పాదయాత్ర ప్రారంభించారు. యాత్ర పదకొండు ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా సాగింది. 232 మండలాలు, మునిసిపాలిటీలు, 2028 గ్రామాలను ఆయన సందర్శించారు. పాదయాత్రల రాజకీయ ప్రభావంపై ప్రత్యక్ష అనుభవం ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రను సాఫీగా సాగనీయలేదు. పాదయాత్ర ప్రారంభమైన కొద్ది రోజులకే రాజకీయ పార్టీల కార్యకలాపాలపై అనేక ఆంక్షలు విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 1 తీసుకువచ్చింది. ఈ జీవో ఆధారంగా లోకేశ్ పాదయాత్రను నిర్వీర్యం చేయడానికి పోలీస్ శాఖ ద్వారా వైసీపీ విశ్వ ప్రయత్నం చేసింది. ప్రజలు చూడటానికి ఒక వేదిక కూడా ఏర్పాటు చేసుకోనివ్వలేదు. చిత్తూరు జిల్లాలో మాట్లాడుతుండగానే పోలీసులు ఆయన చేతిలో మైకు లాక్కొని వెళ్లిపోయారు. ఒక స్టూలు మీద నిలబడి మాట్లాడుతుంటే ఆ స్టూలు కూడా తీసుకెళ్లిపోయారు. ఇటువంటి అనుభవాలు ప్రతిపక్ష పాత్రలో లోకేశ్‌ను రాటుదేల్చాయి. ఆయన పాదయాత్ర పొడవునా అధికార పార్టీ వైఫల్యాలు, అరాచకాలపై పదునైన విమర్శలతో బలమైన దాడి చేశారు. విమర్శలకు స్పందన కూడా బాగా వచ్చింది.

ఊహించని అనుభవాలు

పాదయాత్ర సమయంలో లోకేశ్‌కు ఊహించని అనుభవాలు ఎదురయ్యాయి. ఈ యాత్ర నడుస్తున్న సమయంలో మూడు పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. ఈ మూడింటిలోనూ టీడీపీ విజయం సాధించింది. ఈ విజయంలో పాదయాత్ర ప్రభావం కొంత ఉందన్న అభిప్రాయం పార్టీ వర్గాల్లో ఏర్పడింది. యాత్ర మధ్యలో అనూహ్యంగా చంద్రబాబు అరెస్టు జరిగింది. దీంతో యాత్రకు విరామం ఇవ్వాల్సి వచ్చింది. ఆయన విడుదల తర్వాత మళ్లీ యాత్ర కొనసాగింది. కానీ ముందు అనుకొన్నట్లుగా ఇచ్ఛాపురం వరకూ వెళ్లకుండ విశాఖ సమీపంలోనే పూర్తి చేశారు.

రెడ్‌బుక్... ఓ సంచలనం

పాదయాత్రలో లోకేశ్ ప్రదర్శించిన రెడ్‌బుక్ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించింది. అధికార పార్టీకి అపరిమిత సేవ చేసి ప్రతిపక్షాలను... ప్రతిపక్ష శ్రేణులను వేధించిన వారి వివరాలను ఈ రెడ్‌బుక్‌లో రాస్తున్నానని, ఇందులోకి ఎక్కిన వారిని వదిలిపెట్టేది లేదని ప్రతి సభలో లోకేశ్ ప్రకటించారు. ఆ పుస్తకంలో ఆయన ఏం రాస్తున్నారో తెలియకపోయినా ఈ ఐదేళ్ల అణిచివేతకు గురైన టీడీపీ శ్రేణులు దీని పట్ల విశేషంగా ఆకర్షితులయ్యారు. వారిలో మనోస్థైర్యం పెరగడానికి ఇది దోహదం చేసింది. తమను వేధించిన వారిని లోకేశ్ వదిలిపెట్టరన్న నమ్మకాన్ని కూడా కలిగించింది. రెడ్‌బుక్ పేరుతో లోకేశ్ అధికారులను బెదిరిస్తున్నారంటూ సీఐడీ పోలీసులు కోర్టును కూడా ఆశ్రయించారు. ఎంత ఒత్తిడి వచ్చినా... ఎన్ని సమస్యలు వచ్చినా వెనక్కు తగ్గకపోవడం లోకేశ్ నాయకత్వ సామర్థ్యానికి ప్రతీకగా నిలిచింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సరాసరిన ప్రతి ఇరవై కిలోమీటర్లకు ఒకటి చొప్పున పాతిక కేసులు యువగళం పాదయాత్రపై నమోదయ్యాయి. అయినా లోకేశ్ జంకలేదు.

ప్రతి వంద కి.మీ.కు ఒక హామీ ఫలకం

పాదయాత్రలో లోకేశ్ అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. పాదయాత్రలో ప్రతి వంద కిలోమీటర్లకు ఒక శిలా ఫలకం ఏర్పాటు చేయించారు. కేవలం పాదయాత్ర శిలాఫలకంగా కాకుండా ఆ ప్రాంతానికి చెందిన ఒక సమస్యకు హామీ ఇస్తూ వేయించడం విశేషం. ఇప్పటివరకూ రాష్ట్రంలో అనేక మంది పాదయాత్రలు చేసినా ప్రజల సమస్యలపై హామీలతో శిలాఫలకాలు వేయించిన వారు లేరు. సెల్ఫీ చాలెంజ్ అనే మరో కొత్త తరహా ఆలోచనను కూడా లోకేశ్ పాదయాత్రలో అమలు చేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన పనులు, వచ్చిన పరిశ్రమల వద్ద నిలబడి సెల్ఫీ తీసుకొని ఇలాంటి కార్యక్రమం ఏదైనా వైసీపీ పభుత్వం చేసుంటే చూపించాలని సామాజిక మాధ్యమాల వేదికగా సవాల్ విసిరారు. తిరుపతి ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, కియా కార్ల ఫ్యాక్టరీ వద్ద ఆయన సెల్ఫీ చాలెంజ్‌లు విసిరారు. కానీ అధికార పక్షం నుంచి ఏ సమాధానం రాలేదు. సెల్ఫీ విత్ లోకేశ్ పేరుతో మరో కార్యక్రమాన్ని కూడా ఆయన యాత్ర పొడవునా అమలు చేశారు. తాను ఎక్కడ రాత్రి బస చేస్తే అక్కడ ఉదయం పూట ఎన్ని వందల మంది వచ్చినా వారితో సెల్ఫీలు దిగేవారు. ఒక్కో రోజు ఇలా వచ్చే వారి సంఖ్య వెయ్యి దాటిపోయేది. అయినా ఎవరినీ నిరాశపర్చకుండా అందరితో ఫొటోలు దిగేవారు. ఇవన్నీ లోకేశ్‌ను పార్టీ కేడర్‌కు సన్నిహితుడిగా మార్చాయి.



నా బాధ్యత పెరిగింది కక్ష సాధింపులకు దిగబోం: లోకేశ్

మంగళగిరి, జూన్ 4: మంగళగిరి ప్రజలిచ్చిన ఘన విజయంతో తన బాధ్యత మరింత పెరిగిందని నారా లోకేశ్ అన్నారు. రిటర్నింగ్ అధికారి రాజకుమారి నుంచి డిక్లరేషన్ పత్రాన్ని అందుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ విజయాన్ని మంగళగిరి ప్రజలకే అంకితం చేస్తున్నానని అన్నారు. తాను ఇచ్చిన హామీలను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తానని చెప్పారు. గతంలో నిబంధనలను ఉల్లంఘించిన అధికారులను ఉపేక్షించబోమని, అయితే.. కక్షసాధింపులు, వేధింపుల వంటి చర్యలకు దిగబోమని అన్నారు.

టీటీడీ చైర్మన్ పదవికి భూమన రాజీనామా



తిరుమల, జూన్ 4(ఆంధ్రజ్యోతి): టీటీడీ బోర్డు చైర్మన్ పదవికి భూమన కరుణాకర రెడ్డి రాజీనామా చేశారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఆ పార్టీ తరఫున తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీచేసిన ఆయన కుమారుడు అభినయ్ కూడా ఓడిపోయారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారనున్న నేపథ్యంలో కరుణాకర రెడ్డి మంగళవారం సాయంత్రం టీటీడీ ఈవోకు రాజీనామా లేఖ రాశారు. గతేడాది ఆగస్టు 10న ఆయన టీటీడీ చైర్మన్‌గా రెండోసారి నియమితులైన ఆయన తొమ్మిది నెలలు ఆ పదవిలో కొనసాగారు. ఆయన సన్నిహితుడు, తిరుపతి గంగమ్మ గుడి పాలక మండలి అధ్యక్షుడు కట్టా గోపీ యాదవ్ కూడా తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. పాలక మండలి సభ్యులు కొందరు అందుబాటులో లేరని, బుధవారం అందరం కలిసి రాజీనామాను అధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు.

ఉన్నత విద్యామండలిలో ఫైళ్లు ధ్వంసం

మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి రాజీనామా



ఉన్నత విద్యామండలిలో ముక్కలుగా మారిన ఫైళ్లు

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): వైసీపీ హయాంలో అడ్డగోలు ఒప్పందాలు చేసుకుని నిధుల దుర్వినియోగానికి పాల్పడిన ఉన్నత విద్యామండలి అధికారులు ఇప్పుడు ఆ ఫైళ్లను ధ్వంసం చేసే పనిలో పడ్డారు. వైసీపీ ఓటమి ఖాయమని తేలడంతో మంగళవారం మండలి కార్యాలయంలో కొన్ని ఫైళ్లను ముక్కలు చేసి చెత్తలో పారేశారు. ఇదంతా ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి, వైఎస్ చైర్మన్ కె.రామ్మోహనరావు ఆధ్వర్యంలో జరిగినట్లు తెలిసింది. ఆ వెంటనే చైర్మన్ పదవికి రాజీనామా చేసిన హేమచంద్రారెడ్డి ఆఫీసు నుంచి వెళ్లిపోయారు. రాజీనామాకు ఆమోదం లభించకపోయినా మెడికల్ లీవులో వెళ్లినట్లు సమాచారం. వైసీపీ హయాంలో తీసుకున్న నిర్ణయాలు, ఒప్పందాలపై విచారణ చేయాలనే డిమాండ్లు ఉన్న నేపథ్యంలో ఈ ఫైళ్లను ధ్వంసం చేసినట్లు సమాచారం. ఈ ప్రభుత్వంలో అనేక ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారు. ఊరు పేరు లేని కంపెనీలతో ఇంటర్న్‌షిప్‌ల ఒప్పందాలు చేసుకుని, వారికి భారీగా నిధులు సమర్పించారు. రూ.50కోట్ల ఈ ప్రాజెక్టుకు ఎలాంటి టెండర్లు పిలవలేదు. ఇంజనీరింగ్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ పేరుతో హైదరాబాద్‌కు చెందిన బ్లాక్‌బక్స్ అనే కంపెనీతో ఒప్పందం చేసుకుంది. ఎలాంటి శిక్షణ ఇవ్వకుండానే రూ.51లక్షలు చెల్లించింది. ఇక మండలి కార్యాలయంలో నిర్వహణ ఖర్చుల పేరిట కొందరు అధికారులు చేతివాటం ప్రదర్శించారు. అనంతపురంలో బిల్లులు ప్రింటింగ్ చేయించి మాన్యువల్‌గా ఎడాపెడా బిల్లులు రాసుకుని డబ్బులు తీసుకున్నారు. దీనిపై ఆరోపణలు చేసిన కొందరిపై వేధింపుల కేసులు పెట్టించి ఇబ్బందులకు గురిచేశారు. వివిధ ఆర్థిక కేసుల్లో ఇరుక్కున్న ఓ మహిళా అధికారిని తీసుకొచ్చి మండలి నిధులకు సంబంధించిన వ్యవహారాలను చైర్మన్ అప్పగించారు. చివరికి ఆమె తన వ్యక్తిగత కేసులకు హైకోర్టులో మండలి చిరునామా ఇచ్చే స్థాయికి వచ్చినా అండగా నిలిచారంటే అక్రమాలు ఏ స్థాయిలో జరిగాయో అర్థమవుతోంది. ఇక పాలసీల పరంగా చూసినా సొంత నిర్ణయాలతో విద్యార్థులకు తీవ్ర నష్టం చేశారు. సింగిల్ మేజర్ డిగ్రీ విధానాన్ని ప్రవేశపెట్టి డిగ్రీ విద్యను అస్తవ్యస్తం చేశారు. దీనికి వైఎస్ చైర్మన్ కె.రామ్మోహనరావు నేతృత్వం వహించారు. అర్హత లేనివారిని వర్సిటీలకు వీసీలుగా నియమించడం, ముఖ్య కార్యదర్శి లేకుండానే బోర్డులో కీలక నిర్ణయాలు తీసుకోవడంలాంటి అనేక నిర్ణయాలు తీసుకున్నారు. వీటిపై విచారణకు ఆదేశించాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

ఊచకోత!

టీడీపీ కూటమి అసాధారణ విజయం.. చరిత్రలో కనీవినీ ఎరుగని స్థాయిలో సీట్లు

- ఏకంగా 93.71శాతం స్థానాల్లో గెలుపు
- కూటమి అభ్యర్థులకు భారీ మెజారిటీలు
- ఓటమిలో కొత్త రికార్డు సృష్టించిన వైసీపీ
- 8 ఉమ్మడి జిల్లాల్లో ఖాతా తెరవని పార్టీ
- రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లోనూ చుక్కెదురు
- 7 స్థానాలు ఇచ్చి పరువు కాపాడిన సీమ
- ఉత్తరాంధ్ర, కోస్తాల్లో రెండేసి సీట్లతో సరి
- అభివృద్ధి లేమి, అరాచకం, అవినీతిపై ఓటుతో వేటు

(అమరావతి - ఆంధ్రజ్యోతి)

నాలుగు దశాబ్దాల టీడీపీ చరిత్రలోనే కనివినీ ఎరుగని ఘన విజయం! తెలుగు రాష్ట్రాల ఎన్నికల చరిత్రలో 'నభూతో' అనిపించే ఫలితం! టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి కలిసికట్టుగా సాధించిన అసాధారణ గెలుపు! ఇది విజయగాథ! వైసీపీది వ్యథ! అవినీతి, అరాచకం, అభివృద్ధిలేమిపై మండిపడిన జనం ఇచ్చిన తీర్పిది! దేశంలోనే మరే అధికార పార్టీకీ ఎదురుకాని ఘోర పరాభవం వైసీపీకి ఎదురైంది. ఎనిమిది ఉమ్మడి జిల్లాల్లో వైసీపీ ఒక్కటంటే ఒక్క సీటూ గెలవలేకపోయింది. జగన్ సొంత జిల్లా కడపలోనే మూడు స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ప్రకాశం, విశాఖ, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో రెండేసి సీట్లతో సరిపెట్టుకుంది. వెరసి... గత ఎన్నికల్లో 151 గెలుచుకుని, ఇప్పుడు 'వైనాట్ 175'అని గర్జించిన జగన్ పార్టీ కేవలం 11 స్థానాలకు పరిమితమైంది. దేశ చరిత్రలోనే ఒక అధికార పార్టీ ఇంత ఘోరంగా ఓడిపోయిన దాఖలాలు లేవని చెప్పవచ్చు. గత ఎన్నికల్లో టీడీపీ కేవలం 23 స్థానాల్లో నెగ్గింది. ఇప్పుడు వైసీపీకి అందులో సగం కూడా రాకపోవడం గమనార్హం. ఇప్పుడు... పొత్తుల్లో భాగంగా 144 స్థానాల్లో పోటీ చేసిన టీడీపీ ఏకంగా 135చోట్ల జయకేతనం ఎగురవేసింది. 16 లోక్‌సభ స్థానాలను సొంతం చేసుకుంది. 21 అసెంబ్లీ, 2 లోక్‌సభ స్థానాల్లో పోటీచేసి... ఒక్కటీ మిస్ కాకుండా వంద శాతం 'స్ట్రైక్ రేట్'తో జనసేన కొత్త రికార్డు సృష్టించింది. పది స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ ఎనిమిదింట జయ కేతనం ఎగురవేసింది. పొత్తుల్లో భాగంగా ఆరు లోక్‌సభ స్థానాల్లో పోటీచేసిన కమలం... మూడింట వికసించింది. ఈ ప్రాంతం, ఆ ప్రాంతం అనితేడా లేకుండా శ్రీకాకుళం నుంచి చిత్తూరు దాకా కూటమి విజయ దుందుభి మోగించింది. 2019 ఎన్నికల ముఖ చిత్రం తిరగబడింది. అప్పట్లో ఉత్తరాంధ్రలోని 32 స్థానాల్లో 28 చోట్ల గెలిచిన వైసీపీ బలం ఇప్పుడు ఏకంగా రెండుకు పడిపోయింది. కోస్తాలో వైసీపీ గెలిచిన స్థానాల సంఖ్య 74 నుంచి 2కు దిగజారింది. 'సీమలో మేమే సింహాలం' అని గొప్పలు చెప్పుకొనే వైసీపీకి అక్కడా చుక్కెదురైంది. రాయలసీమలోని 52 స్థానాల్లో వైసీపీకి దక్కిన సీట్లు కేవలం ఏడు!

దుమ్మురేపే మెజారిటీలు

టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు ఆషామాషీగా గెలవలేదు. 'పదివేలతో గట్టెక్కుతాం' అనుకున్న వాళ్ల సైతం పాతిక వేలకుపైగా ఆధిక్యం సాధించేశారు. ఎంపీ అభ్యర్థులు లక్ష, రెండు లక్షల మెజారిటీ కొట్టేశారు. మరోవైపు... పులివెందులలో జగన్ ఆధిక్యం భారీగా పడిపోయింది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వినహా మంత్రుల్లో ఒక్కరంటే ఒక్కరూ గెలవలేదు. వైసీపీ సీనియర్ నేత, మంత్రి బొత్స సత్యనారాయణకూ చేదు అనుభవమే ఎదురైంది. ఎమ్మెల్యేలను స్థానాలు మార్చి జగన్ చేసిన ప్రయోగాలు ఫలించలేదు. సీట్లు మారిన వారెవరూ గెలవలేదు. బందరు, తిరుపతి, చంద్రగిరి ఇలా వారసులు నిలిచిన బరులేవీ వైసీపీకి చిక్కలేదు. ఒక్కముక్కలో చెప్పాలంటే... కూటమి సృష్టించిన సునామీలో వారూ వీరూ అని కాకుండా వైసీపీ అభ్యర్థులంతా గల్లంతయ్యారు.

వైసీపీ నెగ్గిన 11 స్థానాలు ఇవే...



1. అరకు
2. పాడేరు
3. ఎర్రగొండపాలెం
4. బద్వేల్
5. రాజంపేట
6. పులివెందుల
7. మంత్రాలయం
8. ఆలూరు
9. తంబళ్లపల్లె
10. పుంగనూరు
11. దర్శి

టీడీపీ ఆల్‌టైమ్ రికార్డు

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నడూ చూడని స్థాయి విజయాన్ని అందుకుంది. 1983లో టీడీపీ 294స్థానాలకు గాను 202 కైవసం చేసుకుంది. రాష్ట్రీయ సంజయ్ మంచ్ అనే పార్టీకి కొన్ని సీట్లు కేటాయించగా ఆ పార్టీ మూడు సీట్లు గెలుచుకుంది. రెండూ కలిపితే ఉమ్మడి రాష్ట్రంలో మొత్తం సీట్లలో 69.72శాతం సీట్లు టీడీపీకి దక్కినట్లు. ఇక 1985 ఎన్నికల్లో జనతాదళ్, బీజేపీ, వామపక్షాలతో కలిసి బరిలోకి దిగి టీడీపీ కూటమి 224 స్థానాలు గెలుచుకుంది. అంటే... 76.19శాతం సీట్లలో నెగ్గింది. ఆ తర్వాత 1994లో వామపక్ష పార్టీలతో కలిసి పోటీచేయగా 250 సీట్లతో భారీ విజయాన్ని అందుకుంది. అది మొత్తం సీట్లలో 85.03శాతం. ఇప్పుడు... జనసేన, బీజేపీతో కూడిన టీడీపీ కూటమి 175 సీట్లలో దాదాపు 94శాతం సీట్లను సొంతం చేసుకుంది. ఇది... టీడీపీ గెలుపు చరిత్రలోనే సరికొత్త రికార్డు.

మోదీ, చంద్రబాబు పరస్పర అభినందనలు

- ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుపై చర్చలకు రావాలని అమిత్ షా ఆహ్వానం

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో విజయం సాధించినందుకు ప్రధాని నరేంద్ర మోదీ, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పరస్పరం అభినందనలు తెలుపుకొన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఇక్కడి తన నివాసం నుంచి ప్రధాని మోదీకి చంద్రబాబు ఫోన్ చేశారు. జాతీయ స్థాయిలో ఎన్డీయే కూటమి మూడోసారి అధికారంలోకి రాబోతున్నందుకు ప్రధానికి చంద్రబాబు అభినందనలు తెలిపారు. మోదీ కూడా ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన విజయాలకు చంద్రబాబును అభినందించారు. ఎన్నికల ఫలితాల తీరుతెన్నులపై వారిద్దరూ కొంతసేపు మాట్లాడుకొన్నారు. ఆ తర్వాత చంద్రబాబు, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కూడా ఫోన్లో మాట్లాడారు. కేంద్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటుపై చర్చించే నిమిత్తం బుధవారం ఢిల్లీ రావాలని చంద్రబాబును, అమిత్ షా ఆహ్వానించినట్లు సమాచారం. బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సిద్ధార్థనాథ్ సింగ్ చంద్రబాబును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి, అభినందనలు తెలిపారు.

కుటుంబంతో ఆనందం పంచుకొన్న చంద్రబాబు

ఎన్టీఆర్ కుటుంబ సభ్యులతో కలసి చంద్రబాబు ఇక్కడి తన నివాసంలో ఎన్నికల విజయాన్ని పంచుకొన్నారు. విజయం ఖరారైన తర్వాత ఎన్టీఆర్ కుటుంబ సభ్యులతో కలసి చంద్రబాబు కేక్ కట్ చేశారు. చంద్రబాబు తనయుడు లోకేశ్ దగ్గర ఉండి తన కుమారుడితో కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో లోకేశ్ సతీమణి బ్రాహ్మణి, ఆమె తల్లి వసుంధర, ఇతర దగ్గర బంధువులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ తన తల్లి భువనేశ్వరిని ఆలింగనం చేసుకొన్నారు. కుటుంబ సభ్యులందరితో కలసి చంద్రబాబు, భువనేశ్వరి గ్రూప్ ఫొటో దిగారు.

మధ్యాహ్నం వరకూ ఇంట్లోనే ఉన్న చంద్రబాబు

మంగళవారం మధ్యాహ్నం వరకూ చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలోనే గడిపారు. ఎన్నికల వ్యూహకర్తగా వ్యవహరించిన రాబిన్ శర్మ, ఆయన బృందంలోని కొందరు సాంకేతిక నిపుణులు, కొందరు పార్టీ కార్యాలయ సిబ్బందితో కలసి ఉదయం నుంచి లెక్కింపు ప్రక్రియను పర్యవేక్షించారు. జిల్లాల నేతలతో మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు సరళిని తెలుసుకొన్నారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ ఆయన కాలుకదపకుండా కూర్చున్నారు. లోకేశ్ కూడా ఆ సమయంలో ఆయనతోనే ఉన్నారు. సినీ దర్శకుడు బోయపాటి శ్రీను చంద్రబాబు నివాసానికి వచ్చి కలిసి వెళ్లారు. కాగా, ఓట్ల లెక్కింపు పర్యవేక్షణ కోసం పార్టీ కేంద్ర కార్యాలయంలో వార్ రూం ఏర్పాటు చేశారు. అందుబాటులో ఉన్న నేతలు... వర్ల రామయ్య, షరీఫ్, దేవినేని ఉమా, టీడీ జనార్దనరావు, కంభంపాటి రామ్మోహనరావు, ఆనం రమణారెడ్డి తదితరులు అక్కడే ఉన్నారు.

టీడీపీకి ఓటేస్తావా? నా కొ...

- మాచర్ల, గురజాలల్లో రెచ్చిపోయిన వైసీపీ గూండాలు
- మారణాయుధాలతో దాడి.. ఇద్దరికి గాయాలు



గురజాల ప్రభుత్వాసుపత్రిలో శివకోటి

మాచర్ల రూరల్, గురజాల టౌన్, జూన్ 4: పల్నాడు జిల్లా మాచర్ల, గురజాల పట్టణాల్లో వైసీపీ గూండాలు చెలరేగిపోయారు. 'టీడీపీకి ఓటు వేస్తావా నా కొ..' అంటూ మారణాయుధాలతో టీడీపీ కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డారు. మాచర్ల పట్టణ 10వ వార్డు సెరిన్‌కాలనీలో టీడీపీ కార్యకర్త ఉప్పుతోళ్ల శ్రీనివాస్ మంగళవారం ఇంటి ముందు కూర్చొని ఉండగా, వైసీపీకి చెందిన వంశీతో పాటు మరో 20 మంది మారణాయుధాలతో వచ్చి 'టీడీపీకి ఓటు వేస్తారా.. మా పార్టీని ఓడిస్తారా..' అంటూ దాడి చేశారు. శ్రీనివాస్ తలకు, చేతికి తీవ్ర గాయాలవడంతో పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అలాగే, గురజాల మండలం జంగమహేశ్వరపురానికి చెందిన టీడీపీ కార్యకర్త వల్లెపు శివకోటి గురజాల పట్టణంలో నివసిస్తున్నారు. స్వగ్రామం జంగమహేశ్వరపురంలో టీడీపీ విజయోత్సవాల్లో పాల్గొని కారులో పట్టణానికి తిరిగి వస్తున్న శివకోటిని పట్టణంలోని రైల్వేస్టేషన్ వద్ద వైసీపీకి చెందిన బత్తుల శ్రీను, శివకృష్ణ, ఆంజనేయులు దారి కాచి అడ్డుకున్నారు. శివకోటిని కారు నుంచి బయటకు లాగి రాడ్లతో దాడి చేశారు. దీంతో ఆయన ఎడమ చేతికి గాయాలయ్యాయి. కారు కూడా పాక్షికంగా దెబ్బతింది. శివకోటిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం నరసరావుపేటకు రిఫర్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రవాసాంధ్రుల హర్షాతిరేకాలు

ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి: ఏపీలో టీడీపీ కూటమి ఘన విజయంపై ప్రవాసాంధ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం అనేక మంది ఉద్యోగాలకు సెలవు పెట్టి తెల్లవారుజాము నుంచే టీవీల ముందు బైఠాయించారు. కువైత్‌లో అనేక చోట్ల టీడీపీ అభిమానులు కేకులు కోస్తూ, విందు సంబరాలు జరుపుకొన్నారు. టీడీపీ గల్ఫ్ విభాగం అధ్యక్షుడు రావి రాధాకృష్ణ సౌదీ నుంచి ఉండవల్లికి చేరుకొని చంద్రబాబు నివాసంలో సంబరాలలో పాల్గొన్నారు. ఆశించిన దానికంటె మెరుగ్గా ఫలితాలు వచ్చాయని టీడీపీ దుబాయి శాఖ అధ్యక్షుడు విశ్వేశ్వరరావు ఆనందం వ్యక్తం చేశారు. నలుగురితో కలిసి ఫలితాలను ఆస్వాదించడానికి రియాద్ నుంచి దుబాయికి వచ్చానని టీడీపీ జీసీసీ కోర్ కమిటీ సభ్యుడు ఖాదర్ బాషా చెప్పారు. కువైత్‌లో మంగళవారం మొదలైన సంబరాలు శుక్రవారం వరకు భారీ ఎత్తున కొనసాగనున్నట్లు టీడీపీ ప్రముఖుడు కోడూరి వెంకట్ వెల్లడించారు. సౌదీలో పల్నాడు ప్రాంతానికి చెందిన ప్రవాసులు భారీ విజయోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నాయకుడు షేక్ జానీ బాషా చెప్పారు. జనసేన అభిమానులు కూడా షార్జా, జుబేల్, మస్కట్‌లో సంబరాలు జరుపుకొన్నారు. జనసేన గల్ఫ్ విభాగం అధ్యక్షుడు చందనరాందాస్ నెల్లిమర్లలో గెలుపొందిన ఆ పార్టీ అభ్యర్థి మాధవిని కలిసి అభినందించారు.

సూపర్ సీఈవో... మీనా!

- ఎన్నికల నిర్వహణలో గ్రాండ్ సక్సెస్

(అమరావతి-ఆంధ్రజ్యోతి)



సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించడంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్ కుమార్ మీనా కీలక పాత్ర పోషించారు. అడుగడుగునా అప్రమత్తంగా వ్యవహరిస్తూ, కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూచ తప్పకుండా పాటించారు. రాష్ట్రంలో కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి నిబంధనలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకున్నారు. ఏ ఒక్క రాజకీయ పార్టీకి కొమ్ముకాయకుండా అన్ని పార్టీలకూ సమాన ప్రాధాన్యం ఇచ్చారు. ఎంత పెద్ద పార్టీ అయినా, ఎంతటి నాయకుడైనా నిబంధనలకు అందరికీ ఒక్కటేనని స్పష్టం చేయడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకున్నారు. 2014లో భన్వర్‌లాల్, 2019లో గోపాలకృష్ణ ద్వివేది సీఈవోలుగా వ్యవహరించిన సమయంలో ఎన్నికల నిర్వహణలో కొంత ఇబ్బందులు ఎదురయ్యాయి. అప్పట్లో కేంద్ర ఎన్నికల సంఘంతో సంప్రదించడం, ఈసీ నిబంధనల అమలు వంటివి పూర్తిస్థాయిలో జరగలేదు. 2019తో అప్పటి సీఎం చంద్రబాబు ఏకంగా ఈసీ కార్యాలయం ఎదుట ఆందోళన చేయాల్సిన పరిస్థితి తీసుకువచ్చారు. ఒక పార్టీకి కొమ్ముకాస్తూ ఎన్నికల నిర్వహణలో సొంత ఎజెండా అమలు చేయడంతో ప్రశాంతంగా, పారదర్శకంగా ఎన్నికలు అనే మాటకు ఆస్కారం లేకుండా పోయింది. 2024 ఎన్నికల్లో సీఈవో మీనా అన్ని పార్టీలతో సమన్వయం చేసుకుంటూ అత్యంత పారదర్శకంగా ఎన్నికలు నిర్వహణకు కృషి చేశారు. ఎన్నికల్లో అవకతవకలపై సీ-విజిల్ నుంచి వాట్సాప్, ఈ-మెయిల్ తదితర మార్గాల్లో ఫిర్యాదు చేసేందుకు ప్రతి ఒక్కరికీ అవకాశాలు కల్పించారు. దీంతోనే ఈ ఎన్నికల్లో దాదాపు 6వేలకు పైగా ఫిర్యాదులు వచ్చాయి. వాటిపై అంతే వేగంగా చర్యలు కూడా తీసుకున్నారు. రాజకీయ పార్టీలకు వంతపాడుతూ, ఎన్నికల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను మీనా ముందుగానే హెచ్చరించారు. పారదర్శకంగా ఎన్నికల నిర్వహణపై వారికి అనేక సూచనలు చేశారు. వారికి పనితీరుపై ఎప్పటికప్పుడు సీఈసీకి నివేదికలు పంపారు. రాజకీయ పార్టీలు ఫిర్యాదు చేసిన అధికారులపై ఆయన ఈసీకి సమాచారం ఇస్తూనే ఉన్నారు. అప్పటికీ పద్ధతి మార్చుకోని వారంతా ఈసీ వేటుకు గురయ్యారు.

రీ-పోలింగ్ ఊసే లేదు

2019 ఎన్నికల్లో చాలాచోట్ల ఈవీఎంలు మొరాయించాయి. కొన్నిచోట్ల నిపుణులు వెంటనే స్పందించి వాటిని సిద్ధం చేసినా, మరికొన్ని చోట్ల సాధ్యం కాలేదు. శాంతిభద్రతల సమస్యలతో నెల్లూరు, గుంటూరు జిల్లాలో రెండేసి చోట్ల, ప్రకాశంలో ఒక పోలింగ్ కేంద్రంలో రీ-పోలింగ్ నిర్వహించాల్సి వచ్చింది. ఈసారి ఎన్నికల్లో మాత్రం ఈసీ ముందస్తు చర్యలతో రీ-పోలింగ్ ఊసే లేదు. మరోవైపు ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ పంపిణీలో కొంత విమర్శలు వచ్చినా, వెంటనే వాటిని సరిద్దుకున్నారు. ఈ ఏడాది కొత్తగా తీసుకువచ్చిన ఇంటింటి పోలింగ్‌ను కూడా ప్రశాంతంగా నిర్వహించారు. ప్రతి చిన్న అంశాన్ని జాగ్రత్తగా చూస్తూ, సమస్యలను పరిష్కరిస్తూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. కౌంటింగ్ కోసం కూడా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా 81.86 శాతం పోలింగ్ నమోదు ఎన్నికల సంఘం నిర్ణయాలతోనే సాధ్యమైంది.

ప్రభంజనం

ఏపీ తీర్పు @ 2024



హైదరాబాద్‌లో టీడీపీ కూటమి సంబరాలు

హైదరాబాద్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ నేతృత్వంలోని కూటమి ఘన విజయం సాధించడంతో హైదరాబాద్‌లోనూ టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. తెలంగాణలోనూ బీజేపీ 8 లోక్‌సభ స్థానాల్లో గెలుపొందడంతో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. గ్రేటర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు బాణ సంచా కాల్చి, స్వీట్లు పంచి వేడుకలు చేసుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహాలకు వేసి నివాళులర్పించారు. జై చంద్రబాబు, జైజై పవన్ కల్యాణ్ అంటూ నినాదాలు చేశారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్యా థియేటర్ వద్ద పవన్ కల్యాణ్ అభిమానులు బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు.

ప్రయోగం ఫలించలే!!

వైసీపీ అధినేత జగన్.. తాజా ఎన్నికల్లో చేసిన ఏ ప్రయోగం కూడా ఫలించలేదు. ప్రజలు ఆయా ప్రయోగాలను పాతాళానికి తొక్కేశారు. మంత్రులుగా ఉన్న వారిని వేర్వేరు నియోజకవర్గాలకు మార్చడం.. వేరే వారికి అవకాశం ఇవ్వడం వంటి ప్రయోగాలు చేశారు. ఉదాహరణకు చిలకలూరి పేట నుంచి 2019లో విజయం దక్కించుకున్న విడదల రజనీకి తాజా ఎన్నికల్లో గుంటూరు వెస్ట్ సీటు కేటాయించారు. ఇక్కడ ఆమె ఓడిపోయారు. అనకాపల్లి జిల్లా మాడుగుల నుంచి 2019లో విజయం సాధించిన బూడి ముత్యాల నాయుడును ఈసారి అనకాపల్లి పార్లమెంటు స్థానం నుంచి నిలిపారు. ఆయన స్థానంలో కుమార్తె అనురాధకు అవకాశం ఇచ్చారు. ఈ ప్రయోగం కూడా వికటించింది. ఇద్దరూ ఓడిపోయారు. ఇలా.. నియోజకవర్గాల మార్పుల నుంచి వారసుల వరకు అనేక మందిపై జగన్ ప్రయోగాలు చేశారు. కానీ, వీటన్నింటినీ ఓటర్లు తిప్పికొట్టారు.

పార్టీ మారి వీరు గెలిచారు.. వీరు ఓడారు

వైసీపీని వీడి టీడీపీలో చేరిన నేతలు ఘన విజయం సాధిస్తే.. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన నేతలు ఘోర ఓటమిని చవిచూశారు. ఎన్నికలకు ముందు వైసీపీ నుంచి టీడీపీలో చేరిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, కోనేటి ఆదిమూలం, వసంత కృష్ణ ప్రసాద్, వేమిరెడ్డి ప్రశాంతిలు ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు. అలాగే, వైసీపీ నుంచి టీడీపీలో ఎంపీలుగా బరిలో నిలిచిన వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, లావు శ్రీకృష్ణ దేవరాయలు, మాగుంట శ్రీనివాసులురెడ్డి గెలుపొందారు. అదేవిధంగా వైసీపీ నుంచి జనసేనలో చేరిన ఆరణి శ్రీనివాసులు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. టీడీపీ నుంచి వైసీపీలో చేరిన వల్లభనేని వంశీ, వాసుపల్లి గణేశ్ ఎమ్మెల్యేలుగా పోటీ చేసి ఓడిపోయారు. కరణం బలరామకృష్ణమూర్తి టీడీపీని వీడి వైసీపీలో చేరారు. ఆయనకు బదులుగా ఆయన కుమారుడు వెంకటేశ్‌ను చీరాల అసెంబ్లీ నుంచి రంగంలోకి దింపారు. వెంకటేశ్ కూడా ఓడిపోయారు.

కేఏ పాల్‌కు డిపాజిట్లు గల్లంతు

విశాఖపట్నం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసిన ప్రజాశాంతి పార్టీ(పీఎస్పీ) వ్యవస్థాపకుడు కేఏ పాల్ డిపాజిట్లు కోల్పోయారు. 13 లక్షలకుపైగా ఓట్లు పోలవ్వగా, పాల్‌కు 7,321 ఓట్లు మాత్రమే లభించాయి. అలాగే, గాజువాక అసెంబ్లీ స్థానం నుంచి కూడా ఆయన పోటీ చేశారు. అక్కడ కూడా 1,600 ఓట్లు మాత్రమే రావడంతో రెండు చోట్లా పాల్ డిపాజిట్‌ను కోల్పోయారు.

ఉరవకొండ సెంటిమెంట్‌కు బ్రేక్

ఫలితాల రికార్డులను బద్ధలు కొట్టడమే కాకుండా సెంటిమెంట్‌ను ఈ ఎన్నికలు బ్రేక్ చేశాయి. అనంతపురం జిల్లా ఉరవకొండలో ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే ఆపార్టీ అధికారంలోకి రాదన్న నమ్మకాన్ని పయ్యావుల కేశవ్ బ్రేక్ చేశారు. సిటింగ్ టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ తాజా ఎన్నికల్లో విజయం దక్కించుకున్నారు. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న టీడీపీ అధికారంలోకి రావడంతో సెంటిమెంట్‌కు బ్రేక్ పడినట్టయింది.

రాజకీయ నష్టజాతకులు!

రాజకీయాల్లో రాణించాలంటే ప్రజాదరణతోపాటు అదృష్టం కూడా కలిసిరావాలి. ఎన్ని పార్టీలు మారినా, ఎన్నికల్లో ఎన్నిసార్లు పోటీ చేసినా ఫలితం ఉండదు. ఈ ఎన్నికల్లో కాకినాడ ఎంపీ స్థానం నుంచి వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన చలమలశెట్టి సునీల్, విజయవాడ తూర్పు అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన దేవినేని అవినాశ్‌లు దీనికి ఉదాహరణ. తరచూ పార్టీలు మారుతూ ఎన్నికల్లో పోటీ చేస్తున్నా.. ప్రతిసారీ వారిని దురదృష్టం వెంటాడుతూనే ఉంది. చలమలశెట్టి సునీల్ కాకినాడ నుంచి ఇప్పటికి 4 సార్లు పోటీ చేసినా ఒక్కసారి కూడా గెలవలేదు. దేవినేని అవినాశ్ 2014లో విజయవాడ ఎంపీ స్థానం(కాంగ్రెస్) నుంచి, 2019లో గుడివాడ అసెంబ్లీ(టీడీపీ) నుంచి, ప్రస్తుత ఎన్నికల్లో విజయవాడ తూర్పు(వైసీపీ) నుంచి పోటీ చేసినా ఓడిపోయారు. చిత్రం ఏంటంటే వీరితోపాటు వీరికి టికెట్ ఇచ్చిన పార్టీలు కూడా అధికారాన్ని కోల్పోతున్నాయి.

బాబాయి, అబ్బాయి.. సూపర్ హిట్!

టెక్కలి, జూన్ 4: శ్రీకాకుళం జిల్లాలో బాబాయి కింజరాపు అచ్చెన్నాయుడు, అబ్బాయి కింజరాపు రామ్మోహన్‌నాయుడు హిట్ కాంబినేషన్.. టీడీపీ వార్ వన్‌సైడ్ చేసింది. 2014 ఎన్నికల నుంచి వీరి కాంబినేషన్ గెలుస్తూనే వస్తోంది. 2014, 2019, 2024 ఎన్నికల్లో బాబాయి అచ్చెన్న టెక్కలి అసెంబ్లీ నుంచి, అబ్బాయి రామ్మోహన్ శ్రీకాకుళం ఎంపీ స్థానం వరుస విజయాలు నమోదు చేశారు. జిల్లా రాజకీయ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి.

అంగన్వాడీ నుంచి అసెంబ్లీ వరకు!

అంగన్వాడీ టీచర్‌గా ఉన్న మిరియాల శిరీషాదేవి రంపచోడవరం నుంచి టీడీపీ తరఫున విజయం దక్కించుకున్నారు. రాజవొమ్మంగి మండలం అనంతగిరికి చెందిన ఆమె 2023 వరకు అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేశారు. బీఈడీ చదివిన ఆమె తొలి ప్రయత్నంలోనే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. మాజీ ఎంపీ కొత్తపల్లి గీత ఆశీస్సులు మెండుగా ఉండటం ఆమెకు కలిసి వచ్చింది.

డిపాజిట్ దక్కని జేడీ

విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి పోటీ చేసిన సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్, జై భారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాపకుడు వీవీ లక్ష్మీనారాయణ డిపాజిట్ కోల్పోయారు. ఆయనకు 5,160 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ నియోజకవర్గంలో బీజేపీ, వైసీపీ అభ్యర్థులు తొలి రెండు స్థానాల్లో నిలవగా, ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన వడ్డి శిరీష 5,311 ఓట్లు(గాజు గ్లాసు గుర్తు) సాధించి మూడో స్థానంలో నిలిచారు. లక్ష్మీనారాయణ నాలుగో స్థానంలో నిలిచారు.

విశాఖ నేతల 'మెజారిటీ రికార్డు'

విశాఖలో టీడీపీ అభ్యర్థులు రాష్ట్రంలో అత్యధిక మెజారిటీలు సాధించి రికార్డు సృష్టించారు. విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం. శ్రీభరత్‌కు 9,07,467 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి బొత్స ఝాన్సీకి 4,03,220 ఓట్లు లభించాయి. దీంతో శ్రీభరత్‌కు 504247 ఓట్ల మెజారిటీ లభించింది. అదేవిధంగా గాజువాక టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు రాష్ట్రంలో అందరి కంటే ఎక్కువ మెజారిటీ తెచ్చుకున్నారు. ఆయన 95,235 ఓట్ల మెజార్టీతో వైసీపీ అభ్యర్థి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌పై గెలిచారు. అలాగే, భీమిలి టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావుకు 92,401 ఓట్ల మెజారిటీ లభించింది.

ఓట్లూ కూటమికే!

- 55%పైగా ఓట్లు రాబట్టే చాన్స్
- టీడీపీకి ఒంటరిగా 45.60% ఓట్లు
- వైసీపీ 39.37 శాతానికే పరిమితం

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి సీట్లనే కాదు.. ఓట్లనూ భారీగా రాబట్టింది. మొత్తం పోలైన ఓట్లలో సగానికిపైగా కూటమి పార్టీలకే పడ్డాయి. 55 శాతంపైగా ఓట్లను ఈ మూడు పార్టీలు దక్కించుకునే అవకాశం ఉంది. 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 3,33,40,560 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీటిలో కడపటి వార్తలు అందేసరికి టీడీపీకి 1,53,84,576(45.60%), వైసీపీకి 1,32,84,134 (39.37%), బీజేపీకి 9,53,977(2.83%), కాంగ్రెస్‌కి 5,80,584(1.72%), ఇతరులు 28,79,548(8.54%), నోటాకి 3,69,303 (1.09%) ఓట్లు పొలయ్యాయి. జనసేన పార్టీ ఓట్లను వెల్లడించాల్సి ఉంది. అంటే కడపటి వార్తలు అందేసరికే టీడీపీ కన్నా వైసీపీకి ఓట్ల శాతం భారీ తగ్గిపోయింది. జనసేన, బీజేపీ ఓట్ల శాతం కూడా కలిపితే కూటమి ఓట్లు 55 శాతానికి పైగానే ఉంటుందని అంచనా.

పార్లమెంటులోనూ..

25 పార్లమెంటు నియోజకవర్గాల్లో 3,33,40,787 ఓట్లు పోలయ్యాయి. వీటిలో టీడీపీకి 1,25,69,179(37.79%), వైసీపీకి 1,31,74,874(39.61%) ఓట్లు పోలయ్యాయి. బీఎస్పీకి 2,23,176(0.67%), నోటాకి 3,98,516(1.2%), కాంగ్రెస్‌కి 8,86,165 (2.66%), సీపీఐ(ఎం)1,19,016(0.36%) ఓట్లు పోలయ్యాయి. బీజేపీకి 37,50,687 (11.28%), ఇతరులకు 21,06,282(6.33%), నోటాకు 3,98,777(1.2%) ఓట్లు వచ్చాయి.

రికార్డుస్థాయి పోలింగ్

రాష్ట్రంలో జరిగిన పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో 3,33,40,560 ఓట్లు పోలయ్యాయి. మొత్తం 81.86 శాతం పోలింగ్ నమోదైనట్టు ఎన్నికల సంఘం తెలిపింది. ఈవీఎంల ద్వారా 80.66 శాతం, పోస్టల్ బ్యాలెట్‌తో 1.2 శాతం పోలింగ్ నమోదైంది. గత ఎన్నికలతో పోలిస్తే 2.09 శాతం పోలింగ్ పెరిగింది. 2014లో 78.41 శాతం, 2019లో 79.77 శాతం పోలింగ్ నమోదైంది.

పోస్టల్ బ్యాలెట్‌తో ఓటెత్తారు

ఉద్యోగులు, సర్వీసు ఓటర్లు, వయోవృద్ధులు,దివ్యాంగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1.2 శాతం పోలింగ్ నమోదైంది. 92 నుంచి 93% మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటేశారు. వీరిలో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు, అత్యవసర సర్వీసుల్లో ఉన్న ఉద్యోగులు 4,61,945 లక్షల మంది, 85 శాతం పైబడిన వృద్ధులు, దివ్యాంగులు 26,473మంది, సర్వీసు ఓటర్లు 26,721 మంది ఓటు వేశారు.

మొత్తంగా 5,15,139 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

2019 ఎన్నికల్లో ఇలా...

2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీకి 49.95 శాతం ఓట్లు వచ్చాయి. 151 నియోజకవర్గాల్లో ఆ పార్టీ విజయం సాధించగా, టీడీపీ 23 నియోజకవర్గాల్లో, జనసేన ఒక చోట విజయం దక్కించుకున్నాయి. అప్పట్లో టీడీపీ, వైసీపీ మధ్య తేడా 10.7 శాతంగా నమోదైంది. జనసేనకు 17,36,811(5.53 శాతం) ఓట్లు పోలయ్యాయి. బీజేపీ 173 నియోజకవర్గాల్లో పోటీ చేయగా 2,64,437(0.84%) ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ పార్టీ 174 నియోజకవర్గాల్లో పోటీ చేయగా 3,68,909(1.17%) ఓట్లు దక్కాయి. మొత్తంగా వైసీపీ 49.15 శాతం ఓట్లు సాధించగా, టీడీపీ 39.59% ఓట్లు దక్కించుకుంది.

'తిరుపతి'లో క్రాస్ ఓటింగ్

- 7 అసెంబ్లీ స్థానాల్లోనూ కూటమి విజయం
- ఎంపీ సీటు మాత్రం వైసీపీ కైవసం

తిరుపతి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగింది. తిరుపతి పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లోనూ టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థులే గెలిచారు. సత్యవేడు మినహా విజగిలిన చోట్ల భారీ ఆధిక్యం సాధించారు. అయితే ఆశ్చర్యకరంగా ఎంపీ స్థానంలో మాత్రం వైసీపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తి 14,569 ఓట్ల మెజార్టీతో గెలిచారు. కూటమి తరఫున బీజేపీ అభ్యర్థిగా వరప్రసాద్ పోటీ చేశారు. ఆయన గట్టి పోటీ ఇచ్చినా స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు. దీనికి క్రాస్ ఓటింగే కారణం.



కలిసొచ్చిన 'ఫ్యామిలీ'!

- బాబుకు కుటుంబ సభ్యుల అండ
- భార్య, కోడలు, కుటుంబ సభ్యుల ప్రచారం



ఎన్నికల ఫలితాల తర్వాత చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యుల విజయోత్సాహం

అమరావతి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఈసారి ఎన్నికల్లో ఓ విశేషం కనిపించింది. వైసీపీ అధినేత, సీఎం జగన్మోహన్‌రెడ్డికి సొంత కుటుంబ సభ్యులే వ్యతిరేకమయ్యారు. టీడీపీ అధినేత చంద్రబాబుకు మాత్రం నారా, నందమూరి కుటుంబాలు అండగా నిలిచి విస్తృతంగా ప్రచారం చేశాయి. గత ఎన్నికల్లో జగన్ కోసం ప్రచారం చేసిన సొంత కుటుంబ సభ్యుల్లో అనేక మంది ఈసారి ఆయనకు ప్రత్యర్థులుగా మారారు. రాష్ట్రంలో మారిన రాజకీయ వాతావరణాన్ని ఆయన సొంత కుటుంబంలోని పరిస్థితులు ప్రతిఫలించాయి. జగన్ చెల్లెలు షర్మిల, తల్లి విజయలక్ష్మి గత ఎన్నికల్లో వైసీపీ కోసం పెద్దఎత్తున ప్రచారం చేశారు. అన్నతో విభేదాల నేపథ్యంలో ఈసారి షర్మిల కాంగ్రెస్‌లో చేరి జగన్‌కు ప్రత్యర్థిగా నిలిచారు. చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు కుటుంబ సభ్యులకే ప్రచారాస్త్రం కావడం గమనార్హం. హత్య కేసు నిందితులను జగన్ వెనకేసుకురావడంపై షర్మిల, వివేకా కుమార్తె సునీత తీవ్ర విమర్శలు గుప్పిస్తూ ప్రచారం చేశారు. కొడుకు, కుమార్తెలకు నచ్చజెప్పలేక విజయలక్ష్మి ఈసారి ఎన్నికల సమయానికి అమెరికా వెళ్లిపోయారు. అక్కడ నుంచే షర్మిలకు మద్దతుగా ఒక వీడియో విడుదల చేశారు. తన తండ్రిని చంపిన వారికి శిక్ష వేయించాలని పోరాడుతున్న సునీత కడపలో వైసీపీ లోక్‌సభ అభ్యర్థి వైఎస్ అవినాశ్‌రెడ్డిని ఓడించి షర్మిలను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. జగన్ భార్య భారతి మాత్రమే ఈసారి వైసీపీ ప్రచారంలో కనిపించారు.

ఇంతకుముందు లేనివిధంగా..

చంద్రబాబు కుటుంబంలో మహిళలు గతంలో ఎప్పుడూ ఎన్నికల ప్రచారంలో ఎప్పుడూ పాల్గొనలేదు. రాజకీయాలకు కూడా దూరంగా ఉండేవారు. ఈసారి మాత్రం క్రియాశీలంగా పనిచేశారు. చంద్రబాబును అరెస్టు చేసి జైల్లో పెట్టిన సమయంలో ఆయన సతీమణి భువనేశ్వరి బయటకు వచ్చారు. రాజమహేంద్రవరంలో మకాం పెట్టి.. బాబును చూసేందుకు జైలుకు వచ్చేవారిని కలిసేవారు. తర్వాత 'నిజం గెలవాలి' పేరుతో రాష్ట్రమంతా పర్యటించారు. చంద్రబాబు అరెస్టుకు మనస్తాపం చెంది చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించి.. కొంత ఆర్థిక సాయం చేశారు. ఆమె యాత్రకు మహిళల్లో బాగా స్పందన రావడంతో ఆమె పర్యటనల్లో పార్టీ తరఫున మహిళా సమావేశాలు ఏర్పాటు చేశారు. వాటన్నింటిలో ఆమె పాల్గొని ప్రసంగించారు. తన భర్త చంద్రబాబు తరఫున కుప్పంలో నామినేషన్ కూడా దాఖలు చేశారు. నియోజకవర్గంలో కొన్ని రోజులు ఉండి ఇల్లిల్లూ తిరిగి ప్రచారం చేశారు. అక్కడ పార్టీ ప్రచారం తీరును పర్యవేక్షించారు. పార్టీ నేతలతో సమావేశాలు పెట్టుకుని ఎన్నికల అంశాలపై సమీక్ష జరిపారు. చంద్రబాబు కోడలు, లోకేశ్ సతీమణి బ్రాహ్మణి కూడా ఈసారి ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఆమె తన భర్త పోటీ చేస్తున్న మంగళగిరి నియోజకవర్గంలోనే ప్రచారంలో పాల్గొన్నారు. హెరిటేజ్ కంపెనీ పనుల్లో నిత్యం బిజీగా ఉంటున్నప్పటికీ వాటన్నిటినీ పక్కన పెట్టి ప్రచారంలోకి దిగడం విశేషం. మంగళగిరి నియోజకవర్గంలో చేనేత కార్మికులతో సమావేశం కావడంతోపాటు వివిధ కంపెనీలు, ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న మహిళా కార్మికులతో సమావేశాలు నిర్వహించి వారిని ఓట్లు అభ్యర్థించారు. డ్వాక్రా సంఘాల్లో పనిచేస్తున్న పేద వర్గాల మహిళలతో కూడా సమావేశాలు జరిపారు. ఆమె ప్రచారం మంగళగిరి నియోజకవర్గ టీడీపీ నేతల్లో ఉత్సాహం నింపింది. చంద్రబాబు సోదరుడు రామ్మూర్తినాయుడి కుమారుడు, సినీ హీరో రోహిత్ కూడా కొన్ని నియోజకవర్గాల్లో ప్రచారం చేశారు. ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు కూడా కొన్ని చోట్ల ప్రచారంలో పాల్గొన్నారు.

సభలో సీనియర్లు

- తొమ్మిదోసారి గెలిచిన చంద్రబాబు.. కుప్పం నుంచే 8 సార్లు విజయం

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): తాజా ఎన్నికల్లో సీనియర్ మోస్ట్ ఎమ్మెల్యేలు ముగ్గురు మరోసారి విజయం సాధించారు. వీరిలో కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యధికంగా తొమ్మిదిసార్లు శాసనసభకు ఎన్నియ్యారు. 1978లో చంద్రగిరి నియోజకవర్గం నుంచి తొలిసారి గెలుపొందిన ఆయన ఆ తర్వాత 1989 నుంచి కుప్పం ఎమ్మెల్యేగా గెలుస్తూనే ఉన్నారు. కుప్పం నుంచి వరుసగా ఏడుసార్లు గెలిచి శాసనసభలో అడుగుపెట్టారు. ఇప్పుడు అదే నియోజకవర్గం నుంచి ఎనిమిదోసారి గెలిచారు. ఆ తర్వాత స్థానంలో గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఉన్నారు. ఈయన ఏడుసార్లు ఎమ్మెల్యేగా విజయం దక్కించుకున్నారు. టీడీపీ స్థాపించిన తొలినాళ్లలో 1983లో రాజమండ్రి నియోజకవర్గం నుంచి పోటీ చేసి తొలి విజయం అందుకున్నారు. ఆ తర్వాత రాజమండ్రి సిటీ, రాజమండ్రి రూరల్ నియోజకవర్గాల నుంచి 5 సార్లు గెలిచి అసెంబ్లీకి వెళ్లారు. ఇప్పుడు ఏడోసారి సభలో అడుగుపెట్టనున్నారు. అదేవిధంగా నర్సీపట్నం ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడు ఏడుసార్లు టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచారు. ఒకే నియోజకవర్గం నుంచి ఆరుసార్లు గెలిచి అసెంబ్లీకి వెళ్లిన ఆయన, ఇప్పుడు ఏడోసారి కూడా ఇక్కడ గెలుపు గుర్రం ఎక్కారు.

నోటి దూల తీరింది

- బూతు నేతలందరూ ఇంటికే.. కొడాలి, వంశీ, అనిల్, సీదిరి ఓటమి
- అంబటి, రోజా, జోగి, విజయసాయి కూడా

అమరావతి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండామనే విషయాన్ని మరిచి విచ్చలవిడిగా బూతులు, ఇష్టానుసారం మాట్లాడిన మంత్రులు, మాజీ మంత్రులు, ఇతర వైసీపీ నేతలందరికీ ప్రజలు మూతులు పగలగొట్టారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్‌లను తీవ్రంగా విమర్శించిన వారంతా ఓడిపోయారు. మంత్రులు సీదిరి అప్పలరాజు, ఆర్కే రోజా, అంబటి రాంబాబు, జోగి రమేశ్, మాజీ మంత్రులు కొడాలి నాని, అనిల్ కుమార్ యాదవ్, గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పరాజయం చెందారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడే వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి (నెల్లూరు లోక్‌సభ స్థానం)కి పరాజయం తప్పలేదు. టెక్కలి ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కూ ఇదే గతి పట్టింది. ఇక మాజీ మంత్రి పేర్ని నాని కుమారుడు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)ను బందరు ఓటర్లు ఘోరంగా ఓడించారు. ఈ ఎన్నికల్లో పేర్ని నాని పోటీ చేయలేదు. ఆయనపై ఉన్న వ్యతిరేకత కుమారుడి ఓటమికి కారణమైంది. వైసీపీ నేతలు వాడిన భాష, సంబోధించిన తీరును ప్రజలు తీవ్రంగా అసహ్యించుకున్నారు. మంత్రి రోజా తన శాఖ కార్యకలాపాల గురించి మాట్లాడటం కంటే చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్‌పై ఎక్కువగా అభ్యంతరకరమైన భాషలో మాట్లాడేవారు. వ్యక్తిగత విషయాల గురించి పదేపదే ప్రస్తావించేవారు. మాజీ మంత్రి కొడాలి నాని చంద్రబాబు గురించి మాట్లాడటానికి మాత్రమే మీడియా ముందుకు వచ్చేవారు. బూతులు మాట్లాడటం సాధారణ అంశంగా మార్చేశారు. వంశీ, పేర్నినాని, దువ్వాడ, సీదిరి, అంబటి, జోగి నోటికి అడ్డూ అదుపూ లేకుండా మాట్లాడారు.

ఓటు వృథా కాలేదు

- రాష్ట్రం కోసం తరలివచ్చిన ఓటర్లు.. వ్యయ ప్రయాసలకు తగ్గ ఫలితం

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): గతంలో ఓటంటే వేద్దాంలే.. చూద్దాంలే అనుకున్నారు. కానీ ఈసారి రాష్ట్రంలో పరిస్థితులు దిగజారిపోవడంతో ఎలాగైనా రాష్ట్రం కోసం ఓటేయాలన్న పట్టుదలతో కదలివచ్చారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఉన్నవారే కాదు... అమెరికా, ఆస్ట్రేలియా, ఐరోపా, అరబ్ దేశాల నుంచి వచ్చి మరీ ఓటేశారు. కేవలం ఒక్క ఓటు కోసం లక్షల్లో ఖర్చు చేసిన వారున్నారు. బస్సులు లేకపోయినా, టికెట్ ధర రెట్టింపైనా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై తదితర నగరాల నుంచి తరలివచ్చి మరీ ఓటేశారు. వారి వ్యయ ప్రయాసలకు ఇప్పుడు ఫలితం లభించింది. 'నా ఓటు వృథా కాలేదు' అని వారు సంతృప్తిచెందేలా ఫలితం వచ్చింది. సాధారణంగానే హైదరాబాద్, ఇతర రాష్ట్రాల నుంచి ఏపీకి వచ్చి ఓట్లేసే వారిలో తెలుగుదేశం ఓటర్లే ఎక్కువగా ఉంటారు. ఈసారి కూటమికి ఓటేయడానికి అంతకు మించి, లక్షలాది మంది రాష్ట్రానికి వచ్చి ఓటేసి వెళ్లారు. సంక్రాంతి సమయంలో హైదరాబాద్ ఎలా ఉంటుందో ఈసారీ ఎన్నికల సమయంలోనూ అలానే ఉంది. ఇది చాలు, అక్కడి నుంచి ఎంతమంది ఓటు కోసం పోటెత్తారో అర్థం చేసుకోవడానికి. అందుకే రికార్డు స్థాయిలో దాదాపు 82 శాతం పోలింగ్ జరిగింది. అయితే దీనిని వైసీపీ తనకు అనుకూలంగా చెప్పుకోవడానికి ప్రయత్నించింది. 'అలా వచ్చిన వారంతా కూటమి ఓటర్లేం కాదు. మా పథకాలు నచ్చి ప్రభుత్వాన్ని కొనసాగించుకోవడానికి అక్కడినుంచి వచ్చి మరీ ఓటేశారు' అంటూ కవర్ చేసుకునే ప్రయత్నం చేసింది. అయితే అదంతా అవాస్తవమని, బయటి రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చిన వారిలో ఎక్కువ మంది కూటమికే ఓటేశారని ఈ ఫలితంతో తేలిపోయింది. ఎంతో శ్రమపడి వచ్చిన వారు ఈ ఫలితాలు చూసి సంబరాల్లో మునిగిపోయారు. అంత కష్టపడి వెళ్లి ఓటేసి వచ్చినందుకు కోరుకున్న విధంగా కూటమి అధికారంలోకి వచ్చిందని ఆనందపడుతున్నారు. హైదరాబాద్ నుంచి బస్సులు పెట్టి మరీ ఓటర్లను తీసుకొచ్చినవారూ ఇప్పుడు సంతోషపడుతున్నారు. 'ఆ రోజు ఎలాంటి పరిస్థితులు ఎదుర్కోవాలో అనే ఆందోళనలోనే వచ్చాం. కానీ ఈరోజు ఆ కష్టమంతా మర్చిపోయేలా కూటమి విజయం సాధించింది' అంటూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

వెరీ వెరీ బ్యాడ్!

ఎన్నికల ముందు 'వై నాట్ 175' అన్నారు. పోలింగ్ ముగిశాక లండన్‌కు వెళ్తూ వెళ్తూ... మాయదారి ఐప్యాక్ టీమ్‌ను కలిసి, 'గతంలో వచ్చిన 151 దాటేస్తాం. దేశం మొత్తం ఇటే చూస్తుంది' అని జోస్యం చెప్పారు. నిజమే... 151 నంబర్ దాటేశారు. కానీ... వైసీపీ కాదు! టీడీపీ కూటమి! ఎన్డీయేలో బీజేపీ తర్వాత అత్యధిక ఎంపీ స్థానాలు దక్కింది ఇక్కడే కావడంతో దేశమంతా ఏపీవైపే చూస్తోంది. ఆ రకంగా జగన్ 'సగం' నిజం చెప్పినట్లే!

దుష్ట పాలనకు ఉదాహరణగా జగన్

ఓటమికి ఆయన వైఖరే కారణం

- 'ఆరు నెలల్లోనే బెస్ట్ సీఎం అనిపించుకుంటా. ఒక్కసారి వచ్చి పోవడం కాదు. 30 ఏళ్లు అధికారంలో ఉండేలా నా పాలన ఉంటుంది' అని అధికారంలోకి వచ్చిన మొదట్లో జగన్ చిలక పలుకులు పలికారు. కానీ... ఒక ముఖ్యమంత్రి ఎలా ఉండకూడదు, పరిపాలన ఎలా సాగించకూడదు అనేందుకు బెస్ట్ ఎగ్జాంపుల్‌గా నిలిచారు. దీని ఫలితమే ఈ ఓటమి.
- విజ్ఞత మరిచి పచ్చి బూతులు మాట్లాడుతున్న వైసీపీ నేతలను ఒక్కసారైనా జగన్ నిలువరించలేదు. పైగా... 'షిక్కగా' నవ్వుతూ వాళ్లను ప్రోత్సహించారు. 'ఈయనేం ముఖ్యమంత్రి' అని మహిళలు ఈసడించుకున్నారు. ఇప్పుడు ఛీ కొట్టారు.
- అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చుట్టూ తన సామాజిక వర్గం వాళ్లనే పెట్టుకున్నారు. పోస్టింగ్‌లు, పదవుల్లోనూ వారికే పెద్దపీట. పదవులు దక్కిన వారిని మినహాయిస్తే... ఆ సామాజిక వర్గానికి చెందిన సామాన్యులు, వ్యాపారులు, కాంట్రాక్టర్లందరికీ జగన్ వల్ల కష్టాలూ, నష్టాలే! 'నా బీసీలు, నా ఎస్సీలు, నా ఎస్టీల'ను కేవలం ఓటు బ్యాంకుగానే చూశారు. ఫలితంగా... తరతమ తేడా లేకుండా అందరూ కలిసి 'ఫ్యాను' రెక్కలు విరిచేశారు.
- ప్రభుత్వ కార్యాలయాలకు రంగులు మార్చడం, పాఠ్య పుస్తకాల నుంచి పట్టాదారు పాసు పుస్తకాల వరకు అన్నింటి మీదా తన ఫొటోలు వేసుకోవడం, పథకాల పేర్లు మార్చేయడం... ఇవీ జగన్ సాధించిన 'విజయాలు'! పథకాల పేర్లు, అమలు తీరు మార్చడమే తప్ప జగన్ చేసిన సంక్షేమమేదీ లేదు. ఈ విషయాలన్నీ జనం గ్రహించారు.
- అమరావతే రాజధానిగా ఉంటుందని అసెంబ్లీలోనూ, గత ఎన్నికల ప్రచారంలోనూ చెప్పారు. ఇక్కడే ఇల్లు కట్టుకున్నానని నమ్మించారు. తీరా అధికారంలోకి వచ్చాక నమ్మకద్రోహం చేశారు. ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని పాడు పెట్టావు. మూడు రాజధానులంటూ మూడు ప్రాంతాలనూ మోసం చేశారు.
- ఇదిగో.. పోలవరం ప్రాజెకును పూర్తి చేస్తానంటూ హడావుడి చేశారు. ఎన్నో గడువులు మార్చారు. చివరకు అతీగతీ లేకుండా చేశారు.
- ఏటా జాబ్ కేలండర్, మెగా డీఎస్సీ, ఉద్యోగాలు, పరిశ్రమలు.. అంటూ గత ఎన్నికల ముందు ఎన్నెన్నో ఆశలు కల్పించారు. ఆపై అన్నీ మరిచారు.
- 'ప్రజలను కలవని ఏకైక ముఖ్యమంత్రి'గా జగన్ చరిత్రకెక్కారు. ఐదేళ్లూ తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమయ్యారు. జిల్లాలకు వచ్చినా బారికేడ్లు, పరదాల మాటున తిరిగారు.

'పట్ట'భద్రులదే తొలి పట్టం

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఎలా ఉండబోతున్నాయో ఏడాది క్రితమే తేలిపోయింది. అప్పట్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాష్ట్ర రాజకీయ భవిష్యత్తుపై పట్టభద్రులు స్పష్టత ఇచ్చేశారు. 108 అసెంబ్లీ స్థానాల పరిధిలో నిర్వహించిన మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో టీడీపీ విజయం సాధించడంతోనే వైసీపీకి ప్రతికూల వాతావరణం ఉందనే సంకేతాలు మొదలయ్యాయి. ఏకంగా సీఎం జగన్ సొంత జిల్లాలో సైతం పట్టభద్రులు వైసీపీని ఓడించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పట్టింది. మొత్తం మూడు స్థానాలు టీడీపీ కైవసం చేసుకోగా... తూర్పు రాయలసీమలో 34,110 ఓట్లు, ఉత్తరాంధ్రలో 34,936 ఓట్ల భారీ మెజారిటీ దక్కింది. చివరికి కడప జిల్లా ఉన్న పశ్చిమ రాయలసీమలోనూ గెలవడం టీడీపీలో ఆత్మవిశ్వాసాన్ని గణనీయంగా పెంచింది. అప్పుడే ఓటమి దిశగా వైసీపీ పయనం మొదలైందని అంచనాలు వెలువడ్డాయి. అయితే ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకోవాల్సిన వైసీపీ పెద్దలు... వ్యతిరేకత లేదనే కోణంలో సమర్థించుకున్నారు. చదువుకున్న పట్టభద్రులు తమ ఓటర్లు కాదని, అసలు చదువుకున్నోళ్లు తమ పార్టీకి ఓట్లు వేయరంటూ విచిత్రమైన లాజిక్‌తో బుకాయించారు. ఎమ్మెల్సీ ఫలితాల అనుభవంతో తప్పులు సరిదిద్దుకుని ఉంటే ఇంతటి ఘోర పరాజయం చవిచూడాల్సిన దుస్థితి వైసీపీకి తప్పేది. ఆ ఎన్నికల ఫలితంతోనే వైసీపీ కోటకు బీటలువారాయని అధికార పార్టీలో చాలామంది నేతలకు అర్థమైనా పెద్దలకు వ్యతిరేకంగా మాట్లాడే సాహసం చేయలేకపోయారు.



ప్రభంజనం

ఏపీ తీర్పు @ 2024

మంత్రులు మటాష్

ప్రతిపక్ష హోదా పాయే

పెద్దిరెడ్డి మినహా మంత్రులంతా అవుట్

అమరావతి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): గత ఎన్నికల్లో టీడీపీకి 23 అసెంబ్లీ స్థానాలు వస్తే.. ఇది దేవుడి స్క్రిప్టుగా సీఎం జగన్ చెబుతూ వచ్చారు. తాను తలచుకుంటే కొంత మందిని లాగేసుకుని ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేసేవాడనని బీరాలు పలికారు. కానీ, ఈసారి ఎవరూ తలచుకునేందుకు వీలు లేకుండానే జగన్‌కు 11 అసెంబ్లీ స్థానాలకే దేవుడు పరిమితం చేశాడు. జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా దేవుడు స్క్రిప్టు రాశాడు. జగన్ పాలనలో ఇంతకాలం రాష్ట్రానికి రాజధాని లేదు. చంద్రబాబు అధికారంలోనికి వచ్చాక .. అమరావతి రాజధానిగా ఉన్నా.. రాష్ట్రానికి ప్రతిపక్ష నేత లేకుండా పోయాడు. జగన్ కేబినెట్‌లో మంత్రులుగా పనిచేసినవారంతా ఘోరంగా ఓటమిపాలయ్యారు. ఒక్క పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మినహా.. రెండు విడతలుగా మంత్రులుగా పనిచేసిన వారంతా అవుటయ్యారు. రాష్ట్రంలో మరో 30ఏళ్ల జగన్ సీఎంగా కొనసాగుతారంటూ బీరాలు పలికిన మంత్రులంతా ఇప్పుడు.. నేల చూపులు చూడాల్సి వచ్చింది.

చేజేతులా చెడగొట్టావ్ కదా జగనన్నా!



ఎంత పని చేశావ్ జగనన్నా! పాలన సాగించమంటే.. పగ సాధించావ్! ఇప్పుడు... నువ్వు మునిగిపోయావ్. నిన్ను నమ్ముకున్న అభిమానులనూ ముంచేశావ్! అసలేమైంది నీకు! రాజన్న కొడుకువని ఆదరించాం. అసలే ఒకసారి ఓడిపోయాడు, 'ఒక్క చాన్స్' అని అడుగుతున్నావని ఓట్లేసి 2019లో గెలిపించాం! చంద్రబాబు ఘోరాలు, నేరాలు చేశాడని కాదు... నువ్వు అడుగుతున్నావని, మేలు చేయక పోయినా చెడు చేయవుకదా అనుకుని ఒక అవకాశమిచ్చాం! 'ఆరు నెలల్లోనే దేశంలోనే బెస్ట్ సీఎం అనిపించుకుంటాను. ఒక్కసారి కాదు... ముప్పైఏళ్లు అధికారంలో ఉండేలా పరిపాలన సాగిస్తాను' అన్న నీ తొలి పలుకులు విని మురిసిపోయాం. నిజంగానే మంచి చేస్తావని గట్టిగా నమ్మాం. కానీ, నువ్వేం చేశావ్! వచ్చీ రాగానే ప్రజావేదిక కూల్చేశావు. అమరావతిని నాశనం చేశావు. పోలవరంపై పగబట్టావు. అభివృద్ధి కాదు... బటన్ నొక్కితే చాలనుకున్నావు. పరిశ్రమలను తరిమేశావ్. పెట్టుబడిదారులను భయపెట్టావ్! జనానికి అన్నం పెడితే చాలు, కూరలు పెట్టకున్నా పర్వాలేదనుకుంటే ఎలా? ఈ సింపుల్ లాజిక్ కూడా మరిచిపోయావేం జగనన్నా! అభివృద్ధి, సంక్షేమం రెండూ ముఖ్యమే కదా! 'నేను ఇచ్చేవాడిని. మీరు తీసుకునే వాళ్లు' అని పోజులు కొడితే ఎలా? పేదలకు కూడా ఆత్మాభిమానం ఉంటుందని మరిచిపోయావా? వాళ్ల సొంతంగా కష్టపడి సంపాదించుకుని తింటే తృప్తి! దానికి సంక్షేమం కూడా తోడైతే సంతృప్తి! తృప్తి లేకుండా సంతృప్తి ఎక్కడిది? ఫలితం చూశావు కదా! 'మా ఓటు బ్యాంకు' అని మీరు ఘనంగా చెప్పుకొన్న పేదలు కూడా చెయ్యిచ్చారు.

'మాట తప్పను. మడమ తిప్పను. చెప్పానంటే చేస్తానంతే'... ఇలా ఎన్ని డైలాగులు చెప్పావన్నా! ఉద్యోగులను నమ్మించి మోసం చేశావు కదా! వాళ్లూ ఓటు బ్యాంకే కదా! ఆ కోణంలోనైనా వాళ్లను మంచి చేసుకోవాలి కదా! మంచి చేసుకోకున్నా... చెడ్డ చేసుకోకుండా ఉండటం రాజకీయ నాయకుడి లక్షణం కదా! ఈ విషయం కూడా మరిచిపోయావేమన్నా! అధికారంలో ఉంటే అంతేనా? మద్య నిషేధం అంటివి. చెత్త బ్రాండ్లు నెత్తిన రుద్దితివి. చివరాఖరికి... మందుబాబులకు కూడా చెడ్డయితివి కదన్నా! ఇసుక పాలసీ అని భవన నిర్మాణ కార్మికుల పొట్టకొట్టావు. ఉద్యోగాలు ఇవ్వకుండా యువత నెత్తిన జెల్ల కొట్టావు. ఇసుక, మద్యం, కాంట్రాక్టులు, గనులు అన్నింటి ఆదాయం ఒక్కచోటికే చేర్చి... కిందున్న వైసీపీ నాయకుల జేబులూ కొట్టావ్! ల్యాండ్ టైటిల్ యాక్ట్ పేరుతో రైతులను భయపెట్టావ్. ఇలా అందరినీ దూరం చేసుకుని కూడా 'వైనాట్ 175' అని తొడగొట్టడమేందన్నా! పనులు లేవు, చేసిన పనులకు బిల్లులూ లేవు! ఏ ఆదాయమూ కనిపించక మనోళ్లు జనంమీద పడి దోచుకుంటుంటే... ప్రజలకు మండదా అన్నా! అసెంబ్లీలో, బయటా వైసీపీ నాయకులు వచ్చి బూతులు, నీచపు మాటలు మాట్లాడుతుంటే జనానికి మండదా అన్నా! కరెంటు చార్జీలు పెంచి, ఆర్టీసీ చార్జీలు పెంచి, ఆస్తి పన్ను పెంచి బాదుతుంటే మండదా అన్నా? మాటికీ మాటికీ పవన్ కల్యాణ్ పెళ్లిళ్ల గురించి మాట్లాడితే మండదా అన్నా! అసలు పాలన వదిలేసి చెత్త పోగేసుకోవడం ఎందుకన్నా? ఇంకా నిన్ను గెలిపిస్తారని ఎలా అనుకున్నావ్! హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నుంచి అమెరికా, దుబాయ్ నుంచి కూడా పోలోమని వచ్చి ఓట్లు వేశారంటే... అది నిన్ను గెలిపించేందుకని అనుకున్నావా? 'మళ్లీ జగన్ వస్తే ఎలారా బాబోయ్' అని భయంతో వచ్చి ఓటేశారని తెలీలేదా అన్నా! చివరాఖరికి... లండన్ ఫ్లైటు ఎక్కేముందు కూడా 'అంతకుమించి' ఓట్లు వస్తాయని నమ్మబలికితివే! నువ్వు 'అన్నీ నిజాలే చెబుతావు' అని గుడ్డిగా నమ్మిన కొందరు అభిమానులు నిన్నటి దాకా సోషల్ మీడియాలో బీరాలు పలుకుతూనే ఉన్నారు. ఇప్పుడు వాళ్ల సంగతేమిటన్నా! తలలు ఎక్కడ పెట్టుకోవాలన్నా? అ అమరావతి కొనసాగించి, పోలవరం పూర్తి చేసి, నీ మార్కు బటన్ నొక్కుడుతో ముందుకు పోయి ఉంటే... ఈ పరిస్థితి వచ్చేదా? చంద్రబాబును ఎప్పుడో జనం మరిచిపోయే వాళ్లు కదా! 2019లో టీడీపీ ఓటమికి చంద్రబాబు కారణం కాదు. కానీ... ఇప్పుడు వైసీపీ ఓటమికి నువ్వే... వంద శాతం నువ్వే కారణం! అనుభవించు! నీతోపాటు మీ అభిమానులూ అనుభవించాల్సిందే!

ఇట్లు...

సగటు వైసీపీ అభిమాని

చీకటి రోజులు తొలగిపోయాయి

- విజయం నా బాధ్యతను పెంచింది
- కక్ష సాధింపులకు ఇది సమయం కాదు
- పిఠాపురం వాడిగా అసెంబ్లీకి వెళుతున్నా
- వంద శాతం గెలిచిన పార్టీ మాదే: పవన్

అమరావతి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎన్నికల్లో ఐదు కోట్ల మంది ఆంధ్రులు గెలిచారని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలు అందించిన చారిత్రక విజయంతో తన బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం జవాబుదారీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తామన్నారు. మంగళవారం సాయంత్రం మంగళగిరిలోని జనసేన కార్యాలయానికి చేరుకున్న ఆయన... పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. "వైసీపీ, జగన్ మనకు వ్యక్తిగత శత్రువులు కాదు. వారు ఓడిపోయారు కదా అని కక్షసాధింపులకు దిగే సమయం ఇది కాదు. ఐదు కోట్ల మంది ప్రజల కోసం పని చేసే సమయం ఇది. విభజన జరిగినప్పటి నుంచి ఈ రోజు వరకూ నలుగుతూనే ఉన్నాం. ఆ చీకటి రోజులు నేటితో అయిపోయాయి. ప్రతి ఒక్కరం భవిష్యత్తు తరాల కోసం బాధ్యతని భుజాలపై వేసుకోవాలి. దేశంలో వందకు వంద శాతం సీట్లు సాధించిన పార్టీ మనదే. ఏపీ భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసే సమయం వచ్చింది" అని పవన్ పేర్కొన్నారు.

ఉద్యోగుల భద్రతకు నాదీ బాధ్యత

ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సీపీఎస్ విషయంలో బాధ్యత తీసుకుంటానని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. "ఏరు దాటాక తెప్ప వదిలేసే రకం నేను కాదు. సీపీఎస్‌కు సరిసమానంగా ఎలా న్యాయం జరుగుతుందో చూసి ఏడాదిలోపే నిర్ణయం తీసుకుంటాం. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయించే బాధ్యత నేను తీసుకుంటాను. ఐదేళ్లలో రోడ్లు వేయలేదు, అరాచకం చేశారు. ఇకపై శాంతిభద్రతలు బలంగా ఉంటాయి" అన్నారు.

నమ్ముకున్న ధర్మమే నా వెనుక ఉంది

డబ్బులు, పేరు కోసం తాను రాజకీయాల్లోకి రాలేదని, కులం, మతం, ప్రాంతం తనకు లేవని పవన్ కల్యాణ్ అన్నారు. "భీమవరం, గాజువాక... రెండుచోట్లా ఓడిపోయినప్పుడు నా పక్కన నన్ను నమ్ముకున్న కొద్ది మంది మాత్రమే ఉన్నారు. ఆ రోజు ఓటమి నాకు బలాన్నిచ్చింది. నేను ధర్మాన్ని నమ్ముతాను. ఈ రోజు ఆ ధర్మమే మన వెనకాల నిలబడింది." అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. పిఠాపురం ప్రజలు, పెద్దలు, ఆడపడుచులు, అక్కచెల్లెమ్మలు, యువత, జనసైనికులు, నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు వర్మ, ఆ పార్టీ శ్రేణులకు పవన్ కృతజ్ఞతలు తెలిపారు. "పిఠాపురం ప్రజలు ఆకాశమంత విజయాన్ని అందించారు. వారి కోసం నిలబడతాను" అని పవన్ అన్నారు.

పవర్ ఆఫ్ పవనిజం!



పొత్తులో "కీ" రోల్...

టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తులో పవన్‌దే కీ రోల్. అసలు మూడు పార్టీల మధ్య పొత్తు ఉంటుందా అన్న అనుమానాలు తొలుత వ్యక్తం అయ్యాయి. ఇటు చంద్రబాబు, అటు బీజేపీ పెద్దలు తొలుత పొత్తులకు సిద్ధం కాలేదు. కానీ జనసేనాని మాత్రం పొత్తులో అన్నీ తానై వ్యవహరించారు. బీజేపీ పెద్దలను ఒప్పించడానికి అష్టకష్టాలు పడ్డారు. పొత్తుల కోసం బీజేపీ పెద్దలతో చీవాట్లు తిన్నానని ఆయనే ఒక సందర్భంలో చెప్పారు. చివరికి కమలం పెద్దలను పొత్తులకు ఒప్పించడంలో సఫలం అయ్యారు. ఇటు చంద్రబాబుతో కూడా ఎప్పటికప్పుడు చర్చిస్తూ కూటమి కట్టేలా చేశారు. ఈ క్రమంలో తన పార్టీ పోటీచేసే స్థానాలను తగ్గించుకోవాల్సి వచ్చినా, ఆయన సంతోషంగా సమ్మతించారు. తొలుత టీడీపీ, జనసేన మధ్య పొత్తు కుదిరింది. ఆ తర్వాత బీజేపీని పవన్ అందులో భాగస్వామిని చేశారు. దీని కోసం టీడీపీ తనకు ఇచ్చిన 24 సీట్లలో మూడింటిని బీజేపీ కోసం ఆయన త్యాగం చేశారు. జగన్ ఓడించడమే లక్ష్యమని ఇలా చేతల్లో ఆయన చేసి చూపించారు. .

- ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలొద్దని వ్యూహం
- ఫలితాల్లో కనిపించిన పవన్ కష్టం

(అమరావతి - ఆంధ్రజ్యోతి)

"జగన్‌ను అధఃపాతాళానికి తొక్కేస్తా. తొక్కకపోతే నా పేరు పవన్ కల్యాణ్ కాదు.. నా పార్టీ జనసేన కాదు" అని చెప్పి మరీ ఫ్యాన్‌కు పాతరేశారు. వైసీపీని ఈడ్చేశారు. జగన్‌కు పగలే పవన్ చుక్కలు చూపించారు. పోటీ చేసిన అన్ని అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలను దక్కించుకుని వంద శాతం స్ట్రైక్ రేటుతో అద్భుతమే చేశారు. జనసేనను గత పదేళ్లలో యుద్ధసేనగా మార్చిన సేనాని ప్రతి అడుగూ ఓ సాహస చరితే. ఐదేళ్లుగా జగన్ అరాచక పాలనను అంతం చేయడానికి పవన్ పెద్ద యుద్ధమే చేశారు. పవన్ పవర్ తెలిసిన వైసీపీ తొలినుంచీ ఆయననే టార్గెట్ చేసింది. నాలుగు పెళ్లిళ్లు, దత్త పుత్రుడు, ప్యాకేజీ స్టార్ అంటూ.. వ్యక్తిత్వ హననానికి పెద్దఎత్తున పాల్పడింది. ఆయన రచిస్తున్న పొత్తు వ్యూహ బలం ముందుగానే గుర్తించి వేసిన ఎత్తు ఇది. మరోవైపు 'సింహం సింగిల్‌గా వస్తుంది' అంటూ పొత్తు కుదరకుండా చివరిదాకా వైసీపీ పెద్దలు ప్రయత్నించారు. జన సైనికుల్లోకి కొంతమేర ఈ ప్రచారం పోయింది. దీంతో పవన్ తగ్గుతారని వైసీపీ పెద్దలు అంచనావేశారు. అయినా.. ఆయన 'తగ్గేదే' లేదన్నట్టు జనంలోకి దూసుకెళ్లారు. ఇటు జగన్‌తో.. అటు కాపు పెద్దలుగా చెలామణి అవుతున్నకొందరితో తలపడుతూనే, సొంత 'ఇంటి'ని బ్రహ్మాండంగా చక్కదిద్దుకున్నారు. నిజానికి, ఎన్నిక ఏదైనా ఎవరు గెలవాలో... ఎవరు ఓడాలో నిర్ణయించేది జనసేన పార్టీనే అని ఎప్పుడో పవన్ ప్రకటించాడు. జనసేనను ఏర్పాటుచేసి టీడీపీ, బీజేపీతో కలిసి 2014లో తొలి ఎన్నికలకు సిద్ధమయ్యారు. ఆ ఎన్నికల్లో పవన్ పోటీచేయలేదు. కూటమి అభ్యర్థుల తరఫున ప్రచారం చేశారు. ఆయన చొరవతో ఏర్పడిన కూటమి ఆ ఎన్నికల్లో ఘన విజయం సాధించి అధికారం అందుకుంది. 2019లో కూటమిలోని మూడు పార్టీలూ వేర్వేరుగా పోటీ చేశాయి. అప్పట్లో పవన్ ఒంటరి పోరుకు మొగ్గు చూపారు. ఆ ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించింది. ఇప్పుడు కూడా ఆయనే రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారారు.

పవన విజయం



విజయ్ అభినందనలు

చెన్నై, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో రెండో అతిపెద్ద పార్టీగా జనసేన నిలవడంతో ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు 'తమిళ్ వెట్రి కళగం(టీవీకే)' పార్టీ అధ్యక్షుడు, సినీ హీరో విజయ్ అభినందనలు తెలిపారు. 'ప్రజాసేవ కోసం మీరు పడే తపన, ఓర్పు, అంకితభావం అభినందనీయం. మీకు శుభాకాంక్షలు' అని విజయ్ ట్వీట్ చేశారు.

పిఠాపురంలో రికార్డు స్థాయి మెజారిటీ

పిఠాపురం, జూన్ 4: గత ఎన్నికల్లో ఓటమి నుంచి కుంగిపోకుండా నిబ్బరంగా నిలబడ్డ జనసేనాని విజేతగా ఠీవిగా నిలిచారు. అసెంబ్లీ గేటు తాకనివ్వకూడదన్న వైసీపీ కుట్రలను చెల్లాచెదురు చేశారు. వైసీపీ అభ్యర్థి వంగా గీతావిశ్వనాథ్‌పై 70,279 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. పిఠాపురం నుంచి పోటీ చేయాలని నిర్ణయించుకున్న క్షణం నుంచీ జనసేన అధినేత వ్యూహాత్మకంగా వ్యవహరించారు. నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. నియోజకవర్గ అభివృద్ధికి 14అంశాలతో మేనిఫెస్టోని ప్రకటించారు. చేబ్రోలు బైపాస్‌లో ఇల్లు తీసుకున్నారు. ప్రచార బాధ్యతలను పవన్ సోదరుడు నాగబాబు భుజానికెత్తుకున్నారు. పవన్‌కు మద్దతుగా మెగా హీరోలు వరుణ్‌తేజ్, సాయిధర్మతేజ్, వైష్ణవతేజ్ ప్రచారం చేశారు. రామ్‌చరణ్, చిరంజీవి సతీమణి సురేఖ, అల్లు అరవింద్ తదితరులు పిఠాపురం వచ్చి సంఘీభావం పలికారు. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే వర్మ, పవన్ విజయానికి అంతా తానై కృషి చేశారు. పవన్ ఓటమి కోసం వైసీపీ డబ్బులు వెదజల్లింది. మద్యాన్ని ఏరుల్లా పారించింది. ఎన్ని చేసినా ఓటర్లు పవన్‌కే జైకొట్టడంతో జనసేనాని పిఠాపురంలో చరిత్ర సృష్టించారు.

జనసేనకు కొండగట్టు అంజన్న అండ

జనసేన ఘన విజయానికి కొండగట్టు ఆంజనేయస్వామి అండ, ఆశీస్సులే కారణమని సోషల్ మీడియాలో నెటిజన్లు వైరల్ చేస్తున్నారు. గతేడాది జనవరి 24న పవన్ కొండగట్టులో పర్యటించి ఎన్నికల ప్రచార వాహనానికి పూజ చేశారు. అలా కొండగట్టు ఆంజనేయస్వామి ఆశీస్సులు తీసుకోవడంవల్లే పవన్ గెలిచారని నెటిజన్లు అంటున్నారు.

కూటమి అదుర్స్!

అద్భుతంగా పనిచేసిన పొత్తు ప్రయోగం

జగన్ వ్యతిరేక సునామీలో విపరీత మెజారిటీలు

అమరావతి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రయోగం అద్భుత ఫలితాన్ని ఇచ్చింది. కూటమిగా ప్రజల ముందుకు వచ్చిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు...కనీవినీ ఎరుగని చరిత్రాత్మక విజయాన్ని నమోదు చేశాయి. జగన్ వ్యతిరేక సునామీలో కూటమి అభ్యర్థులకు విపరీత మెజారిటీలు వచ్చాయి. పోయిన ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ...వేటికవి విడివిడిగా పోటీచేశాయి. వైసీపీ అప్పట్లో ఘన విజయం సాధించడానికి ఇది కూడా దోహదపడింది. ఈసారి ప్రధాన పార్టీ టీడీపీ...ముందు నుంచీ జాగ్రత్తగా ఉంది. పోయిన ఎన్నికల్లో ఓటమి చవిచూసిన నాటి నుంచి జనసేన, బీజేపీ పార్టీలతో మైత్రి కోసం సంకేతాలు పంపుతూనే వచ్చింది. పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించింది. జగన్ వ్యతిరేక వాతావరణం నెలకొంటోందని ఈ ఎన్నికల ఫలితాలు ముందే సూచించాయి. అయినా టీడీపీ నాయకత్వం ప్రత్యర్థి పక్షానికి ఏ చిన్న అవకాశమూ ఇవ్వకూడదన్న అభిప్రాయంతో పొత్తులకే మొగ్గు చూపింది. చంద్రబాబు అరెస్టు సమయంలో జైలుకు వెళ్లి పవన్ కల్యాణ్ సంఘీభావం తెలిపారు. తమ రెండు పార్టీల మధ్య పొత్తు ఉంటుందని అక్కడే ఆయన ప్రకటించారు. పొత్తుల విషయంలో పవన్ సర్దుబాటుధోరణితో వ్యవహరించారు. మొదట 24 సీట్లు తీసుకొన్నారు. తర్వాత బీజేపీకి సర్దుబాటు చేసుకోవడానికి మూడు తగ్గించుకొని 21 సీట్లలో పోటీచేశారు. కూటమి పార్టీల మధ్య ఓట్ల బదిలీ సాఫీగా జరుగుతుందా అన్న అంశంపై రాజకీయ వర్గాల్లో చాలా చర్చ జరిగింది. కానీ జగన్ ప్రభుత్వంపై వ్యతిరేకత బలంగా ఉండటంతో ఏ పార్టీ... అభ్యర్థి ఎవరన్నది జనం పట్టించుకోకుండా ఓట్లు గుద్దేశారు.

జనసేన.. 100% స్ట్రైక్ రేట్!

- పోటీ చేసిన 21 స్థానాల్లోనూ గెలుపు



విజయవాడ బందర్ రోడ్డులో కూటమి సంబరాలు

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): గత ఎన్నికల్లో 137 స్థానాల్లో పోటీచేసి ఒకే ఒక్క ఎమ్మెల్యే సీటు మాత్రమే గెలిచిన పార్టీ.. ఆ పార్టీ అధినేత పోటీ చేసిన రెండు సీట్లలో ఓటమి పాలయ్యారు. పార్టీ పెట్టి పదేళ్లు అవుతున్నా అసెంబ్లీలో ప్రాతినిధ్యం లేదు. పార్లమెంట్ ఊసే లేదు. మళ్లీ జీరో నుంచి ప్రారంభించాలి. అయినా జనసేన అధినేత పవన్ కల్యాణ్ వెనక్కి తగ్గలేదు. మొక్కవోని దీక్షతో ముందడుగు వేశారు. తక్కువ సీట్లతో ఎన్నికల బరిలోకి దిగారు. జగన్‌ను ఓడించాలన్న భారీ లక్ష్యాన్ని పెట్టుకున్నారు. తనకున్న ప్రజాబలంపైనే నమ్మకం పెట్టుకున్నారు. వైసీపీని గద్దె దించడానికి భారీ యుద్ధం చేశారు. కూటమి కోసం తన సీట్లను త్యాగం చేశారు. చివరకు జనసేన పోటీచేసిన 21 స్థానాలనూ గెలిపించుకున్నారు. ముందే చెప్పినట్లు వైసీపీని చిత్తుగా ఓడించారు. ఇప్పుడు జనసేన అసెంబ్లీలో రెండో అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఎన్నికల ముందు 98శాతం స్ట్రైక్ రేట్ చూపించాలని పార్టీ నాయకులను పవన్ ఆదేశించారు. కానీ ప్రజలు మాత్రం జనసేన అభ్యర్థులకు 100 శాతం స్ట్రైక్ రేట్ ఇచ్చారు. పిఠాపురం నుంచి రైల్వేకోడూరు వరకూ ప్రతి అభ్యర్థి మంచి మెజారిటీతో విజయం సాధించారు. జనసేన 18స్థానాల్లో గెలుస్తుందని ఆ పార్టీ నాయకులే చెప్పుకున్నారు. వారు కూడా ఊహించని స్థాయిలో పోటీచేసిన అన్నిచోట్లా ఆ పార్టీ గెలుపొందింది. పిఠాపురంలో దాదాపు 69వేల మెజారిటీతో పవన్ గెలిచారు. తిరుపతిలో స్థానికేతరుడైనా దాదాపు 50వేల మెజారిటీతో గెలిచారు. 2009లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ స్థాపించినప్పుడు కాంగ్రెస్ నేతలు ఆయన్ను టార్గెట్ చేసి వ్యక్తిగత విమర్శలు చేశారు. అయితే ఎన్నికలకు ముందు వైఎస్ రాజశేఖరరెడ్డి విజ్ఞతతో ఆలోచించి, చిరంజీవిపై విమర్శల జోరు తగ్గించారు. కానీ జగన్ మాత్రం అహంకారంతో పవన్‌పై లేనిపోని నిందలు వేస్తూ, అనరాని మాటలన్నారు. సోషల్ మీడియాలో బండబూతులు తిట్టించారు.

చంద్రబాబుకు చిరంజీవి శుభాకాంక్షలు

అరుదైన విజయాన్ని అందుకున్న టీడీపీ అధినేత చంద్రబాబుకు చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. 'ఈ మహత్తర విజయం, మీ మీద ప్రజలకు ఉన్న నమ్మకానికి, మీ నాయకత్వ పటిమకు, రాష్ట్రానికి గత వైభవం తిరిగి తేగలిగిన మీ దక్షతకు నిదర్శనం. మీ మీద, పవన్ కల్యాణ్, మోదీ మీద ప్రజలు కనబరచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుని, రాజధాని లేని, గాయపడిన రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టి నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతారని ఆశిస్తున్నాం'అని చిరంజీవి అన్నారు.

కేకే సర్వేస్... కేక!

- ఎగ్జిట్ పోల్స్‌లో సంచలనం
- అంతకుమించి కూటమి విజయం

అమరావతి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): 'నా మాట గుర్తుపెట్టుకోండి! టీడీపీ 133 స్థానాల్లో గెలుస్తుంది. జనసేన పోటీ చేసిన మొత్తం 21 స్థానాల్లో గెలిచేస్తుంది. బీజేపీకి ఏడు సీట్లు వస్తాయి'... ఇది జూన్ 1వ తేదీన 'కేకే సర్వేస్' బల్లగుద్ది మరీ చెప్పిన మాట! 'మిగిలిన సర్వేల్లాగా కాదు. మేం సింగిల్ నంబర్ చెబుతాం.. అదే ఫిక్స్ చేసుకోండి' అని నొక్కి వక్కాణించింది. అప్పుడు టీడీపీ, జనసేన అభిమానులు కూడా దీన్ని నమ్మలేదు. 'గెలుస్తాం. కానీ... మరీ 133 ఎక్కడొస్తాయ్. 21కి 21 ఎలా కొట్టేస్తాం' అని సందేహించారు. కానీ... అసలు ఫలితం మాత్రం 'అంతకు మించి' అన్నట్లుగా వచ్చింది. కేకే సర్వేస్ చెప్పినట్లుగా వైసీపీకి 14 స్థానాలు కూడా రాలేదు. ఇక... ఎగ్జిట్ పోల్స్‌లో దాదాపు 20జాతీయ, స్థానిక సర్వే సంస్థలు టీడీపీ కూటమి ఖాయమని తేల్చి చెప్పాయి. ఇందులో 'పీపుల్స్ పల్స్' సంస్థ 111 నుంచి 135 వస్తాయంది. ఈ అంచనా దాదాపు నిజమైంది. మిగిలిన సంస్థలు కూటమికి 98 నుంచి 120 స్థానాలు రావొచ్చని తెలిపాయి. కానీ... ఈ అంచనాలన్నీ దాటి కూటమి ఘన విజయం సాధించింది. ఇక.. వైసీపీదే పీఠం అంటూ సుమారు 11 సర్వేలు వెల్లడించాయి. అందులో 'ఆరా' మస్తాన్ సర్వే ఒకటి! గతంలో కొన్ని ఫలితాలను సరిగ్గా అంచనా వేసిన నేపథ్యం ఉండటంతో... టీడీపీ అభిమానులు కొంత కలవరపడ్డారు. కానీ.. వైసీపీ చిత్తుగా ఓడింది. ఇక జాతీయ స్థాయిలో వైసీపీ గెలుస్తుందని చెప్పింది 'టైమ్స్ నౌ-ఈటీజీ' ఒక్కటే. జగన్ 'టైమ్స్ నౌ'కు రూ.25 కోట్ల ప్రజాధనం చెల్లించి ప్రమోషన్ ప్యాకేజీ సెట్ చేసుకున్నట్లు 'ఆంధ్రజ్యోతి' ఎప్పుడో స్పష్టం చేసింది. 'ఈటీజీ' ప్రతినిధులతో వైసీపీకి నేరుగానే లింకులు ఉన్నాయి.

ఒక్కరు తప్ప అందరికీ ఓటమే



అంబటి రాంబాబు | అంజాద్ బాషా



బొత్స సత్యనారాయణ | బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



చెల్లుబోయిన వేణు | దాడిశెట్టి రాజా



ధర్మాన ప్రసాదరావు | గుడివాడ అమర్నాథ్



జోగి రమేశ్ | కారుమూరు నాగేశ్వరరావు



తానేటి వనిత | ఆదిమూలపు సురేశ్



కొట్టు సత్యనారాయణ | పినిపె విశ్వరూప్



విడదల రజిని | ఆర్‌కే రోజా



సీదిరి అప్పలరాజు | ఉషశ్రీ చరణ్




కాకాణి గోవర్ధన్‌రెడ్డి | మేరుగ నాగార్జున

స్పీకర్, డిప్యూటీ స్పీకర్లు కూడా



తమ్మినేని సీతారాం



కోన రఘుపతి | కోలగట్ల వీరభద్రస్వామి

గెలిచిన ఏకైక మంత్రి



పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107, Editor : K. Srinivas, RNI No:3470/1960, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

1

ఎన్.టి.ఆర్ జిల్లా వార్తలు

బుధవారం 5 జూన్ 2024

విజేతలు వీరే



కేశినేని చిన్ని, విజయవాడ ఎంపీ

సుజనా చౌదరి, పశ్చిమ ఎమ్మెల్యే

గద్దె రామ్మోహన్, తూర్పు ఎమ్మెల్యే

బొండా ఉమా, సెంట్రల్ ఎమ్మెల్యే

వసంత కృష్ణప్రసాద్, మైలవరం ఎమ్మెల్యే

తంగిరాల సౌమ్య, నందిగామ ఎమ్మెల్యే

కొలికపూడి శ్రీనివాస్, తిరువూరు ఎమ్మెల్యే

శ్రీరాం రాజగోపాల్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే



అసుర సంహారమైంది.. అమరావతీ ఊపిరి పీల్చుకో..

విజయోత్సాహం : మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సంబరాలు

కూటమి.. క్లీన్ స్వీప్

టీడీపీ సునామీలో కొట్టుకుపోయిన వైసీపీ



బెంజిసర్కిల్ వద్ద బాణసంచా పేలుళ్లు..



ఉండవల్లి సెంటర్‌లో ఫ్యాన్‌ను కాలుతో తొక్కుతూ నిరసన

కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలను ఊడ్చేసిన కూటమి అభ్యర్థులు

- రెండు పార్లమెంట్ సహా 14 అసెంబ్లీ స్థానాల్లో విజయభేరి
- పశ్చిమలో కమల వికాసం.. అవనిగడ్డలో గ్లాసు విజయం
- మిగతా 12 స్థానాల్లోనూ టీడీపీ అభ్యర్థులదే హవా
- ఖాతా కూడా తెరవని వైసీపీ అభ్యర్థులు.. ఘోర పరాభవం
- కౌంటింగ్ మొదటి రౌండ్ నుంచీ కూటమి జయ కేతనం
- ఎంపీ స్థానాల్లో కేశినేని చిన్ని, బాలశౌరి రికార్డు మెజారిటీ
- గన్నవరంలో వంశీ, గుడివాడలో కొడాలి నాని ఘోర ఓటమి
- పెనమలూరులో మంత్రి జోగి రమేశ్‌కూ తప్పని పరాజయం
- మచిలీపట్నంలో పేర్ని నాని తనయుడు కిట్టూ ఫట్..!

అంచనాలకు మించిన విజయం..
అంతకుమించిన ఆధిక్యం..
రౌండు రౌండుకు రెట్టించిన ఉత్సాహం..

పసుపు కూటమి సృష్టించిన సునామీలో వైసీపీ కొట్టుకుపోయింది. అమరావతి ఉసురుతీసిన ఫ్యాన్‌కు ఉరి పడింది. కౌంటింగ్ ఆరంభం మొదలు అఖరు వరకూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు తిరుగులేని విజయం నమోదు చేయగా, వైసీపీ సోదిలో కూడా కనిపించలేదు. రాజధానిలో కీలకమైన కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో టీడీపీ కూటమి క్లీన్‌స్వీప్ చేయడం ఓ సంచలనమే. ఇటు విజయవాడ పశ్చిమలో బీజేపీకే జనం జేజేలు పలకగా, అటు అవనిగడ్డలో జనసేనకు జయ హారతులు పట్టారు. అమ్మలాంటి అమరావతికి అన్యాయం.. అసెంబ్లీ సాక్షిగా ఆడపడుచులకు అవమానం.. సాక్షాత్తూ జగన్మాత సన్నిధిలో అరాచకం.. అభివృద్ధి పట్టని పాలనను అధఃపాతాళానికి తొక్కుతూ ఓటర్లు చరిత్రాత్మక తీర్పునిచ్చారు. ఊహించని ఈ పరాజయంతో తాడేపల్లి ప్యాలెస్ వెలవెలబోగా, వైసీపీ శ్రేణుల అడ్రస్ గల్లంతైంది. ఇక తెలుగు తమ్ముళ్ల సంబరాలు అంబరాన్నంటగా, 'అసుర సంహారం జరిగిందీ.. అమరావతీ ఊపిరి పీల్చుకో..' అనే నినాదాలు నింగిని తాకాయి.



బెంజిసర్కిల్ వద్ద జనసేన భారీ జెండా ప్రదర్శన

కూటమి.. లేదు ఓటమి..!

'వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చారా.. తొలిసారి ఎన్నికల బరిలోకి దిగారా..' ఇలాంటివేమీ ఓటరన్న పట్టించుకోలేదు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి తరఫున బరిలో ఉన్నాడా, లేదా అనే ఒక్క అంశాన్నే పరిగణనలోకి తీసుకున్నారు. టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు సొంత జిల్లా అయిన ఉమ్మడి కృష్ణాలో పార్టీ ఆవిర్భావం తర్వాత 1983లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అప్పట్లో కృష్ణాజిల్లాలో 17 అసెంబ్లీ స్థానాలు ఉండేవి. టీడీపీ అభ్యర్థులు 12 స్థానాల్లో మాత్రమే విజయం సాధించారు. కానీ, తాజా ఎన్నికల్లో ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో 14 స్థానాలనూ రికార్డు మెజారిటీతో కూటమి కైవసం చేసుకోవడం రికార్డు.

పార్టీ మారినా పరాజయమే..

దేవినేని అవినాశ్, వల్లభనేని వంశీ, నల్లగట్ల స్వామిదాసు, కేశినేని నాని టీడీపీ నుంచి వైసీపీలో చేరి ఓటమి పాలయ్యారు. అదే సమయంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన యార్లగడ్డ వెంకట్రావు, వసంత కృష్ణప్రసాద్‌ను విజయం వరించింది. అలాగే, వైసీపీ నుంచి జనసేనలో చేరి, మచిలీపట్నం పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసిన బాలశౌరి వరుసగా రెండోసారి విజయం సాధించారు. తొలిసారి ఎన్నికల బరిలో నిలిచిన కేశినేని చిన్ని, యలమంచిలి సుజనా చౌదరి, కొలికపూడి శ్రీనివాసరావు, వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా (టీడీపీ కూటమి అభ్యర్థులు) గెలుపొందగా, షేక్ ఆసిఫ్, సర్నాల తిరుపతిరావు, పేర్ని కిట్టు, ఉప్పాల రాము, డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ (వైసీపీ) ఓటమి పాలయ్యారు.



అమరావతిలోని రాయపూడిలో రైతుల విజయ నినాదాలు



నగరంలోని బీజేపీ కార్యాలయంలో సంబరాలు


బెంజిసర్కిల్ వద్ద టీడీపీ భారీ జెండా ప్రదర్శన



బెంజిసర్కిల్ వద్ద నిర్మానుష్యంగా..

బూతు బాబులకు ఊస్టింగే..!

ప్రతిపక్ష నేతను, ఆయన కుటుంబ సభ్యులను తిట్టడమే లక్ష్యంగా పనిచేసిన బూతుబాబులకు ఈసారి ఎన్నికల్లో ఓటర్లు గట్టి చెంపదెబ్బే కొట్టారు. గుడివాడ, గన్నవరం, పెనమలూరు నుంచి పోటీ చేసిన కొడాలి నాని, వల్లభనేని వంశీ, జోగి రమేశ్, ఎన్టీఆర్ జిల్లా నుంచి పోటీ చేసిన వెలంపల్లి శ్రీనివాసరావు ప్రతిపక్ష నేతలను బూతులు తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. వీరి తీరుపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్న రెండు జిల్లాల ప్రజలు ఘోరంగా ఓడించారు. గుడివాడ చరిత్రలోనే లేని విధంగా కొడాలి నాని 52 వేల ఓట్ల మెజారిటీలో ఓటమిపాలయ్యారు. వంశీ, జోగి రమేశ్, వెలంపల్లిదీ అదే దారి. ఇక టీడీపీ రాష్ట్ర కార్యాలయంపై దాడిలో కీలక సూత్రధారిగా ఉన్న దేవినేని అవినాశ్ విజయవాడ తూర్పులో ఘోర పరాజయాన్ని చవిచూశారు. మచిలీపట్నం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ మంత్రి పేర్ని నాని తనయుడు కిట్టు సైతం దారుణంగా ఓటమి పాలయ్యారు.



నిరుత్సాహంగా వెనుదిరుగుతున్న కొడాలి నాని, వల్లభనేని వంశీ

(విజయవాడ, ఆంధ్రజ్యోతి) : ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో టీడీపీ కూటమి క్లీన్‌స్వీప్ చేసింది. 14 అసెంబ్లీ, 2 పార్లమెంట్ స్థానాల్లో ఘన విజయం సాధించింది. విజయవాడ పశ్చిమ నుంచి బీజేపీ, అవనిగడ్డ నుంచి జనసేన అభ్యర్థి గెలవగా, మిగిలిన 12 అసెంబ్లీ స్థానాల్లో టీడీపీ అభ్యర్థులే గెలుపొందారు. విజయవాడ ఎంపీ స్థానంలో కేశినేని చిన్ని, మచిలీపట్నం ఎంపీ స్థానంలో వల్లభనేని బాలశౌరి విజయఢంకా మోగించారు. మెజారిటీల్లో పాత రికార్డులను తిరగరాశారు. మంగళవారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. తొలుత సర్వీసు ఓట్లు, పోస్టల్ బ్యాలెట్లను లెక్కించారు. 8.30 గంటలకు ఈవీఎంల లెక్కింపు ప్రారంభమైంది. ఆది నుంచీ అన్ని స్థానాల్లోనూ కూటమి అభ్యర్థులు పూర్తి ఆధిక్యం కనబరుస్తూ వచ్చారు. దీంతో చాలాచోట్ల వైసీపీ అభ్యర్థులు ఉదయం 11 గంటలకే కౌంటింగ్ కేంద్రాల నుంచి వెనుదిరిగి వెళ్లిపోయారు. మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్సిటీ కౌంటింగ్ కేంద్రం నుంచి కొడాలి నాని, వల్లభనేని వంశీ, కైలే అనీల్ కుమార్ నిష్క్రమించారు. ఆ తర్వాత ఒక్కొక్కరుగా వెళ్లిపోయారు. విజయవాడ పార్లమెంట్ పరిధిలో కౌంటింగ్ జరిగిన నోవా, నిమ్రా కేంద్రాల్లోనూ అదే పరిస్థితి. పలువురు వైసీపీ అభ్యర్థులు అసలు కౌంటింగ్ కేంద్రాలకే రాలేదు. విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాశ్ కౌంటింగ్ కేంద్రాల వద్ద కనిపించలేదు.

మిగతా 2వ పేజీలో...

ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల్లో కూటమి అభ్యర్థుల మెజారిటీ

నియోజకవర్గం	టీడీపీ/బీజేపీ/జనసేన	వైసీపీ	మెజారిటీ
విజయవాడ తూర్పు	గద్దె రామ్మోహనరావు	దేవినేని అవినాశ్	49,640
విజయవాడ సెంట్రల్	బొండా ఉమా	వెలంపల్లి శ్రీనివాసరావు	68,886
విజయవాడ పశ్చిమ	సుజనా చౌదరి	షేక్ ఆసిఫ్	47,032
మైలవరం	వసంత కృష్ణప్రసాద్	సర్నాల తిరుపతిరావు	42,829
తిరువూరు	కొలికపూడి శ్రీనివాసరావు	నల్లగట్ల స్వామిదాసు	21,874
నందిగామ	తంగిరాల సౌమ్య	మొండితోక జగన్మోహనరావు	27,395
జగ్గయ్యపేట	శ్రీరాం రాజగోపాల్	సామినేని ఉదయభాను	15,977
మచిలీపట్నం	కొల్లు రవీంద్ర	పేర్ని కిట్టు	50,242
గుడివాడ	వెనిగండ్ల రాము	కొడాలి నాని	52,000
గన్నవరం	యార్లగడ్డ వెంకట్రావు	వల్లభనేని వంశీ	37,628
పెనమలూరు	బోడె ప్రసాద్	జోగి రమేశ్	59,915
పెడన	కాగిత కృష్ణప్రసాద్	ఉప్పాల రాము	38,123
పామర్రు	వర్ల కుమార్ రాజా	కైలే అనీల్ కుమార్	29,690
అవనిగడ్డ	మండలి బుద్ధప్రసాద్	సింహాద్రి రమేశ్	46,434

పోస్టల్ బ్యాలెట్‌లో టీడీపీ ఆధిక్యం

-2లో..

పోలీసుల అత్యుత్సాహం!

నగరంలో రోడ్లకు అడ్డంగా బారికేడ్లు


కలెక్టర్ ఢిల్లీరావు నుంచి ఎన్నికల ధృవీకరణ పత్రం అందుకుంటున్న కేశినేని చిన్ని

కేశినేని శివనాథ్ సరికొత్త రికార్డు

▸▸ రెండులక్షలకు పైగా భారీ మెజారిటీ

విద్యాధరపురం, జూన్ 4 : విజయవాడ ఎంపీగా టీడీపీ అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని) తన ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్(నాని)పై భారీ మెజారిటీతో గెలుపొందారు. కేశినేని శివనాథ్ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో 2,82,035 ఓట్ల మెజారిటీ సాధించారు. కౌంటింగ్ పూర్తయిన తర్వాత ఎన్టీఆర్ జిల్లా రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు మంగళవారం కేశినేని శివనాథ్‌కు ధృవీకరణ పత్రం అందజేశారు. ఇప్పటి వరకు విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో లగడపాటి రాజగోపాల్ లక్ష ఓట్ల మెజారిటీ రికార్డును కేశినేని శివనాథ్ 2,82,035 ఓట్ల భారీ మెజారిటీతో తిరగరాసి చరిత్ర సృష్టించారు. కేశినేని శివనాథ్ కార్యాలయంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. ఇంతటి భారీ విజయాన్ని అందించిన ప్రజలకు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలకు కేశినేని శివనాథ్ కృతజ్ఞతలు తెలియజేశారు.



దుర్గమ్మను దర్శించుకున్న కేశినేని శివనాథ్

విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని) మంగళవారం ఓట్ల లెక్కింపునకు ముందు ఇంద్రకీలాద్రిపై సతీసమేతంగా దుర్గమ్మను దర్శించుకున్నారు. అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం ఆయనకు వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. కౌంటింగ్ అనంతరం కేశినేని చిన్ని అనూహ్య మెజార్టీతో గెలుపొందారు.

కేశినేని చిన్ని కార్యాలయంలో సంబరాలు..

ఘన విజయం సాధించిన కేశినేని శివనాథ్(చిన్ని) కార్యాలయంలో ఆనందం అంబరాన్నంటింది. కుటుంబసభ్యులు, పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. తొలుత కేశినేని చిన్ని తల్లి ప్రసూనాంబ ఆశీర్వాదం తీసుకున్నారు. భార్య జానకీలక్ష్మి, తల్లి విజయోత్సాహం పంచుకున్నారు. పార్టీ నేతలు, అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు, చిన్ని నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు.

జిల్లా పార్టీ కార్యాలయంలో

విద్యాధరపురం : టీడీపీ ఆఖండ విజయం సాధించడంతో ఆటోనగర్‌లోని జిల్లా కార్యాలయంలో మంగళవారం నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు. సైకో పోవాలి.. సైకిల్ రావాలన్న నినాదం ప్రజలకు నచ్చి చారిత్రాత్మక తీర్పునిచ్చిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ నాయకులు, కార్యకర్తలు హర్షధ్వానాలు చేశారు.



ఎన్నారైల హర్షాతిరేకం..

ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించిన నేపథ్యంలో అమరావతి రైతులు, ఎన్నారైలలో హర్షతిరేకం వ్యక్తమైంది. మంగళవారం ఫలితాల అనంతరం వారంతా సంబరాలు చేసుకున్నారు. విజయోత్సాహంతో నినాదాలు చేశారు. ఎన్నారైలు కళ్యాణ్ కృష్ణ, శ్రీసాయి, సింధూర, హరిణి తదితరులు చంద్రబాబుకు, కూటమి అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇది అమరావతి రైతుల ఉద్యమ ఫలితమని శ్లాఘించారు.



సుజనాచౌదరికి శుభాకాంక్షలు తెలుపుతూ..

వన్‌టౌన్ : గణనీయమైన ఓట్లను సాధించి, బీజేపీ అభ్యర్థులు గెలవడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సంబరాలలో ఏపీ బీజేపీ వ్యవహారాల ఇన్‌చార్జి కేంద్ర మాజీ మంత్రి సిద్ధార్థనాథ్ సింగ్, మహిళా నాయకురాలు సాదినేని యామిని తదితర నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్‌చేసి అభినందనలు తెలిపారు.


లక్ష్మణ చౌదరీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు

టీడీపీ విజయం చారిత్రాత్మకం

▸▸ హరివిల్లు గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌చైర్మన్ వేములపల్లి లక్ష్మణ చౌదరి

పటమట, జూన్ 4 : 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో టీడీపీ మిత్రపక్షాలు ఘన విజయం సాధించడం చారిత్రాత్మకమైన విషయమని హరివిల్లు గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ వేములపల్లి లక్ష్మణ చౌదరీ తెలిపారు. టీడీపీ మిత్ర పక్షాల విజయాన్ని పురస్కరించుకుని పటమట ఆర్ ఆర్ గార్డెన్స్‌లోని హరివిల్లు సంస్థ కార్యాలయంలో విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ చౌదరీ మాట్లాడుతూ, ఇది ప్రజా విజయమని, సవిప్లి పోరాటంతోనే విజయం సాధ్యమైందన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని అందరికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో రామకృష్ణారెడ్డి, బోయపాటి నరేంద్ర, మలినేని రంగారావు, బెజవాడ నజీర్‌లు పాల్గొన్నారు.


మిఠాయిలు పంచుతున్న రాజేంద్రప్రసాద్

టీడీపీ విజయోత్సవాలు.. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ మిత్రపక్షాలు విజయాన్ని పురస్కరించుకుని నగరంలో పలుచోట్ల పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఫుడ్ కార్పొరేసన్ ఆఫ్ ఇండియా జాతీయ సభ్యుడు లేజెళ్ల రాజేంద్రప్రసాద్ కూటమి విజయాన్ని పురస్కరించుకుని మిఠాయిల్ని పంచిపెట్టారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని ఆయన తెలిపారు.


ఆర్వో నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న సౌమ్య

27,397 ఓట్ల మెజార్టీతో సౌమ్య విజయం

కంచికచర్ల : నందిగామ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి తంగిరాల సౌమ్య విజయ ఢంకా మోగించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే, వైసీపీ అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్మోహనరావుపై 27,397 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నియోజకవర్గంలో పార్టీ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. నందిగామ, కంచికచర్ల పట్టణాల్లో బాణాసంచా కాల్చారు.

ఇది ప్రజా విజయం : తాతయ్య

జగ్గయ్యపేట : ఇది ప్రజలు చంద్రబాబుపై ఎంతో నమ్మకంతో, జగన్ ప్రభుత్వం అరాచకానికి అడ్డుకట్ట వేయాలని ఇచ్చిన తీర్పు అని శ్రీరాం తాతయ్య అన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి జె.వెంకటేశ్వర్లు, సహాయ ఎన్నికల అధికారి జీవీ శేషుల నుంచి డిక్లరేషన్ ఫారం తీసుకున్న అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, తన గురువు, బలుసుపాడు శ్రీ గురుధామ్ వ్యవస్థాపకులు గెంటేల వెంకటరమణ, చంద్రబాబులకు పాదాభివందనమని, ప్రజల తీర్పును గౌరవించి, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని, ఇచ్చిన హామీలు నేరవేరుస్తానని చెప్పారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యేగా విజయం సాధించిన శ్రీరాం తాతయ్యను విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ అభినందించారు.



ఆర్వో నుంచి డిక్లరేషన్ ఫారం అందుకుంటున్న తాతయ్య

పోస్టల్ బ్యాలెట్‌లో టీడీపీ ఆధిక్యం

▸▸ పోస్టల్ బ్యాలెట్లు ఏకపక్షం కాలేదు
▸▸ ఉద్యోగుల వ్యతిరేకత బ్యాలెట్లలో కనిపించలేదు
▸▸ టీడీపీ, వైసీపీకి 60-40గా ఓట్ల బదలాయింపు
▸▸ విజయవాడ పార్లమెంట్ సహా అసెంబ్లీ నియోజకవర్గాలన్నింట్లోనూ ఇదే పరిస్థితి

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

పోస్టల్ బ్యాలెట్ సమరంలో ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు మెజారిటీ వచ్చింది. విజయవాడ పార్లమెంట్ సహా 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో కూడా ఆధిక్యత వచ్చింది. ప్రభుత్వ ఉద్యోగుల్లో ఉన్న వ్యతిరేకత ఆదేస్థాయిలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పడకపోవటం ఆశ్చర్యాన్ని గొలుపుతోంది. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా 60-40 నిష్పత్తిలో టీడీపీ, వైసీపీ అభ్యర్థులకు పోస్టల్ బ్యాలెట్లు పడ్డాయి. ఉద్యోగుల్లో 90శాతం పైగా కూటమికి పడతాయనుకుంటే.. వైసీపీ అభ్యర్థులకు కూడా గణనీయంగా ఓట్లు పడ్డాయి. కూటమి, వైసీపీ అభ్యర్థులకు పడిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో ఊహించినంత భారీగా వ్యత్యాసం లేదు. ఉద్యోగులలో నెలకొన్న వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని చూస్తే.. కూటమికి ఇంకా భారీగా ఓట్లు పెరగాల్సి ఉంది. దానిపై చర్చ నడుస్తోంది. ఉద్యోగ సంఘాలు తమ సమస్యల విషయంలో ప్రభుత్వాన్ని విభేదించినంతగా.. వారి నుంచి ఓటు బ్యాంకు బదిలీ కాలేదన్నది కూటమి అభ్యర్థుల అభిప్రాయంగా కూడా ఉంది. ఏది ఏమైనప్పటికీ పోస్టల్ బ్యాలెట్ కీలకం కాకుండానే.. ఏకపక్షంగా ప్రజా తీర్పు సాధించటంతో.. పోస్టల్ బ్యాలెట్ ఓట్లను పరిగణనలోకి తీసుకునే అవకాశమే కూటమికి లేకుండా పోయింది.

● విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 17,757 పోస్టల్ బ్యాలెట్ ఓట్లకుగాను 16,878 చెల్లుబాటయ్యాయి. మొత్తం 879 ఈసీఐ నిబంధనల మేరకు తిరస్కరించటం జరిగింది. పరిగణనలోకి తీసుకున్న 16,878 పోస్టల్ బ్యాలెట్లలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని)కి మొదటి రౌండ్‌లో 4711 పడ్డాయి. వైసీపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని)కి 3223 ఓట్లు పడ్డాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లూరు భార్గవ్‌కు 347 పోస్టల్ బ్యాలెట్లు పడగా.. నోటాకు 80 ఓట్లు, మిగిలిని వారి సింగిల్, డబుల్ డిజిట్లలో స్వల్పంగా ఓట్లు పడ్డాయి.



అలాగే రెండో రౌండ్ లెక్కింపులో టీడీపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)కి 9432 ఓట్లు పడగా.. వైసీపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని)కి 6432 ఓట్లు పడ్డాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లూరు భార్గవ్‌కు 608 ఓట్లు పడ్డాయి. నోటాకు 155 ఓట్లు పడగా.. మిగిలినవి డబుల్, సింగిల్ డిజిట్ మేరకు ఓట్లు పడ్డాయి.

● తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 2733 పోస్టల్ బ్యాలెట్ ఓట్లకుగాను 2594 ఓట్లు చెల్లుబాటయ్యాయి. కేవలం 139 ఓట్లు మాత్రం చెల్లుబాటు కాలేదు. పోలైన ఓట్లలో టీడీపీ అభ్యర్థి కొలికలపూడి శ్రీనివాసరావుకు మొదటి రౌండ్‌లో 356, రెండో రౌండ్‌లో 416, మూడో రౌండ్‌లో 381, నాలుగో రౌండ్‌లో 399 ఓట్లు పడ్డాయి. ఈటీపీబీఎస్ 10 ఓట్లు కలిపితే మొత్తంగా 1562 ఓట్లు పడ్డాయి. వైసీపీ అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసుకు వరుసగా 269, 223, 236, 237, ఈటీపీబీఎస్ ఓట్లు 7 చొప్పున మొత్తంగా కలిపితే 972 ఓట్లు పడ్డాయి.

● నందిగామ నియోజకవర్గంలో మొత్తం 1516 పోస్టల్ బ్యాలెట్లు పోల్ కాగా 149 ఓట్లు తిరస్కరణకు గురయ్యాయి. మొత్తం 1367 ఓట్లు చెల్లుబాటు అయినట్టుగా గుర్తించారు. ఈ ఓట్లలో టీడీపీ అభ్యర్థి తంగిరాల సౌమ్యకు వరుసగా 267, 224, 249, ఈటీపీబీఎస్ 6 చొప్పున మొత్తం 746 ఓట్లు పడ్డాయి. వైసీపీ అభ్యర్థి మొండితోక జగన్మోహనరావుకు 181, 202, 206, ఈటీపీబీఎస్ 5 చొప్పున మొత్తంగా 594 ఓట్లు పడ్డాయి.

● మైలవరం నియోజకవర్గంలోమొత్తం 2555 పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో 2443 ఓట్లు చెల్లుబాటయ్యాయి. కేవలం 112 ఓట్లను చెల్లుబాటుకానివిగా ప్రకటించారు. పోలైన 2443 పోస్టల్ బ్యాలెట్లలో టీడీపీ అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్‌కు వరుసగా 365, 366, 359, 362, ఈటీపీబీఎస్ 11 ఓట్ల చొప్పున మొత్తంగా 14603 ఓట్లు వచ్చాయి. వైసీపీ అభ్యర్థి సర్నాల తిరుపతిరావుకు 240, 242, 235, 184, ఈటీపీబీఎస్ 1 చొప్పున మొత్తంగా 902 ఓట్లు వచ్చాయి.

● విజయవాడ తూర్పు నియోజకవర్గంలో మొత్తం 3158 పోస్టల్ బ్యాలెట్లు పోల్ కాగా వీటిలో 181 ఓట్లు తిరస్కరించటం జరిగింది. మొత్తం 2977 ఓట్లను చెల్లుబాటుగా ప్రకటించారు. వీటిలో టీడీపీ అభ్యర్థి గద్దె రామ్మోహన్‌కు మొదటి రౌండ్‌లో 607, రెండో రౌండ్‌లో 635, మూడో రౌండ్‌లో 639 ఓట్లు కలిపితే మొత్తంగా 1881 ఓట్లు వచ్చాయి. వైసీపీ అభ్యర్థి దేవినేని అవినాశ్‌కు మొదటి రౌండ్‌లో 353, రెండో రౌండ్‌లో 321, మూడో రౌండ్‌లో 324 చొప్పున మొత్తంగా 998 ఓట్లు వచ్చాయి.

● జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 2336 పోస్టల్ బ్యాలెట్లు పోల్‌కాగా 96 ఓట్లను తిరస్కరించారు. చెల్లుబాటైన ఓట్లు 2240గా గుర్తించారు. వీటిలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్యకు వరుసగా 318, 336, 296ల చొప్పున మొత్తం 1207 ఓట్లు వచ్చాయి. వైసీపీ అభ్యర్థి సామినేని ఉదయభానుకు వరుసగా 216, 237, 283, 256ల చొప్పున మొత్తంగా 992 ఓట్లు వచ్చాయి.

● విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో మొత్తం 2906 పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ జరిగింది. వీటిలో 140 ఓట్లను తిరస్కరించటం జరిగింది. చెల్లుబాటు ఓట్లు 2766గా ప్రకటించారు. వీటిలో టీడీపీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావుకు వరుసగా 425, 428, 387, 418లతో కలిపితే మొత్తంగా 1658 ఓట్లు పడ్డాయి. వైసీపీ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావుకు వరుసగా 196, 212, 248, 218లతో కలుపుకుంటే మొత్తంగా 874 ఓట్లు పడ్డాయి.

● విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో మొత్తం 1752 పోస్టల్ బ్యాలెట్లు పోల్ కాగా వీటిలో 11 తిరస్కరించటం జరిగింది. మిగిలిన 1741 ఓట్లలో బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరికి 302, 312, 318, ఈటీపీబీఎస్ 20 కలిపి మొత్తంగా 952 ఓట్లు పడ్డాయి. వైసీపీ అభ్యర్థి షేక్ ఆసీఫ్‌కు 219, 209, 217, ఈటీపీబీఎస్ 4 కలిపి మొత్తంగా 649 ఓట్లు పడ్డాయి.




బై బై వైసీపీ అంటూ.. టీడీపీ శ్రేణుల సంబరాలు

మోపిదేవి : హలో ఏపీ.. బై బై వైసీపీ.. అంటూ తెలుగుయువత శ్రేణులు వైసీపీ ఎన్నికల గుర్తు సీలింగ్ ఫ్యాన్‌ను ద్విచక్ర వాహనానికి కట్టి సంబరాలు జరుపుకున్నారు. మంగళవారం సాయంత్రం టీడీపీ భారీ మెజార్టీ దిశగా అత్యధిక స్థానాల్లో విజయం సాధించటంతో యువకులు ద్విచక్ర వాహనాలకు సీలింగ్ ఫ్యాన్ కట్టి రహదారుల వెంబడి తిరుగుతూ సంబరాలు జరుపుకున్నారు.

నీట్ ఫలితాల్లో శ్రీ గోసలైట్స్ విద్యార్థుల ప్రతిభ

పెనమలూరు, జూన్ 4 : నీట్-2024 ఫలితాల్లో తమ సంస్థ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని శ్రీగోసలైట్స్ చైర్మన్ నరేంద్రబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ నీట్ ప్రవేశ


జి.నయన్ | రోహిత్ శివసాయి | మల్లికార్జునరావు | కె.సంతోష్‌నాయుడు
నాము అక్షిత్ | పరాబు శ్రీనిఖిల్ | మయూఖ్ శర్మ | జి.పూజిత

పరీక్షల తొలి నుంచి తెలుగురాష్ట్రాల్లో ఏడువందలకు పైబడి మార్కులు సాధించిన మొదటి విద్యాసంస్థగా శ్రీగోసలైట్స్ విద్యాసంస్థ ఖ్యాతి గాంచిందన్నారు. ఈ ఏడాది ఏడువందలకు పైబడి ముగ్గురు విద్యార్థులు సాధించగా ఇంటర్ డైరెక్టు విద్యార్థులు ఐదుగురు సాధించారన్నారు. ఆరువందల మార్కులకు పైగా 520మంది విద్యార్థులు సాధించారని పేర్కొన్నారు. అద్భుత ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

కూటమి.. క్లీన్‌స్వీప్

(5వ పేజీ తరువాయి)

రికార్డులు బద్దలు.. ఎమ్మెల్యే స్థానాల్లో..

ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడ తూర్పు, సెంట్రల్, పశ్చిమతో పాటు మైలవరం నియోజకవర్గాల్లో రికార్డు స్థాయి మెజారిటీలు నమోదయ్యాయి. అటు కృష్ణా జిల్లాలోనూ పెనమలూరు, గుడివాడ, గన్నవరం, మచిలీపట్నం, అవనిగడ్డ, పెడనల్లో రికార్డు స్థాయి మెజారిటీలు నమోదయ్యాయి. రెండు జిల్లాల నుంచి బరిలోకి దిగిన ముగ్గురు మాజీ మంత్రుల్లో ఇద్దరు ఘోరంగా ఓటమి పాలయ్యారు. మరో మాజీమంత్రి తనయుడిదీ అదే పరిస్థితి. పెనమలూరు నుంచి బరిలోకి దిగిన మంత్రి జోగి రమేశ్‌ను నియోజకవర్గ ప్రజలు తీవ్రస్థాయిలో తిరస్కరించారు. గత ఎన్నికల్లో విజయవాడ సెంట్రల్ నుంచి పోటీచేసి కేవలం 25 ఓట్ల తేడాతో ఓటమి పాలైన బొండా ఉమా ఈసారి రెండు జిల్లాల్లోనూ రికార్డు మెజారిటీని నమోదు చేశారు. ఆయన 68,886 ఓట్ల మెజారిటీ సాధించారు.

ఎంపీ స్థానాల్లో..

విజయవాడ పార్లమెంట్ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థి కేశినేని చిన్ని రికార్డు మెజారిటీతో విజయం సాధించారు. నియోజకవర్గం ఆవిర్భవించాక 1971లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్ రావు తన ప్రత్యర్థి సీపీఐ అభ్యర్థి దాసరి నాగభూషణరావుపై 1,56,004 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఇప్పటి వరకు అదే రికార్డుగా ఉంది. దీన్ని కేశినేని చిన్ని బద్దలు కొట్టారు. ఈ ఎన్నికల్లో ఆయన 2,82,085 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. మచిలీపట్నంలో కూటమి నుంచి జనసేన అభ్యర్థిగా పోటీ చేసిన వల్లభనేని బాలశౌరి సైతం రికార్డు మెజారిటీని నమోదు చేశారు. నియోజకవర్గం ఆవిర్భవించాక 1971లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మండలి వెంకటస్వామి 2,04,874 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి మేడూరి నాగేశ్వరరావుపై విజయం సాధించారు. ఇప్పటి వరకు అదే రికార్డు. తాజా ఎన్నికల్లో బాలశౌరి ఆ రికార్డును బద్దలు కొట్టారు. 2,16,772 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.


కుటుంబసభ్యులు, పార్టీశ్రేణులతో కలిసి కౌంటింగ్ వీక్షిస్తున్న వసంత కృష్ణప్రసాద్

ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు : వసంత

గొల్లపూడి, జూన్ 4 : సార్వత్రిక ఎన్నికలు ఎలాంటి అల్లర్లు, అవాంతరాలు జరగకుండా ప్రశాంతంగా ముగించిన కౌంటింగ్ ఏజెంట్లకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ మైలవరం కూటమి అభ్యర్థి, విజేత వసంత కృష్ణ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. గొల్లపూడి పార్టీ కార్యాలయం నుంచి పోలింగ్ ఫలితాలను టీవీలో కుటుంబసభ్యులు, పార్టీ శ్రేణులతో కలిసి వీక్షించారు. తన విజయం కోసం పనిచేసిన ప్రతి ఒక్క నాయకుడికి, కార్యకర్తకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి వసంత గొల్లపూడి కార్యాలయంలో కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటారని పార్టీ వర్గాలు మంగళవారం తెలిపాయి.



చైతన్యవంతమైన తీర్పు : బుద్ధప్రసాద్

అవనిగడ్డ, జూన్ 4 : ఐదేళ్ల వైసీపీ పాలనతో విసిగిపోయిన ఓటర్లు చైతన్యవంతమైన తీర్పునిచ్చారని, రాష్ట్ర వ్యాప్తంగా కూటమి 165 స్థానాల్లో విజయం సాధించటం, కృష్ణాజిల్లాలో కూటమి అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేయటం ప్రజల్లో వైసీపీ ప్రభుత్వం పట్ల వ్యతిరేకతను ఈ ఫలితాలు తెలియజేస్తున్నాయని మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం కౌంటింగ్ ఫలితాలపై మండలి బుద్ధప్రసాద్ స్పందిస్తూ రాష్ట్రంలో ఐదేళ్ల అరాచక పాలన చూసి విసిగిపోయిన జనం చారిత్రాత్మకమైన తీర్పునిచ్చినట్టు తెలిపారు. తనను నాలుగోసారి ఎమ్మెల్యేగా ఎన్నుకున్న నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఐదేళ్లలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని బుద్ధప్రసాద్ ఈ సందర్భంగా తెలిపారు.



చంద్రబాబును కలిసిన దేవినేని ఉమా

జి.కొండూరు : రాష్ట్రంలో కూటమి ప్రభంజనంతో సీఎంగా చంద్రబాబు నాయుడు ప్రమాణం చేయనున్న తరుణంలో మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన్ను టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.

చంద్రబాబుకు ఆర్టీసీ నేతల శుభాకాంక్షలు

బస్సుస్టేషన్ : గతంలో ఆర్టీసీ ఉద్యోగులకు ఫిట్‌మెంట్‌తో వారి జీవితాలలో వెలుగునింపిన చంద్రబాబు మరల సీఎంగా బాధ్యతలు చేపడుతున్నందుకు ఏపీ ప్రజారవాణా కార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌వీ శేషగిరిరావు, వైశ్రీనివాసరావులు మంగళవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. నాలుగోసారి సీఎంగా బాధ్యతలు చేపడుతున్న చంద్రబాబు ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో సానుకూలంగా వ్యవహరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే చంద్రబాబును కలిసి వీలిన అనంతరం నెలకొన్న పరిస్థితులను వివరిస్తామని తెలిపారు.

ప్రజల రుణం తీర్చుకుంటా : కాగిత కృష్ణప్రసాద్

మచిలీపట్నం టౌన్ : జగన్‌రెడ్డి పాలనలో విసిగిపోయిన ప్రజలు తమ ఓటుతో తగిన బుద్ధి చెప్పారని పెడన అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. గెలుపొందిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు రాజనీతి, పవన్ కల్యాణ్ చాణక్య నీతి ముందు జగన్‌రెడ్డి ఓటమికి గురికాక తప్ప లేదన్నారు. తమను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటామన్నారు. కాగిత వెంకట్రావు అడు గుజాడల్లో నడుస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తామన్నారు.



డిక్లరేషన్ పత్రం అందుకుంటున్న కాగిత


రాజభవన్ ఎదురుగా నడుచుకుంటూ వెళుతున్న టీడీపీ నేతను బలవంతంగా తరలిస్తున్న పోలీసులు

పోలీసుల అత్యుత్సాహం!

▸▸ టీడీపీ నేతపై దూషణలు.. స్టేషన్‌కు తరలింపు

విద్యాధరపురం, జూన్ 4 : ఎన్నికల ఫలితాల అనంతరం తన రాజీనామాను సమర్పించడానికి వైఎస్ జగన్మోహనరెడ్డి రాజభవన్‌కు మంగళవారం మధ్యాహ్నం వస్తున్నారన్న సమాచారంతో పోలీసులు హడావుడి చేశారు. రాజభవన్ చుట్టుపక్కల ఉన్న రోడ్లను బారికేడ్లతో దిగ్బంధనం చేశారు. జగన్మోహన్‌రెడ్డి మూడున్నర గంటలకు వస్తున్నారంటూ ప్రచారం జరిగింది. ఈ తరుణంలో గురునానక్ కాలనీకి చెందిన బోస్ మరికొందరు స్టేట్ గెస్ట్‌హౌస్ వైపు నుంచి సివిల్ కోర్టు వైపు నడుచుకుంటూ వెళుతుండగా అక్కడే ఉన్న సూర్యారావుపేట సీఐ దుర్గారావు, సిబ్బంది వారిని అడ్డుకున్నారు. పరుష పదాలతో దూషించడంతోపాటు స్టేషన్‌లో కూర్చోబెట్టమంటూ సిబ్బందిని ఆదేశించారు. దీంతో సిబ్బంది బోసును స్టేషన్‌కు బలవంతంగా తరలించారు.



అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద చింతమనేని

అభయాంజనేయుని సేవలో చింతమనేని ప్రభాకర్

హనుమాన్‌జంక్షన్ : దెందులూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయం సాధించిన చింతమనేని ప్రభాకర్ మంగళవారం స్థానిక అభయాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఏలూరులో కౌంటింగ్ కేంద్రానికి వెళ్లే ముందు ఆంజనేయస్వామిని దర్శించారు. ఆలయ అర్చకులు ఆశీస్సులు అందజేశారు.

వలంటీర్ ఆత్మహత్య!

గుడివాడ రూరల్, జూన్ 4 : గుడివాడ రూరల్ మండలం సైదేపూడికి చెందిన పిట్టా అనిల్ (28) వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొడాలి నాని ఓటమి తట్టుకోలేక ఇంటిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని మంగళవారం మరణించారు. ఇతను సైదేపూడిలో వలంటీర్‌గా పనిచేస్తున్నాడు. ఇతడికి భార్య, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు.


కొడాలి నానితో పిట్టా అనిల్

వేటకు వేళాయె!


రోహిత్

టీ20 ప్రపంచకప్‌లో తొలి పోరుకు భారత్ సై

నేడు ఐర్లాండ్‌తో ఢీ
రాత్రి 8 గం. నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

న్యూయార్క్: భారత క్రికెట్ అభిమానులంతా ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న తరుణం రానేవచ్చింది. టీ20 ప్రపంచకప్ గ్రూప్ 'ఏ'లో భాగంగా బుధవారం తమ తొలి మ్యాచ్‌ను ఐర్లాండ్‌తో ఆడనుంది. 2007లో తొలి ప్రపంచ కప్‌ను అందుకున్నాక భారత జట్టుకు ఈ మెగా టోర్నీ ఊరిస్తూనే ఉంది. కెప్టెన్ రోహిత్, విరాట్ కోహ్లీలాంటి అనుభవజ్ఞులు.. సూర్యకుమార్, పంత్, బుమ్రాలాంటి యువ ఆటగాళ్ల సహకారంతో ఈసారైనా కప్‌ను ఖాతాలో వేసుకోవాలనుకుంటోంది. ఇక తాజా టోర్నీలో చిన్న జట్లు అద్భుతంగా పోరాడుతున్న సమయంలో ఐర్లాండ్‌ను తక్కువగా అంచనా వేయడానికి లేదు. అలాగే ఈ జట్టుకు గతంలో పెద్ద జట్లకు షాకిచ్చిన అనుభవం కూడా ఉంది. ఆసీస్‌లో జరిగిన చివరి వరల్డ్‌కప్‌లో ఈ జట్టు ఇంగ్లండ్‌ను ఓడించింది. అలాగే ఇటీవల పాక్‌ను కూడా మట్టికరిపించింది. బల్బిర్నీ, స్టిర్లింగ్, వికెట్ కీపర్ టక్కర్‌లతో పాటు పేసర్ జోషువా లిటిల్ జట్టులో కీలక ఆటగాళ్లు. అటు స్థానిక నసౌ కౌంటీ క్రికెట్ స్టేడియంలో డ్రాప్ ఇన్ పిచ్ ఎలా స్పందిస్తుందనేది ఇరు జట్లకు సవాల్‌గా మారింది. ఐపీఎల్ మాదిరి ఇక్కడ బ్యాటర్లు చెలరేగుదామనుకుంటే బోర్లా పడక తప్పదు. మంగళవారం దక్షిణాఫ్రికా-శ్రీలంక మధ్య జరిగిన మ్యాచ్ ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. ఐర్లాండ్‌తో ఆడిన ఏడు టీ20ల్లోనూ భారత్ గెలిచింది.


స్టిర్లింగ్

ఓపెనింగ్ ఎవరో?: ఈ టోర్నీలో భారత్ ఓపెనర్లుగా ఎవరిని బరిలోకి దింపుతారనేది చర్చనీయాంశంగా మారింది. కోచ్ ద్రవిడ్ ఈ విషయమై స్పష్టత ఇవ్వకపోయినా.. రోహిత్‌కు జతగా కోహ్లీని ఆడించే అవకాశం ఉంది. అలా జరిగితే జైస్వాల్ బెంచీకే పరిమితమవుతాడు. ఐపీఎల్ ఫామ్‌ను విరాట్ ఇక్కడా కొనసాగిస్తే జట్టుకు లాభమే. వికెట్ కీపర్‌గా పంత్ ఆడడం ఖాయమే. సూర్యకుమార్‌తో పాటు శివమ్ దూబే, హార్దిక్ మిడిలార్డర్‌లో రానున్నారు. ఇక్కడి పిచ్ స్పిన్‌కు అనుకూలించనుండడంతో లెఫ్టామ్ స్పిన్నర్లు జడేజా, అక్షర్‌లతో పాటు కుల్దీప్‌ను సైతం ఆడించనున్నారు. అయితే బుమ్రాకు జతగా రెండో పేసర్‌గా సిరాజ్, అర్ష్‌దీప్‌లలో ఎవరిని ఎంపిక చేయాలనే డైలమాలో టీమ్ మేనేజ్‌మెంట్ ఉంది. హార్దిక్ మూడో పేసర్‌గా సేవలందించనున్నాడు.

తుది జట్లు (అంచనా)

భారత్: రోహిత్ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, పంత్, సూర్యకుమార్, దూబే, హార్దిక్, జడేజా, అక్షర్, కుల్దీప్, బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్.

ఐర్లాండ్: బల్బిర్నీ, స్టిర్లింగ్ (కెప్టెన్), టక్కర్, టెక్టర్, కాంఫర్, డాక్‌రెల్, డిలానీ, అడెయిర్, మెక్‌కార్తి, యంగ్, లిటిల్.

పిచ్, వాతావరణం: పిచ్ స్పందనపై అనిశ్చితి కొనసాగుతోంది. చివరి మ్యాచ్‌లో శ్రీలంక 77 పరుగులకు కుప్పకూలింది. అటు సఫారీలు కూడా ఇబ్బందిపడ్డారు. స్పిన్, పేస్‌కు కూడా అనుకూలించడం సానుకూలాంశం.

అయ్యో..జొకో

గాయంతో ఫ్రెంచ్ ఓపెన్ నుంచి అవుట్
సెమీస్‌కు గాఫ్, స్వియటెక్



పారిస్: ఫ్రెంచ్ ఓపెన్‌లో అనూహ్య పరిణామం. 25వ గ్రాండ్‌స్లామ్ వేటలోనున్న పురుషుల డిఫెండింగ్ చాంప్, వరల్డ్ నెంబర్‌వన్ నొవాక్ జొకోవిచ్ టోర్నీ నుంచి వైదొలిగాడు. కుడి మోకాలి గాయం కారణంగా జొకో క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్ ఆడడం లేదని నిర్వాహకులు మంగళవారం ప్రకటించారు. ఫ్రాన్సిస్కోతో జరిగిన ప్రీక్వార్టర్స్ పోరును అతికష్టమ్మీద నెగ్గిన జొకోవిచ్.. ఆ మ్యాచ్‌లో పలుమార్లు ఇబ్బందిపడ్డాడు. ఈ క్రమంలో నొప్పితోనే ఆ మ్యాచ్‌ను కొనసాగించిన జొకో.. చివరకు ఐదుసెట్ల పాటు పోరాడి గట్టెక్కాడు. మ్యాచ్ తర్వాత ఎమ్ఆర్ఐ స్కానింగ్ తీయించగా, గాయమైనట్లు బయటపడింది. దీంతో జొకోతో క్వార్టర్‌ఫైనల్స్‌లో తలపడాల్సిన కాస్పర్ రూడ్ వాకోవర్‌తో నేరుగా సెమీఫైనల్ చేరాడు. క్వార్టర్స్‌కు ముందే నిష్క్రమించడంతో జొకోవిచ్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో తన నెంబర్‌వన్ స్థానాన్ని రెండోసీడ్ జానిక్ సిన్నర్‌కు కోల్పోనున్నాడు. ఇక, సిన్నర్ 6-2, 6-4, 7-6(3)తో దిమిత్రోవ్‌ను చిత్తుచేసి సెమీఫైనల్‌కు దూసుకెళ్లగా.. జ్వెరెవ్ 4-6, 6-1, 5-7, 7-6(2), 6-2తో హోల్గర్ రూన్‌ను ఓడించి క్వార్టర్స్ చేరాడు. మహిళల సింగిల్స్‌లో టాప్‌సీడ్ స్వియటెక్, మూడోసీడ్ కోకో గాఫ్ సెమీఫైనల్లో అమీతుమీకి సిద్ధమయ్యారు. క్వార్టర్‌ఫైనల్స్‌లో స్వియటెక్ 6-0, 6-2తో ఐదోసీడ్ వొంద్రుసోవాను ఓడించగా.. గాఫ్ 4-6, 6-2, 6-3తో 8వ సీడ్ జెబ్యూర్‌పై విజయం సాధించింది.

ప్రణయ్‌కు రజావత్ షాక్

'ఇండోనేసియా'లో గాయత్రి జోడీ ముందంజ

జకార్తా: ఇండోనేసియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత స్టార్ హెచ్ఎస్ ప్రణయ్‌కు చుక్కెదురైంది. భారత్‌కే చెందిన యువ ఆటగాడు ప్రియాన్షు రజావత్ 21-17, 21-12తో మాజీ వరల్డ్ నెంబర్‌వన్ ప్రణయ్‌కు షాకిచ్చి రెండోరౌండ్ చేరాడు. మరో ఆరంభ రౌండ్ పోరులో లక్ష్యసేన్ 21-12, 21-17తో కెంటా సునెయామ (జపాన్)ను ఓడించాడు. ఇతర భారత షట్లర్లలో మహిళల డబుల్స్ ద్వయం గాయత్రి/ట్రీసా జాలీ, మిక్స్‌డ్ జోడీ సుమిత్/సిక్కి రెడ్డి ప్రత్యర్థులపై గెలిచి రెండోరౌండ్లో ప్రవేశించారు.

విహారికి ఎన్‌ఓసీ!

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): రంజీ జట్టు ఎంపికపై ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ)-క్రికెటర్ హనుమ విహారి మధ్య గత సీజన్‌లో జరిగిన వివాదం గుర్తుందిగా! అప్పటి నుంచి తాను వేరే రాష్ట్రానికి ఆడతానని, ఇందుకోసం ఎన్‌ఓసీ (నిరభ్యంతర పత్రం) ఇవ్వాలంటూ రెండు నెలల్లో విహారి నాలుగుసార్లు ఈమెయిల్స్ పంపించినా స్పందించని ఏసీఏ.. ఏపీలో ఎన్నికల ఫలితాల్లో వైసీపీ పార్టీ ఘోరంగా ఓడడంతో ఒక్కసారిగా దిగొచ్చింది. ఈనెల 3వ తేదీన ఎన్‌ఓసీ జారీ చేసినట్టు లేఖ తయారు చేసి, విహారికి పంపించింది. కాగా, ఏపీ ఎన్నికల్లో గెలిచిన ఎన్డీఏ కూటమికి 'ఎక్స్'లో అభినందనలు తెలిపిన విహారి.. 'కర్మ ఎవరినీ ఉపేక్షించదు' అని పోస్ట్ చేయడం గమనార్హం.

ఐదేసిన ఫరూఖీ



- అఫ్ఘానిస్థాన్ శుభారంభం
- 125 పరుగులతో ఉగాండా చిత్తు

ప్రావిడెన్స్ (గయానా): టీ20 వరల్డ్ కప్‌ను అఫ్ఘానిస్థాన్ ఘన విజయంతో ఆరంభించింది. రహ్మానుల్లా గుర్బాజ్ (76), ఇబ్రహీం జద్రాన్ (70) అర్ధ శతకాలతోపాటు పేసర్ ఫజల్‌హక్ ఫరూఖీ (5/9) ఐదు వికెట్లతో విజృంభించడంతో.. గ్రూప్-సిలో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో అఫ్ఘాన్ 125 పరుగుల తేడాతో ఉగాండాను చిత్తు చేసింది. తొలుత అఫ్ఘాన్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 183 పరుగులు చేసింది. కాస్మాస్, మసాబా చెరో 2 వికెట్లు పడగొట్టారు. ఛేదనలో ఉగాండా 16 ఓవర్లలో 58 పరుగులకే కుప్పకూలింది. రాబిన్సన్ ఒబుయా (14), రియాజత్ అలీ షా (11) మాత్రమే డబుల్ డిజిట్ స్కోర్లు చేశారు. రషీద్, నవీనుల్ చెరో 2 వికెట్లు తీశారు.

బిజినెస్

మదుపరి షాక్.. సూచీలు షేక్



'పోల్' పంచ్‌కు రక్తమోడిన దలాల్‌స్ట్రీట్

- ఒకదశలో 6,234 పాయింట్లు పతనమై 70,000 స్థాయికి జారుకున్న సెన్సెక్స్
- చివరికి 4,390 పాయింట్ల నష్టంతో 72,079 స్థాయి వద్ద ముగిసిన సూచీ
- ఇంట్రాడేలో నిఫ్టీ దాదాపు 2,000 పాయింట్లు డౌన్
- చివర్లో 1,379 పాయింట్ల నష్టంతో 21,885 వద్ద క్లోజ్
- గడిచిన నాలుగేళ్లలో ఇదే అతిపెద్ద మార్కెట్ పతనం
- ఒకదశలో దాదాపు రూ.40 లక్షల కోట్ల సంపద ఉఫ్
- రూ.31 లక్షల కోట్ల నష్టంతో రూ.394.83 లక్షల కోట్లకు పడిపోయిన బీఎస్ఈ మార్కెట్ క్యాపిటలైజేషన్

ముంబై: లోక్‌సభ ఎన్నికల ఫలితాలు స్టాక్ మార్కెట్‌ను భారీగా కుదిపేశాయి. ఎన్‌డీఏకు సీట్లు 300 కంటే తగ్గడంతోపాటు బీజేపీకి పూర్తి మెజారిటీ లభించకపోవడం మార్కెట్ వర్గాలను తీవ్ర నిరాశకు గురిచేసింది. ఇన్వెస్టర్లు అమ్మకాలు పోటెత్తించడంతో మంగళవారం సూచీలు కుప్పకూలాయి. నాలుగేళ్లలో అతిపెద్ద నష్టాన్ని చవిచూశాయి. దాంతో ఎగ్జిట్ పోల్స్ జోష్‌తో సోమవారం ఆర్జించిన లాభాలన్నీ తుడిచిపెట్టుకుపోయాయి. బీఎస్ఈ సెన్సెక్స్ ఒకదశలో 6,234.35 పాయింట్ల (8.15 శాతం) వరకు క్షీణించి దాదాపు 5 నెలల కనిష్ఠ స్థాయి 70,234.43 వద్దకు పడిపోయింది. ఆ తర్వాత కాస్త కోలుకున్న సూచీ.. చివరికి 4,389.73 పాయింట్ల (5.74 శాతం) నష్టంతో రెండు నెలలకు పైగా కనిష్ఠ స్థాయి 72,079.05 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈలో నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 1,982.45 పాయింట్లు (8.52 శాతం) పతనమై 21,281.45 వద్దకు పడిపోయింది. ట్రేడింగ్ నిలిచేసరికి సూచీ 1,379.40 పాయింట్ల (5.93 శాతం) నష్టంతో 21,884.50 వద్ద స్థిరపడింది. కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం లాక్‌డౌన్ విధించడంతో 2020 మార్చి 23న సెన్సెక్స్, నిఫ్టీ 13 శాతం మేర క్షీణించాయి. ఆ తర్వాత సూచీలకు ఇదే అతిపెద్ద ఒక్కరోజు నష్టం. అమ్మకాల సునామీలో ఈక్విటీ మదుపరుల సంపదగా పరిగణించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.31 లక్షల కోట్లకు పైగా హరించుకుపోయి రూ.394.83 లక్షల కోట్లకు (4.73 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది. ఒకదశలోనైతే మార్కెట్ సంపద దాదాపు రూ.40 లక్షల కోట్ల మేర ఆవిరైంది.

మోదీ సర్కారు హయాంలో నిఫ్టీ అతిపెద్ద నష్టాలు

తేదీ	నష్టం పాయింట్లు	శాతం
2024 జూన్ 4	1,379.40	5.93
2022 ఫిబ్రవరి 22	531.95	3.06
2021 నవంబరు 26	509.80	2.91
2021 ఏప్రిల్ 12	524.05	3.53
2021 ఫిబ్రవరి 26	568.20	3.76
2020 మార్చి 23	1,135.20	12.98
2020 మార్చి 16	757.80	7.61
2020 మార్చి 12	868.25	8.30
2020 మార్చి 9	538.00	4.90

మరిన్ని ముఖ్యాంశాలు..

- ఎన్నికల ఫలితాలు ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగా లేకపోవడంతో ఇన్వెస్టర్లు ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు, పవర్, యుటిలిటీస్, ఎనర్జీ, ఆయిల్ అండ్ గ్యాస్, క్యాపిటల్ గూడ్స్ షేర్లలో భారీగా లాభాల స్వీకరణకు పాల్పడ్డారు. పలు ప్రభుత్వ రంగ షేర్లు పరిమితికి మించి పతనమవడంతో వాటిల్లో ట్రేడింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేయాల్సి వచ్చింది.
- సెన్సెక్స్‌లోని 30 లిస్టెడ్ కంపెనీల్లో 27 నష్టపోయాయి. ప్రభుత్వ రంగ ఎన్‌టీపీసీ షేరు 15 శాతానికి పైగా క్షీణించి సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. ఎస్‌బీఐ, ఎల్ అండ్ టీ, పవర్‌గ్రిడ్ సైతం రెండంకెల స్థాయిలో నష్టపోయాయి. ఎఫ్ఎంసీజీ రంగ దిగ్గజం హెచ్‌యూఎల్ మాత్రం 6 శాతం లాభపడి సెన్సెక్స్ టాప్ గెయినర్‌గా నిలిచింది. నెస్లే ఇండియా 3 శాతానికి పైగా పెరిగింది.
- బీఎస్ఈలోని మిడ్‌క్యాప్ సూచీ 8.07 శాతం క్షీణించగా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 6.79 శాతం నష్టపోయింది. ఎఫ్ఎంసీజీ మినహా మిగతా రంగాల సూచీలన్నీ నేలచూపులు చూశాయి. యుటిలిటీస్ 14.40 శాతం, పవర్ 14.25 శాతం పతనమవగా.. ఆయిల్ అండ్ గ్యాస్ 13.07 శాతం, సర్వీసెస్ 12.65 శాతం, క్యాపిటల్ గూడ్స్ 12.06 శాతం, ఎనర్జీ 11.62 శాతం నష్టపోయాయి.
- బీఎస్ఈలో 3,934 కంపెనీల షేర్లు ట్రేడవగా.. 3,349 కంపెనీల స్టాక్ నష్టాలు చవిచూశాయి. 488 మాత్రం లాభపడ్డాయి. 97 యథాతథంగా ముగిశాయి. కాగా, 292 కంపెనీల షేర్లు ఏడాది కనిష్ఠ స్థాయికి పడిపోగా.. 139 ఏడాది గరిష్ఠాన్ని చేరాయి.
- ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌తో రూపాయి మారకం విలువ ఏకంగా 37 పైసలు క్షీణించి 83.51 వద్ద ముగిసింది. ఈక్విటీ మార్కెట్లో అమ్మకాలు పోటెత్తడంతో పాటు అంతర్జాతీయంగా డాలర్ బలపడటం ఇందుకు కారణమైంది.

అదానీ షేర్లు ఢమాల్: నరేంద్ర మోదీకి అత్యంత సన్నిహిత కార్పొరేట్ ప్రముఖుడిగా పేరున్న గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ షేర్లు మహా పతనాన్ని చవిచూశాయి. ఇంట్రాడేలో అదానీ పోర్ట్స్ 25 శాతం వరకు క్షీణించింది. పలు కంపెనీల షేర్లు లోయర్ సర్క్యూట్‌ను తాకాయి. దాంతో గ్రూప్‌లోని 10 లిస్టెడ్ కంపెనీల మార్కెట్ సంపద ఒక్కరోజులోనే రూ.3.64 లక్షల కోట్లు తగ్గి రూ.15.78 లక్షల కోట్లకు పడిపోయింది.

పీఎస్‌యూ స్టాక్స్ పరేషాన్: ప్రభుత్వ రంగ సంస్థలు(పీఎస్‌యూ), ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల(పీఎస్‌బీ) షేర్లు భారీగా కుదేలయ్యాయి. ఆర్ఈసీ షేరు ఏకంగా 24.07 శాతం క్షీణించగా.. పీఎఫ్‌సీ 21.62 శాతం, కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 19.43 శాతం, భారత్ ఎలక్ట్రానిక్స్ 19.21 శాతం, ఓఎన్‌జీసీ 16.23 శాతం, కోల్ ఇండియా 13.54 శాతం, ఎన్‌టీపీసీ 14.52 శాతం నష్టపోయాయి. దాంతో నిఫ్టీ పీఎస్ఈ ఇండెక్స్ 16.38 శాతం పతనమై 9,475 స్థాయికి జారుకుంది. పీఎస్‌బీలదీ అదే పరిస్థితి. యూనియన్ బ్యాంక్ 17.65 శాతం, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ 15.15 శాతం చొప్పున నష్టపోయాయి. కెనరా బ్యాంక్ 13.45 శాతం, ఎస్‌బీఐ 13.37 శాతం తగ్గాయి. దాంతో నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 15.14 శాతం దిగజారి 6,794.25 వద్దకు పడిపోయింది. పీఎస్‌బీలతోపాటు ప్రైవేట్ బ్యాంక్‌లూ భారీ నష్టాలను చవిచూశాయి. దాంతో నిఫ్టీ బ్యాంక్ సూచీ 7.95 శాతం క్షీణించి 46,928.60 వద్దకు జారుకుంది.

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	72,870 ▲	66,800 ▲	98,500 ▲
ముంబై	71,969 ▲	65,924 ▲	88,837 ▲

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



5వ తేదీ			
హైదరాబాద్	480	విజయవాడ	450
వరంగల్	482	గోదావరి	445
చిత్తూరు	563	విశాఖపట్నం	450
		డజను గుడ్లు రూ. 72	

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	147	గోదావరి	149
వరంగల్	147	విజయవాడ	149
కరీంనగర్	147	గుంటూరు	149
మహబూబ్‌నగర్	147	ఒంగోలు	149
కర్నూలు	147	చిత్తూరు	142
విశాఖపట్నం	135		



పవన్‌కల్యాణ్‌కు సినీ ప్రముఖుల అభినందనలు

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమితో పొత్తు కుదుర్చుకున్న పవన్ కల్యాణ్.. పిఠాపురంలో ఎమ్మెల్యేగా గెలవడంతో పాటు జనసేన పార్టీ పోటీ చేసిన అన్ని స్థానాలలోనూ(21) జయకేతనం ఎగురవేశారు. ఈ నేపథ్యంలో పవన్‌కు పలువురు టాలీవుడ్ సెలబ్రిటీల నుంచి అభినందలు వెల్లువెత్తాయి. "ఎవ్వరికీ అందదు అతని రేంజ్.. రెప్ప తెరిచేను రగిలే రివెంజ్" అని పేర్కొంటూ.. 'ఓజీ' టైమ్ బిగిన్స్ అనే ఓ సినిమా పోస్టర్‌ను నిర్మాణ సంస్థ డీవీవీ మూవీస్ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. "ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, హీరోలు బాలకృష్ణ, పవన్‌కల్యాణ్, బీజేపీ నాయకురాలు దగ్గుబాటి పురందేశ్వరికి హృదయపూర్వక అభినందనలు" అని తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్, నిర్మాతల మండలి పేర్కొంది. మరోవైపు టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుకి మోహన్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. "ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇంతటి ఘనవిజయం అందుకున్న నారా చంద్రబాబునాయుడుకు నా హృదయపూర్వక అభినందనలు. మీ పాలనలో రాష్ట్రం ప్రగతిపథంలో పయనిస్తుందని .. ఉన్నత శిఖరాలను చేరుకుంటుందని విశ్వసిస్తున్నాను" అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

ఒక అన్నగా గర్వంగా ఉంది



"డియర్ కల్యాణ్ బాబూ ..ఎక్కడ నెగ్గాలో, ఎక్కడ తగ్గాలో తెలిసిన నిన్ను, తగ్గావని ఎవరు అనుకున్నా అది ప్రజలని గెలిపించటానికే అని నిరూపించిన నిన్ను చూస్తుంటే ఒక అన్నగా గర్వంగా వుంది. నువ్వు గేమ్‌చేంజర్‌వి మాత్రమే కాదు, 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'వి కూడా అని అందరూ నిన్ను కొనియాడుతుంటే నా హృదయం ఉప్పొంగుతోంది.

- చిరంజీవి

హృదయపూర్వక శుభాకాంక్షలు

చిరస్మరణీయమైన విజయం అందుకున్న పవన్ కల్యాణ్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రజలకు నిరంతరం సేవ చేయాలన్న మీ కృషి, అంకితభావం, నిబద్ధత హృదయాన్ని హత్తుకునేలా ఉంటాయి. మీ కొత్త రాజకీయ ప్రయాణానికి అంతా మంచే జరగాలని కోరుకుంటున్నాను. - అల్లుఅర్జున్

మీ గెలుపు స్ఫూర్తిదాయకం

రీల్ లైఫ్‌లోనూ.. రియల్ లైఫ్‌లోనూ అసలు సిసలు హీరో అయిన పవన్ కల్యాణ్‌కు అభినందనలు. ఈ గెలుపు కోసం మీరు చేసిన పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకంగా.. ఓ పాఠంలా ఉంది. మీరు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి. - నాని

చరిత్రను సృష్టించారు

ఓ అభిమానిగా.. ఓ సోదరుడిగా నాకు ఇప్పుడు చాలా సంతోషంగా ఉంది. ఎన్నికల్లో చరిత్రను సృష్టించారు. మీ సత్తాతో కూటవిని నిలబెట్టారు. ఈ విజయానికి మీరు అర్హులు. మీరెప్పటికీ మా పవర్‌స్టారే. - నితిన్

తగిన ప్రతిఫలం దక్కింది

శుభాకాంక్షలు పవన్ కల్యాణ్. మీ కృషికి, అంకితభావానికి తగిన ప్రతిఫలం దక్కింది. - కాజల్ అగర్వాల్

ఓం బిర్లా రికార్డ్

» స్పీకర్‌గా చేసి మళ్లీ ఎంపీగా ఎన్నిక

న్యూఢిల్లీ, మే 4: లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన స్పీకర్ ఓం బిర్లా ఓ రికార్డ్ సాధించారు. స్పీకర్‌గా చేసి మళ్లీ లోక్‌సభకు ఎన్నికైన నేతగా నిలిచారు. గత 20 ఏళ్లలో ఈ ఘనత సాధించింది ఓం బిర్లానే. గతంలో కాంగ్రెస్‌కు చెందిన పీఏ సంగ్మా 1996లో లోక్‌సభ స్పీకర్‌గా చేసి, 1998లో మేఘాలయా రాష్ట్రంలోని తురా నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత ఈ ఫీట్ సాధించింది ఓం బిర్లానే. 1999లో ఏపీలోని అమలాపురం నుంచి టీడీపీ తరపున గెలిచిన జీఎంసీ బాలయోగి లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. అనంతరం 2002లో హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. బాలయోగి అనంతరం స్పీకర్‌గా ఎన్నికైన శివసేన నేత మనోహర్ జోషి.. 2004లో ముంబై నార్త్ సెంట్రల్ నియోజకవర్గం నుంచి పోటీచేసి.. కాంగ్రెస్ అభ్యర్థి ఏక్‌నాథ్ గైక్వాడ్ చేతిలో ఓడిపోయారు. 2004లో బోల్‌పూర్ నియోజకవర్గం నుంచి గెలిచిన సీపీఎం నేత సోమ్‌నాథ్ చటర్జీ లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. అనంతరం 2009లో సీపీఎంతో విభేదాలు రావడంతో ఆయన రాజకీయాల నుంచి నిష్క్రమించారు. 2009లో బిహార్‌లో ససరామ్ నియోజకవర్గం నుంచి గెలిచిన కాంగ్రెస్ సభ్యురాలు మీరా కుమార్ 15వ లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఆమె ఓడిపోయారు. 2014లో స్పీకర్‌గా ఎన్నికైన బీజేపీ నాయకురాలు సుమిత్రా మహాజన్.. 2019 ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆ తర్వాత 2019లో స్పీకర్‌గా ఎన్నికైన ఓం బిర్లా.. ఇప్పుడు మళ్లీ ఎంపీగా గెలిచి రికార్డు సృష్టించారు.

ఇండియా కొంప ముంచిన స్నేహపూర్వక పోటీ!

లేకుంటే కాంగ్రెస్ ఖాతాలో మరికొన్ని సీట్లు

» ఉమ్మడి అభ్యర్థులున్న చోట ఘన విజయం
» హిందీబెల్ట్‌లో ఫలించిన కాంగ్రెస్ వ్యూహం
» మిత్రుల పోటీతో పంజాబ్, బెంగాల్‌లో నష్టం

"బీజేపీని దెబ్బతీయాలంటే.. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలి. మనలో మనం పోటీ పడకూడదు.." గత ఏడాది జూలై 17న బెంగళూరులో జరిగిన ఇండియా కూటమి(40 పార్టీలు) సమావేశంలో సూత్రప్రాయంగా తీసుకున్న నిర్ణయం ఇది..! ఆ తర్వాత ఆగస్టు 31, సెప్టెంబరు 1 తేదీల్లో ముంబైలో జరిగిన సమావేశంలోనూ ఇదే అంశంపై చర్చ జరిగింది..! క్షేత్రస్థాయిలో మాత్రం కొన్ని రాష్ట్రాల్లో ఇది సాధ్యం కాలేదు. 'స్నేహపూర్వక పోటీ'ని కూటవిని పక్షాలు ప్రకటించుకున్నాయి. ఇప్పుడు ఆ స్నేహ పూర్వక పోటీలే కూటమి కొంప ముంచాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మిత్రుల మధ్య పోటీతో నష్టం

ఇండియా కూటమిలోని వంచిత్ బహుజన్ ఆఘాడీ వంటి పలు చిన్న పార్టీలు కొన్ని చోట్ల కాంగ్రెస్‌పై తమ అభ్యర్థులను నిలిపాయి. వీటి ద్వారా కొంత మేర నష్టం జరగ్గా.. కేరళ, పశ్చిమబెంగాల్, పంజాబ్‌లలో మాత్రం పూడ్చలేని నష్టం వాటిల్లింది. 'ఉమ్మడి అభ్యర్థి' నిబంధనకు కట్టుబడి ఉంటే.. కాంగ్రెస్ కూటమికి ఈ మూడు రాష్ట్రాల్లో అదనంగా 11-16 సీట్లు వచ్చి ఉండేవని తాజా ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ స్నేహపూర్వక పోటీ పంజాబ్‌లో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు విజయాన్ని కట్టబెట్టింది. ఖదూర్‌సాహి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థికి 3.76 లక్షల ఓట్లు రాగా.. అక్కడి ఆప్-కాంగ్రెస్‌కు వచ్చిన ఓట్ల మొత్తం 5.25 లక్షలకు పైనే..! ఫరీద్‌కోటాలో కూడా 2.96 లక్షలతో ఇండిపెండెంట్ అభ్యర్థి అగ్రస్థానంలో నిలవగా.. అక్కడ కాంగ్రెస్, ఆప్‌కు వచ్చిన ఓట్ల మొత్తం 3.8 లక్షలు. బఠిండాలో శిరోమణి అకాలీదళ్ 3.75లక్షలతో విజయం సాధించగా.. అక్కడ కూడా ఆప్-కాంగ్రెస్‌లకు వచ్చిన ఓట్ల సంఖ్య 5.25 లక్షలు. పశ్చిమ బెంగాల్‌లో ఇండియా కూటమిలోని టీఎంసీ, కాంగ్రెస్, సీపీఎం పరస్పర పోటీ వల్ల 8-10 సీట్లలో బీజేపీ పాగా వేసింది. ఇక్కడ కూడా బీజేపీ అభ్యర్థులకు వచ్చిన ఓట్లతో పోలిస్తే.. విడివిడిగా కూటమికి వచ్చిన ఓట్ల సంఖ్య చాలా ఎక్కువ కావడం గమనార్హం..! కేరళలోని త్రిశూర్ నియోజకవర్గం నుంచి నటుడు, బీజేపీ అభ్యర్థి సురేశ్‌గోపీ ఘనవిజయం సాధించారు. అక్కడ కమ్యూనిస్టులకు, కాంగ్రెస్‌కు వచ్చిన మొత్తం ఓట్ల కంటే.. సురేశ్‌గోపీ సాధించిన ఓట్లు దాదాపు 2.06 లక్షల మేర తక్కువ కావడం గమనార్హం. కేరళలో కాంగ్రెస్ గెలిచిన స్థానాల్లో చాలా వరకు కమ్యూనిస్టులే రెండో స్థానంలో ఉన్నారు. అక్కడ విడివిడిగా పోటీచేయకుండా ఉండిఉంటే.. భారీ మెజారిటీ వచ్చేదనేది నిర్వివాదాంశం.


సురేష్ గోపి

ఆ రాష్ట్రాల్లో గ్రాండ్ సక్సెస్..!

ప్రీపోల్ సర్వేలు మొదలు.. ఎగ్జిట్ పోల్స్ దాకా ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ హవా అంటూ ఫలితాలొచ్చాయి. మంగళవారం నాటి ఫలితాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. 80 స్థానాలున్న యూపీలో ఇండియా కూటమిదే పైచేయి అయ్యింది. 2014లో 77, 2019లో 62 సీట్లను సాధించిన బీజేపీ ఈ సారి 33 స్థానాలకే పరిమితమైంది. ఇందుక్కారణం.. 'ఉమ్మడి అభ్యర్థి' నిబంధనకు కట్టుబడి ఉండడమే..! బీజేపీ అధికారంలో ఉన్న యూపీలో ఈ ప్రయోగంతో గ్రాండ్ సక్సెస్ అయినట్లే. అంతే కాదు.. మహా వికాస్ ఆఘాడీ పేరుతో ముందు నుంచి కూటమిగా ఉన్న కాంగ్రెస్, ఎన్‌సీపీ(శరద్ వర్గం), శివసేన(ఉద్ధవ్ వర్గం) 48 లోక్‌సభ స్థానాలున్న మహారాష్ట్రలోనూ 'ఉమ్మడి' ధర్మాన్ని పాటించాయి. ఫలితంగా 29 స్థానాల్లో ఘనవిజయం సాధించాయి. రాజస్థాన్, ఝార్ఖండ్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లోనూ ఈ ప్రయోగం ఫలించింది. హిందీబెల్ట్‌లో ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్ మినహా.. ఇండియా కూటమి మంచి ఫలితాలను సాధించింది. గత ఎన్నికల్లో ఈ బెల్ట్‌లో బీజేపీ ఏకపక్ష హవా కొనసాగిన విషయం తెలిసిందే..!

- సెంట్రల్ డెస్క్

భారీగా పుంజుకున్న కాంగ్రెస్

2014, 2019 ఎన్నికలతో పోలిస్తే.. కాంగ్రెస్ ఈసారి పుంజుకుంది. తాజా ఎన్నికల్లో ఆ పార్టీ ఒంటరిగా 99 స్థానాల్లో విజయం సాధించింది. నిజానికి 2014లో 44 సీట్లు.. 2019లో 52 స్థానాలను మాత్రమే సాధించిన కాంగ్రెస్.. లోక్‌సభలో విపక్ష పార్టీ హోదాను కూడా దక్కించుకోలేదు. ఓ దశలో బీజేపీ దూకుడుతో క్రమంగా కాంగ్రెస్ కనుమరుగవుతోందా? అనే అనుమానాలు రాజకీయవర్గాల నుంచి వ్యక్తమైన నేపథ్యంలో.. రాహుల్‌గాంధీ రెండుసార్లు చేపట్టిన 'భారత్ జోడో యాత్ర'లు ప్రజల్లో మళ్లీ ఆదరణను తెచ్చిపెట్టాయి. ముఖ్యంగా దక్షిణాదిన కేరళలో తిరిగి తన సత్తాను చాటుకోగా.. హిందీబెల్ట్‌లో ఆశించిన స్థాయిలో పురోగతిని నమోదు చేసుకుంది. వచ్చే ఎన్నికల్లోగా ఆ పార్టీ మరింత వేగంగా పుంజుకుంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

లోక్‌సభకు రామాయణ్ రాముడు.. రచన.. కంగన..

ఎన్నికల్లో వివిధ పార్టీల తరపున మెరిసిన తారలు





న్యూఢిల్లీ, జూన్ 4: లోక్‌సభ ఎన్నికల్లో తారలు తళుక్కుమన్నారు. రామానంద్ సాగర్ రామాయణ్‌లో శ్రీరాముడి పాత్రధారి, బాలీవుడ్ నటుడు అరుణ్ గోవిల్ తొలిసారిగా చట్టసభలో అడుగుపెట్టనున్నారు. యూపీలోని మేరఠ్ నుంచి పోటీచేసిన ఆయన ఎస్పీ అభ్యర్థి సునీతా వర్మపై 9,366 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రముఖ సినీనటి, తెలుగులో 'కన్యాదానం', 'మావిడాకులు', 'నేను ప్రేమిస్తున్నాను' వంటి చిత్రాల్లో నటించిన రచనా బెనర్జీ టీఎంసీ తరఫున విజయం సాధించారు. బెంగాల్‌లోని హుగ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆమె 74,048 ఆధిక్యాన్ని సాధించారు. బెంగాల్‌లోని జాదవ్‌పూర్ నుంచి టీఎంసీ నుంచే బరిలో నిలిచిన బెంగాలీ సినిమా, టీవీ నటి సయానీ ఘోష్ 2.50 లక్షల ఓట్ల ఆధిక్యంతో బీజేపీ అభ్యర్థిపై గెలుపొందారు. ఇప్పటికే ఓసారి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించిన ప్రముఖ మలయాళీ నటుడు సురేశ్ గోపీ కేరళలోని త్రిశూర్‌లో విజయం సాధించి, లోక్‌సభలో అడుగుపెట్టనున్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లోని మండి స్థానం నుంచి బీజేపీ నుంచి రేసులో నిలిచిన బాలీవుడ్ నటి కంగనా రనౌత్ 74,755 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈశాన్య ఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీచేసిన భోజ్‌పూరి నటుడు మనోజ్ తివారీ సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి కన్హయ్య కుమార్‌పై 1,22,135 ఓట్ల ఆధిక్యాన్ని సాధించారు. బెంగాల్‌లోని అసన్సోల్ స్థానం నుంచి పోటీ చేసిన సిటింగ్ ఎంపీ, ఈసారి కాంగ్రెస్ తరఫున పోటీచేసిన బాలీవుడ్ సీనియర్ నటుడు శతృఘ్న సిన్హా, బీజేపీ అభ్యర్థి సురేంద్రజీత్‌పై విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి హేమామాలిని యూపీలోని మథుర స్థానం నుంచి 2.91లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ప్రముఖ నటుడు, యూపీలోని గోరఖ్‌పూర్ సిటింగ్ ఎంపీ, రేసుగుర్రం సినిమాలో ప్రతినాయకుడు రవికిషన్(రవీంద్ర శుక్లా).. ఎస్పీ అభ్యర్థి కాజల్ నిషాద్‌పై లక్ష పైచిలుకు ఓట్లతో గెలుపొందారు. బెంగాల్‌లోని ఘటల్ నుంచి పోటీ చేసిన తృణమూల్ సిటింగ్ ఎంపీ, సినీనటుడు దీపక్ అధికారి బీజేపీ అభ్యర్థి హిరణ్మయి చటోపాధ్యాయపై 1.75 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అయితే భోజ్‌పురీ నటుడు, నేపథ్య గాయకుడు పవన్ సింగ్‌కు బిహార్‌లోని కరాకట్ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి, ఓటమిపాలయ్యారు. యూపీలోని ఆజంఘడ్ నుంచి భోజ్‌పూరీ నటుడు దినేశ్ లాల్ యాదవ్ ఎస్పీ అభ్యర్థి ధర్మేంద్రయాదవ్ చేతిలో 1.6 లక్షల ఓట్ల తేడాతో ఓడిపోయారు. టీవీ నటిగా, మోడల్‌గా గుర్తింపు పొంది రాజకీయాల్లోకి అడుగుపెట్టిన స్మృతీ ఇరానీ.. అమేఠీ నుంచి పోటీచేసి, కాంగ్రెస్ అభ్యర్థి చేతిలో 1.62 లక్షల ఓట్లతో ఓడిపోయారు. తమిళనాడులోని విరుద్‌నగర్ నుంచి బీజేపీ తరఫున పోటీచేసిన నటి రాధిక, అమరావతి నుంచి పోటీ చేసిన నవనీత్‌కౌర్ ఓడిపోయారు.

సందేశ్‌ఖాలీలో బీజేపీ ఓటమి

కోల్‌కతా, మే 4: సందేశ్‌ఖాలీ.. గత కొన్ని రోజులుగా వార్తల్లో విపరీతంగా వైరల్ అయిన స్థానం.. బెంగాల్ బీజేపీ నేతలు ఎక్కువగా ప్రస్తావించిన పేరిది.. ఈ నియోజకవర్గానికి చెందిన ఓ మహిళను టీఎంసీ నాయకులు లైంగికంగా వేధించారంటూ బీజేపీ పలు ఆందోళనలు చేసింది. కానీ, ఇవేవీ లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి ఓట్లను రాల్చలేదు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన బశీర్‌హాట్ లోక్‌సభ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో సందేశ్‌ఖాలీ కూడా ఒకటి. ఈ నియోజకవర్గంలో బీజేపీ దారుణ పరాజయాన్ని చవిచూసింది. బీజేపీ అభ్యర్థి రేఖా పాత్రను టీఎంసీ అభ్యర్థి, ఆ పార్టీ సీనియర్ నాయకుడు హాజీ నూరుల్ ఇస్లాం దాదాపు రెండు లక్షల ఓట్ల తేడాతో ఓడించారు. ఈ సందర్భంగా హాజీ నూరుల్ ఇస్లాం మాట్లాడుతూ.. "నా విజయంతో సందేశ్‌ఖాలీ గురించి ప్రచారం చేసినవన్నీ అబద్ధాలేనని తేలిపోయింది. ప్రజలెవరూ వాటిని నమ్మలేదు. వైరల్ చేసిన వీడియోల వెనుక బీజేపీ పాత్ర ఉందని వారు భావించారు. అందుకే బీజేపీ పన్నిన కుట్రకు నా విజయంతో చక్కటి సమాధానం చెప్పారు" అని అన్నారు.

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

పదును చూపిన ప్రజల విజ్ఞత

ఉత్కంఠకు, ఆకాంక్షలకు తగ్గట్టుగానే, ఎన్నికల ఫలితాలు సంభ్రమాశ్చర్యాలు కలిగించాయి. ఉక్కుపాదాల నుంచి, ఉక్కపోతల నుంచి, దుష్పరిపాలనల నుంచి ఉపశమనం కలిగించాయి. ఆగ్రహానికి, నిరాదరణకు పాత్రులైన నాయకులను, వారి ప్రభుత్వాలను నిర్దాక్షిణ్యంగా ప్రజారంగం నుంచి నెట్టివేశాయి. తిరుగులేని, ఎదురులేని నాయకులనుకున్న వారి ఒడ్డూపొడుపూ కత్తిరించి బుద్ధి చెప్పాయి. 2024 ప్రజల తీర్పు భారత రాజకీయరంగాన్ని తిరిగి సంచలనశీలంగా మార్చింది. పదేళ్ల ఏకపక్ష పాలన స్థానంలో తిరిగి సంకీర్ణ రాజకీయాలను ప్రవేశపెట్టింది. జాతీయ రంగస్థలం మీద తెలుగువారి ప్రమేయానికి పట్టం కట్టింది.

భారతీయ జనతాపార్టీకి మెజారిటీ బహుదూరంలోనే నిలిచిపోయింది. ఎన్‌డీఏలోని భాగస్వామ్యపక్షాల సహకారంతో మాత్రమే తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించి సాగనంపారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి కనీవినీ ఎరుగని ఘనవిజయం సాధించింది. కేంద్రంలోని కొత్త ప్రభుత్వంలో తెలుగుదేశం, ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషించనున్నారు. తెలంగాణలో అధికార కాంగ్రెస్‌కు నిరుత్సాహకరమైన ఫలితాలు వచ్చాయి. గత లోక్‌సభలో నాలుగు స్థానాలు పొందిన తెలంగాణ బీజేపీ తన బలాన్ని రెట్టింపు చేసుకుంది. గత సభలో మూడు స్థానాల బలమే ఉన్నప్పటికీ, ఇటీవల రాష్ట్రంలో అధికారం పొందినందున, మెరుగైన ఫలితాలు సాధించవలసిన కాంగ్రెస్ తన సంఖ్యను ఎనిమిదికి మించి పెంచుకోలేకపోయింది.

వైసీపీ ప్రభుత్వం ఘోరపరాజయం పూర్తిగా స్వయంకృతం. ప్రత్యర్థులు ఎన్నికల ప్రచారంలో ఏకరువు పెట్టిన జగన్ ప్రభుత్వ దుర్మార్గాలకంటే, ప్రజల అనుభవంలోకి వచ్చినవి కొన్ని రెట్లు ఎక్కువ అని ఈ ఫలితాలు చెబుతున్నాయి. వైసీపీ ని అనేక జిల్లాలనుంచి ఏకమొత్తంగానూ తుడిచిపెట్టారంటే, దుష్పరిపాలన తీవ్రత ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు. రెండంకెల సంఖ్యకు కూడా చేరుకోలేక కునారిల్లుతూ, ప్రతిపక్ష స్థాయి కూడా దక్కనంత స్వల్పమైన ఉనికి మిగిలిన ఆ పార్టీ తన దుస్థితికి కారణాలను సమీక్షించుకుని సుదీర్ఘ కాలం నిరీక్షించవలసిందే.

కూటమి 21 లోక్‌సభ స్థానాలను సాధించగా, అందులో తెలుగుదేశం సొంతంగా 16 స్థానాలు సంపాదించింది. కేంద్రంలో మెజారిటీ కొరవడిన బీజేపీకి టీడీపీ ఇప్పుడు అత్యంత అవసరమైన, కీలకమయిన భాగస్వామి. బీజేపీ తరువాత అత్యధిక స్థానాలు సాధించిన ఎన్‌డీఏ భాగస్వామి తెలుగుదేశమే. గత రెండు పదవీకాలాల్లో కూడా పేరుకు ఎన్‌డీఏ ప్రభుత్వమే అయినా, తనకు సొంతంగా మెజారిటీ ఉన్నందున నామమాత్రపు సంకీర్ణంగా మాత్రమే వ్యవహరించిన బీజేపీ, ఈసారి అనివార్యంగా భాగస్వామిక రాజకీయాలను అంగీకరించవలసి వస్తుంది. తెలుగుదేశంపార్టీకి, బిహార్‌కు చెందిన జనతాదళ్ యునైటెడ్‌కు వాస్తవ అర్థంలో తగినప్రాధాన్యం విధిగా ఇవ్వవలసి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి విషయంలో అలక్ష్యం చూపుతున్నందుకు, బీజేపీ ఇతర విధానాలపై నిరసనగానూ గతంలో ఎన్‌డీఏ ప్రభుత్వం నుంచి వెలుపలికి వచ్చిన తెలుగుదేశం పార్టీకి, ప్రస్తుత విజయాలు మంచి సానుకూలతను సమకూర్చాయి. రాజధాని, పోలవరం వంటి అభివృద్ధి అంశాల మీద కేంద్రం నుంచి తగిన స్పందనను రాబట్టగలిగే శక్తి టీడీపీకి ఇప్పుడున్నది. చంద్రబాబు నాయుడుకు ఉన్న అపారమైన అనుభవం, కార్యదక్షత వల్ల జాతీయ రంగంలో కూడా ఆయన క్రియాశీల బాధ్యతలు నిర్వహించగలరని, బీజేపీ ప్రభుత్వం దూకుడుకు కళ్లెం వేయగలిగేది కూడా చంద్రబాబేనని ఆశాభావాలు వ్యక్తమవుతున్నాయి.

బీజేపీ ఎనిమిది విజయాలను, బీఆరఎస్ సున్నా స్కోర్‌తో కలిపిచూస్తేనే తెలంగాణ ఫలితాలు అర్థమవుతాయి. గత ఏడాది చివరలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో పరాజిత బీఆరఎస్‌కు వచ్చిన సుమారు 37 శాతం ఓట్లు పార్లమెంటు ఎన్నికలలో ఎవరికి మళ్లుతాయన్న చర్చ జరుగుతూ వచ్చింది. గణనీయభాగం బీజేపీకి పోయినట్టు అర్థమవుతోంది. కేంద్రంలో మహాబలంతో బీజేపీ ప్రభుత్వం ఉండి ఉంటే, ఈ గెలుపులు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇబ్బందులు కలిగించి ఉండేవి. ఇప్పుడు, పరిమిత బలం కలిగిన కేంద్రమే ఉంటుంది కాబట్టి, తక్షణ ప్రమాదం లేదు కానీ, పరిస్థితిని మెరుగుపరుచుకోకపోతే కాంగ్రెస్‌కు, బీఆరఎస్‌కు కూడా ఇబ్బందులే ఎదురవుతాయి.



తెలుగు రాష్ట్రాల పరిణామాలకు మించిన ప్రాధాన్యం కలిగినవి, దేశరాజకీయాల గతినే మార్చగలిగేవి పదిహేడో లోక్‌సభ ఎన్నికల ఫలితాలు. తెలంగాణలో బీజేపీ, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించాయి కానీ, జాతీయస్థాయిలో బీజేపీకి తీవ్రమైన ఎదురుదెబ్బలు తగిలాయి. ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలలో ఆ పార్టీ కొత్తగా అధికారంలోకి రాగలుగుతోంది, మధ్యప్రదేశ్, గుజరాత్, ఒడిశా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలోనూ ఘనవిజయాలు సాధించింది. కేరళ వంటి రాష్ట్రంలో ఒక స్థానం గెలవగలిగింది. ఈ విజయాలన్నిటి కంటె, మెజారిటీ ఎదురైన కొరతే బీజేపీకి అతి పెద్ద నష్టం. గత లోక్‌సభలో 303 స్థానాల బలమున్న బీజేపీ, కొత్త లోక్‌సభలో 240 దరిదాపుల్లో సంతృప్తిపడవలసి వచ్చింది. మైనారిటీ ప్రభుత్వాన్ని నడపడం బీజేపీకి కొత్త కాదు. 1999 ఎన్నికలలో బీజేపీ 182 స్థానాలు మాత్రమే గెలుచుకుంది. అయినా మిత్రపక్షాలతో కలిసి ఒకటో ఎన్‌డీఏ ప్రభుత్వం నడిపింది. కానీ, 2014లో 282, 2019లో 303 స్థానాలను గెలుచుకుని సంకీర్ణ ప్రభుత్వాల పేరుతో తన సొంత ప్రభుత్వాలనే నడిపింది. ఈ సారి, సొంతంగా 370 స్థానాలు గెలవాలని, మిత్రులతో కలసి 400 గెలవాలని ఆశించింది. అవి కేవలం సంఖ్యలు కావు. మూడింట రెండు స్థానాల మెజారిటీ కోసం 370, కాంగ్రెస్ 1984 రికార్డును అధిగమించడం కోసం 400 అంకెలను ఎంచుకున్నారు. అధిక మెజారిటీ కోరుకున్నది రాజ్యాంగ సవరణలకు వెసులుబాటు కోసమే కావచ్చు. ప్రతిపక్ష 'ఇండియా' కూటమికి అదే ఆయుధంగా మారింది. రాజ్యాంగాన్ని మార్చబోతున్నారని, రాజ్యాంగం అట్టడుగు వర్గాలకు కల్పించిన ప్రత్యేక రక్షణలను తొలగించబోతున్నారని ప్రతిపక్షం చేసిన ఆరోపణ ఓటర్ల మీద తీవ్రంగా ప్రభావం చూపినట్టు, సామాజికవర్గాల వారీ ఓటింగ్ శాతాలు సూచిస్తున్నాయి.

పదిహేనేళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీ తన బలాన్ని దాదాపు రెట్టింపు చేసుకోగలగడానికి ఆ పార్టీ మిత్రపక్షాలతో చూపించిన సర్దుబాటు వైఖరి, రాహుల్ జోడో యాత్రలు, విస్పష్టమైన విధానాలతో వైఖరుల రూపకల్పన ముఖ్యమైన కారణాలు. బీజేపీ విస్తరణను అడ్డుకోగలిగిన మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రేలను ప్రధానంగా చెప్పుకోవాలి. ప్రతిపక్ష పార్టీలను, మాజీ మిత్రపక్షాలను చీలికల ద్వారా బలహీనపరచాలనే ఆలోచనను ప్రజలు సమ్మతించరని మహారాష్ట్ర నిరూపించింది. ద్రవిడ వాదానికి తాను పెట్టనికోటనని తమిళనాడు మరోసారి నిరూపించుకుంది. దేశంలోని ఈ నాయక బాహుళ్యం ఎక్కడికక్కడ ఆత్మరక్షణ చేసుకోవడంతో పాటు, అవాంఛనీయమైన అధిక మెజారిటీలను నిరోధించగలిగింది. పాపం, నవీన్ పట్నాయక్ బీజేపీని సొంతంగా ఢీకొని, నష్టపోయారు.

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటికి, బీజేపీ ఘనవిజయమే ఖాయమన్న అభిప్రాయం దేశంలో నెలకొని ఉన్నది. అధికారపక్షం తగిన రాజకీయనినాదాలతో సర్వసన్నద్ధంగా ఉన్నట్టు కనిపించింది. మొదటి రెండు దశల ప్రచారంలో సాధారణ అంశాలే వినిపించగా, మూడోదశనుంచి ప్రధాని మాటలో తీవ్రత, విభజనవాదం పెరిగాయి. ప్రధానిహోదాను కూడా ఖాతరు చేయకుండా, ఊహించని రీతిలో నరేంద్రమోదీ మాట్లాడసాగారు. ఆయన అట్లా మాట్లాడడానికి, ఓటర్లలో కనిపిస్తున్న అనాసక్తి కారణమన్న విశ్లేషణలు మొదలయ్యాయి. తక్కిన అన్నిదశలలోను, చివరి రోజుతో సహా, నరేంద్రమోదీ వివాదాస్పదమైన అంశాలే మాట్లాడుతూ వచ్చారు. మోదీ రాజ్యాంగాన్ని మార్చాలనుకుంటున్నారని ఇండియా కూటమి, కాంగ్రెస్ కూటమి బీసీ, ఎస్సీల రిజర్వేషన్లు తగ్గించి ముస్లిములను ఇవ్వాలనుకుంటున్నదని మోదీ పరస్పర ఆరోపణలు సంధించుకున్నారు. మోదీ విభజన వాదానికి పెద్దగా ఆమోదం లభించలేదని ఫలితాలు సూచిస్తున్నాయి. అంతేకాదు, రామమందిర ప్రతిష్ఠను, రాజకీయాలను ప్రజలు వేరువేరుగానే పరిగణించారని తెలుస్తోంది. అయోధ్య (ఫైజాబాద్) స్థానంలో బీజేపీ ఓడిపోయిందంటే అర్థం ఏమిటి?

ఉమ్మడి పౌరస్మృతి, రాజ్యాంగం నుంచి సెక్యులర్ పదం తొలగింపు, ఒకే దేశం—ఒకే ఎన్నిక, నియోజకవర్గాల పునర్విభజన, జీఎస్టీ పరిధిలోకి పెట్రోఉత్పత్తులు వంటి అనేక అంశాలు బీజేపీ ఎజెండాలో ఉన్నాయి. ఈ అంశాలపై ప్రతిపక్షాలకు, ప్రాంతీయ పార్టీలకు భిన్నాభిప్రాయాలు, సొంత ప్రతిపాదనలు ఉన్నాయి. వీటికి సొంతంగా అధిక మెజారిటీ కావాలి, రాష్ట్రాలలో కూడా సొంతప్రభుత్వాలు ఉండాలి. ప్రాంతీయ పార్టీలను సాధ్యమైనంతగా అప్రధానం, బలహీనం చేయాలన్నది మోదీ నాయకత్వంలోని బీజేపీ ఆశయం. తమ ప్రభుత్వాలు ఉన్నచోట తప్ప, ఇతర ప్రభుత్వాలు ఉన్న చోట, ముఖ్యంగా ప్రాంతీయపార్టీలు ఉన్న ప్రభుత్వాలు ఉన్నచోట నిధుల పంపకంలో గానీ, గవర్నర్ల జోక్యంతో కానీ ఇబ్బందులు కల్పించడం గత పదేళ్లుగా చూస్తూ ఉన్నదే. అయితే, అనుకున్నంత బలం సమకూరదేమోనన్న భయం ఏ మూలో ఉండడంతో బీజేపీ ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయపార్టీలతో కూటమిలోకి వచ్చింది.

ఎవరిమీదా ఆధారపడనక్కరలేని స్థితిలో, కేంద్రప్రభుత్వ దర్యాప్తు ఏజెన్సీలను ప్రతిపక్షాల మీద ప్రయోగించడానికి, రాజకీయనేతలను జైళ్లలో పెట్టడానికి బీజేపీ ప్రభుత్వానికి వెసులుబాటు లభించింది. రాష్ట్రాల అధికారాలను కుదించే అనేక నిర్ణయాలను కూడా గత పదేళ్లలో యథేచ్ఛగా తీసుకోగలిగారు. సంకీర్ణ ప్రభుత్వాలను నడిపేవారు ఏకాభిప్రాయసాధనలో నిమగ్నం కావలసి ఉంటుంది. అందుకు వాజపేయి, మన్మోహన్ సింగ్‌కు ఉన్నటువంటి మృదు స్వభావం అవసరం. నరేంద్రమోదీ తానే మూడోసారి ప్రధాని కాదలచుకున్నట్టు, మంగళవారం సాయంత్రం ఢిల్లీలో పార్టీ కార్యక్రమంలో ఇచ్చిన సందేశం సూచిస్తోంది. ప్రస్తుత విజయాన్ని ఎన్డీఏ విజయంగానే చెబుతున్నారు, రాబోయే ప్రభుత్వాన్ని ఎన్‌డీఏ ప్రభుత్వంగానే సంబోధించారు. అవినీతిపై చండశాసనంలో తగ్గేదే లేదని, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో ముందుకే వెడతామని ఆయన గట్టిగా చెప్పారు. 2019 నాటి సంబరాలతో పోల్చినప్పుడు, ఇప్పటి పార్టీ కార్యక్రమం నీరసంగానే కనిపించింది.

లోక్‌సభ ఫలితాలు మోదీ పరాజయాన్నే సూచిస్తున్నాయని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అన్నారు. బీజేపీ ఎన్నికల ప్రచారం అంతా మోదీ వ్యక్తి ప్రతిష్ఠచుట్టూ జరిగినందున, మెజారిటీ పొందలేకపోవడం మోదీ వ్యక్తిగత అపజయంగా పరిగణించడంలో తప్పేమీ లేదు. మోదీ, అమిత్ షా ఇద్దరే మొత్తం పరిపాలనాచక్రాన్ని, రాజకీయచక్రాన్ని ఇంతకాలం తిప్పుతూ వచ్చినందున, సంప్రదింపులు, సమన్వయం అవసరమైన నూతన ప్రభుత్వాన్ని వారు సౌకర్యంగా నిర్వహించగలరా అన్న అనుమానం రావడం సహజం. తాను తప్పుకుంటానని మోదీ పార్టీ ముఖ్యుల ముందు ప్రస్తావించారేమో తెలియదు కానీ, ప్రస్తుతానికి పాత నాయకద్వయమే అగ్రపీఠాలపై కొనసాగుతారనిపిస్తోంది.

ఇండియా కూటమి నుంచి చంద్రబాబు నాయుడుకు, నితిశ్ కుమార్‌కు సూచనలు వెళ్లాయని చెబుతున్నారు కానీ, వారు అందుకు అంగీకరించే అవకాశం లేదు. ఈ తరుణంలో వారు తమ భాగస్వాములను మార్చుకోవడం నైతికం కాదు. కాకపోతే, ప్రజాస్వామిక సంప్రదాయాలను అనుసరించేట్టు, విభేదించేవారితోనూ విపక్షాలతోనూ వేధింపు ధోరణిలో వ్యవహరించకుండా బీజేపీని మిత్రపక్షాలు కట్టడి చేయగలిగితే బాగుండునని ప్రజాస్వామికవాదులు ఆశిస్తున్నారు.

ఈ ఎన్నికలు నిరూపించిన మరొక ముఖ్యమైన అంశం, మతం పేరుతో, జాతీయత పేరుతో ఎంతటి ఉద్వేగాలను వ్యాపింపజేసినా, అవి దైనందిన జీవన సమస్యల నుంచి ప్రజలను ఎంతోకాలం దృష్టి మళ్లించలేవు. ఈ ఎన్నికలఫలితాలు గ్రామీణ భారతంలోని సంక్షోభపరిస్థితులను సూచిస్తున్నాయని, ప్రజలు స్పష్టంగా ఒక సంకేతం పంపించారని విశ్లేషకులు చెబుతున్నారు.

ప్రజాప్రతినిధుల అరాచక హింసోన్మాదాన్ని, అవినీతిని ఓటు ఆయుధంతో తిప్పి కొట్టిన ఆంధ్రప్రదేశ్ ప్రజలు, తమ కొత్త ప్రభుత్వం ద్వారా విభజనానంతర సమస్యల పరిష్కరించుకుంటారని, అన్ని హంగుల రాజధానితో సహా అభివృద్ధి ఆకాంక్షలన్నిటిని సాధించుకుంటారని ఆశిద్దాం. ●

బాబు నాయకత్వానికి, కూటమి దక్షతకు పట్టం

చంద్రబాబు పాలనలో 2014–19 మధ్య అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాలు లబ్ధిపొందాయి. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం సమపాళ్లలో జరిగింది. ప్రజాస్వామ్యయుతంగా పాలన నడిచింది. 2019–24 మధ్య జగన్ పాలన చంద్రబాబు పాలనకు పూర్తి విరుద్ధంగా నడిచింది. ఆ తేడాను ప్రజలు అనుభవపూర్వకంగా అర్థం చేసుకున్నారు. జగన్‌ను గెలిపించి మోసపోయామని ప్రజలు బాధపడుతున్న సమయంలో అక్రమ కేసులతో చంద్రబాబును 53 రోజులు జైల్లో నిర్బంధించారు. భువనేశ్వరిని శాసనసభలో అవమానపరచడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. లోకేష్ ప్రజాగళాన్ని అడ్డుకోవడం, పవన్‌కళ్యాణ్ వ్యక్తిత్వంపై దాడి చేయడం ప్రజలకు కోపాగ్ని రగిల్చింది. అంతిమ నిర్ణేతలు ప్రజలేగాని నిర్బంధాలు, మద్యం పీపాలు కాదని ఈ ఎన్నికలు రుజువు చేశాయి.

ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఇది అతిపెద్ద ప్రజా తీర్పు. జగన్‌కు ప్రతిపక్ష హోదాను కూడా ప్రజలు ఇవ్వలేదు. విధ్వంసం నుండి రాష్ట్రాన్ని చంద్రబాబు పాలన మాత్రమే గట్టెక్కించగలదని ప్రజలు భావించి ఇచ్చిన తీర్పు ఇది. మోసపోయిన పేదలు ఇచ్చిన తీర్పు. భవిత కోసం యువత ఇచ్చిన తీర్పు. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఇచ్చిన తీర్పు. తమ ఆస్తులు, ప్రాణాలు కాపాడుకోవడానికి సకల జనులు ఇచ్చిన తీర్పు. ప్రజాస్వామ్య పరిరక్షణకు మేధావులు ఇచ్చిన తీర్పు. మోదీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ నాయకత్వాలకు ప్రజలు పట్టం కట్టిన తీర్పు.

ఈ అధికారం చంద్రబాబుకు పూలబాట కాదు. రూ. 13 లక్షల కోట్లు అప్పుతో ఏడాదికి రూ.50 వేల కోట్ల వడ్డీ, అసలు వాయిదాల చెల్లింపు భారం మోయాల్సి వుంది. వివిధ వర్గాలకు జగన్ పెట్టిన బకాయిలు రూ.2 లక్షల కోట్ల చెల్లింపులు చేయాల్సి వుంది. మేనిఫెస్టో హామీలు అమలు చేయాలి. పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానం చేయాల్సి వుంది. అమరావతి నిర్మాణం చేసి ఉద్యోగాలు, సంపద సృష్టి చేయాల్సి ఉంది. నీలి మీడియా, జగన్ మాఫియా దుష్ప్రచారాలు, దాడులు ఎదుర్కోవాల్సి వుంటుంది. ఈ విజయంతో కూటమి శ్రేణులు నమ్రత పెంచుకుని ప్రజాభిమానాన్ని మరింత పెంచుకోవాలి.



2004లో చంద్రబాబు ఓడిపోకుండా వుంటే నేడు ప్రతి జిల్లా కేంద్రం మరో సైబరాబాద్ అయి వుండేది. 2019లో ఓడిపోకుండా వుంటే నేటికి 175 నియోజకవర్గ కేంద్రాలు ఉపాధి కల్పనా కేంద్రాలుగా అభివృద్ధి అయి వుండేవి. రాష్ట్రానికి జగన్ విధ్వంసం వల్ల కలిగిన నష్టాన్ని అధిగమించాలి. అందుకు చంద్రన్న నాయకత్వమే తగినదని ప్రజలు నిర్ణయించారు. అందుకే, క్లాసు, మాసు ఒక్కటై బందిపోట్ల ముఠాను చిత్తుచిత్తుగా ఓడించాయి. జగన్ అండ్ కో ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపాడు. విషపూరిత మద్యం పోసి 35 లక్షల మంది పేదల ఆరోగ్యాలను పాడు చేశాడు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, అగ్రవర్ణ పేదల అసైన్‌మెంట్ భూములు 10 లక్షల ఎకరాలు కొల్లగొట్టారు. లక్ష కోట్ల సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించాడు. పంచాయతీలు, మున్సిపాలిటీల నిధులు దారిమళ్లించి స్థానిక పాలనను నిర్వీర్యం చేశారు. పోలవరాన్ని గండికొట్టి కరువుకోరలకు ప్రజల్ని బలిపెట్టాడు. విశాఖ భూ కబ్జాల కోసం అమరావతిపై నిందలు మోపి ఉద్యోగాలు, సంపద సృష్టించే రాజధాని లేకుండా చేశాడు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం మాఫియాగా మారి రూ.10 లక్షల కోట్లు విలువ గల ప్రకృతి వనరుల్ని, ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టారు. ప్రయివేట్ ఆస్తుల్ని, భూముల్ని కబ్జా చేయడానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారు. ప్రశ్నించిన పౌరుల్ని, మీడియాను, మేధావుల్ని, ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెట్టి జైళ్లలో తోయించాడు. చిన్నాన్న హంతకుల్ని కూడా కాపాడే దుర్మార్గ స్థితికి దిగజారాడు. తన నేరాలు, ఘోరాల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి కుల, మత, ప్రాంతీయ విద్వేషాల్ని రెచ్చగొట్టాడు. పదిచ్చి వంద గుంజుకొన్న వైనాన్ని పేదలు అర్థం చేసుకున్నారు. తన స్వార్థ రాజకీయం కోసం 30 మందికి పైగా పింఛన్‌దారుల ప్రాణాలు పోగొట్టి శవ రాజకీయం చేశాడు. గులకరాయి దాడి కథ నడిపి ఓ బీసీ బిడ్డను 45 రోజులు జైలుపాలు చేశాడు. కోడికత్తి డ్రామాతో దళిత యువకుణ్ణి ఐదేళ్ళు జైలుపాలు చేశాడు. పేదల్ని ఇలా కాల్చుకు తిని పేదల మనిషిగా కపట ప్రేమ ఒలకబోశాడు. పేదల ద్రోహి జగన్ అని, పేదల పెన్నిధి చంద్రన్న అని గుర్తించి వైకాపాకు పేదలు తగిన శాస్తి చేశారు. అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాలు కూటమికి అఖండ విజయం చేకూర్చాయి. రాష్ట్ర చరిత్రలో ప్రతిపక్ష నాయకత్వ హోదా కోల్పోయింది జగన్ ఒక్కడే.

– గురజాల మాల్యాద్రి
టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి

మోదీ మ్యాజిక్ ఏమయింది?

'రాసిన అక్షరం కన్నా ఉపన్యాసాలే జనాన్ని ప్రభావితం చేస్తాయని నాకు తెలుసు. మహా మహా రచయితలు సాధించలేని మార్పు ఈ భూమిపై గొప్ప వక్తలే సాధించారు' అని జర్మనీ నియంత హిట్లర్ తన ఆత్మకథ 'మెయిన్ కాంఫ్' (ఆంగ్లంలో 'మై [illegible]ల్') ముందుమాటలో రాశారు. కాని నేతలు ఎంత గొప్ప వక్తలైనా వారి మాటల్లో నిజాయితీ లేకపోతే, రోజుకో రకంగా మాట్లాడితే, మాట్లాడిన మాటల్లో అబద్ధాలున్నాయని తెలిస్తే ప్రజలు ఆ మాటల్ని విశ్వసించరని ఎవరికి ఎప్పుడు ఎలా బుద్ధి చెప్పాలో వారికి బాగా తెలుసని మంగళవారం నాడు వెల్లడైన 18వ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఈ ఫలితాలను సువర్ణ ఘట్టంగా భావించవచ్చు.

ఒక దశాబ్ద కాలం (2014–24)లో దేశంలో అన్ని వ్యవస్థలపై పట్టు సాధించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ తానేమి చేసినా ప్రజలు హర్షిస్తారని, కేవలం తన ప్రచారంతోనే వారు మైమరిచిపోయి బీజేపీకి పట్టం కడతారని ఆశించినట్లు అర్థమవుతోంది. ఈ ఏడాది దేశ వ్యాప్తంగా ఆయన దాదాపు 200 ఎన్నికల సభల్లో ప్రసంగించారు. వివిధ భాషల్లో కనీసం 50 టీవీ ఛానెల్స్‌కు ఇంటర్వ్యూలు ఇచ్చారు. ఎన్నికలు లేనప్పుడు కూడా ఆయన నెలకు కనీసం 20 ప్రసంగాలు చేశారు. టీవీ ఛానెల్స్, సోషల్ మీడియా యుగం కనుక తన హావభావాలతోనూ, ధ్యానముద్రలతోనూ కూడా జనాన్ని ఆయన ప్రభావితం చేయాలనుకున్నారు. తన పేరును తానే వందలసార్లు ఉచ్చరించారు. బీజేపీకి స్టార్ క్యాంపెయినర్లు ఎంతో మంది ఉన్నప్పటికీ మోదీయే అసలైన స్టార్ క్యాంపెయినర్‌గా వ్యవహరించారు. నూతన పార్లమెంట్ భవనం ప్రారంభం నుంచి రాముడి ప్రాణప్రతిష్ఠ వరకు తానొక్కడే అన్నట్లుగా వ్యవహరించారు. పదే పదే ఒకే మాట చెబితే జనం నమ్ముతారేమోనని భావించి చార్ సౌ పార్ (400కు పైగా) సీట్లు సాధిస్తామని చెప్పుకున్నారు. కాంగ్రెస్ ఈ సారి 50 సీట్లు కూడా దాటదని చెప్పారు. తానేది చెబితే జనం అది నమ్ముతారని పరిపూర్ణంగా విశ్వసించిన మోదీ ప్రతిపక్షాలు ప్రజల వనరులను ముస్లింలకు పంచిపెడతారని చెప్పేందుకు కూడా వెనుకాడలేదు. మహాత్ముడిపై రిచర్డ్ అటెన్‌బరో సినిమా తీయకముందు గాంధీ ఎవరో లోకానికి తెలియదని చెప్పేందుకు కూడా ఆయన తెగించారు!

రోజురోజుకూ ఒక వ్యక్తి కేంద్రీకృత వ్యవస్థగా మారిన భారతీయ జనతా పార్టీకి మోదీ తిరుగులేని నాయకుడే కావచ్చు, ఆయన నాయకత్వానికి ఆయనే ముగ్ధుడై తనది కారణ జన్మ అని, దేవుడే తనను పంపించాడని చెప్పుకున్నారు. పూరీ జగన్నాథుడే మోదీ భక్తుడని బీజేపీ అధికార ప్రతినిధి ఒకరు వాక్రుచ్చారు. మోదీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ నిర్మాణపరంగా ఎంతో ఎదిగిపోయిందని, దానికి ఆరఎసఎస్ వంటి సంస్థ అవసరం ఇక ఏ మాత్రం లేదని భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డాయే ప్రకటించారు. గంటకు పైగా ఇంటర్వ్యూలు చేయడం తప్ప ప్రజల మనసుల్లో ఉన్న ప్రశ్నలను లేవనెత్తాలని జర్నలిస్టుల రూపంలో వచ్చిన టీవీ ప్రతినిధులు కూడా అనుకోలేదు. ఏమైతేనేం దాదాపు 80 రోజులుగా జరిగిన ఎన్నికల ఘట్టంలో ఎన్నో నాటకీయ దృశ్యాలు, భావోద్వేగ ప్రసంగాలు, ఉత్కంఠభరితమైన సన్నివేశాలు చూసే అవకాశం కలిగింది. అంతిమంగా ఎగ్జిట్ పోల్స్ నిర్వహించిన దాదాపు డజన్ సంస్థలు ఎన్డీఏకు 350కి పైగా స్థానాలు లభిస్తాయని, మోదీ అన్నట్లుగా 400 దాటినా ఆశ్చర్యపోనక్కర్లేదని ప్రకటించడంతో ఈ దేశంలో మీడియా సంస్థల ధైర్యం ఎంత దిగజారిపోయిందో, ఎందుకు వారు భయోత్పాతానికి గురయ్యారో అర్థం అవుతుంది. కేవలం షేర్ మార్కెట్ పతనం కాకుండా ఉండేందుకే వారు అలా చేశారా అన్న అనుమానాలూ లేకపోలేదు.

నిజానికి మోదీని ఢీకొనడం అంత సులభం కాదని, ఆయన ఏ విధంగానైనా తాను అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని అనుకున్నవారే ఎక్కువగా ఉన్నారు. చండీగఢ్‌లో మేయర్ ఎన్నికల్లో బ్యాలట్ పేపర్లలో మార్పులు చేయడం, సూరత్‌లో కాంగ్రెస్ అభ్యర్థి పేరును ప్రతిపాదించినవారు రిటర్నింగ్ అధికారి వద్దకు రాలేకపోవడం, ఇండోర్‌లో నామినేషన్ వేసిన కాంగ్రెస్ అభ్యర్థి చివరి నిమిషంలో నామినేషన్ ఉపసంహరించుకోవడం, ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ఇద్దరు ముఖ్యమంత్రులు అరెస్టు కావడం వంటి ఘట్టాల తర్వాత ఇక మోదీ ఘన విజయాన్ని ఎవరు ఆపగలరులే అని చాలా మంది భావించారు. ఈడీ, సిబిఐ వంటి సంస్థలు సృష్టించిన భయోత్పాతం అంతా ఇంతా కాదు. పార్లమెంట్‌లో చర్చలు లేకుండా, ప్రతిపక్షాలు లేకుండా బిల్లులు ఆమోదించడంతో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలైందనిపించింది. ఎన్నికల బాండ్లపై సుప్రీం తీర్పుతో బీజేపీ అక్రమ నిధుల వసూళ్ల గురించి జనానికి తెలిసినా పెద్దగా పట్టించుకోరేమో అనిపించింది. కాని ఆశ్చర్యకరంగా ఎన్నికల ఫలితాలను చూస్తే మోదీ మాయాజాలం చాలా మటుకు మాయమైపోయినట్లు అర్థమవుతోంది.



■ ఎ. కృష్ణారావు
ఇండియాగేట్

నిజానికి ఈ ఎన్నికల్లో ప్రతిపక్షాలు అవసరమైనంత సంఘటితంగా పనిచేయలేదు. ఇండియా కూటమి ఏర్పాటైన కొద్ది రోజుల్లోనే ఆ పార్టీలో సీనియర్ నాయకుడు నితీశ్ కుమార్ ప్లేటు ఫిరాయించి మరోసారి బీజేపీతో చేతులు కలిపారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్‌లో ఇండియా కూటమి సభ్యులకు తగినన్ని సీట్లు ఇచ్చేది లేదని చెప్పేశారు. పంజాబ్‌లో కూడా కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేయాల్సి వచ్చింది. కాంగ్రెస్ ఖాతాలను స్తంభింపచేయడంతో ఆ సంస్థ ఆర్థికంగా బలహీనపడింది. మధ్యప్రదేశ్, హర్యానాలాంటి చోట్ల బలమైన కాంగ్రెస్ నేతల్ని బీజేపీ తన వైపునకు తిప్పుకుంది. పశ్చిమ బెంగాల్‌లో ప్రతిపక్ష పార్టీలను నిలువునా చీల్చారు. ఎన్నో బలహీనతలు, సమస్యలు, వనరుల లోపాల మధ్య కొట్టుమిట్టాడుతూ ప్రతిపక్షాలు ప్రచారాన్ని నిర్వహించాయి. మోదీ, ఆయన దళం చేసిన భారీ ప్రచారం ముందు ప్రతిపక్షాల ప్రచారం వెలవెలబోయినట్లు కనిపించింది. అయినప్పటికీ ఇవాళ బీజేపీ గత రెండు ఎన్నికల్లో మాదిరి మెజారిటీ సీట్లు సాధించలేకపోవడం, ఇండియా కూటమికీ, ఎన్డీఏకు మధ్య సీట్ల వ్యత్యాసం బాగా తగ్గిపోవడం మోదీ ఏకఛత్రాధిపత్యాన్ని జనం కోరుకోవడం లేదని అనుకోవడానికి ఆస్కారం కలిగిస్తుంది.



నిజానికి బీజేపీ నుంచి గెలిచిన వారిలో ఒరిజినల్ బీజేపీ నేతలకన్నా బయటి పార్టీల నుంచి వచ్చిన వారు చెప్పుకోదగ్గ సంఖ్యలోనే ఉన్నారు. మోదీ మూలంగానే బీజేపీకి ప్రాభవం ఏర్పడిందని చెప్పడానికి వీల్లేదు. 2014లో కొన్ని సామాజిక, చారిత్రక, ఆర్థిక కారణాల వల్ల బీజేపీకి ప్రజలు పట్టం కట్టారు. పుల్వామా, బాలాకోట్ సంఘటనలు జరగకపోతే 2019లో బీజేపీకి మెజారిటీ వచ్చేది కాదేమో? కేవలం మోదీ పేరును మార్మోగిస్తే సరిపోదని 2024లో తేలిపోయింది.

ఉత్తరప్రదేశ్ లాంటి బీజేపీ కంచుకోటలో సగానికి సగం సీట్లు కోల్పోవడం, అయోధ్య భాగంగా ఉన్న ఫైజాబాద్‌లోనే బీజేపీ అభ్యర్థి ఓడిపోవడం దేనికి సంకేతం? గతంలో కూడా బాబ్రీ మసీదు కూల్చివేత తర్వాత జరిగిన నాలుగు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ పరాజయం పాలైంది. అయోధ్యలో నాడు కూడా బీజేపీ అభ్యర్థి ఓటమి పాలయ్యారు. ఇప్పుడు రామమందిర నిర్మాణం తర్వాత కూడా యూపీలో బీజేపీ ప్రాభవం తగ్గిపోవడం ఏ సంకేతాలు పంపిస్తున్నాయి? రామమందిర నిర్మాణం కల్పించిన భావోద్వేగాలు పొంగే కాని, వాపు కాదని, ఈ దేశంలో మతాన్ని రాజకీయాలతో సమ్మిళితం చేయడాన్ని రాజ్యాన్ని ప్రజలు విశ్వసించడం లేదని అనుకోవాలా? లేక ప్రధానమంత్రి నరేంద్రమోదీ మతాన్ని తన స్వంత రాజకీయాలకు ఉపయోగించుకోవడాన్ని జనం హర్షించడం లేదని భావించాలా? నిజానికి మోదీ వన్ మాన్ షోను కొందరు ఆరఎసఎస్ నేతలే హర్షించలేదు. ఈ ఎన్నికల్లో మోదీకి సంపూర్ణ మెజారిటీ రాకపోతేనే మంచిదని, వస్తే తమను కూడా లెక్కచేయరని అనుకున్న ఆరఎసఎస్ పెద్దలు కూడా ఉన్నారు. ఎందుకో నాగపూర్ కూడా ఈ సారి అన్యమనస్కంగానే వ్యవహరించింది. ఆరఎసఎస్ పూర్తిగా బీజేపీని వదిలేస్తే ఈ 240 సీట్లు కూడా వచ్చేవి కావని అనుకునేవారు ఉన్నారు.

నిజానికి బీజేపీ నుంచి గెలిచిన వారిలో ఒరిజినల్ బీజేపీ నేతలకన్నా బయటి పార్టీ నుంచి వచ్చిన వారు చెప్పుకోదగ్గ సంఖ్యలోనే ఉన్నారు. ఉదాహరణకు తెలంగాణలో బీజేపీనుంచి గెలిచిన వారిలో సగానికి పైగా ఇతర పార్టీల నుంచి వచ్చినవారే. కేరళలో సినీనటుడు సురేష్ గోపి బీజేపీ బలంతో కన్నా తన వ్యక్తిగత ఆకర్షణ ఆధారంతో గెలిచారనవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం మద్దతు లేకపోతే బీజేపీకి అసెంబ్లీలో కాని, పార్లమెంట్‌లో కాని ఒక్క సీటు కూడా వచ్చే అవకాశం లేదు. అందువల్ల మోదీ మూలంగానే బీజేపీకి ప్రాభవం ఏర్పడిందని చెప్పడానికి వీల్లేదు. 2014లో కొన్ని సామాజిక, చారిత్రక, ఆర్థిక కారణాల వల్ల భారతీయ జనతా పార్టీకి ప్రజలు పట్టం కట్టారు. పుల్వామా, బాలాకోట్ సంఘటనలు జరగకపోతే 2019లో కూడా బీజేపీకి మెజారిటీ వచ్చేది కాదని చెప్పేవారు కూడా లేకపోలేదు. 2024లో కేవలం మోదీ పేరును మార్మోగిస్తే సరిపోదని తేలిపోయింది.

ఏమైతేనేం పది సంవత్సరాల తర్వాత దేశంలో మళ్లీ సంకీర్ణ రాజకీయాలు ప్రారంభమయ్యాయి. రెండుసార్లు అఖండమైన మెజారిటీతో బీజేపీని గెలిపించినప్పటికీ మోదీ మళ్లీ దేశం సంకీర్ణ యుగంలోకి వెళ్లకుండా చేయలేకపోయారు. ఇది కూడా మంచి పరిణామమే. రాష్ట్రాల ఆకాంక్షలను విస్మరించకుండా ఉండేందుకు ఇది తోడ్పడుతుంది. నిజానికి ఈ పదేళ్ల ప్రజాస్వామికంగా, ఏకాభిప్రాయ సాధనతో పరిపాలన సాగించి ఉంటే, ప్రతిపక్షాలనూ విశ్వాసంలోకి తీసుకుని ఉంటే, అన్ని వ్యవస్థల్నీ నియంత్రణలోకి తీసుకోకుండా వాటిని పారదర్శకంగా స్వేచ్ఛగా పని చేయించి ఉంటే, ఏడాదికి కనీసం ఒక్క విలేఖరుల సమావేశమైనా నిర్వహించి అరమరికలు లేకుండా మాట్లాడి ఉంటే, ప్రతిపక్షాలను అణచివేయాలన్న ఆలోచనను వదిలిపెట్టి ఉంటే మోదీ మళ్లీ భారీ మెజారిటీతో తిరిగి వచ్చేవారేమో. ఒక బలమైన వ్యవస్థ, బలమైన భావజాలం ఉన్నప్పటికీ అవి ఒక వ్యక్తి చుట్టూ తిరిగితే విజయవంతం కాలేవని ఈ ఎన్నికలు స్పష్టం చేశాయి.

(ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి)

స్వచ్ఛమైన పర్యావరణమే గొప్ప వారసత్వ ఆస్తి!

భూమిపై ఉన్న అన్ని జీవులకు పర్యావరణం ప్రాథమిక జీవన సహాయక వ్యవస్థ. ఇది సహజ, మానవ నిర్మిత భాగాల కలయిక. సహజ భాగాలలో గాలి, నీరు, భూమి, జీవులు ఉన్నాయి. రోడ్లు, పరిశ్రమలు, భవనాలు మొదలైనవి మానవ నిర్మిత భాగాలు. సహజ వాతావరణాన్ని నాలుగు ప్రధాన భాగాలుగా విభజించవచ్చు — బయోస్ఫియర్, లిథోస్ఫియర్, హైడ్రోస్ఫియర్, అట్మాస్ఫియర్. భూమిపై పొరను లిథోస్ఫియర్ అని పిలుస్తారు. ఇది రాళ్ళు, ఖనిజాలతో చేసిన నేల పలుచని పొర. హైడ్రోస్ఫియర్ సముద్రాలు, మహాసముద్రాలు, నదులు, సరస్సులు, చెరువులు మొదలైన నీటి వనరులను కలిగి ఉంటుంది. నీటి ఆవిరి, వాయువులు, ధూళి కణాలతో కూడిన వాతావరణం భూమిని చుట్టుముట్టే గాలి పొర. మానవులు, మొక్కలు, జంతువులతో కూడిన జీవ ప్రపంచం జీవగోళాన్ని ఏర్పరుస్తుంది. పర్యావరణాన్ని తయారు చేయడంలోను, విచ్ఛిన్నం చేయడంలోనూ మానవులు భారీ పాత్ర పోషిస్తున్నారు. భూమిపై అత్యున్నత మేధోశక్తిగా, మానవులు పర్యావరణ క్షేమాన్ని చాలావరకు ప్రభావితం చేస్తారు. అన్ని జీవులపై పర్యావరణ ప్రభావం మానవులు పర్యావరణంతో వ్యవహరించే విధానానికి నేరుగా అనులోమానుపాతంలో వుంటుంది. గాలి, నీరు లేదా భూమి లేకుండా ఎలాంటి ఉనికి సాధ్యం కాదు.

భూమిపై సంచరించే అన్ని రకాల ప్రాణుల ఉనికికి పర్యావరణమే ప్రాథమిక మూలం. అయితే, నేడు పర్యావరణం విపరీతంగా దోపిడీ చేయబడుతోంది, దీని కారణంగా పర్యావరణ పరిస్థితులు రోజురోజుకు అధ్వాన్నంగా మారుతున్నాయి. గాలి, నీరు మరియు భూమి కాలుష్యం, మైనింగ్, పారిశ్రామికీకరణ, ఆధునిక పట్టణీకరణ, అటవీ నిర్మూలన, రసాయన వ్యర్థాల విడుదల వంటివి పర్యావరణం క్రమంగా క్షీణించడానికి కారణమయ్యే కొన్ని ప్రధాన కారకాలు.

పర్యావరణపు వేగవంతమైన క్షీణతను తగ్గించడానికి ప్రపంచ నాయకులు కృషి చేస్తున్నారు. అలాగే ఐక్యరాజ్యసమితి వంటి సంస్థలు పర్యావరణ సమస్యలను అరికట్టడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి, చర్యలు తీసుకోవడానికి చొరవతో ముందుకు వచ్చాయి. ఈ కార్యక్రమాల్లో కొన్ని 2019 సస్టెయినబుల్ డెవలప్మెంట్ సమ్మిట్, 2019 క్లయిమేట్ యాక్షన్ సమ్మిట్, సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ కోసం 2030 ఎజెండా, పారిస్ ఒప్పందం, ఇంకా నదుల సంరక్షణ, అటవీ పెంపకం, తీర నిర్వహణ, చిత్తడి నేల పరిరక్షణ మొదలైన అనేక ఇతర కార్యక్రమాలు చేపట్టాయి. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మొక్కుబడి కార్యక్రమాలు చేస్తున్నాయి. ప్రచార ఆర్భాటంగా పర్యావరణ దినోత్సవం రోజున కొన్ని మొక్కలు నాటుతున్నాయి. నాయకుల పర్యటనల సందర్భంగా అవి అడ్డుగా ఉంటున్నాయని అధికారులు కొన్ని చెట్లను నరికేస్తున్నారు. ఇలాంటి విధానాలకు స్వస్తి చెప్పాలి. చిత్తశుద్ధితో మొక్కలు నాటి, వాటి పోషణ భారాన్ని కూడా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో స్వీకరించాలి. కవులు, రచయితల నుండి పర్యావరణ సాహిత్యాన్ని ఆహ్వానించి, ప్రోత్సహించి పుస్తకాలుగా అచ్చేసి రేపటితరానికి అందించాలి. పర్యావరణం కేంద్రంగా పాఠ్యపుస్తకాలను రూపొందించాలి.

వన్యప్రాణులు, వివిధ జాతుల మనుగడ కోసం పర్యావరణాన్ని పరిరక్షించడం అవసరం. వాతావరణ మార్పుల వినాశకరమైన వేగంతో, కాలుష్యం — పర్యావరణం దోపిడీ ఫలితంగా, పర్యావరణానికి మరింత నష్టం జరగకుండా రక్షించే మార్గాలను కనుగొనడం మొదటి ప్రాధాన్యతగా వుండాలి. పర్యావరణాన్ని మానవ దోపిడీకి ముందున్న పూర్వ స్థితికి తీసుకురావడం చాలా ముఖ్యమైన, ఏకైక పరిష్కారం.

కొందరు తమ స్వార్థం కోసం కొండల్ని పిండి చేస్తున్నారు, చెట్లన్నీ నేల కూలుస్తున్నారు, నీటి నిల్వల్ని పీల్చేస్తున్నారు, జంతువుల్ని వేటాడి చంపుకు తింటున్నారు, పక్షుల్ని కాల్చుకు తింటున్నారు. మొత్తం పర్యావరణాన్ని దోచేసి ఆర్థిక నిల్వల్ని పెంచుకుంటున్నారు. రేపటి తరానికి అసలు పర్యావరణ పచ్చదనపు ఆనవాలు లేకుండా చేస్తున్నారు. మంచి గాలి, నీరు, భూమి, ఆహ్లాదం లేకుండా రేపటితరం ఎలా జీవించగలుగుతుంది? ఆస్తులుంటే సరిపోతుందా? పీల్చేందుకు ఆక్సిజన్ అవసరం లేదా? పర్యావరణ పరిరక్షణంతా ప్రభుత్వ బాధ్యతగానే భావించకుండా ప్రజలు కూడా తమవంతుగా కృషి చేయాల్సిన అవసరం వుంది. పచ్చని పర్యావరణాన్ని కొల్లగొట్టడం మాని, మనిషికొక మొక్కయినా నాటాలి. ఆ కోట్లాది మొక్కలు నేలపై తల ఎత్తుకు నిలబడి, మన ఆరోగ్యాన్ని అనారోగ్యం వైపునకు వాలిపోకుండా నిలబెడతాయి.

– కలిమిశ్రీ, నవ్యాంధ్ర రచయితల సంఘం

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన చిరునామా ఎడిటోపేజీ, ఆంధ్రజ్యోతి, ప్లాట్–76, అశ్వినీ లే ఔట్, హుడా హైట్స్, రోడ్ నంబరు–70, జూబ్లీహిల్స్, హైదరాబాద్–500033. మెయిల్:editpage@andhrajyothy.com

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(కే.జీ.లో)
బ్రాయిలర్ బర్డ్	154, 163, 174
చికెన్ విత్ స్కిన్	300
చికెన్ స్కిన్‌లెస్	310

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 4.50

దుర్గగుడికి ఎస్‌బీఐ బస్సు బహూకరణ



వన్‌టౌన్, జూన్ 4: దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానానికి మంగళవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 32 సీట్ల బస్సును బహూకరించింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఈ కేవీఎస్ కోటేశ్వరరావు, డీఈఈ కోటేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఎస్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ ఓం నారాయణ శర్మ, డీజీఎంలు మనీష్ కుమార్‌సింగ్, దినేష్ గులాటితో పాటు ఆర్‌ఎం, విజయవాడ బ్యాంక్ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నూతన బస్సుకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు.

ఏపీ చరిత్ర తిరగరాసిన చంద్రబాబుకు అభినందనలు

వన్‌టౌన్, జూన్ 4: ఏపీ ఎన్నికల్లో చరిత్ర తిరగరాసిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుకు నగరాల సీతామహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కోశాధికారి, అడ్వొకేట్ పిళ్లా శ్రీనివాసరావు ఒక ప్రకటనలో శుభాభినందనలు తెలియజేశారు.ఇదే సమయంలో యువ నాయకుడు, మంగళగిరి ఎమ్మెల్యేగా గెలిచిన లోకేష్, పిఠాపురం ఎమ్మెల్యేగా గెలిచిన పవన్‌కల్యాణ్, విజ యవాడ ఎంపీగా గెలిచిన కేశినేని శివనాథ్, పశ్చిమ ఎమ్మె ల్యేగా గెలిచిన సుజనా చౌదరిలకు శుభాకాంక్షలు తెలిపారు.

ధర్మపథం వేదికపై నృత్య ప్రదర్శన

వన్‌టౌన్, జూన్ 4: దుర్గగుడి ధర్మపథం వేదికపై మంగళవారం ఏ విజయలక్ష్మి ఆధ్వర్యంలోని నటరాజ నృత్యాలయ కళాకారిణులు నృత్య ప్రదర్శన చేశారు. పలు కీర్తనలకు హావ, భావ, రాగ, తాళ యుక్తంగా చక్కటి నాట్యంతో అలరించారు ఆహూతులను తమ నాట్య భంగిమలతో ఆకట్టుకుని హర్షధ్వానాలు అందుకున్నారు.

మహిళలకు చీరలు పంపిణీ

పాతరాజరాజేశ్వరి పేట, జూన్ 4 : కూటమి గెలుపు సందర్భంగా స్థానిక 55వ డివిజన్ కంసాలిపేటలో మంగళవారం రాష్ట్ర తెలుగు యువత నాయకులు ధనేకుల వెంకట హరికృష్ణ సంబరాలు చేపట్టారు. ముందుగా కేక్ కట్‌చేసి సంబరాలు చేశారు. అనంతరం పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. డి సుప్రియ, బుద్ధాన రమేష్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు జట్టు జయకేతనం

విజయవాడ స్పోర్ట్స్, జూన్ 4 : మూలపాడు క్రికెట్ స్టేడియంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సెంట్రల్ జోన్ సీనియర్ పురుషుల క్రికెట్ టోర్నీలో ప్రకాశంపై గుంటూరు 130 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మంగళవారం ఇరుజట్ల మధ్య వన్డే మ్యాచ్ జరిగింది. తొలుత బ్యాట్‌పట్టిన గుంటూరు జట్టు 50 ఓవర్లలో 324/6 పరుగులను చేసింది. ప్రకాశం జట్టు 35.1 ఓవర్లలో 194 పరుగులకు కుప్పకూలి పరాజయం పాలైంది.



కేక్ కట్ చేస్తున్న కొక్కెర తిరుపతయ్య తదితరులు



ఫ్యాన్ రెక్కలు విరుస్తున్న టీడీపీ శ్రేణులు



మధురానగర్‌లో టీడీపీ నాయకుల సంబరాలు



కేక్ కట్ చేస్తున్న 29వ డివిజన్ జనసేన నాయకులు

కూటమి గెలుపుతో

అంబరాన్నంటిన సంబరాలు



సైకిల్‌కు ఫ్యాన్ కట్టి ఈడ్చుకెళుతున్న చిన్నారులు

రాణిగారితోట, జూన్ 4: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో టీడీపీ కూటమి ప్రభంజన వేడుకలను టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు రాణిగారితోటలో ఘనంగా నిర్వహించారు. రాణిగారితోటలో టీడీపీ నాయకులు కొక్కెర తిరుపతయ్య ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. 18వ డివిజన్ అధ్యక్షుడు వేముల దుర్గారావు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవాలు నిర్వహించి కేక్ కట్ చేశారు. అనంతరం వైసీపీ గుర్తు ఫ్యాన్ రెక్కలు విరిచి తమ నిరసన తెలిపారు. ఫ్యాన్‌ను సైకిల్ కట్టి రోడ్డుపై ఈడ్చుకుంటూ యువత, చిన్నారులు తమ కూటమి విజయాన్ని ఆస్వాదించారు. ఈ విజయోత్సవాలలో టీడీపీ నాయకులు ఆరేపల్లి వెంకటేశ్వరరావు, సోమేశ్వరరావు, మాదాల జయరాములు, గోగుల రమేష్, సిద్దయ్య, అనిల్ కుమార్ ,మహలక్ష్మమ్మ, తలపాటి ప్రసాద్, విజయ్, కార్యకర్తలు పాలొన్నారు.

డీలా పడ్డ వైసీపీ కేడర్.. ఊహించని, కనీవినీ ఎరుగని ఓటమితో వైసీపీ కేడర్ డీలాపడ్డారు. కృష్ణలంక పరిధిలోని 7 డివిజన్లలో ఎక్కడా వైసీపీకి ఆదరణ లేకపోవడంతో స్థానిక నేతల అసమర్థత బహిర్గతమైంది. వైసీపీకి కృష్ణలంకలో భారీ మెజార్టీతో వస్తుందని ఊహించిన వైసీపీ కేడర్ ఈ ఫలితాలతో బయటకు రావడానికి కూడా ఇష్టపడలేదు.

మధురానగర్‌లో జనసేన, టీడీపీ సంబరాలు



పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో కేక్ కటింగ్

మధురాన గర్: మధురానగ ర్‌లో జనసేన, టీడీపీ నాయకులు సంబరాల్లో మునిగి తేలారు. కౌంటింగ్ సరళి మొత్తం టీవీల్లో చూస్తున్న నాయకులు రౌండ్ రౌండ్‌కు మెజార్టీలు పెరుగుతుండటంతో ఆనందంతో సంబరాలు చేసుకున్నారు. మరో పక్క జనసేన నాయకులు కూడా రాష్ట్రంలో జనసేన పోటీ చేసిన స్థానాల్లో 21కు 21కు గెలవడం, టీడీపీ భారీ మెజార్టీ సాధించడంతో డివిజన్‌లో కేక్ కట్ చేసి సంతోషం వ్యక్తం చేశారు. టీడీపీ డివిజన్ అధ్యక్షులు పీవీఆర్, ఇన్‌చార్జి నెక్కంటి ప్రసాద్, జనసేన డివిజన్ అధ్యక్షులు కెంబూరి కృష్ణ, కెంబూరి భవానీ, టీడీపీ మహిళా అధ్యక్షురాలు రాజీ ఉన్నారు.

సుజనాచౌదరికి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కటింగ్‌లు

వన్‌టౌన్: పశ్చిమ నియోజకవర్గం నుంచి గెలిచిన సుజనా చౌదరికి అభినందనలు తెలియచేస్తూ మంగళవారం బీజేపీ నాయకుడు పోతిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చేపల మార్కెట్ సమీపంలోని దూది ఫ్యాక్టరీ సందులో సంబరాలు జరిగాయి. పీయూష్ దేశాయ్, పోతిన బేసి కంటేశుడు, పోతిన అచ్యుతరావు, దొడ్ల రాజ, పోతిన అవినాష్ తదితరులు పాల్గొన్న కార్యక్రమంలో కేక్ కట్‌చేసి పంచారు.

● భవానీపురంలోని ఎన్నికల కార్యాలయంలో మంగళవారం విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు.పార్టీ నాయకులు భారీ కేక్ కట్ చేసి సుజనాచౌదరికి శుభాకాంక్షలు తెలిపారు. కూటమి నాయకులు బొమ్మసాని సుబ్బారావు, గన్నె వెంకట నారాయణ ప్రసాద్, అడ్డూరి శ్రీరామ్, బలివాడ శివకుమార్ పట్నాయక్. జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిట్టినగర్: 48 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో చిట్టినగర్ సెంటర్లో సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాభినందనలు తెలిపారు. రమణ మాట్లాడుతూ, బుద్దా వెంకన్న, నాగుల్‌మీరా సారధ్యంలో విజయోత్సవాలను నిర్వహించామన్నారు. గణపారాము, మద్దినేని చెంచయ్య, జివర జోగేష్, ఎస్ కే నాగూర్, ఎస్ కే సుభాని, పిళ్లా వెంకన్న తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





గద్దె అనురాధకు మిఠాయి తినిపిస్తున్న అభిమానులు, గద్దె నివాసం వద్ద బాణసంచా కాలుస్తున్న అభిమానులు

గద్దె విజయంతో ...

పటమట : విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గద్దె రామ్మోహన్ ముచ్చటగా మూడోసారి 48వేల పైచిలుకు ఓట్లతో విజయ దుందుభి మోగించడంతో తూర్పులో టీడీపీ మిత్ర పక్షాల సంబరాలు అంబరాన్నంటాయి. సౌమ్యుడు, నిరాడంబరుడు పిలిస్తే పలికే వ్యక్తి గద్దె రామ్మోహన్ హ్యాట్రిక్ విజయం సాధించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమైంది. గతంలో ఆయన 15వేల మెజార్టీతో గెలుపొందారు. ఈ సారి జనసేన, బీజేపీ కూటమితో జతకట్టడంతో ఆయన విజయం నల్లేరు మీద నడకే అయ్యింది. టీడీపీ మేనిఫెస్టోలో పలు అంశాలైన ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, సంవత్సరానికి మూడు సిలిండర్లు, విద్యార్థులు ఎంతమంది ఉంటే అంతమందికి అమ్మవందనం, పింఛన్ పెంపు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గద్దె నివాసంలో ఎమ్మెల్యే రామ్మోహన్‌ను గజమాలతో సత్కరించగా, అభిమానులు గద్దె అనురాధకు మిఠాయిలు పంచిపెట్టి ఆనందాన్ని పంచుకున్నారు. ఆయన కార్యాలయం వద్ద అభిమానులు బాణా సంచా కాల్చి సందడి చేశారు.



పోతిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్

కర్ఫ్యూను తలపించిన బందోబస్తు

● సెంటర్లలో షాపులు మూత ● సాయంత్రం ఆరు దాటాకే బయటకు



క్రాంబ్వే రోడ్డులో మూసేసిన దుకాణాలు

భవానీపురం, జూన్ 4 : ఓట్ల లెక్కింపు నేపథ్యంలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు క్రాంబ్వేరోడ్డు, స్వాతిసెంటర్, భవానీపురం నాలుగు స్థంభాల సెంటర్, కుమ్మరి పాలెం, ఊర్మిళానగర్, సితార సెంటర్లలో కర్ఫ్యూ వాతావరణమే రాజ్యమేలింది. పోలీస్‌లతోపాటు ప్రత్యేక బలగాలు సామాన్యులను, ఇతర నాయకులు గుంపులుగా రోడ్లపై తిరగకుండా అడ్డుకున్నారు. షాపులను తెరవకుండా నిలువరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించారు. వైసీపీ,టీడీపీ అభ్యర్థుల తాలూకా ముఖ్య నేతలుండే ప్రాంతాల్లోనూ నిఘా పెట్టారు. కౌంటింగ్ ప్రక్రియ జరిగిన సాయంత్రం వరకు ఇళ్లల్లోనే ఉండి టీవీల్లోనే ఫలితాలను వీక్షించారు. సాయంత్రం 6 గంటల నుంచి పూర్తిస్థాయి రిజల్ట్ రావడంతో ప్రజలంతా రోడ్లపైకి వచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో జెండాలు చేతపట్టుకుని విజయానందాన్ని పంచుకున్నారు. కొంత మంది వైసీపీపై కసి తీర్చుకున్నామన్న ఆనందాన్ని వ్యక్తం చేస్తూ పాడైన ఫ్యాన్లను ఆటోలు, బైక్‌లకు కట్టుకుని రోడ్లపైకి ఈడ్చుకుంటూ వెళ్లారు.

బస్సు సర్వీసుల యథాతథం... 144 సెక్షన్ కారణంగా ప్రజల రవాణకు విద్యాధరపురం నుంచి బస్సు సర్వీసులన్నీ నడిచాయి. ఆటోలు మాత్రం తక్కువ సంఖ్యలో తిరిగాయి. కూలీలు, వ్యాపారులు కూడా ఇళ్లల్లోనే ఫలితాలను వీక్షించాల్సి వచ్చింది.

నిర్మానుష్యంగా రోడ్లు



ఖాళీగా ఉన్న ఏపీఐఐసీ కాలనీ సెంటర్

భారతీనగర్: ఎన్నికల ఫలితాలు గంట గంటకు ఉత్కంఠత రేగడంతో నగరంలోని ప్రజలంతా తమ ఇళ్లలోని టీవీలకు అతుక్కుపోయి వీక్షించడంతో నిత్యం రద్దీగా ఉండే నగరంలోని రమేష్ ఆసుపత్రి, గురునానక్ సెంటర్, ఏపీఐఐసీ సెంటర్, మహానాడు రోడ్డు సెంటర్ తదితర పలు ప్రధాన సెంటర్లు మధ్యాహ్నం సమయంలో నిర్మానుష్యంగా మారాయి.

ప్రభుత్వ మార్పులో ఉద్యోగులదే కీలకపాత్ర

ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు

వన్‌టౌన్, జూన్ 4: ప్రభుత్వ మార్పులో ఉద్యోగులదే కీలక పాత్ర అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వంలో ఉద్యోగ సంఘాల నాయకులు ప్రభుత్వ కనుసన్నల్లో మెలుగుతూ నాలుగుస్తంభాల ఆటలు ఆడి వారి ప్రయోజనం కోసం ప్రభుత్వానికి భజన చేశారని విమర్శించారు. నాయకులు ఉద్యోగుల హక్కులను కాలరాసి ప్రభుత్వానికి బంటుల్లగా మారారని పేర్కొన్నారు. అటువంటి ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో ఉద్యోగులు తగిన గుణపాఠం చెప్పారని తెలిపారు. ఎంతో పటిష్టంగా ఎన్నికలు నిర్వహించినందుకు ఎన్నికల కమిషన్, అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు. నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కూటమికి నాయకత్వం వహిస్తున్న టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకు అసోసియేషన్ తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఏఎంసీ చైర్‌పర్సన్ మల్లీశ్వరి రాజీనామా

వీరులపాడు, జూన్ 4: కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ పదవికి కోటేరు మల్లీశ్వరి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమి చెందడంతో తన పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. తన పదవి కాలంలో రైతులకు సేవ చేసిన సంతృప్తి మిగిలిందన్నారు.

దేవినేని రమణ సేవలు ఆదర్శనీయం



దేవినేని రమణ -ప్రణీత ఘాట్ వద్ద పార్టీ కార్యకర్తలతో నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

కంచికచర్ల, జూన్ 4: రాజకీయ వినీలాకాశంలో ఒక తారాజువ్వలా వెలుగొందిన మాజీ మంత్రి దేవినేని రమణ టీడీపీ శ్రేణులకు ఆదర్శనీయమని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. దేవినేని రమణ 25వ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కంచికచర్లలోని రమణ - ప్రణీత ఘాట్ వద్ద పార్టీ కార్యకర్తలతో కల్సి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఉమా మాట్లాడుతూ, తెలుగువారి హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న నేత దేవినేని రమణ అంటూ కొనియాడారు. నియోజకవర్గంలోనూ, జిల్లాలోనూ రమణ అమూల్యమైన సేవలు అందించారని, ఆయన జ్ఞాపకాలను, సేవలను ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరని చెప్పారు. మండల పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు, సీనియర్ నాయకులు దాములూరి మధుసూదనరావు, అల్లీపాషా, మాగంటి అబ్బాయి, వెలగా నరసింహారావు, గోగినేని అమర్‌నాథ్, గుదే రంగారావు, వేమా వెంకట్రావు, బండ్లమూడి చౌదరయ్య, గుర్రం రామకృష్ణ పాల్గొన్నారు.


విద్యాధరపురం: ఆటోనగర్‌లోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి దేవినేని వెంకట రమణ, ఆయన సతీమణి ప్రణీతల 25వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు సమర్పించారు. గొల్లపూడి నాగేశ్వరరావు, బొల్లా వెంకటేశ్వరరావు గౌడ్, పామర్తి కిషోర్‌బాబు, అబీద్ హుస్సేన్, కోడూరు ఆంజనేయ వాసు, వాకా వెంకటేశ్వర గౌడ్, పోతురాజు పాల్గొన్నారు.

గన్నె వెంకట నారాయణప్రసాద్ కార్యాలయంలో...

ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి దేవినేని వెంకటరమణ ఆయన సతీమణి ప్రణీతల 25వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నె వెంకట నారాయణప్రసాద్ తన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు దేవినేని రమణ, ప్రణీతల చిత్రపటానికి నివాళులర్పించారు. ముప్పా వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ఉమ్మడి వెంకటేశ్వరరావు, దాసరి రాధాకృష్ణ, తోటకూర కిషన్, పొన్నం రవి, ముప్పా నారాయణస్వామి చౌదరి, చలసాని వెంకటేశ్వరరావు, మద్దినేని ప్రసాద్, వెల్లంకి సుధాకర్, వెంకయ్య పాల్గొన్నారు.



టీడీపీ జిల్లా కార్యాలయంలో దేవినేని వెంకటరమణ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న టీడీపీ నాయకుడు మాదిగాని గురునాథం తదితరులు


గద్దె రామ్మోహన్‌ను గజమాలతో సత్కరిస్తున్న టీడీపీ శ్రేణులు

కొడాలికి రికార్డు ఓటమి


వెనిగండ్ల రాము జయకేతనం (ఫైల్)

- 53,040 భారీ మెజార్టీతో టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము గెలుపు
- నాని నాలుగు పర్యాయాల మెజార్టీని కలిపినా ఈ ఆధిక్యత లేదు
- నాలుగో రౌండ్‌కే కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోయిన నాని

గుడివాడ : ఐదేళ్లుగా ఏ సభ జరిగినా, ఏ కార్యక్రమమైనా గుడివాడకు శాశ్వత ఎమ్మెల్యే తానే అని గొప్పలు చెప్పుకునేవారు కొడాలి నానికి నియోజకవర్గ ప్రజలు చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చారు. గత నాలుగు సార్లు ఆయన మెజార్టీ కలిపిన దానికన్నా అధిక మెజార్టీతో వెనిగండ్ల రాము విజయ విహారం చేశారు. 53,040 ఓట్ల మెజార్టీతో నానిని ఓడించి చరిత్ర సృష్టించారు.

● నాని నోటికి తాళం

చంద్రబాబు, పవన్, భువనేశ్వరి, పురందేశ్వరి... ఎవరైనా సరే నోటికి ఏది తోస్తే అది తూలనాడటం నానికి పరిపాటి. ఎన్నికల సమయంలో టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రామును నోటికి వచ్చినట్టు మాట్లాడినా ఏనాడు వెనిగండ్ల స్పందించలేదు. సైలెంట్‌గా తన పనిని చేసుకుంటూ వెళ్లి నానికి ఓటమిని రుచి చూపించారు.

● ఏ ఎమ్మెల్యే చవిచూడని ఓటమి

నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నాని రికార్డు ఓటమిని మూటగట్టుకున్నారు. నియోజకవర్గం ఏర్పడ్డాక ఇంత స్థాయిలో ఘోర ఓటమిని ఎవరూ చూడలేదు. 1984 ఉప ఎన్నికల్లో అప్పటి రావి శోభనాద్రి చౌదరి 42వేల పైచిలుకు ఓట్లతో గెలిచి రికార్డు సృష్టించారు. సరిగ్గా 40 ఏళ్ల తరువాత ఈ రికార్డును వెనిగండ్ల బద్దలుకొట్టారు. వెనిగండ్ల సమీప ప్రత్యర్థి కొడాలి నానిని 53,040 ఓట్లతో ఓడించి రికార్డు సృష్టించారు. వైసీపీకి పట్టున్న ప్రాంతాల్లోనూ టీడీపీ స్పష్టమైన ఆధిక్యత కనబరిచింది. నాని ఆశలు పెట్టుకున్న నందివాడ, గుడివాడ రూరల్ మండలం, పట్టణంలోని కొన్ని వార్డుల్లో ప్రజలు నానికి చుక్కలు చూపించారు. వెనిగండ్లకు 1,07,975 ఓట్లు పోలవ్వగా, నానికి కేవలం 55,975 ఓట్లు పోలయ్యాయి. దీంతో వెనిగండ్లకు 52,000 మెజార్టీ వచ్చింది. అనంతరం జరిగిన పోస్టల్ బ్యాలెట్‌లో వెనిగండ్లకు 2,005 ఓట్లు, నానికి 965 ఓట్లు పోలయ్యాయి. ఈ రౌండ్‌లో వెనిగండ్లకు 1,040 ఓట్లు మెజార్టీ వచ్చింది. దీంతో ఓవరాల్‌గా వెనిగండ్ల 53,040 ఓట్ల మెజార్టీతో కొడాలి నానిని మట్టికరిపించినట్టయింది. అయితే 4వ రౌండ్‌కే ఓటమి తేలడంతో నాని కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోయారు.

- గత రెండు విజయాల కంటే గద్దెకు భారీ గెలుపు
- 48,753 ఓట్ల మెజారిటీతో విజయదుందుభి
- గుణదల, పటమట, కృష్ణలంకలో ఆధిక్యత
- మహిళలు, అన్ని వర్గాల నుంచి రామ్మోహన్‌కు భారీగా మద్దతు

హ్యాట్రిక్ రామ్మోహన్!

తెలుగుదేశం పార్టీ కంచుకోటలో గద్దె రామ్మోహన్ మూడోసారి విజయదుందుభి మోగించారు. విజయవాడ తూర్పు నియోజకవర్గంలో గద్దె రామ్మోహన్ తన సమీప వైసీపీ అభ్యర్థి దేవినేని అవినాష్‌ను రికార్డు స్థాయిలో 48,753 ఓట్ల మెజారిటీతో మట్టి కరిపించారు. 2014లో రామ్మోహన్ 15,503 ఓట్ల మెజారిటీ సాధించగా.. 2019లో 15,164 ఓట్ల మెజారిటీని సాధించారు. 2024 ఎన్నికలలో మూడు రెట్లు అదనంగా రికార్డు స్థాయిలో 48,753 ఓట్ల మెజారిటీని సాధించారు.

ఆంధ్రజ్యోతి, విజయవాడ : మొదటి రౌండ్ నుంచి గద్దె ముందంజలో ఉన్నారు. మొత్తం 23 రౌండ్లు ఉండగా... 22 రౌండ్లలో రామ్మోహన్ మెజారిటీని సాధించారు. 23వ రౌండులోనే అవినాష్ స్వల్ప ఆధిక్యత ప్రదర్శించారు. గత రెండు పర్యాయాలు చూస్తే దేవినేని కుటుంబం కంచుకోటగా ఉన్న గుణదలపై గద్దె రామమోహన్ పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. మూడోసారి మాత్రం గుణదల కోటలో కూడా గద్దె పాగా వేశారు. దీంతో పాటు క్రిష్ణలంకలో కూడా భారీగా ఓటింగ్‌ను పెంచుకున్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో గద్దెకు ఓటు వేయటం ప్లస్‌గా మారింది. ఎస్సీ, ఎస్టీ ఓట్లను కూడా గద్దె భారీగా కొల్లగొట్టారు. కాపుల ఓట్లతో పాటు బీసీ ఓట్లను కూడా ఆయన గణనీయంగా సాధించారు. ముస్లింలు, బ్రాహ్మణులు, వైశ్య సామాజిక వర్గాల నుంచి కూడా గద్దెకు భారీగా ఓట్లు పడ్డాయి. గద్దె విజయంలో ఆయన సౌమ్యత కీలకపాత్ర పోషించిందనే చెప్పాలి.

అవినాష్‌కు హ్యాట్రిక్ ఓటమి



వైసీపీ తరపున ముచ్చటగా మూడోసారి కూడా దేవినేని అవినాష్ ఓటమి చెందారు. 2014లో విజయవాడ పార్లమెంట్‌కు కాంగ్రెస్ తరపున పోటీ చేసిన అవినాష్ ఓటమి చెందారు. 2019లో టీడీపీ తరపున గుడివాడ నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. 2024లో మూడోసారి విజయవాడ తూర్పు నుంచి వైసీపీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. గత రెండు ఓటముల నేపథ్యంలో, మూడోసారి ఆశాభంగం తప్పలేదు.

సెంటిమెంట్ సక్సెస్



ప్రతి ఎన్నికల్లోనూ గద్దె తన బీఫారాన్ని తనకు సన్నిహితుడైన ప్రముఖ పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీశ్ చేతుల మీదుగా తీసుకుంటారు. దీంతో తన విజయానికి తిరుగు ఉండదని గద్దె భావిస్తారు. 1994 ఎన్నికల నుంచి ఇదే సెంటిమెంట్‌ను పాటిస్తున్న గద్దె 2004లో మినహా అన్ని ఎన్నికల్లో విజయాన్ని నమోదు చేశారు.

పామర్రులో గెలుపు రాజసం!

● నియోజకవర్గంలో తొలిసారి టీడీపీ విజయం ● వర్ల కుమార్‌రాజా గెలుపుతో నెరవేరిన తండ్రి రామయ్య కల

నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి గెలుపు ఎరుగని టీడీపీకి అఖండ విజయం అందింది. ఎన్నోఏళ్లుగా నియోజకవర్గంలో గెలుపు కోసం కలలు కంటున్న ఆ పార్టీ సీనియర్ నేత వర్ల రామయ్యకు ఆయన కుమారుడు కుమార్‌రాజా తొలిసారి విజయం రుచి చూపించారు. ఎస్సీ నియోజకవర్గమైన పామర్రులో టీడీపీ అభ్యర్థి వర్ల కుమార్‌రాజా విజయకేతనం ఎగురవేసి సొంతగడ్డపై తొలిసారిగా చరిత్ర సృష్టించారు. 29,690 (556 పోస్టల్ బ్యాలెట్లతో కలిపి) మెజార్టీతో వైసీపీ అభ్యర్థి కైలే అనిల్‌కుమార్‌పై విజయం సాధించారు. కుమార్‌రాజాకు 92,853 ఓట్లురాగా, వైసీపీ అభ్యర్థి అనిల్‌కు 63,719 ఓట్లు సాధించారు.

పామర్రు, జూన్ 4 : నియోజకవర్గం ఆవిర్భావం నుంచి నేటి వరకు ఖాతా తెరవని టీడీపీ నేడు విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకు నాలుగుసార్లు ఎన్నికలు జరగ్గా మెదటిసారి కాంగ్రెస్ అభ్యర్థి డీవై.దాస్ గెలుపొందగా.. రెండోసారి, మూడోసారి జరిగిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులైన కైలే అనిల్‌కుమార్, ఉప్పులేటి కల్పన ఫ్యాను గుర్తుతో గెలుపొందారు. వలసదారులైన అభ్యర్థులకు ఒక్కోసారి మాత్రమే నియోజకవర్గ ప్రజలు అవకాశం కల్పిస్తూ వస్తున్నారు. అదే ఆనవాయితీ నేడు కొనసాగింది.

● తండ్రి కలను నిజం చేసిన తనయుడు

వర్ల కుమార్‌రాజా తండ్రి వర్ల రామయ్య ఇదే నియోజకవర్గం నుంచి 2014 జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి సల్ప తేడాతో వైసీపీ అభ్యర్థి ఉప్పులేటి కల్పన చేతిలో ఓటమి పాలయ్యారు. నిరుత్సాహపడకుండా టీడీపీ వెంట నిలిచారు. విదేశంలో విద్యాభ్యాసం పూర్తి చేసుకుని వ్యాపారంలో స్థిరపడిన తన కుమారుడు కుమార్‌రాజాను రాజకీయల్లోకి తీసుకొచ్చారు. 2021లో


డిక్లరేషన్ పత్రం అందుకుంటున్న వర్ల కుమార్‌రాజా

అక్టోబర్ 7న పామర్రు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా పార్టీ అధినేత నియమించారు. అప్పటి నుంచి వైసీపీ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తూనే మిత్రపక్షాలైన జనసేన, బీజేపీ నేతలను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సౌమ్యుడిగా డపేరు సంపాదించారు. కుమార్‌రాజా సేవలను గుర్తించిన చంద్రబాబు, పామర్రు అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించడమే కాకుండా కుమార్‌రాజ గెలుపు కోసం ప్రత్యేకంగా ప్రచారం నిర్వహించారు. దీంతోపాటు అవనిగడ్డకు ఎన్నికల ప్రచారానికి వచ్చిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్ సైతం కుమార్ రాజా గెలుపు అవశ్యతను బహిరంగ సభలో వివరించారు. వర్ల రామయ్య పామర్రుతోపాటు తిరుపతిలో పోటీచేసి ఓటమి చెందినప్పటికీ కుమారుడు రాజా గెలుపుతోపాటు తొలిసారిగా అసెంబ్లీలోకి అడుగు పెడుతున్న తనయుడితో తన కలను సాకారం చేసుకున్నారు.

● నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం

నాపై ఎంతో నమ్మకంతో నాకు ఓట్లువేసి గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా. అన్నివర్గాల ప్రజలకు చంద్రన్న ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తా. నా గెలుపునకు సహకరించిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు ధన్యవాదాలు. ప్రజాభీష్టం మేరకు సేవలందిస్తా.

- వర్ల కుమార్‌రాజా, పామర్రు ఎమ్మెల్యే


కేక్ కట్‌చేసి విజయ సంబరంలో పాల్గొన్న కొల్లు రవీంద్ర

బందరులో టీడీపీ గెలుపు తుఫాన్

● 50,338 ఓట్ల మెజారిటీతో కొల్లు రవీంద్ర విజయదుందుభి

మచిలీపట్నం టౌన్, జూన్ 4 : మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలో మునుపెన్నడూ లేనివిధంగా టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర అత్యధిక మెజారిటీ సాధించి ఒక రికార్డు సృష్టించారు. సమీప ప్రత్యర్థి, మాజీ మంత్రి పేర్ని నాని తనయుడు పేర్ని కిట్టుపై 50,338 ఓట్ల మెజారిటీ సాధించి రికార్డు నెలకొల్పారు. నియోజకవర్గంలో 1,61,107 ఓట్లు పోలు కాగా, కొల్లు రవీంద్రకు 1,02,460 ఓట్లు పోలయ్యాయి. పేర్ని కిట్టుకు 53,760 పోలయ్యాయి.

● నియోజకవర్గంలో ఇదే అత్యధిక మెజార్టీ

1952లో సీపీఐ అభ్యర్థి జి.ఆంజనేయులకు 8,879 ఓట్ల మెజారిటీ లభించింది. ఆ తరువాత పేర్ని వెంకట్రామయ్య (నాని), కొల్లు రవీంద్ర మధ్య జరిగిన పోటీలో 2014లో కొల్లు రవీంద్ర 15,806 ఓట్ల మెజారిటీతో పేర్ని నానిపై విజయం సాధించారు. 2019లో పేర్ని వెంకట్రామయ్య (నాని) 5851 ఓట్ల మెజారిటీ సాధించారు. ఈసారి కొల్లు రవీంద్ర.. పేర్ని నాని తనయుడు పేర్ని కిట్టుపై 50,338 ఓట్ల మెజారిటీ సాధించి రికార్డు సృష్టించారు. గతంలో పెదశింగు లక్ష్మణరావు, వడ్డి రంగారావు, బొర్రా వెంకటస్వామి, పేర్ని కృష్ణమూర్తి, అంబటి బ్రాహ్మణయ్య, నడకుదిటి నరసింహారావు, పేర్ని నానిలకు లభించని మెజారిటీ కొల్లు రవీంద్రకు ఈ ఎన్నికల్లో లభించడం విశేషం.

● ఇది ప్రజా విజయం

'జగన్‌రెడ్డి అప్రజాస్వామిక విధానాలకు విసిగిపోయిన ప్రజలు ధైర్యంగా ఉమ్మడి అభ్యర్థులను గెలిపించారు. జిల్లాలో టీడీపీ, జనసేన అభ్యర్థులు అందరూ విజయం సాధించడంతో జిల్లాలో వైసీపీ తుడిచిపెట్టుకుపోయింది.

- కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే, మచిలీపట్నం

మెజారిటీల్లో రికార్డులు

- సెంట్రల్‌లో టీడీపీకి 61,148 ఓట్లు
- పశ్చిమలో బీజేపీకి 47,032 ఓట్లు
- తొలి రౌండ్ నుంచే ఒకే ఒరవడి



(ఆంధ్రజ్యోతి - విజయవాడ/చిట్టినగర్) : ఇప్పటిదాకా 10 వేల నుంచి 20 వేల వరకు మెజారిటీలను చూసిన నియోజకవర్గాలు ఈ ఎన్నికల్లో సరికొత్త రికార్డులను నెలకొల్పాయి. నియోజకవర్గాల చరిత్రలో కొత్త రికార్డులను సృష్టించాయి. విజయవాడ సెంట్రల్ టీడీపీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు 68,886 మెజారిటీని సాధించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి సుజనాచౌదరి 47,032 మెజారిటీని తన ఖాతాలో వేసుకున్నారు.

● సెంట్రల్‌లో...

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 2009లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో ఏర్పడింది. ఈ నియోజకవర్గంలో ఐదు సార్లు ఎన్నికలు జరిగాయి. ఈ నియోజకవర్గానికి ఒక సెంటిమెంట్ ఉంది. గెలిచిన అభ్యర్థులు చివరి వరకు ప్రత్యర్థితో పోరాడి తక్కువ మెజారిటీ సాధిస్తారు. ఇప్పటి వరకు జరిగిన ఐదు సార్వత్రిక ఎన్నికల్లో 2014లో నాటి టీడీపీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు వైసీపీ అభ్యర్థి పి.గౌతంరెడ్డిపై 27,161 ఓట్ల మెజారిటీని సాధించారు. నియోజకవర్గ చరిత్రలో ఇదే అత్యధిక మెజారిటీ. 2009లో నియోజకవర్గం ఏర్పడినప్పు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున మల్లాది విష్ణు, ప్రజారాజ్యం పార్టీ తరపున వంగవీటి రాధాకృష్ణ పోటీ చేశారు. రాధాకృష్ణపై విష్ణు 850 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయలేదు. 2009 మహాకూటమిలో భాగంగా ఇక్కడ సీపీఎం పోటీ చేసింది. 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా మల్లాది విష్ణు, టీడీపీ అభ్యర్థిగా బొండా ఉమా బరిలోకి దిగారు. ఉమాపై విష్ణు 25 ఓట్ల తేడాతో గెలుపొందారు. తాజాగా వచ్చిన ఫలితాలు మెజారిటీలో కొత్త రికార్డును సెంట్రల్‌లో నెలకొల్పాయి. టీడీపీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావుకు 1,30,034 ఓట్లు పోలవ్వగా, వైసీపీ అభ్యర్థి మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావుకు 61,148 ఓట్లు వచ్చాయి. బొండా ఉమా 68,886 ఓట్ల ఆధిక్యంతో మెజారిటీలో కొత్త రికార్డును నెలకొల్పారు.

● పశ్చిమలో...

విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 1967లో ఏర్పడింది. ఈ నియోజకవర్గానికి ఇప్పటి వరకు 12సార్లు ఎన్నికలు జరిగాయి. ఇందులో 2004లో జరిగిన ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థి షేక్ నాసర్‌వలీ టీడీపీ అభ్యర్థి ఎంకే బేగ్‌పై 26,519 మెజారిటీతో విజయం సాధించారు. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గానికి ఇదే అత్యధిక మెజారిటీ. దీనికి ముందు 1989లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎంకే బేగ్ సీపీఐ అభ్యర్థి శేఖరబాబుపై 18,200 ఓట్ల మెజారిటీ గెలుపుపొందారు. నియోజకవర్గ చరిత్రలో ఈ రెండే అత్యధిక మెజారిటీలు. ఈ రెండింటిని తాజాగా జరిగిన ఎన్నికలు బ్రేక్ చేశాయి. ఇక్కడ కూటమి అభ్యర్థిగా బీజేపీ నుంచి సుజనాచౌదరి పోటీ చేశారు. సమీప వైసీపీ అభ్యర్థి షేక్ ఆసిఫ్‌పై 47,032 ఓట్లతో విజయం సాధించారు. సుజనా చౌదరికి 1,05,669 ఓట్లు పోలవ్వగా ఆసిఫ్‌కు 58,637 ఓట్లు వచ్చాయి. నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజారిటీని ఈ సార్వత్రిక ఎన్నికలు చూపించాయి.


డిక్లరేషన్ పత్రాన్ని చూపుతున్న యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం అడ్డాలో యార్లగడ్డ విజయం

● ప్రతి రౌండ్‌లోనూ ఆధిక్యత ● వంశీకి ఘోర పరాభవం

గన్నవరం, జూన్ 4 : గన్నవరం నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు భారీ మెజార్టీతో వల్లభనేని వంశీని మట్టి కరిపించారు. గన్నవరం చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 36,564 ఓట్లు మెజార్టీతో విజయదుందుభి మోగించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 2,79,054 ఓట్లకుగాను 2,36,848 ఓట్లు పోలయ్యాయి. కౌంటింగ్ మొదటి రౌండ్ నుంచి యార్లగడ్డకు ఆధిక్యత వచ్చింది. విజయవాడ రూరల్‌లో 45,038 ఓట్లు యార్లగడ్డ వెంకట్రావుకు రాగా 25009 ఓట్లు వంశీకి వచ్చాయి. మొదటి నుంచి చివరి రౌండ్ వరకూ యార్లగడ్డ వెంకట్రావు ఆధిక్యత కొనసాగించారు. గతంలో వైసీపీకి ఎక్కువ మెజార్టీ వచ్చిన గ్రామాల్లో సైతం ఈసారి టీడీపీకి ఓట్లు పడ్డాయి. వంశీ సొంత మండలమైన ఉంగుటూరులో కూడా టీడీపీకి మెజార్టీ వచ్చింది. ప్రజాప్రతినిధులుగా ఉన్న గ్రామాలు, వైసీపీ కీలక నేతల గ్రామాల్లో సైతం టీడీపీకి భారీ మెజార్టీ వచ్చింది.

● గన్నవరం ప్రజలకు రుణపడి ఉంటా

ఇంతటి ఘన విజయాన్ని అందించిన గన్నవరం నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటాను. నేను ఇచ్చిన హామీలను ప్రాధాన్యతా క్రమంలో నెరవేరుస్తాను. నా విజయం కోసం శ్రమించిన టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలకు, కృతజ్ఞతలు

- యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్యే


గౌతవరంలో

ఫ్యాన్‌ను ఈడ్చేసిన యువత

విస్సన్నపేట / ఇబ్రహీంపట్నం : విస్సన్నపేట మండలంలో కూటమి కార్యకర్తలు మంగళవారం వినూత్న రీతిలో గెలుపు సంబరాలు చేసుకున్నారు. ఫ్యాన్‌ను ద్విచక్ర వాహనానికి కట్టి రోడ్డు మీద ఈడ్చుకెళ్లారు.

జగ్గయ్యపేట రూరల్ : అరాచక పాలనకు ఏళ్ల తరబడి అణిగిమణిగి ఉన్న ప్రజలు టీడీపీ గెలుపుతో స్వాతంత్ర్యం వచ్చినదానికన్నా ఎక్కువ సంబరాలు చేశారు. గౌతవరంలో బైకులకు ఫ్యాన్‌కట్టి ర్యాలీ నిర్వహించారు.


విస్సన్నపేటలో

'చిన్ని' విజయోత్సాహం

విద్యాధరపురం, జూన్ 4 : విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో గెలిచిన టీడీపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) విజయోత్సవ ర్యాలీ మంగళవారం రాత్రి నేతలు, కార్యకర్తల ఆనందోత్సాహలతో కొనసాగింది. పార్టీ నేతలు, కార్యకర్తల జిందాబాద్‌ల నడుమ గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్ నుంచి ఓపెన్‌టాప్ జీపులో కేశినేని చిన్ని నిల్చుని ప్రజలకు అభివాదాలు చేశారు. ఎన్టీఆర్ సర్కిల్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వరకు వచ్చి మళ్లీ వెనుదిరిగారు పార్టీ నేతలు ఎంఎస్ బేగ్, ఎండీ ఫతావుల్లా, కె.పట్టాభిరామ్ తదితరులు పాల్గొన్నారు. మార్గంమధ్యలో పలువురు అభిమానులు చిన్నికి శాలువలు కప్పి పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు అందజేశారు. ఆయన పక్కనే ఉన్న చిన్ని కుమారుడు వెంకట్ చేతులూపుతూ అభివాదం తెలిపారు.



ఆంధ్రజ్యోతి
దిక్సూచి
diksuchi@andhrajyothy.com
విజయవాడ ● బుధవారం 5 జూన్ 2024



ఐఐఎస్‌టీలో బీటెక్

తిరువనంతపురంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐఐఎస్‌టీ)- డిగ్రీ, డ్యూయెల్ డిగ్రీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. నాలుగేళ్ల బీటెక్, అయిదేళ్ల 'బీటెక్+ ఎమ్మెస్సీ/ఎంటెక్' డ్యూయెల్ డిగ్రీ ప్రోగ్రామ్‌లు అందుబాటులో ఉన్నాయి. జేఈఈ(అడ్వాన్స్‌డ్) 2024 ర్యాంక్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. మొత్తం 174 సీట్లు ఉన్నాయి.

స్పెషలైజేషన్‌లు-సీట్లు: బీటెక్ ప్రోగ్రామ్‌లో ఏరోస్పేస్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్-ఏవియానిక్స్ స్పెషలైజేషన్లను ఎంచుకోవచ్చు. ఒక్కోదానిలో 75 సీట్లు ఉన్నాయి. డ్యూయెల్ డిగ్రీ ప్రోగ్రామ్‌లో బీటెక్ స్పెషలైజేషన్ ఇంజనీరింగ్ ఫిజిక్స్ తరవాత ఎమ్మెస్సీ లేదా ఎంటెక్ డిగ్రీని ఎంచుకోవాలి. ఎమ్మెస్సీలో ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రోఫిజిక్స్, సాలిడ్ స్టేట్ ఫిజిక్స్; ఎంటెక్‌లో ఎర్త్ సిస్టమ్ సైన్స్, ఆప్టికల్ ఇంజనీరింగ్ స్పెషలైజేషన్లు ఉన్నాయి. డ్యూయెల్ డిగ్రీ ప్రోగ్రామ్‌లో మొత్తం 24 సీట్లు ఉన్నాయి.

- బీటెక్ ప్రోగ్రామ్‌లో స్పెషలైజేషన్‌కు ఆరు సీట్లను; డ్యూయెల్ డిగ్రీ ప్రోగ్రామ్‌లో రెండు సీట్లను మహిళలకు ప్రత్యేకించారు.

అర్హత వివరాలు: గుర్తింపు పొందిన బోర్డు నుంచి మేథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రధాన సబ్జెక్టులుగా ఇంటర్/పన్నెండో తరగతి ఉత్తీర్ణులు అర్హులు. జనరల్ అభ్యర్థులకు కనీసం 75 శాతం మార్కులు తప్పనిసరి. దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 65 శాతం మార్కులు చాలు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ నిర్వహించే రెండేళ్ల జాయింట్ సర్వీసెస్ వింగ్ కోర్సు పూర్తిచేసినవారు, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్(ఎన్ఐఓఎస్) నిర్వహించే సీనియర్ సెకండరీ స్కూల్ ఎగ్జామినేషన్ ఉత్తీర్ణులు,హెచ్ఎస్‌సీ ఒకేషనల్ ఎగ్జామ్ ఉత్తీర్ణులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ నిర్వహించే హైస్కూల్ సర్టిఫికెట్ ఎగ్జామినేషన్ ఉత్తీర్ణులు, జనరల్ సర్టిఫికెట్ ఎడ్యుకేషన్ (జీసీఈ) ఎగ్జామినేషన్(లండన్/కేంబ్రిడ్జ్/శ్రీలంక) అడ్వాన్స్‌డ్ లెవెల్ పూర్తిచేసినవారు కూడా అర్హులే. జనరల్, ఈడబ్ల్యూఎస్, ఓబీసీ అభ్యర్థులు 1999 అక్టోబరు 1న లేదా ఆ తరవాత; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 1994 అక్టోబరు 1న లేదా ఆ తరవాత జన్మించి ఉండాలి. అభ్యర్థులు జేఈఈ(అడ్వాన్స్‌డ్) 2024లో అర్హత పొంది ఉండాలి. అడ్వాన్స్‌డ్ ఎగ్జామ్‌లో జనరల్ అభ్యర్థులకు మేథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులలో ఒక్కోదానిలో కనీసం 3 శాతం; మొత్తమ్మీద 14 శాతం మార్కులు రావాలి. ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఒక్కో సబ్జెక్ట్‌లో కనీసం 2.7 శాతం; మొత్తమ్మీద 12.6 శాతం మార్కులు రావాలి. దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఒక్కో సబ్జెక్ట్‌లో 1.5 శాతం, మొత్తమ్మీద 7 శాతం మార్కులు వస్తే చాలు.

మెరిట్ స్కాలర్‌షిప్: జేఈఈ అడ్వాన్స్‌డ్ 2024లో 1000లోపు ర్యాంక్‌తో డిగ్రీ/డ్యూయెల్ డిగ్రీ అడ్మిషన్ పొందిన టాప్ అయిదుగురు అభ్యర్థులకు మొదటి ఏడాది అడ్మిషన్ ఫీజు మినహాయిస్తారు. వీరు వార్షిక పరీక్షల్లో పది పాయింట్ల స్కేల్ మీద 9 సీజీపీఏ సాధించిన పక్షంలో ఏటా అడ్మిషన్ ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.

- నిర్దేశిత సెమిస్టర్‌లో 9 సీజీపీఏ సాధించిన అభ్యర్థులకు తరవాతి సెమిస్టర్ ఫీజులో 50 శాతం రాయితీ ఇస్తారు. అభ్యర్థులలో 10 శాతం మందికి మాత్రమే ఈ అవకాశం కల్పిస్తారు.

ఇస్రోలో ఉద్యోగం: ఈ ప్రోగ్రామ్‌లలో ప్రతిభ కనబరచిన అభ్యర్థులకు ఇస్రో ఉద్యోగావకాశాలు కల్పిస్తుంది. బీటెక్‌లో ఆరో సెమిస్టర్, డ్యూయల్ డిగ్రీలో ఎనిమిదో సెమిస్టర్ పూర్తయ్యేనాటికి 10 పాయింట్ల స్కేల్ మీద కనీసం 7 సీజీపీఏ సాధించినవారిని ఇంటర్వ్యూకి పిలుస్తుంది. ఇందులో ఎంపికైనవారిని సైంటిస్ట్‌లు, ఇంజనీర్లుగా నియమిస్తుంది. 7.5కి మించిన సీజీపీఏతో ప్రోగ్రామ్ పూర్తిచేసినవారికి నేరుగా ఆఫర్ లెటర్ ఇస్తుంది.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** పురుషులకు రూ.1000; మహిళలు, దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.500
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జూన్ 14
- **ఐఐఎస్‌టీ అడ్మిషన్ ర్యాంక్ లిస్ట్ విడుదల:** జూన్ 15
- **బ్రాంచ్ ప్రిఫరెన్స్‌లు మార్చుకొనేందుకు చివరి తేదీ:** జూన్ 16
- **సీట్ల అలాట్‌మెంట్:** జూన్ 17 నుంచి జూలై 8 వరకు
- **అభ్యర్థులు ఐఐఎస్‌టీలో జాయినింగ్ తేదీ:** జూలై 22
- **ఆన్‌లైన్ స్పాట్ అడ్మిషన్స్‌కు రిజిస్ట్రేషన్:** జూలై 10 నుంచి 12 వరకు
- **ఆన్‌లైన్ స్పాట్ అడ్మిషన్స్:** జూలై 12 నుంచి 14 వరకు
- **అడ్మిషన్స్ ముగింపు:** జూలై 15
- **ఇండక్షన్ ప్రోగ్రామ్:** జూలై 22 నుంచి 26 వరకు
- **తరగతులు ప్రారంభం:** జూలై 29 నుంచి
- **వెబ్‌సైట్:** iist.ac.in

ఎన్‌జీ రంగా వర్సిటీలో

డిప్లొమాలు

గుంటూరులోని ఆచార్య ఎన్‌జీ రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ- డిప్లొమా ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. అగ్రికల్చర్, సీడ్ టెక్నాలజీ, ఆర్గానిక్ అగ్రికల్చర్ విభాగాల్లో ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ వ్యవధి మూడేళ్లు. పదోతరగతి/తత్సమాన పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ప్రభుత్వ పాలిటెక్నిక్‌లతో పాటు అనుబంధ పాలిటెక్నిక్ కళాశాలల్లో అడ్మిషన్స్ ఇస్తారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుంది. తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

డిప్లొమాలు-సీట్లు

- డిప్లొమా ఇన్ అగ్రికల్చర్-ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో 578 సీట్లు, అనుబంధ కళాశాలల్లో 1900 సీట్లు ఉన్నాయి.
- డిప్లొమా ఇన్ సీడ్ టెక్నాలజీ-ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో 25 సీట్లు, అనుబంధ కళాశాలల్లో 260 సీట్లు ఉన్నాయి.
- డిప్లొమా ఇన్ ఆర్గానిక్ అగ్రికల్చర్-ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో 25 సీట్లు, అనుబంధ కళాశాలల్లో 40 సీట్లు ఉన్నాయి.
- డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్-ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో 60 సీట్లు, అనుబంధ కళాశాలల్లో 330 సీట్లు ఉన్నాయి.
- కనీసం నాలుగేళ్లు గ్రామీణ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు 75 శాతం సీట్లు, పట్టణ ప్రాంతాల్లో చదివినవారి కోసం 25 శాతం సీట్లు ప్రత్యేకించారు. మొత్తం సీట్లలో 85 శాతం సీట్లను స్థానికులకు నిర్దేశించారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్‌లు వర్తిస్తాయి.

అర్హత వివరాలు: ఆంధ్రప్రదేశ్/తెలంగాణ స్టేట్ బోర్డు లేదా సీబీఎస్ఈ/ఐసీఎస్ఈ/ఎన్ఐఓఎస్/ఏపీఓఎస్ఎస్/టీఓఎస్ఎస్ నుంచి పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. పదోతరగతి కంపార్ట్‌మెంటల్ అభ్యర్థులు; ఇంటర్ ఫెయిల్/మధ్యలో ఆపేసినవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్ ఉత్తీర్ణులు/ఆపై చదివినవారు దరఖాస్తుకు అనర్హులు. అభ్యర్థుల వయసు 2024 ఆగస్టు 31 నాటికి 15 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.800; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.400
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జూన్ 20
- **వెబ్‌సైట్:** angrau.ac.in





బద్ధకపు జింక

ఒక అడవిలో ఉన్న కొలను వద్ద ఒక జింక మరియు కుందేలు కలిసి మెలిసి ఉండేవి, ఆ కుందేలు చాలా చురుకైనది. ఈ మాట అక్కడ మిగతా జంతువులు అన్నీ అంటూ ఉండేవి. జింక మాత్రం ఆహారం సంపాదించుకోవడానికి తప్ప పెద్దగా చురుగ్గా ఎటూవెళ్లేది కాదు. కానీ జింకకు తాను కుందేలుకంటే చురుకైనదాన్ని అని చాలా నమ్మకం. ఈచర్చలో భాగంగానే ఒక రోజు ఆ రెంటికీ మిగతా జంతువులన్నీ కలిసి ఒక పోటీ పెట్టాయి. ఒక చోట రెండు దుంపలను దాచిపెట్టి, ఆ దుంపలను ఎవరు ముందుగా వెతికి తెస్తే వారే ఎక్కువ చురుకైన వారు అన్నాయి జంతువులన్నీ. దీనికి కుందేలు మరియు జింక కూడా సరేనన్నాయి. పోటీ మొదలైంది. జింక కాసేపు తిరిగి, ఇంత పెద్ద ప్రదేశంలో అంత చిన్నదుంపలను వెతకడం కష్టం అని ఒక చెట్టు తొర్ర దగ్గర కూర్చుండిపోయింది. కాసేపటి తర్వాత లేచి వెళ్లి నాకే దొరకలేదంటే ఆ దుంపలు అంత చిన్న కుందేలుకు అసలు దొరకవు. ఇందులో ఏదో మోసం ఉన్నట్టుంది అన్నది. కానీ కుందేలు చకచకా చుట్టూచూసి వచ్చి దుంపలను తీసుకొచ్చింది. తీరా చూస్తే ఆ రెండు దుంపలు జింక కూర్చున్న చెట్టు తొర్రలోనే ఉన్నాయి. అయ్యో నా బద్ధకం వల్ల కనీసం పక్కకు తిరిగి చూడకుండా కూర్చుని పందెం ఓడిపోయాను అని విచారించింది జింక.


సరైన నీడ ఏది?




8 తేడాలు గుర్తించండి







దారి కనుక్కోండి



పీజీఐఎంఈఆర్‌లో బీఎస్సీ నర్సింగ్



చండీగఢ్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (పీజీఐఎంఈఆర్) ఆధ్వర్యంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ఎడ్యుకేషన్ (ఎన్ఐఎన్ఈ) - బీఎస్సీ నర్సింగ్, బీఎస్సీ నర్సింగ్ (పోస్ట్ బేసిక్) ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. కంప్యూటర్ బేస్డ్ ఎంట్రెన్స్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు.

బీఎస్సీ నర్సింగ్

- ప్రోగ్రామ్ వ్యవధి నాలుగేళ్లు. దీనికి మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. ఈ ప్రోగ్రామ్‌లో 93 సీట్లు ఉన్నాయి. జనరల్ అభ్యర్థులకు 47, ఓబీసీ అభ్యర్థులకు 25, ఎస్సీలకు 14, ఎస్టీలకు 7 సీట్లు ప్రత్యేకించారు.
- **అర్హత:** గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, ఇంగ్లీష్ ప్రధాన సబ్జెక్టులుగా ఇంటర్/పన్నెండో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. జనరల్ అభ్యర్థులకు కనీసం 45 శాతం మార్కులు తప్పనిసరి. రిజర్వ్‌డ్ వర్గాల అభ్యర్థులకు 40 శాతం చాలు. ప్రస్తుతం చివరి ఏడాది పరీక్షలు రాసినవారు కూడా అప్లయ్ చేసుకోవచ్చు. వీరు ఎంట్రెన్స్ ఎగ్జామ్ తేదీకి పది రోజుల ముందు మార్కుల పత్రాలు సబ్మిట్ చేయాలి. అభ్యర్థుల వయసు 2024 సెప్టెంబరు 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

బీఎస్సీ నర్సింగ్(పోస్ట్ బేసిక్)

- ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. దీనికి పురుషులు, మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ ప్రోగ్రామ్‌లో మొత్తం 62 సీట్లు ఉన్నాయి. జనరల్ అభ్యర్థులకు 22, ఓబీసీలకు 14, ఎస్సీలకు 7, ఎస్టీలకు 4 సీట్లు నిర్దేశించారు.
- **అర్హత:** గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఇంటర్/తత్సమాన కోర్సు ఉత్తీర్ణతతోపాటు ద్వితీయ శ్రేణి మార్కులతో జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ కోర్సు పూర్తిచేసి ఉండాలి. స్టేట్ నర్సింగ్ కౌన్సిల్ నుంచి నర్సు/మిడ్ వైఫ్‌గా గుర్తింపు పొంది ఉండాలి. పురుషులు సంబంధిత గుర్తింపుతోపాటు నర్సింగ్‌లో ప్రత్యేక శిక్షణ పొంది ఉండాలి. అభ్యర్థుల వయసు 2024 సెప్టెంబరు 1 నాటికి 45 ఏళ్లు మించకూడదు.

ఎంట్రెన్స్ టెస్ట్ వివరాలు

- ఇందులో మొత్తం 100 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. ప్రశ్నకు ఒక మార్కు చొప్పున మొత్తం మార్కులు 100. తప్పుగా గుర్తించిన సమాధానానికి పావు మార్కు కోత విధిస్తారు. ప్రశ్న పత్రాన్ని ఆంగ్ల మాధ్యమంలో ఇస్తారు. పరీక్ష సమయం గంటన్నర. ఈ టెస్ట్‌లో అర్హత పొందాలంటే జనరల్ అభ్యర్థులకు కనీసం 50 శాతం మార్కులు రావాలి.
- బీఎస్సీ నర్సింగ్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నిర్వహించే ఎగ్జామ్‌లో ఆప్టిట్యూడ్ ఫర్ నర్సింగ్, కెమిస్ట్రీ, ఫిజిక్స్, బయాలజీ, ఇంగ్లీష్ సబ్జెక్టుల నుంచి ఒక్కోదానిలో 20 ప్రశ్నలు ఇస్తారు. ప్రశ్నలన్నీ ఇంటర్/పన్నెండోతరగతి స్థాయిలోనే ఉంటాయి.
- బీఎస్సీ నర్సింగ్(పోస్ట్ బేసిక్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నిర్వహించే ఎగ్జామ్‌లో సైంటిఫిక్ ప్రిన్సిపల్స్ అప్లయిడ్ ఇన్ నర్సింగ్, ప్రాక్టీస్ అండ్ ట్రెండ్స్ ఇన్ నర్సింగ్ నుంచి 10, మెడికల్ సర్జికల్ నర్సింగ్(అనాటమీ, ఫిజియాలజీ సహా) నుంచి 20, చైల్డ్ హెల్త్ నర్సింగ్ నుంచి 15, కమ్యూనిటీ హెల్త్ నర్సింగ్ (న్యూట్రిషన్ సహా) నుంచి 15, అబ్‌స్టెట్రిక్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ నుంచి 15, మెంటల్ హెల్త్ నర్సింగ్ నుంచి 15, జనరల్ నాలెడ్జ్ నుంచి 10 ప్రశ్నలు అడుగుతారు. ప్రశ్నలను డిప్లొమా ఇన్ జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ సిలబస్ ఆధారంగా ఇస్తారు.

ముఖ్యసమాచారం

- **ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.1500; ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.1200
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జూన్ 30
- **కరెక్షన్ విండో ఓపెన్:** జూలై 4 నుంచి 5 వరకు
- **కంప్యూటర్ బేస్డ్ ఎంట్రెన్స్ టెస్ట్ తేదీ:** జూలై 26
- **ఫలితాలు విడుదల:** ఆగస్టు 9
- **డాక్యుమెంట్స్ వెరిఫికేషన్:** బీఎస్సీ నర్సింగ్ ప్రోగ్రామ్‌నకు ఆగస్టు 11 నుంచి; బీఎస్సీ నర్సింగ్(పోస్ట్ బేసిక్) ప్రోగ్రామ్‌నకు ఆగస్టు 13 నుంచి
- **కౌన్సెలింగ్:** బీఎస్సీ నర్సింగ్ ప్రోగ్రామ్‌నకు ఆగస్టు 12 నుంచి; బీఎస్సీ నర్సింగ్(పోస్ట్ బేసిక్) ప్రోగ్రామ్‌నకు ఆగస్టు 14 నుంచి
- **ప్రోగ్రామ్‌లు ప్రారంభం:** సెప్టెంబరు 1
- **వెబ్‌సైట్:** www.pgimer.edu.in

హైదరాబాద్ ఐఐసీటీలో ప్రాజెక్ట్ పోస్టులు

హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్ - ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ(ఐఐసీటీ).. తాత్కాలిక ప్రాతిపదికన కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

మొత్తం ఖాళీలు: 58

పోస్టుల వివరాలు

1. రీసెర్చ్ అసోసియేట్-1: **2 పోస్టులు**
2. సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్: **8 పోస్టులు**
3. ప్రాజెక్ట్ అసోసియేట్-1/2: **9 పోస్టులు**
4. ప్రాజెక్ట్ అసోసియేట్-2: **9 పోస్టులు**
5. ప్రాజెక్ట్ అసోసియేట్-1: **24 పోస్టులు**
6. సైంటిఫిక్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్: **2 పోస్టులు**
7. జూనియర్ రీసెర్చ్ ఫెలో/ప్రాజెక్ట్ అసోసియేట్-1: **4 పోస్టులు**

అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ, నెట్/గేట్ ఉత్తీర్ణతతోపాటు పని అనుభవం ఉండాలి.

వయోపరిమితి: జూనియర్ రీసెర్చ్ ఫెలో/ప్రాజెక్ట్ అసోసియేట్-1/2 పోస్టులకు 35 ఏళ్లు; రీసెర్చ్ అసోసియేట్, సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్ పోస్టులకు 40 ఏళ్లు; సైంటిఫిక్ అడ్మినిస్ట్రేటివ్ పోస్టుకు 50 ఏళ్లు మించకూడదు.


ఎంపిక విధానం: ఇంటర్వ్యూ, స్కిల్ టెస్ట్ తదితరాల ఆధారంగా

ఇంటర్వ్యూ తేదీలు: జూన్ 11, 12, 13

వేదిక: ఐసీఎంఆర్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ(ఐఐసీటీ), హైదరాబాద్.

వెబ్‌సైట్: https://www.iict.res.in/

టీహెచ్ఎస్‌టీఐలో ప్రాజెక్ట్ అసోసియేట్స్



ఫరిదాబాద్‌లోని ట్రాన్స్‌లేషనల్ హెల్త్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్... కింద పేర్కొన్న ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

1. రీసెర్చ్ అసోసియేట్-3: **1 పోస్టు**
2. ప్రాజెక్ట్ అసోసియేట్-2: **1 పోస్టు**
3. ప్రాజెక్ట్ అసోసియేట్: **1 పోస్టు**

అర్హత: సంబంధిత విభాగంలో పీజీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

జీతం: నెలకు రీసెర్చ్ అసోసియేట్-3 పోస్టుకు రూ.67,000; ప్రాజెక్ట్ అసోసియేట్-1 పోస్టుకు రూ.31,000. ప్రాజెక్ట్ అసోసియేట్-2 పోస్టుకు రూ.35,000.

వయోపరిమితి: రీసెర్చ్ అసోసియేట్ పోస్టుకు 40 ఏళ్లు, ప్రాజెక్ట్ అసోసియేట్ పోస్టుకు 35 ఏళ్లు మించకూడదు.

దరఖాస్తు ఫీజు: ఎస్సీ/ఎస్టీ/మహిళలు, దివ్యాంగ అభ్యర్థులకు రూ.118, ఇతరులకు రూ.236.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: జూన్ 16

వెబ్‌సైట్: https://thsti.res.in/

డిఫెన్స్ జియో ఇన్ఫర్మాటిక్స్‌లో జేఆర్ఎఫ్

చండీగఢ్‌లోని డీఆర్‌డీవోకి చెందిన డిఫెన్స్ జియో ఇన్ఫర్మాటిక్స్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్.. కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

ఖాళీలు: 12

పోస్టు: జూనియర్ రీసెర్చ్ ఫెలో

స్టయిపెండ్: నెలకు రూ.37,000+ హెచ్ఆర్ఏ చెల్లిస్తారు.

అర్హతలు: సంబంధిత సబ్జెక్టులో ఎంఈ/ఎంటెక్/మాస్టర్స్ ఇన్ సైన్స్‌తో పాటు నెట్/గేట్ స్కోరు ఉండాలి.

ఇంటర్వ్యూ తేదీ: 2024 జూన్ 19

వేదిక: డిఫెన్స్ ఇన్ఫర్మాటిక్స్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్, హిమ్ పరిసార్, ప్లాట్ నెం.1, సెక్టార్ 7ఎ, చండీగఢ్- 160036(యూటీ).

వెబ్‌సైట్: https://www.drdo.gov.in/

డైలీ సుడోకు - 324

8	2	9			4			7
				8	9	6		
3							4	
	8				1	7		
			8		7			
		1	2				9	
	9							6
		3	6	1				
2			9			4	3	5

సుడోకు - 323 సమాధానం

3	7	8	1	2	5	6	9	4
9	1	6	4	3	8	5	7	2
5	4	2	6	7	9	1	3	8
7	2	9	5	4	1	3	8	6
4	8	1	3	6	2	9	5	7
6	5	3	8	9	7	2	4	1
2	3	5	7	8	6	4	1	9
8	6	4	9	1	3	7	2	5
1	9	7	2	5	4	8	6	3

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.